వీక్షణం

రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక
VEEKSHANAM, TELUGU MONTHLY
సంపుటి : 14 సంచిక : 9 హైదరాబాద్ 182 సెప్టెంబర్ 2016 పేజీలు : 68 రు. 20

- గుజరాత్ దళితుల ఆత్మగౌరవ పోరాటం
- వెల్లడవుతున్న రాజ్యహింస రహస్యాలు
- మల్లన్నసాగర్ బాధితులపై నిర్బంధం
- దృష్టి మళ్లించే పుష్కరాల మాయ
- పాతికేళ్ల ఆర్థిక సంస్కరణలు
- గల్ఫ్ వలసల్లో కష్టాల కొలిమి
- సంక్షోభంలో టర్కీ

వీక్షణంను గ్రంథాలయాలకు చేర్చండి!

వీక్షణం పాఠకులను పెంచడానికి తోడ్పడండి!

వీక్షణం ఆర్థిక పరిపుష్టికి చేయి అందించండి!

నానాటికీ మారుతున్న సామాజిక, రాజకీయార్థిక పరిస్థితులలో వీక్షణం, రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక వంటి సమాచార వాహికల, చర్చావేదికల అవసరం పెరుగుతున్నది. సమాజంలోని ఆలోచనాపరులందరికీ వీక్షణం అందవలసిన అవసరం రోజురోజుకూ పెరుగుతున్నది. ఈ స్థితిలో వీక్షణం పాఠక లోకంలోకి అంతకంతకూ ఎక్కువమందిని చేర్చే బాధ్యత తీసుకోవలసినది ప్రస్తుత వీక్షణం పాఠకులు, అభిమానులే.

- వీక్షణం పాఠకులలో ప్రతి ఒక్కరూ మరొకరికి వీక్షణం పరిచయం చేయండి.
- ప్రతి ఒక్కరూ కనీసం ఒక్కరినైనా కొత్త చందాదారుగా చేర్చండి.
- ఒక ప్రతి చాల ఎక్కువమంది చదివే అవకాశం ఉన్న కళాశాలలకు, గ్రంథాలయాలకు వీక్షణం చేరేలా చూడండి.
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రతి జిల్లా లోనూ 50 నుంచి 80 వరకూ జిల్లా గ్రంథాలయ సంస్థల గ్రంథాలయాలున్నాయి. ఒక జిల్లాలోని గ్రంథాలయాలన్నిటికీ కలిపినా సంవత్సర చందా రు. 10,000 – రు. 16,000 ఉంటుంది. ఎవరికి వారు వారి జిల్లాలోని దాతలను సంప్రదించి ఈ మొత్తాన్ని విరాళంగా సేకరించవచ్చు. లేదా నలుగురైదుగురు శ్రేయోభిలాషులు కలిసి ఈ చందా చెల్లించవచ్చు. అలా విరాళం ఇచ్చినవారి కానుకగా ప్రతి నెలా గ్రంథాలయాలకు పత్రిక పంపిస్తాం. గ్రంథాలయాల్లో ఒక మాసపత్రిక ప్రతికి కనీసం 100 మంది పాఠకులు ఉంటారని అంచనా. అంటే మీరు విరాళం ఇచ్చే ఒక్కొక్క చందా వంద మంది వీక్షణం పాఠకులను తయారు చేస్తుంది. ఆ పాఠకులందరూ పత్రిక మీద దాతలుగా మీ పేరు చూసి మీకు కృతజ్ఞతలు చెపుతారు.

వీక్షణం మీ పత్రిక. వీక్షణం ప్రజల పత్రిక.

వీక్షణం మరింతగా ప్రజలకు చేరువ చేసే అవకాశం తీసుకోండి.

తద్వారా వీక్షణం ఆర్థిక వనరులు పెరిగేందుకు తోడ్పడండి.

182 ISSN 2231-6892

వీక్షణం

రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక

సెప్టెంబర్ 2016
సంపుటి : 14
సంచిక : 9

'వీక్షణం' పేరిట రచనలు, ఎం.ఓలు, చెక్కులు,డి.డి లు పంపాల్సిన చిరునామా

వీక్షణం VEEKSHANAM

మైత్రీ రెసిడెన్సీ, 3-6-394, స్ట్రీట్ నెం. 3, హిమాయత్‌నగర్,
హైదరాబాద్ - 500 029. ఫాక్స్, ఫోన్ : 040-66843495

Email : veekshanam2003@gmail.com
www.veekshanam.wordpress.com

ప్రింటర్స్ : **చరితా ఇంప్రెషన్స్**
ఆజామాబాద్, హైదరాబాద్. ఫోన్ : 040 - 27678411

వీక్షణం చందా వివరాలు

	సంస్థలకు / లైబ్రరీలకు	వ్యక్తులకు
విడి ప్రతి	రు. 20	రు. 20
సంవత్సరం	రు. 240	రు. 200
మూడు సంవత్సరాలు	రు. 600	రు. 540
ఐదు సంవత్సరాలు	రు. 1000	రు. 900
పది సంవత్సరాలు	రు. 2000	రు. 1700

ఆన్‌లైన్ ద్వారా డబ్బులు పంపేవారు మాత్రమే బ్యాంక్ స్లిప్‌లపై '**VEEKSHANAM**' అని రాసి వీక్షణం అకౌంట్ నెంబర్ - **013911011002175** ఆంధ్రాబ్యాంక్, గగన్‌మహల్ బ్రాంచ్, హైదరాబాద్ పేరు మీద వేయాలి.
ఇతర బ్యాంకులలో వేసేవారు **ANDB 000/0139** నెంబర్ రాసి వేయవచ్చు.

వీక్షణం చేస్తున్న కృషి పదికాలాల పాటు కొనసాగాలనే ఆకాంక్షతో మూలనిధికి 2016 ఆగస్టు నెలలో వచ్చిన విరాళాలు - శ్రేయోభిలాషులు, హైదరాబాద్ - రు. 25,500; మిత్రులకు కృతజ్ఞతలు - సం.

'వీక్షణం' చందాదారునిగా చేరి పత్రికను రెగ్యులర్‌గా చదువుతున్నాను. మా కోరుట్లలోని లైబ్రరీకి కూడా మరో పత్రికను తెప్పించుకుంటున్నాం. త్వరలో ఇంకో ఇద్దరిని చందాదారులుగా చేర్పిస్తాను. 'చీకటి వెల్తురును చూడాలి', 'సూర్యునికే (చలి) వణుకు పుట్టించాలి'. అనే కోణంలో దిక్సూచిలా ఉన్నది 'వీక్షణం' పత్రిక. ప్రజల అభిమానం ఉన్నన్ని రోజులు ఇలాంటి పత్రికలు వృద్ధిచెందుతూ వర్ధిల్లుతూనే ఉంటాయి.

– రాస భూమయ్య
కోరుట్ల, కరీంనగర్

రాణి శివశంకరశర్మ రాసిన 'మాతృ భాషకి మరణ శాసనం' మార్చ్ 2016 సంచికలో వ్యాసానికి స్పందనగా, ఏప్రిల్ 2016 సంచికలో నా అభిప్రాయాలు కొన్ని రాశాను. దానికి తీవ్ర విమర్శా, నిందారోపణలతో, జూన్ 2016 వీక్షణంలో శర్మగా తన అక్కసు వెళ్లబోశారు. జూన్ సంచికలో శర్మ చేసిన విమర్శ... ఇందులో నేను ప్రస్తావించని విషయాల్నీ, అమర్యాదకర మాటల్నీ, నిందల్నీ వాడారు శర్మ. ఇది ఎంతమాత్రం సహించరాని విషయంగా తోచినప్పటికీ, సహనం కోల్పోకుండా, సభ్యతగా దానికి జవాబు ఇలా రాశాను. వ్యక్తి మరణాన్ని భాషకి మరణ శాసనం అనడం ఫ్యూడల్ భావజాలమే. రోహిత్ మరణిస్తూ వేసిన ప్రశ్నల్ని భగవద్గీతలో అర్జునుడు వేసిన ప్రశ్నలతో పోల్చడం ఫ్యూడల్ భావజాల పోలికే. ప్రకృతికి దూరమవడమంటే, మాతృ భాషకి దూరమవడమేననడం పుచ్చు ఫ్యూడల్ భావాలే. శ్రమ నుంచి ఆటాపాటా పుట్టాయని ఏనాడో భౌతికవాదులు చెప్పారు. కానీ, పురాణాలూ, దేవతలూ పుట్టారనడం ఫ్యూడల్స్ అంటారేమో గాని, భౌతికవాదులూ, వివేకులూ అనరు. మనుషులూ, భాషా కూడా యాంత్రీకరించ బడుతున్న కాలంలో స్తబ్ధ జీవితంపై ఎక్కుపెట్టిన ఆగ్నేయాస్త్రం అన్నారు శర్మ. ఆగ్నేయాస్త్రాలూ, పాశుపతాస్త్రాలూ, వారుణాస్త్రాలూ పోలికలు త్రేతాయుగాన్నీ, ద్వాపరయుగాన్నీ చప్పరించడం కాదా, శర్మగారూ? పురాణాలూ పురాణ పాత్రలనూ, మావో వైరుధ్య గ్రంథమూ – దళిత సాహిత్యమూ మీకు సమానమేనా? పుక్కిటి పురాణాలూ, భగవద్గీతలూ, దేవతలూ మావో వైరుధ్య గ్రంథంతో సరిపోల్చి, అవి ఫ్యూడల్ అయితే, ఇవి ఫ్యూడలే అనేవాళ్లు ఫ్యూడలే కాదు పుచ్చిపోయిన ఫ్యూడల్ శర్మగారూ! నేను నగేష్‌బాబుని ఫ్యూడల్ అన్నానా! ఎంత నింద! ఎంత అబద్ధం! ఎంత నీచారోపణ! నేనన్నది నగేష్‌బాబు చనిపోయి ఏ లోకాన ఉన్నాడో నాకు తెలియదు అని మీరు రాసిన మాటల్నే పంతుళ్ల పలుకులు గుప్పించారని నేనన్నాను. దాన్ని మీరు ఎంత అబద్ధంగా వక్రీకరించారో ఆ వ్యాసం చదివిన పాఠకులకి తెలీదా? పైడి తెరేష్ బాబు కవిత్వాన్ని ఇప్పుడు స్మరించడం అవసరమా అని జూన్ సంచికలో మీరు రాసింది ఎందుకు? అసలు తెరేష్‌బాబు కవిత్వాన్ని ఎవరు స్మరించారు? అసలా మాట ఎందుకు? ఆ ప్రశ్న ఎవరు లేవనేత్తారు? శ్రీకృష్ణుణ్ణి అర్జునుడు ప్రశ్నలతో నిలదీయడం ఓ గొప్ప విషయంగా మీరు కీర్తిస్తున్నారు. మళ్లీ అదేవర్స. శ్రీకృష్ణుళ్లూ, అర్జునులూ, దేవతలూ, పురాణాలూ ఇదంతా ఫ్యూడల్ దుర్గంధం గాక మరేమవుతుందో పాఠకుల్నే అడుగుదాం పదండి. అయినా దళిత కవుల్ని ఫ్యూడల్ అనడానికి నేనేమి జంధ్యం వేసుకోలేదే! నా స్థాయికి సాయిబాబా పుస్తకాలే సరిపోతాయో, మీ స్థాయికి భగవద్గీతలూ, పుక్కిటి పురాణాలూ సరిపోతాయో మీరు, నేను నిర్ణయించడం కాదు, మీ నా వ్యాసాలు పాఠకులు చదువుతున్నారు గనుక, ఎవరి స్థాయి ఏమిటో వారే నిర్ణయించగలరు. అంబేద్కరన్నట్లు – విప్రుడెప్పుడూ విప్లవకారుడు కాలేదన్న సత్యాన్ని ప్రత్యక్షంగానే రుజువు చేస్తున్నారు. ద్రోణాచార్యుల వారు ఎంత కులపిచ్చి అహంతో ఏకలవ్యుడి బొటనవేలు గురుదక్షిణ తీసుకున్నాడో అర్థం చేసుకుంటే ద్రోణులవారూ, అగ్ర జాతులవారూ కింది కులాల్ని ఎంత మోసం చేశారో, ఎంత హింసించారో గుర్తు చేసుకుంటే రోహిత్ మరణానికి ఆ భావజాలమే కారణం! ఎన్ని ముసుగులు వేసుకున్నా, ఎంత తీపి మాటలు చెప్పినా, ఎంత కపట కరుణ రసాలు కురిపించినా ఫ్యూడల్ దుర్గంధం విరజిమ్ముతూనే ఉంటుంది. ఆ భావజాలానికి రోహిత్ లాంటి అమాయకులు బలి అవుతూనే ఉంటారు. అందుకే గత కొద్ది నెలల క్రితం సంచికలో ఏ భావజాలం పెంపొందించుకుంటే రోహిత్ మనకు దక్కేవాడో చెప్పాను. శర్మలూ, వర్మలూ ఆ భావజాలం నుంచి ఇంకా బైటపడకపోతే వాళ్ల ఖర్మ అనుకోవడమే ప్రస్తుతం మనం చేయగలిగేవి.

బి.ఎ. నారాయణరావు
విశాఖపట్నం

రాయలసీమ, ఉత్తరాంధ్ర గళాలు వినండి! అంటూ ఆగస్టు నెల వీక్షణంలో ఆంధ్రప్రదేశ్ సంపాదకీయ వ్యాఖ్య క్లుప్తంగా పేర్కొనడం అభినందనీయం. స్వాతంత్ర్యం రాకమునుపు నుంచి నేటి వరకు ఒరిస్సా, ఉత్తరాంధ్ర ప్రజానీకానికి మధ్య అవినాభావ సంబంధాలు కొనసాగుతున్నాయి. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుంచి నేటి నవ్యాంధ్ర వరకు ఉత్తరాంధ్రకు జరిగిన, జరుగుతున్న అన్యాయం ఇంతా అంతా కాదు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో నేటి చెన్నైలో పారిశ్రామిక కేంద్రీకరణ జరగ్గా, అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లో పారిశ్రామిక కేంద్రీకరణతో పాటు అధికారిక కేంద్రీకరణ జరగడంతో వెనుకబాటుతనంతో పాటు జరుగుబాటుతనంలేని ఉత్తరాంధ్ర అడవి, నదులు, సముద్రతీరం, ఖనిజ సంపద ఉన్నప్పటికీ, పారిశ్రామికీకరణకు నోచుకోక సంప్రదాయ కష్టజీవుల అడ్డాగా ముద్రపడి, ఎటువంటి ప్రగతికి నోచుకోలేదనే చెప్పాలి. శరవేగంగా అభివృద్ధి చెందిన, చెందుతున్న ఏ దేశాన్ని, రాష్ట్రాన్ని చూసినా పారిశ్రామిక రంగమే కీలకంగా కనిపిస్తుంది. మనకు స్వాతంత్ర్యం రాకముందు, ఆంగ్లేయులు స్థాపించిన నీలిమందు పరిశ్రమ, జమీందారుల పంచదార పరిశ్రమలే ప్రధానంగా కనిపించేవి. ఉత్తరాంధ్రలో బొబ్బిలి రాజులు నాడు సీతానగరం, బొబ్బిలిల్లో పంచదార పరిశ్రమలు, గరివిడిలో మాంగనీసు పరిశ్రమ, నెల్లిమర్ల, చిట్టివలస జ్యూట్ మిల్లులు ఉపాధి అవకాశాలు కల్పించేవి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సహకార రంగంలో ఆముదాలవలస షుగర్స్ 1958లో శంకుస్థాపన జరిగితే, 1961–62లో క్రషింగ్ ప్రారంభమైంది. అదే బాటలో గేవాడ భీమసింగి షుగర్స్ నెలకొల్పబడింది. ప్రధానంగా ఉత్తరాంధ్రలో విశాఖ మహానగరం మినహాయిస్తే, గ్రామీణ విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో వ్యవసాయం, చేనేత వంటి కుటీర పరిశ్రమలే ఆనాడు బతుకు తెరువును చూపించాయి. కరువులు, వరదలతో వ్యవసాయ రంగం తరచు నష్టపోతుండడం పరిపాటి కావడంతో గ్రామీణ వ్యవస్థ కుప్పకూలి పోయినప్పుడు, భారీ సంఖ్యలో కష్టజీవులు ఇతర ప్రాంతాలకు వలస

(మిగతా 31వ పేజీలో...)

అసహజ మరణాల సూచి జిల్లాల కరస్పాండెంట్లు

తెలంగాణ : ఆదిలాబాద్ – సి.ఎచ్. శ్రీమన్నారాయణ మూర్తి; ఖమ్మం – సి.ఎచ్. గిరిజ; మెదక్ – ఎం. రాజేందర్‌రెడ్డి; మహబూబ్‌నగర్ – మహమ్మద్ ఇక్బాల్;

ఆంధ్రప్రదేశ్ : అనంతపూర్ – కె. నాగేశ్వరాచారి; చిత్తూరు – పలమనేరు బాలాజి; కడప – కొండ్రాయుడు; కర్నూలు – జి.వి. సుధాకర్ రెడ్డి; తూర్పు గోదావరి – కె.ఎస్. ప్రకాష్‌రావు; శ్రీకాకుళం – ఆర్. శ్రీలత; విశాఖపట్నం – పి.వి. రమణ

(ఈ సంచికలోని హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, వరంగల్, నల్గొండ, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, విజయనగరం, ప. గోదావరి జిల్లాల అసహజ మరణాల వివరాలు అందిస్తున్నవారు ఎస్. వెంకటేశ్)

గమనిక : జూలై 2016 కొత్త పుస్తకాలు శీర్షికలో 'సిగ్గుపడుతున్న స్వార్థం'కు బదులుగా 'సిగ్గుపడుతున్న స్వర్గం' అని తప్పు పడింది. అచ్చు తప్పుకు చింతిస్తున్నాం. – సం

గుజరాత్ దళిత ఆగ్రహం ఒక ఆశాసూచిక

గుజరాత్ నుంచి కొత్త గాలి వీస్తున్నది. అన్యాయాలతో, అవమానాలతో, అత్యాచారాలతో వేల సంవత్సరాలు అణగారిన జీవితాలు ఒక కొత్త ప్రశ్నను సంధిస్తున్నాయి. కొత్త ధిక్కారాన్ని వినిపిస్తున్నాయి. మనువాద సాంఘిక ధర్మాన్ని 'ఇంకానా ఇకపై చెల్లదు' అని గుజరాత్ దళితులు ఎప్పటికంటే బలంగా సవాల్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వాధికారం చేపట్టిన సంఘ్ పరివార్ శక్తుల ప్రభావంతో దేశమంతా మరొకసారి కోరలు చాస్తున్న హిందూ బ్రాహ్మణీయ నిచ్చెన మెట్ల వ్యవస్థను తోసివేస్తున్నారు. బానిసత్వం, నిర్దేశించిన పనులు సహజాతమనీ శాశ్వతమనీ చెప్పే చాతుర్వర్ణ ధర్మం మీద ధిక్కార పతాక ఎగరేస్తున్నారు. "గాయ్ ని పుచ్ఛా తామీ రఖో, అమ్నె అమారీ జమీన్ ఆపో" (గోమాత తోక మీరే ఉంచుకోండి, మా భూమి మాకివ్వండి) అని సంఘ్ పరివార్ అగ్రవర్ణాలను ఉద్దేశించి చేస్తున్న నినాదం గుజరాత్ దళితులలో మాత్రమే కాదు, వారితో కలిసి 400 కిమీ అహ్మదాబాద్ – ఉనా ఆజాదీ కూచ్ (స్వేచ్ఛా యాత్ర)లో పాల్గొన్న ముస్లింలలో, ప్రగతిశీల శక్తుల్లో ప్రతిధ్వనిస్తున్నది.

గోరక్ష పేరుతో ఇతరుల ఆహారపుటలవాట్ల పట్ల హంతక అసహనాన్ని ప్రదర్శించే సంఘ్ పరివార్ శక్తుల దుర్మార్గాలే ఈ విస్ఫోటనకు ప్రధాన కారణం. గుజరాత్‌లో నైరుతి దిశన సౌరాష్ట్రలోని గిర్ సోమనాథ్ జిల్లాలో ఒక చిన్న పట్టణం ఉనాలో జూలై 11న గోరక్షకులమని చెప్పుకునే గూండాలు నలుగురు దళిత యువకులను కారుకు కట్టేసి కొరడాలతో బాదడం ప్రస్తుత ఆందోళనల నిప్పు రగిల్చింది. చచ్చిన పశు కళేబరాలను శుభ్రం చేసే "నీచమైన" పని దళితులదని నిర్దేశించిన హిందూ ధర్మ పరిరక్షకులే, ఆ పని చేస్తున్న దళితులు బతికి ఉన్న "గోమాత"ను చంపి తోలు ఒలుస్తున్నారని పచ్చి అబద్ధాలు ఆడగలరు. దాడి చేయడానికి ఒక సాకు సృష్టించుకోగలరు. అసమానత మీద, అణచివేత మీద, అబద్ధాల మీద ఆధారపడిన ఇటువంటి అవమానాలు, అత్యాచారాలు, దౌర్జన్యాలు తరతరాలుగా దళితులు అనుభవిస్తున్నవే. ఈసారి మాత్రం ఈ ఘటనను చిత్రించిన వీడియో విపరీతంగా ప్రచారం కావడంతో దళితుల్లో, దళితులపై అణచివేతను వ్యతిరేకించేవారిలో పేరుకున్న ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఎంతో కాలపు పరిమాణాత్మక మార్పులే ఒక చిన్న కారణంతో గుణాత్మక మార్పులుగా మారుతాయి. ఎప్పటినుంచో పొందుతున్న అనుభవమే అయినా, ఈ సారి అనుభవం విస్ఫోటనానికి కారణమయింది. చచ్చిపోయిన ఆవు తోలు ఒలిచే వృత్తిని తమకు అంటగట్టినవారే, ఆ పని చేస్తున్నందుకే వేధించినప్పుడు, ఆ వేధింపుల వెనుక ఉన్న హిందుత్వ భావజాలం మీద కసి ఉవ్వెత్తున ఎగసిపడింది.

తర్వాత మూడు వారాలు గుజరాత్ దళితవాడలన్నీ అట్టుడికి పోయాయి. పశువుల కళేబరాలను శుభ్రం చేయడం, పారిశుధ్యం పేరుతో సాగే నీచమైన, అమానుషమైన పనులు, వేల ఏళ్లుగా హిందూ బ్రాహ్మణీయ సమాజం దళితులకు మాత్రమే "రిజర్వ్" చేసిన పనులు ఇంకెంత మాత్రమూ తాము చేయబోమని దళితులు ప్రకటించడం మొదలుపెట్టారు. మృత పశువులను తీసుకువెళ్లి ప్రభుత్వ కార్యాలయాల్లో పడేశారు. మనువాద ఆదేశాలను తిరస్కరించడం ఆచరణాత్మకంగా ప్రారంభించారు. దేశవ్యాప్తంగా దళిత, ప్రగతిశీల శిబిరాల నుంచీ, బుద్ధిజీవుల నుంచీ గుజరాత్ దళితులకు మద్దతు అందింది. గుజరాతీ దళిత కథారచయిత అమృత్ లాల్ మక్వానా తనకు అంతకు ముందు అందిన దాసీ జీవన్ ఉత్తమ రచయిత అవార్డును ఉనా దురంతానికి నిరసనగా వెనక్కి ఇచ్చేశారు. ఉనా దళిత్ అత్యాచార్ లడాయి సమితి అనే రాజకీయేతర సామాజిక ఉద్యమ సంస్థ పుట్టుకొచ్చింది.

ఉనా దురంతానికి నిరసనగా న్యాయవాది, సామాజిక కార్యకర్త జిగ్నేష్ మేవానీ నాయకత్వాన ఆగస్ట్ 5న అహ్మదాబాద్ నుంచి 'చలో ఉనా' అంటూ దళిత అస్మితా యాత్ర ప్రారంభమయింది. దారి పొడవునా ప్రతి గ్రామం నుంచీ దళితులు, ముస్లింలు ఆ యాత్రలో భాగమయ్యారు. దేశం నలుమూలల నుంచి వివిధ రాజకీయ పార్టీల కార్యకర్తలు, అంబేద్కర్ వాదులు, దళిత్ పాంథర్లు, కబీర్ కళా మంచ్ కళాకారులు, గాంధేయవాదులు, ప్రగతిశీల శక్తులు కూడ పాల్గొన్నారు. ఈ యాత్ర ప్రవేశించిన ప్రతి గ్రామంలోను దళితులు ఇక ముందు తాము చచ్చిన పశువుల కళేబరాలను ముట్టుకోబోమని ప్రతిజ్ఞ చేశారు. ఆగస్ట్ 15న పాలకవర్గాలు "స్వాతంత్ర్య దినం" జరుపుకుంటున్నప్పుడు, ఉనాలో బహిరంగ సభ జరిగింది. అహ్మదాబాద్‌లో 70 మందితో ప్రారంభమైన యాత్ర ఉనా బహిరంగ సభ నాటికి పదిహేను వేల మందికి చేరింది. హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో వ్యవస్థీకృత హత్యకు బలి అయిన రోహిత్ వేముల తల్లి రాధిక వేముల ఆ ప్రదర్శనలో పాల్గొన్నారు. "గోమాత మీ తల్లి అంటున్నారు గదా, ఆమె చచ్చిపోయినప్పుడు మీరే చివరి పనులు చేయండి" అంటూ ఇకముందు మృత పశు కళేబరాలు తాము ముట్టుకోబోమని, వాటి తోలు ఒలవడం, చర్మం శుభ్రం చేయడం, పాదరక్షలు కుట్టడం వంటి పనులేవీ చేయబోమని ప్రదర్శకులు ప్రకటించారు. మనుషుల మలమూత్రాలు ఎత్తిపోసే పని, మురికి కాలువలు శుభ్రంచేసే పని కూడ ఇకముందు చేయబోమని ప్రకటించారు. యాత్రలోనూ, తిరుగు ప్రయాణాలలోనూ అగ్రవర్ణాల, సంఘ్ పరివార్ శక్తుల దాడులకు గురైనప్పటికీ, ప్రదర్శకులు గొప్ప స్ఫూర్తిని ప్రదర్శించారు.

ఈ పోరాటంతో ముఖ్యమంత్రి మారవలసి వచ్చింది. స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ గోరక్షకులు చేస్తున్న దౌర్జన్యాలను ఖండించి, దళితుల మీద దాడి చేసేవారు మొట్టమొదట తన మీద దాడి చేయాలని అబద్ధపు హెచ్చరికలు వినిపించవలసి వచ్చిందంటే ఈ పోరాటం పాలకులను ఎంత కదిలించిందో అర్థమవుతుంది. ఈ పోరాటం నష్ట పరిహారం కోసం కాదనీ, రాజకీయ పార్టీల చేతుల్లో పెట్టడానికి కాదనీ, దళితులకు సామాజిక న్యాయం కోసమేననీ మేవానీ అన్నారు. సామాజిక న్యాయం చిట్టచివరికి వీధుల్లో పోరాటంతోనే సాధ్యమవుతుందనీ, అంతిమంగా దళితులకు భూమి దక్కడమే పరిష్కారమనీ ఆయన అన్నారు. మనువాదం నిర్దేశించిన వర్ణధర్మాన్ని ధిక్కరించినందుకూ, వీధుల్లో పోరాట అవసరాన్ని ఎత్తిపట్టినందుకూ, మౌలిక భూసమస్యను గుర్తించినందుకూ ఈ పోరాటం మైలురాయిగా నిలుస్తుంది. ప్రగతిశీల శక్తులన్నీ నిర్ద్వంద్వంగా ఆహ్వానించవలసిన, సమర్థించవలసిన, పాల్గొనవలసిన చరిత్రాత్మక తిరుగుబాటు ఇది. వీ

సంపాదకీయ వ్యాఖ్య - తెలంగాణ

తెలంగాణ - మహారాష్ట్ర ఒప్పందం ఎవరి కోసం?

ఒక అంశంపై తీవ్రంగా ఘర్షణ పడుతున్నట్టు, పరస్పర విరుద్ధ వైఖరులు తీసుకుంటున్నట్టు కనబడుతున్న ప్రత్యర్థి పక్షాలు రెండూ కూడ అబద్ధమే చెప్పే, ప్రజలను మోసగించే సందర్భం వర్గ సమాజంలో చాలాసార్లు వస్తుంది. ఇవాళ తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికీ, మహారాష్ట్ర రాష్ట్రప్రభుత్వానికీ గోదావరి, ప్రాణహిత, పెన్ గంగ జలాల వినియోగంపై కుదిరిందంటున్న ఒప్పందం కూడ అటువంటిదే. ఈ ఒప్పందాన్ని చరిత్రాత్మకమైనదిగా చెపుతూ సంపూర్ణంగా సమర్థిస్తున్న అధికార పక్షం గాని, అది మహామోసమని, తెలంగాణ ప్రయోజనాలను మహారాష్ట్రకు తాకట్టు పెట్టడమేనని వాదిస్తున్న ప్రతిపక్షాలు గాని ఇద్దరు చెపుతున్నవీ అసత్యాలే, అర్ధ సత్యాలే. ఇద్దరూ ప్రజలకు అత్యవసరంగా తెలియవలసిన విషయాలు దాచిపెడుతూ అబద్ధాలతో, ఒకరిమీద ఒకరు దుమ్మెత్తి పోసుకుంటూ అసలు విషయాల నుంచి దృష్టి మళ్లిస్తున్నారు. అసలు విషయమేమంటే గత అరవై సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్, తెలుగుదేశం గోదావరి జలాలలో, ఉపనదులైన ప్రాణహిత, పెన్ గంగ జలాలలో తెలంగాణకు న్యాయంగా దక్కవలసిన వాటాను పొందడానికి తగిన ప్రయత్నాలేవీ చేయలేదు. ఎప్పుడో 1975లో ఐదు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య కుదిరిన ఒప్పందాన్ని అమలు చేయడానికి ఆ తర్వాత నలబై సంవత్సరాలు పాలించిన ప్రభుత్వాలు ఏమీ చేయలేదు. అటువంటి స్థితిలో తెలంగాణ ప్రజల భావోద్వేగాలు రెచ్చగొట్టడం సులభమని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర సమితి కొత్త ఒప్పందాల మాయలతో ప్రజలను భ్రమల్లో ముంచడానికి ప్రయత్నిస్తున్నది. ఈ కొత్త ఒప్పందాలు సాంకేతిక అబద్ధాలతో, రాజకీయ దురుద్దేశాలతో, ఆర్థిక కుంభకోణాలతో నిండి ఉన్నాయి. ఆంధ్ర పాలకులు తెలంగాణకు నీటిపారుదల విషయంలో అమలు చేసిన విధానాల గురించి అధికారంలోకి రాకముందు తెరాస ఏయే విమర్శలు చేస్తూ ఉండేదో, ఆ విమర్శలన్నీ ఇప్పుడు అది అమలు చేస్తున్న విధానాలకు వర్తిస్తాయి. తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసమే ఈ ఒప్పందాలు అనే అబద్ధంతో, ఒకవైపు తెలంగాణ ప్రజల భూముల ఆక్రమణ, మరొకవైపు ఆంధ్ర-తెలంగాణ కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసమే ప్రాజెక్టులు, రిడిజైన్లు సాగిస్తున్నది. గత ఒప్పందాలు అమలు కాలేదని దశాబ్దాల తర్వాత ఎలా చెప్పుకుంటున్నామో, ప్రస్తుత ఒప్పందాల గతీ అంతే అవుతుందని కొన్ని సంవత్సరాల తర్వాతో, దశాబ్దాల తర్వాతో తేటతెల్లమవుతుందన్నది పాలకవర్గాల చరిత్ర చూసిన ఎవరికైనా అర్థమవుతుంది. నీటిపారుదల ప్రాజెక్టులు తెలంగాణకు అత్యవసరంగా కావలసినవే గాని ఆ పేరుతో అక్రమ భూసేకరణకు, ఆశ్రిత కాంట్రాక్టర్లకు నిధులు దోచిపెట్టడానికి, లెక్కాపత్రం లేకుండా వ్యయం పెంచి చూపడానికి, పారదర్శకత లేకుండా ఉండడానికి వీలులేదు. తెరాస చెప్పిన మాటలకు, చేస్తున్న పనులకు, నడుస్తున్న దిశకు హస్తిమశకాంతరం ఉన్నదని రెండున్నర సంవత్సరాల అనుభవం కోడై కూస్తున్నది. ఆ రెండున్నర సంవత్సరాలు చేయవలసిన పనులు, ఉద్యమక్రమంలో చేసిన వాగ్దానాల అమలు చేయక, ఇప్పుడిక ఉద్వేగాలను రెచ్చగొట్టి మరొకసారి ఎన్నికల్లో మోసం చేయడానికి వేస్తున్న ఎత్తుగడలను ప్రజలు గమనిస్తూనే ఉంటారు. వీ

సంపాదకీయ వ్యాఖ్య - ఆంధ్రప్రదేశ్

రాజధానిలో తవ్వినకొద్దీ అక్రమాలు

కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాజధాని కాదగిన నగరం లేదు గనుక కొత్త రాజధాని నిర్మించుకోవాలనే కోరిక సమర్థనీయమైనదే. తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి కొత్త రాజధాని కావలసి ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆ రాజధానిని నిర్మించవలసిన బాధ్యత ఉంది. కాని ఆ రాజధాని రూపకల్పన, నిధుల సేకరణ, నిర్మాణమవుతున్న తీరు వివరాలు బైటపడుతున్న కొద్దీ దిగ్భ్రాంతి కలుగుతున్నది. ప్రజల ప్రయోజనాలు, అవసరాలు, ఆకాంక్షలు ఎంతమాత్రం పట్టించుకోకుండా, కేవలం స్థానిక, జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక, సామాజిక మాఫియాల కోసమే కొత్త రాజధాని నగరం నిర్మాణమవుతున్నట్టు కనబడుతున్నది. ప్రజల రాజధాని నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం లేదు, ప్రజాస్వామ్యం లేదు, పారదర్శకత లేదు. గత అనుభవాల రీత్యా కేంద్రీకరణ ఉచితం కాదని వచ్చిన సలహాలను పెడచెవిన పెట్టి, మితిమీరిన కేంద్రీకరణతో రాజధాని రూపకల్పన మొదలయింది. పంటభూముల అక్రమ ఆక్రమణలతో రియల్ ఎస్టేట్ మాఫియా ప్రయోజనాలకు అనుగుణంగా రాజధాని రూపు దిద్దుకుంటున్నది. సాంకేతిక పరిజ్ఞానం కోసమనే పేరుతో బహుళ జాతి సంస్థలకు రాజధానిని తాకట్టు పెట్టడం జరిగింది. ఈ క్రమంలో చట్ట నిబంధనలను తుంగలో తొక్కడం, కొత్త చట్టాలు రూపొందించడం జరిగింది. ఆశ్రిత కాంట్రాక్టర్ల ప్రయోజనాలే ఏకైక లక్ష్యంగా స్విస్ చాలెంజ్ వంటి బందిపోటు దోపిడీ విధానం అమలులోకి వచ్చింది. ఈ అక్రమాలు ఒకటొకటిగా బైట పడుతున్న కొద్దీ ఆ అక్రమాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం వెల్లువెత్తవలసింది. కాని, ఈ అక్రమాలను తమ ముఠా అవసరాల కోసమైనా ఖండించవలసిన, వ్యతిరేకించి ప్రజా ఉద్యమం నిర్మించవలసిన ప్రతిపక్ష పార్టీలను అధికారపక్షం ముందే బలహీనం చేసేసింది. ప్రజలను సామదానభేద దండోపాయాలతో నోరెత్తకుండా చేసింది. ఈ అక్రమాలను నిరసిస్తూ ఉద్యమం నిర్మించే శక్తి ప్రజాసంఘాలకు ఇంకా చేకూరలేదు. ఈ అక్రమాల మీద మాట్లాడవలసిన, ప్రజాభిప్రాయం సమీకరించవలసిన పౌరసమాజం, బుద్ధిజీవులు ఆంధ్రప్రదేశ్ లో తగిన స్థాయిలో లేని స్థితి ఉంది. ఇటువంటి నిరాశాసమయంలో ప్రజల పక్షం, న్యాయ పక్షం, చట్టబద్ధ ప్రజాస్వామ్య పక్షం వహించవలసిన న్యాయస్థానాలు కూడ దుర్మార్గంగా సాంకేతిక కారణాలతో తమ బాధ్యతనుంచి తప్పుకుంటున్నాయి. స్వయంగా దేశంలోని అత్యున్నత న్యాయస్థానమే రాజధాని నిర్మాణంలోని అక్రమాల గురించి వ్యాజ్యం వస్తే, ఆ ఆరోపణల నిజానిజాలు విచారించకుండా, వ్యాజ్యం వేసిన వ్యక్తికి ఏమి సంబంధం అని ప్రశ్నించింది. ఈ దేశంలో గత మూడు దశాబ్దాలలో ప్రజలకు న్యాయం అందించడానికి ప్రజా ప్రయోజన వ్యాజ్యం, క్రియాశీల న్యాయవ్యవస్థ అనే కొత్త న్యాయశాస్త్ర పునాదులు ఏర్పడ్డాయనే అవగాహనను కూడ సుప్రీం కోర్టు మరచిపోయింది. ఒక అన్యాయం జరిగినప్పుడు బాధితులే న్యాయస్థానపు తలుపు తట్టనక్కరలేదనే సహజ న్యాయసూత్రాన్ని తోసివేసింది. 'అరయంగా కర్ణుడీల్గె నార్గురి చేతన్' అన్నట్టు ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయోజనాలను దెబ్బతీయడానికి అన్ని వ్యవస్థలూ కుమ్మక్కవుతున్నాయి. బుద్ధిజీవులు ఇకనైనా మేల్కొనకపోతే మరెన్ని ఘోరాలు జరుగుతాయో ఊహించలేం. వీ

2016 అమెరికా అధ్యక్ష ఎన్నికలు

అమెరికా అధ్యక్షుణ్ణి అమెరికా ప్రజలు ప్రత్యక్షంగా ఎన్నుకుంటారనే కట్టుకథ బహుళ ప్రచారంలో ఉంది. ఇంతకన్నా దగా వేరే ఉండదు. అంతేగాక, చాలా మంది మహానుభావులు తరచూ ప్రవ చిస్తూ ఉంటారు– అమెరికా తరహా అధ్యక్ష ఎన్నికలు, పాలనా పద్ధతి భూగోళమంతా పాటిస్తే ప్రపంచపు అన్ని రుగ్మతలకు అదే సంజీవని అని. అదెలాగో వారెప్పుడూ విప్పి చెప్పరు గాని, కొంచెం విడమరచి చూస్తే అదెంత బూటకమే యిట్టే తేలిపోతుంది. ప్రపంచంలో ఎక్కడా, ఏ దేశంలోనూ డబ్బుల పోగువేతతో ఎన్నికల తతంగం మొదలవ్వదు. డబ్బులు వెదజల్లని పార్లమెంటరీ లేక అధ్యక్ష తరహా ఎన్నికల తతంగం ప్రపంచమంతా వెదికినా కనిపించదు గాని, అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రత్యేకత ఏమంటే.. అది అసలు డబ్బుల పోగేతతోనే మొదలౌతుంది. ఇంకా వింతేమిటంటే ఈ డబ్బుల పోగేతను అద్భుతమైన ప్రజాస్వామ్యంగా శ్లాఘిస్తూ అందమైన ప్రచార విన్యాసాలు, ఆర్భాటాలు జరపడం.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో సంఖ్య రీత్యా ఎక్కువ ప్రత్యక్ష ఓట్లు సంపాదించుకున్నంత మాత్రాన, ఏ అభ్యర్థి, ఆటోమేటిక్‌గా అమెరికా అధ్యక్షుడు కాలేడు. 538 ఎలెక్టోరల్ ఓట్లు కల్గి ఉన్న తికమక ఎలెక్టోరల్ కాలేజ్ అనే గుహలోనికి ప్రవేశించి మెజారిటీ పొంద కలిగిన అభ్యర్థే అధ్యక్షుడౌతాడు. మరిక అమెరికాలో ప్రజల ఓట్లకు విలువేమున్నట్లు?

పెట్టుబడుల, ధనపతుల, సామ్రాజ్యవాదుల ముఠా ఎలెక్టోరల్ కాలేజీ రూపంలో జాగరూకత వహిస్తుంది, పొరపాటున అమెరికా సమాజ ఆధిపత్యానికి గాని, అమెరికా ప్రపంచ ఆధిపత్యానికి గాని ఎట్టి పరిస్థితుల్లోనూ ముప్పు వాటిల్లకుండా ఉండేట్లు అది అధ్యక్ష ఎన్నికకు చెక్ పెడుతుంది. పెట్టుబడికి, సామ్రాజ్యవాదానికి ఏజెంటుగా కాక ఇతరత్రా సమాజ శ్రేయో పోకడులున్న అభ్యర్థి పొరబాటున కూడా అమెరికా అధ్యక్షుడు కాకుండా అది కట్టుదిట్టం చేస్తుంది.

2016 అమెరికా అధ్యక్షుని ఎన్నికల రణరంగంలో, ధనరాసుల విన్యాసాల మధ్య, ప్రత్యర్థుల ప్రచార హేళీ ఆర్భాటాలు సద్దుమణిగి చివరికి అధ్యక్ష పోటీలో డెమోక్రటిక్ పార్టీ నామినీగా హిల్లరీ క్లింటన్, రిపబ్లికన్ పార్టీ నామినీగా డొనాల్డ్ ట్రంప్ స్థిరపడ్డారు. అమెరికాకు తొలి మహిళా అధ్యక్షురాలిగా డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి హిల్లరీ క్లింటన్ అధికార పగ్గాలను చేజిక్కించుకుంటుందా? లేక ఏ రాజకీయ అనుభవము లేని రియల్ ఎస్టేట్ టైకూన్, రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడవుతాడో తెలియడానికి 2017 జనవరి 8 వరకు వేచి చూడాల్సిందే!

అమెరికా అధ్యక్ష పోటీలో అభ్యర్థులుగా ఇంతటి ఘన చరిత్ర కలిగిన వ్యక్తులను అమెరికా ప్రజలు ఎలా అంగీకరిస్తున్నారు అని ప్రశ్నించుకుంటే దొరికే జవాబు ఒక్కటే! అమెరికా అధ్యక్ష ఎన్నికలు అమెరికా ప్రజా సమూహాల చేతుల్లో ఏ మాత్రం లేవనేదే ఆ జవాబు. అమెరికా ప్రజలు నిరంతరం ఓ భ్రమలో తేలియాడుతూ ఉంటారు. అదేమంటే అమెరికా ఓ పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ అని, దానికి తామే అధినాథులమని అనుకోవడం. బహుశా తాము నిమిత్తమాత్రులమని, గుప్పెడు అమెరికా కార్పొరేట్ దిగ్గజాలకు ఊడిగం చేస్తున్నామనే విషయం వారికి తెలిసినప్పటికీ, ప్రపంచంలో అత్యంత దుర్మార్గమైన అమెరికన్ సామ్రాజ్యవాద వ్యవస్థతో రాజీపడడం తప్ప తమ ముందు వేరే ప్రత్యామ్నాయమే లేదనే రాజీ ధోరణే దీనికి కారణం కావచ్చు.


2017 జనవరి ఎనిమిది నాటికి అమెరికా అధ్యక్షుడుగా రాబోయే వ్యక్తి జాక్ అయినా, జిల్ అయినా, మహిళామణి హిల్లరీ అయినా, మహితాత్ముడు డొనాల్డ్ అయినా ప్రపంచ శ్రామిక ప్రజలకు చూపించేది నరకమే అని ఆఫ్రికా, లాటిన్ అమెరికా, మధ్య ఆశియా, కొరియా, ఫిలిప్పీన్స్, రష్యా, చైనా, ఆఫ్ఘనిస్తాన్ ఇండియా, పాకిస్థాన్ ఇత్యాది దేశాల్లో నిత్యం అమెరికా రగిలిస్తున్న రాజకీయ ఆర్థిక సైనిక కుట్రల కాష్టాలు చెప్పకనే చెబుతున్నాయి. ఇక ప్రపంచ ప్రజలకు పోరుదారి తప్ప వేరే దారి ఏముంది?

– బి.ఎస్. రాజు


సమానత్వం వర్సెస్ న్యాయం




అందరికి సమాన అవకాశాలు.
సమాన పరిగణన.
కాని కొందరికి అందని దృశ్యం




సమాన అవకాశాలు దొరకడం కోసం
భిన్నమైన సౌకర్యాలు.
సమానత్వ పరిగణన.
అయినా అసమానతలు



ఎవరి సహాయమో, ఎవరో అవకాశం
కల్పించడమో లేకుండా అసలు
అసమానత పునాదినే తొలగించడం.
అందరికీ అందే దృశ్యం



❖ **ఒకానొక భ్రమ భవిష్యత్తు** – మతంపై మనోవిశ్లేషణాత్మక పరిశోధన – సిగ్మండ్ ఫ్రాయిడ్ – అనువాదం: ఆనందేశి నాగరాజు – నవచేతన పబ్లిషింగ్ హౌస్ – 64 పేజీలు, 1/8 డెమీ, రు. 40




❖ **సామాజిక జీవనంలో వైజ్ఞానిక స్పృహ** – డా. దేవరాజు మహారాజు – నవచేతన పబ్లిషింగ్ హౌస్ – 103 పేజీలు, 1/8 డెమీ, రు. 70


పై రెండు ప్రతులకు: నవచేతన పబ్లిషింగ్ హౌస్, గిరిప్రసాద్ భవన్, జి.ఎస్.ఐ పోస్టు, బండ్లగూడ, (నాగోల్), హైదరాబాద్ – 500 068; ఫోన్ నెం. 040–24224453




❖ **సైన్స్ వాచ్** – (సైన్స్‌తో ముడిపడ్డ సామాజిక అంశాల విశ్లేషణ) – నాగసూరి వేణుగోపాల్ – ఎన్.కె. పబ్లికేషన్స్ – 159 పేజీలు, 1/8 డెమీ, రు. 70, ప్రతులకు: ఎన్.కె. పబ్లికేషన్స్, సమీర రెసిడెన్సి, రాజ్యలక్ష్మి థియేటర్ దగ్గర, విజయనగరం; ఫోన్: 9440343479




❖ **మృత్యుంజయులు మొద్దుగుట్ట అమరులు** – అమరుల బంధుమిత్రుల సంఘం ప్రచురణ – 39 పేజీలు, 1/8 డెమీ, రు. 20, ప్రతులకు: కొడకంచి నర్సన్న, మచ్చబొల్లారం, అల్వాల్, సికింద్రాబాద్



❖ **తెలంగాణ స్వరూపం** – సంస్కృతి–సాంప్రదాయాల కలయిక – మండల జంపయ్య – 184 పేజీలు, 1/8 డెమీ, రు. 100, ప్రతులకు: మండల జంపయ్య, ఇ. నెం. 5–21, గ్రామం: పో: శివరాంపల్లి, మం: సైదాపూర్, జి: కరీంనగర్; ఫోన్: 9912916836



❖ **అభినవాంధ్ర సభ – 1933** – బరంపురం – (ఆధునిక సాహితీ రూపకం) – డా. తుర్లపాటి రాజేశ్వరి – 47 పేజీలు, 1/8 డెమీ, రు. 75, ప్రతులకు: డా. తుర్లపాటి రాజేశ్వరి, ఎం.ఐ.జి – 18, స్టేజి – 1, నీలకంఠనగర్, బ్రిట్ కాలనీ, బరంపురం, ఒడిశా – 760002; ఫోన్: 0680–2261783/08093520819



❖ **నా లక్ష్యం – నా గమ్యం** – కవితా సంపుటి – గులాబీల మల్లారెడ్డి – జై భారత్ – జై హింద్ ప్రచురణలు – 86 పేజీలు, 1/8 డెమీ, రు. 100, ప్రతులకు: జి.ఎం.ఎర్. పటేల్, ఇ. నెం. 3–1–706, వావిలాలపల్లి, కరీంనగర్ – 505001; ఫోన్: 9440041351/9491643263




❖ **చెరుగ్గడ** – రెక్కలు – 4 – ఎం.కె. సుగమ్‌బాబు – న్యూలైఫ్ ప్రజంటేషన్స్ ప్రచురణలు – 120 పేజీలు, 1/8 డెమీ, రు. 100, ప్రతులకు: న్యూలైఫ్ ప్రజెంటేషన్స్, 502 – సాయితేజ ఎన్‌క్లేవ్, సురారం క్రాస్ రోడ్స్, హైదరాబాద్ – 500055;




❖ **చైనా విప్లవం – పాఠాలు** – పి. సూర్యం – వాయిస్ ఆఫ్ న్యూడెమోక్రసీ ప్రచురణ – 50 పేజీలు, 1/8 డెమీ, రు. 30, ప్రతులకు: వాయిస్ ఆఫ్ న్యూడెమోక్రసీ, మార్ఫ్ భవన్, 658, విద్యానగర్, 7వ లైన్, హైదరాబాద్ – 500 044




❖ **గాలి అద్దం** – ఎం.ఎస్. నాయుడు – వాసిరెడ్డి ప్రచురణలు – 182 పేజీలు, 1/8 డెమీ, రు. 120, ప్రతులకు: వాసిరెడ్డి పబ్లికేషన్స్, బి–2, టెలికమ్ క్వార్టర్స్, కొత్తపేట, హైదరాబాద్ – 500 060, ఫోన్ నెం. 9000528717




❖ **ద్వీపకూటమి**– అనంతు – ప్రేమలేఖ ప్రచురణ – 87 పేజీలు, 1/8 డెమీ, రు. 200, ప్రతులకు: నామాడి శ్రీధర్, ఇ.నెం. 3–129, అంబాజీపేట, తూర్పుగోదావరి జిల్లా – 533214, ఆంధ్రప్రదేశ్; ఫోన్ నెం. 9396807070



❖ **గెరిల్లా అమ్మ** – కామ్రేడ్ నవత యాదిలో – అమరుల బంధుమిత్రుల సంఘం ప్రచురణ – 32 పేజీలు, 1/8 డెమీ, రు. 20, ప్రతులకు: పద్మకుమారి, డోర్ నెం. 50–348–ఎల్–19బి2, అరోరానగర్, కర్నూలు –2



❖ **నది పలికిన వాక్యం** – కవిత్వం – విలాసాగరం రవీందర్ – సాహితీ సోపతి ప్రచురణ – 146 పేజీలు, 1/8 డెమీ, రు. 100, ప్రతులకు: బసబత్తిని రమాదేవి, ఇ. నెం. 8–5–599/3, పోచమ్మవాడ, కోతిరాంపూర్, కరీంనగర్ – 505001



❖ **అంబేద్కర్ తత్వశాస్త్రం** – (అంబేద్కర్, సోక్రటీస్, ప్లేటో, బుద్ధుడు – తులనాత్మక పరిశీలన), డా. కత్తి పద్మారావు, లోకాయత ప్రచురణలు 2016, 463 పేజీలు, 1/8 డెమీ, రు. 500,



❖ **తెలుగు సాహిత్య చరిత్ర** – బాషా, సామాజికత, కులాధిపత్యం, డా. కత్తి పద్మారావు, లోకాయత ప్రచురణలు 2016, 528 పేజీలు, 1/8 డెమీ, రు. 500



❖ **దళితుల చరిత్ర** – ఐదవ భాగం – డా. కత్తిపద్మారావు, లోకాయత ప్రచురణలు 2016, 243 పేజీలు, 1/8 డెమీ, రు. 250

పై మూడు ప్రతులకు: కత్తి స్వర్ణకుమారి, లోకాయత ప్రచురణలు, లుంబినీ వనం, అంబేద్కర్ కాలనీ, పొన్నూరు, గుంటూరు – 522124; ఫోన్ నెం. 9849741695

గుజరాత్ దళితుల ఆత్మగౌరవ పోరాటం

అగ్రకుల దురహంకారుల దాడులు, వారికి అండగా ఉంటున్న పాలకుల విధానాలతో విసిగి వేసారిపోయిన దళితులు తమ ఆత్మగౌరవ పోరాటంలో విజయం సాధించే వరకు ఐకమత్యంగా పోరాటం సాగించాలని అంటున్నారు **పి.వి. రమణ**

'కులవ్యవస్థ అసమానత్వాన్ని ప్రబోధిస్తుంది. కులం చట్రంలో కొంతమందిని నిరంతరం బానిసలుగా మార్చి మనిషి హోదాని నిషేధిస్తుంది. మనుషులుగా బతకాలన్న స్పృహను, ఆత్మగౌరవ చైతన్యాన్ని దళితులు ఏమాత్రం కనబర్చినా మరింత వికృతమైన దాడులకు పౌర సమాజం పాల్పడుతోంది. ప్రభుత్వాలు హంతకులు, ఆత్యాచార నేరస్తులకే కొమ్ము కాస్తున్నాయి'. 'ఈ దుర్మార్గపు పరిస్థితుల్లో అవమానాలను, దాడులను, హత్యాకాండను సహించి తలవంచుకు బతకలేక, మనిషితనం కోసం తలెత్తితే ఎదురయ్యే దారుణమైన దాడుల్లో చావలేక ఆ చావు బతుకుల పెనుగులాటలో తల్లడిల్లిపోతున్న దళితులు ఇంకానా, ఇకపై సాగదు అంటూ ముందుకు కదులుతున్నారు'.

జూలై 11న అహ్మదాబాద్‌కు 360 కిలోమీటర్ల దూరంలో ఉన్న గిరి సోమనాథ్ జిల్లా, ఉనా తాలూకాలో మోతా సమధియాలా గ్రామంలో చమర్లు ఎక్కువగా ఉండే వాడకు కొంతమంది వచ్చి తాము బేడియా గ్రామం నుండి వచ్చామని, తమ ఇంటిలో ఒక ఆవు చనిపోయిందని దానిని తీసుకెళ్లాలని అడిగారు. కొంతమంది దళిత యువకులు వారి వెంట వెళ్లి చనిపోయిన ఆవును బండిలో తీసుకువచ్చి బీడుభూముల్లో ఆవు చర్మాన్ని వలుస్తుండగా, రెండు వాహనాలలో ఆధిపత్య కులానికి చెందిన దాదాపు 35 మంది దాడి చేసి ఆవును చంపారంటూ వారు సమాధానం చెప్పేలోపునే తమతో తెచ్చుకున్న ఐరన్ రాడ్‌లతో కొట్టడం ప్రారంభించారు. నలుగురు దళితుల్ని జీపుకు కట్టేసి ఉనా పట్టణానికి తీసుకువచ్చి వారిని కొడుతూ బట్టలు విప్పి నగ్నంగా తిప్పారు. గొలుసులతో బండికి కట్టి ఈడ్చారు. ఆవులను అగౌరవ పరిస్తే ఇదే గతి పడుతుందని హెచ్చరించారు. ఇది చాలదన్నట్లు వారు చేసిన చర్యలన్నింటినీ వీడియోగా తీసి ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేసారు. ఇంత జరుగుతున్నా దగ్గరలోనే ఉన్న పోలీసులు వీటిని ఆపడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదు.

చనిపోయిన ఆవు చర్మాన్నే తాము వలుస్తున్నామని దళితులు ఎంత మొత్తుకున్నా వారు లెక్కపెట్టలేదు. పైగా అక్కడ ఉన్న ఒక ముస్లిం యువకునితో దళితులను కొట్టించారు. ఈ తతంగమంతా పట్టణంలో ఉన్న వేలాది మంది చూసారు. కాని ఎవ్వరూ ఆపలేదు. ఇంత దుర్మార్గంగా దాడిచేసి అవమానపరచడంతో తట్టుకోలేని దళిత యువకులు ఆత్మహత్యకు పూనుకున్నారు. గుజరాత్ ఇతర ప్రాంతాలలో కూడా ఇటువంటి దాడులే జరుగుతుండడం వల్ల ఆ ప్రాంతాల దళితులలో అణగి ఉన్న ఆగ్రహ జ్వాలలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. కొన్ని చోట్ల ఆత్మహత్యా ప్రయత్నాలు కూడా జరిగాయి. జూన్ 19న ఆత్మహత్యా ప్రయత్నం చేసిన మోగేష్ హీరాబాయ్ సోలంకి (25) 31న ప్రాణాలు కోల్పోయాడు. నిజానికి దళితులు చంపినట్లుగా చెప్పబడుతున్న ఆవు గిర్ అడవులలో సింహాల దాడిలో చనిపోయిందని సిఐడి పరిశోధనలో తేలింది. కాని అనేక చోట్ల చనిపోయిన ఆవులను దళితులే చంపారని, తిన్నారని, చర్మం వలుస్తున్నారని జరుగుతున్న అబద్ధపు ప్రచారాలకు విసిగిపోయిన దళిత సమూహాలు రోడ్లమీదకు వచ్చాయి. 'ప్రాణం పోయినా ఆవులు పవిత్రమంటున్న మీరు వాటిని మీ దగ్గరే ఉంచుకోండి' అని గోవుల కళేబరాలను జిల్లా ప్రభుత్వ కార్యాలయాల దగ్గర, కొన్ని రోడ్లజంక్షన్ల దగ్గరా పడేసారు. దళితులపై దాడులు ఆగేంత వరకూ చచ్చిన పశువులను ముట్టుకునేది లేదని హెచ్చరికలు కూడా చేసారు.

బిజెపిలో చేరిన దళిత నాయకుడు, ప్రస్తుతం ఎంపి ఉదిత్‌రాజ్ ఉనా దాడిని ఖండిస్తూ 'దళితులపై దాడులు పెరగడమనేది ఒక సత్యం. ఇవి నిజంగా దళితులకు చాలా చెడ్డరోజులు. రోడ్ల మీద ప్లాస్టిక్ లాంటి పదార్థాలు తిని వందలాది ఆవులు చనిపోతున్నపుడు ఈ గోసంరక్షకులు ఏం చేస్తున్నారు. గుజరాత్ రోడ్లమీద చనిపోయిన ఆవులకు శాస్త్రోక్తంగా అంత్యక్రియలు ఎందుకు చేయరు' అని ప్రశ్నించారు. కానీ దాడులు ఎందుకు, ఎవరి కారణంగా పెరుగుతున్నాయో వివరించలేక పోయారు.

హైదరాబాద్‌లో బిజెపి ఎంఎల్ఎ రాజాసింగ్ గుజరాత్‌లో దళితులపై గో సంరక్షకుల దుర్మార్గపు దాడిని అభినందిస్తూ గో హంతకులకు సరైన గుణపాఠం చెప్పారని, ఆవులను చంపేవారికి, గో మాంసం తినేవారికి ఇదే గతిపడుతుందని హెచ్చరించారు. దేశానికి, ప్రజలకు సేవ చేయడానికి ఇటువంటి మంచి పనులు నిరంతరం చేయాలని గోసంరక్షకులను కోరారు. ఒకవైపు 'గో సంరక్షకుల ముసుగులో కొందరు హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని, వారంతా సంఘ వ్యతిరేక శక్తులని' ప్రధాని మోదీ, మరో వైపు కేంద్రమంత్రి వెంకయ్య నాయుడు 'గోవు పేరుతో ఏ ఒక్కరిపై దాడి చేసినా హిందువు అనిపించుకోరని, ఆవు పేరుతో హత్యలేమిటని' ప్రకటిస్తుండగా ఇంత బాహాటంగా ఆ పార్టీ ఎంఎల్ఎ సంఘవ్యతిరేక శక్తులను సమర్థిస్తున్నా ఎటువంటి చర్యలూ తీసుకోక పోవడం వారి మాటల్లోని కపటత్వానికి నిదర్శనంగా భావించవచ్చు.

దేశవ్యాప్తంగా దళితులపై పెరుగుతున్న దాడులు

మే 2016లో అమేరి జిల్లా, రాజులా గ్రామంలో ఆవును చంపారని గోసంరక్షక దళం దళితులపై దాడిచేసి వారి కాళ్లు చేతులు విరిచేసారు. ప్రేమ్ భాయి రాథోడ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తే అతని మాటలు నమ్మమని పోలీసులు ఫిర్యాదును రికార్డు చేయలేదు.

జూలై 10, 2016 న కర్ణాటక, చిక్‌మగులూర్ జిల్లా, శాంతాపురం గ్రామంలో దొంగతనం చేసి ఆవును చంపి వలుస్తున్నారనే నెపంతో ఐదుగురు దళితుల్ని కాళ్లూ, చేతులూ విరిగేటట్లుగా తీవ్రంగా కొట్టారు. పైగా దొంగతనం కేసులో ముగ్గురు దళితుల్ని అరెస్టు చేసారు. నిజానికి అది ఆవు కాదని గ్రామంలోనే ఉన్న వ్యక్తి తమకు చనిపోయిన ఎద్దును అప్పగిస్తే దానిని ఒలుస్తున్నామని చెపుతున్నా వినిపించుకోకుండా కొట్టారు.

జూలై 22, 2016 బీహార్, ముజఫర్ పూర్ జిల్లా, బాబూతొలా

గ్రామంలో మోటారు సైకిల్ దొంగతనం ఆరోపిస్తూ ఇద్దరు దళిత యువకులు రాజీవ్‌కుమార్ పాశ్వాన్, మున్నా పాశ్వాన్‌లను ముఖేష్ ఠాకూర్, అతని అనుచరులు వారిని ఓ గదిలో పెట్టి తీవ్రంగా కొట్టడమే కాకుండా వారినోటిలో మూత్రం పోసారు. జూలై 29, 2016న ఉత్తరప్రదేశ్, మెయిన్‌పురి జిల్లా, లకినీపూర్ గ్రామంలో భరత్‌సింగ్, అతని భార్య మమతలు తనకు 15 రూపాయల బాకీ తీర్చలేదని కిరాణా షాపు యజమాని అశోక్ మిశ్ర వారిద్దరినీ గొడ్డళ్లతో నరికి చంపాడు.

మహారాష్ట్ర, షిర్డీలో సాగర్ షజ్వాల్, నర్సింగ్ విద్యార్థి తన మొబైల్‌లో అంబేద్కర్‌ను కీర్తిస్తూ పాడిన పాటను "నువ్వెంత అరిచినా, భీమ్‌రావ్ కోట అబేధ్యం" రింగ్‌టోన్‌గా పెట్టుకున్నాడు. హోటల్‌లో తనకు ఫోన్ వచ్చినప్పుడు ఆ రింగ్‌టోన్ విన్న కొంతమంది యువకులు అభ్యంతరం చెప్పారు. దాంతో గొడవ జరిగింది. చివరకు ఆ యువకులు సాగర్ తల మీద సీసాతో కొట్టి బైక్‌మీద దగ్గరలోనే ఉన్న అడవిలోకి తీసుకెళ్లి కిందపడేసి బైక్‌తో తొక్కించి చంపారు.

తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం రూరల్ మండలం, మధురపేట గ్రామంలో ఆగస్టు 8న కరెంట్ షాక్‌కు గురై చనిపోయిన ఆవును ఖననం చేసే బాధ్యతను జానకిపేటకు చెందిన దళితులకు అప్పగించారు. స్మశాన వాటికలో ఆవు చర్మం వలుస్తుండగా తమ ఆవులను దొంగిలించి చంపేసారని ఆరోపిస్తూ దళితులైన ఎలీషా, వెంకటేశ్వరరావు, లక్ష్మణకుమార్, ప్రేమకుమార్‌ల పై దాడి చేసి విచక్షణా రహితంగా కొట్టారు. ఎలీషాను చెట్టుకు కట్టి మరీ కొట్టారు. నిజానికి దొంగిలించ బడ్డవిగా ఆరోపించిన ఆవులు క్షేమంగానే ఉన్నాయని తరువాత తెలిసింది.

ఆగస్టు 17న కర్ణాటక, ఉడిపి గ్రామంలో పశువుల రవాణా పనిని నిర్వహించుకుంటున్న బి.జె.పి. కెంజూర్ గ్రామ మాజీ ప్రెసిడెంట్ అయిన ప్రవీణ్ పూజారి, తాను ఆవులను కేవలం రవాణా మాత్రమే చేస్తున్నానని, వాటిని చంపడానికి తీసుకెళ్లడం లేదని ఎంత మొత్తుకున్నా వినకుండా, హిందు జనజాగ్రుతి సంస్థకు చెందిన 30 మంది గూండాలు దాడి చేసి తాడుతో కట్టి ఇనప రాడ్లతో కొట్టి చంపారు. తరువాత దగ్గరలోనే ఉన్న స్కూల్ ఆవరణలో పడేసి పోయారు.

దళితులపై అగ్రవర్ణాల దాడులు/ కేసులు

నేరాలు	2009	2010	2011	2012	2013	2014
దళిత వ్యతిరేక నేరాలు	33,594	32,712	33,719	33,655	39,408	47,064
దళిత స్త్రీలపై అత్యాచారాలు	1346	1349	1557	1576	2073	2237
హత్యలు	624	570	673	651	676	744

2001లో దళితులలో అక్షరాస్యత 34.76 శాతం (జాతీయ సరాసరి 65.38 శాతం)

2011లో దళితులలో అక్షరాస్యత 66.10 శాతం (జాతీయ సరాసరి 74.04 శాతం)

ఈ విధంగా దళితులలో పెరుగుతున్న విద్యాధికృతను కూడా సహించలేని అగ్రవర్ణాల దుర్మార్గాలు పెరిగిపోతున్నాయి.

ముస్లింల సామాజిక, ఆర్థిక పరిస్థితులను విశ్లేషించి వారి సంక్షేమం కోసం చేపట్టవలసిన కార్యక్రమాలను సచార్ కమిటీ నివేదిక ఇచ్చింది. దానిని అమలు చేయడానికి ఏర్పాటు చేసిన కమిటీకి నాయకత్వం వహించిన ప్రొఫెసర్ అమితాబ్ కుండు "2013లో దళితుల పరిస్థితి ముస్లింల కన్నా దారుణంగా ఉంది. దేశంలో మొత్తం ఆదివాసీల జనాభా లో 44.8 శాతం, దళితుల జనాభాలో 33.8 శాతం దారిద్ర్య రేఖకు దిగువన ఉండగా 2011-12 జనాభా లెక్కల ప్రకారం మొత్తం ముస్లిం జనాభాలో 30.8 శాతం దారిద్ర్య రేఖకు దిగువనే ఉన్నారని తెలిపారు.

దళితులపై పెరిగిన దాడుల కేసులు 2014లో 47,044 ఉండగా 2015 లో 54,355కి పెరిగాయి. "దళితులపై జరిగిన నేరాలలో దేశవ్యాప్తంగా శిక్షపడిన వారి సరాసరి - 22 శాతం కానీ, గుజరాత్‌లో మొత్తం కేసులలో శిక్షపడిన వారి శాతం కేవలం 2.95 శాతం మాత్రమే" అని నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ కాస్ట్స్ చైర్మన్ పి.ఎల్. పునియా అన్నారు. దీనిని బట్టి ప్రధాని మోదీ మోడల్ రాష్ట్రం గుజరాత్‌లో ఎంత భారీ స్థాయిలో దళితులపై విచక్షణ కొనసాగుతుందో అర్థమౌతుంది.

పరిస్థితి ఇలా ఉంటే పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తమ పరిపాలనలో దళితులపై దాడులు తగ్గాయని ప్రకటించారు. ఆయనిచ్చిన లెక్కల ప్రకారం 2013లో 39,346, 2014లో 40,300, 2015లో 38,564 దళితులపై కేసులు రికార్డయ్యాయని చెప్పారు.

గుజరాత్ రాష్ట్ర ముఖ్యకార్యదర్శి జి.ఆర్. గోరియా 'ఈ గోసంరక్షకులుగా ప్రకటించుకుంటున్న వారిలో అధికశాతం గూండాలు, రౌడీలు. గుజరాత్‌లో దాదాపు 200 గ్రూపులు పనిచేస్తున్నాయి. వీరు చట్టాన్ని తమ చేతులలోకి తీసుకుని ఇష్టానుసారం గూండా గిరి చెలాయిస్తున్నారు. వీరికి రాష్ట్రంలో కింది స్థాయి పోలీసు అధికారులు సహకరిస్తున్నారు' అని ప్రకటించారు. నవ సర్జన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 1589 గ్రామాలలో 2007 నుండి 2010 వరకు జరిపిన అధ్యయనంలో అనేక జిల్లాల్లో అంటరాని తనం, తీవ్రమైన విచక్షణ కొనసాగుతున్నట్లుగా రుజువైంది.

గుజరాత్‌లో అనేక జిల్లాలలో దళితులపై జరుగుతున్న నేరాలను ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం కింద కాకుండా ఇతర సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేయడం ఎక్కువగా జరుగుతుందని ఒక అధ్యయనంలో తేలింది. దీనివలన శిక్షలు పడకుండా తేలికగా తప్పించుకుంటున్నారు.

గుజరాత్ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు కొనసాగాయి. జూలై 21న రాష్ట్రమంతటా బంద్ జరిగింది. పలు ప్రాంతాలలో బస్సులు తగలబడ్డాయి. ఘర్షణలలో ఒక పోలీసు కానిస్టేబుల్ ప్రాణం కూడా పోయింది. 'మాకెందుకీ రోత పని, ఈ పని చేసి మేమెందుకు తన్నులు తినాలి, చావాలి, మాకు భూములు ఇవ్వండి. ఈ పనులు వదిలేస్తాం' అంటూ నినాదాలు ఇచ్చారు.

జూలై 31న, గుజరాత్ రాష్ట్రానికి చెందిన దాదాపు 30 దళిత ప్రజాసంఘాలు అహ్మదాబాద్‌లో 10 వేల మందితో భారీ ప్రదర్శనలు జరిపారు. వీరికి జమాయిత్-ఎ-హింద్ లాంటి ముస్లిం సంస్థలు కూడా మద్దతునిచ్చాయి. దళితుల పోరాటాన్ని బలపరుస్తూ వారి నాయకులు కూడా పాల్గొన్నారు. సభలో 'ప్రభుత్వం మాకు రక్షణ కల్పించలేక పోయిందని రుజువైపోయింది. అగ్రకులాల దుర్మార్గపు దాడులను ఎదుర్కోవడానికి తమకు ప్రభుత్వం ఆయుధాలు ఇవ్వాలని, ఇకమీదట వీధుల్లో చనిపోయే పశువుల కళేబరాలను ముట్టుకోబోమని, భరించినంత కాలం భరించామని, ఇక మీదట మావల్ల కాదని, మాపై దాడి చేసే అగ్ర వర్ణాల వారికి తగిన బుద్ధి చెబుతామని' జాయింట్ ఫ్రంట్ కన్వీనర్ జిగ్నేష్ మేవాని ప్రకటించారు.

'దళిత అస్మిత యాత్ర' పేరున అహ్మదాబాద్ నుండి ఆగస్టు 4న ప్రారంభమైన యాత్ర 400 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఉనా పట్టణానికి ఆగస్టు 14న చేరుకుంది. స్వాతంత్ర్య దినోత్సవం నాడు కులపరమైన విచక్షణకు, అగ్రకులాల దుర్మార్గపు దాడులకు వ్యతిరేకంగా

మోడీ పాలనలో వర్ధిల్లుతున్న మనువాదం

***ప్రజాస్వామ్య దేశంలో అందరూ సమానమన్న రాజ్యాంగ భావనను విస్మరించి ఆధిపత్య వర్గాలు కులం పేర, కులవృత్తుల పేర దళితులపై అణచివేత, హింస అమలు చేస్తున్నాయనీ, వారిపై తిరుగుబాటు చేయాల్సిన సమయం వచ్చిందనీ అంటున్నారు* బి. రామకృష్ణ**

ఒకప్పటి వైదిక, బ్రాహ్మణ మతం నేడు హిందూ మతంగా రూపుదిద్దుకొని దేశమంతా తానేనని, ఈ దేశం తనదేనని హుకూం జారీచేస్తున్నది. ఒకప్పుడు అల్ప సంఖ్యగా ఉండి నేడు పెత్తనం చెలాయిస్తున్నది. తన అధికారం కిందికి బహుజనులను, దళితులను, ఆదివాసులను ఉత్పత్తి చేసే శ్రామికవర్గాలను లాక్కుంటూ అసమానత్వాన్ని ఎత్తిపడుతున్నది. మనుషుల మధ్య కృత్రిమ విభజనను చేసి వాటికి సాధికారత కల్పించే ప్రయత్నంలో ఇది వ్యక్తమవుతున్నది. కొందరిని పుట్టుకతోనే అసమానులుగా బతుకంతా బంధీఖానాలో ఉండిపోయేలా మనుస్మృతులు శాసనాలు చేశాయి. ఈ దుర్మార్గమైన మనుస్మృతిని అంబేద్కర్ స్వయంగా తగలబెట్టాడు. ఆ మనుస్మృతిని అమలు చేయించేందుకు సంఘ్ పరివారం కంకణం కట్టుకున్నది. సంఘ్ పరివార్ రూపకర్తలు సావర్కర్, గోల్వాల్కర్, హెగ్డేవార్‌లు చచ్చి చాన్నాళ్లైనా దళితులపై, ముస్లింలపై జరుగుతున్న దాడులను వీక్షిస్తూ తాము ప్రచారం చేసిన హిందూ జాతీయవాదం విలసిల్లుతున్నందుకు ముసిముసి నవ్వుల్లో మునిగి పోతుంటారు కాబోలు.

పాయికానాలు శుభ్రం చేయడం వాల్మీకి కులస్తులకు ఒక ఆధ్యాత్మిక అనుభవమని పుస్తకాలు రాసి వివరిస్తుంటారు కొందరు. ఆ అనుభవాన్ని బ్రాహ్మణులను, ఇతర అగ్రకులాల వారిని పొందమని కూడా చెప్పవచ్చు కదా. పుట్టకముందే, పుట్టుకతోనే మీమీద తెలియని, కనిపించని మచ్చవేసి మీరు ఎల్లప్పుడు కింది స్థాయిలోనే ఉంటూ మీపై వారికి ఊడిగం చేస్తూ తలదించుకుని గౌరవనీయులుగా పడి ఉండమన్న వాదం నేడు దళితులపై దాడుల్లో కనిపిస్తున్నది. స్వతంత్రంగా ఎదుగుతారా? ఈ వాదం కత్తులు దూస్తుంది. తలెత్తుకుంటారా తెగనరకడానికి శివులు, సేనలు, వాహినులు సిద్ధంగా ఉంటారు. వారికి పాలనాధికారం తోడైతే కల్లు తాగిన కోతులు అనే నానుడి గుర్తుకు రాకమానదు. సాటి మనుషులను మనుషులుగా గుర్తించకుండా, జంతువులకన్నా హీనంగా చూసే దుర్మార్గమైన మత వ్యవస్థను అంబేద్కర్ తీవ్రంగా నిరసించాడు. ప్రతి మనిషికి ఒకే విలువ, గౌరవం కోసం జీవితాంతం కృషి చేశాడు. సంవాదాలను చేశాడు. సిద్ధాంతాలను ప్రతిపాదించాడు. విస్తృతమైన సాహిత్యాన్ని సృష్టించాడు. లోతైన పరిశోధనలు, అధ్యయనాలు చేశాడు. పూలే, పెరియార్

జరిగిన సభలో 'జరుగుతున్న విచక్షణను వివరిస్తూ ఇకమీదట ఇటువంటి అన్యాయాలను సహించమని గ్రామాలలో దళితులలో దళితులు శపథం చేస్తున్నారు' అని 2002 లో గుజరాత్ ఊచకోతలో ప్రజల హక్కుల కోసం పోరాడిన ముకుల్ సిన్హా కుమారుడు ప్రతీక్ పేర్కొన్నారు. ప్రతీక్ తన తల్లి నిర్జరీతో సహా ఈ యాత్రలో పాల్గొన్నారు.

'ఈ యాత్ర దళితుల విముక్తికి దారి తీయాలి. ఈ పోరాట ఉత్తేజం భారతదేశ దళితులందరికీ మార్గదర్శకం కావాలి. సాంప్రదాయ పరంగా దళితులకే కేటాయిస్తున్న పారిశుధ్య పనులు, మురుగు కాల్వలు శుభ్రం చేయడం, చనిపోయిన పశువులను ఖననం చేయడం లాంటి పనులు ఇకమీదట వదిలేయాలని మా సోదరులను చైతన్యపరుస్తున్నాం. 2012లో ముగ్గురు దళితుల్ని కాల్చి చంపిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని యాత్ర నిర్వహణా బాధ్యతలు చేపట్టిన జిగ్నేష్ మావాని ప్రకటించారు. ఈ యాత్రలో గుజరాత్ మారణకాండ జరిగిన సమయంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే మోడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలబడిన ఐపిఎస్ అధికారి రాహుల్ శర్మకూడా పాల్గొన్నారు.

అహ్మదాబాద్ నగరంతో పాటు బనస్కాంత్, వడోదరా, పఠాన్ జిల్లాల్లో కూడా దళిత సమూహాలు రోడ్ల మీదకు వచ్చి హైవేలను నిర్బంధించారు. 'దళిత మానవ అధికార ఉద్యమ సంస్థ' దళిత హక్కులకై పోరాడుతూ చనిపోయిన పశువుల చర్మాలు వలవడాన్ని, తరతరాలుగా దళితులను బలిపశువుల్ని చేయడాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చింది.

ఉనాలో జరిగిన ఉన్మాదాన్ని నిరసిస్తూ ప్రఖ్యాత దళిత రచయిత, దాసీ జీవన్ ఉత్తమ సాహిత్య పురస్కార గ్రహీత అయిన అమృతలాల్ మకవానా తన పురస్కారాన్ని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చేస్తున్నట్లు ప్రకటించారు. పురస్కారంతో పాటు ఇచ్చిన 25,000 రూపాయల నగదును కూడా తిరిగి ఇచ్చేయబోతున్నట్లు తెలిపారు.

ఆగస్టు 15న ఉనాలో ప్రదర్శన, సభ అనంతరం దళిత సమూహాలు రాత్రి తమ గ్రామాలకు తిరిగి వస్తున్న సమయంలో సంతార్ గ్రామం వద్ద దారికాచి అగ్రవర్ణాలు సమూహంగా దాడి చేసి కొట్టారు. ఈ ఘర్షణలో దాదాపు 22 మందిని అరెస్టు కూడా చేసారు.

దళితుల ఆగ్రహాన్ని గుర్తించిన రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి విజయ్ రూపానీ దళితులకు రక్షణ కల్పిస్తామని, 2012లో పోలీసు కాల్పుల్లో చనిపోయిన ముగ్గురు దళితుల కేసులో కొత్తగా స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌ను ఏర్పాటు చేస్తున్నామని, చనిపోయిన వారి కుటుంబాలకు అదనంగా 20 లక్షల రూపాయల పరిహారం చెల్లిస్తామని ఆగస్టు 20న ప్రకటించవలసి వచ్చింది.

అదే రోజున అహ్మదాబాద్, దస్క్రోయి తాలూకా, బావ్డా గ్రామంలో చనిపోయిన ఆవులను ఖననం చేయమని అగ్రకులస్తులు కోరితే దానిని తిరస్కరించిన పాపానికి దినేష్ పార్మర్ అనే దళితుని కుమారుడు హర్షను తీవ్రంగా కొట్టారు. దీన్ని బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని మాయమాటలు చెప్పినా దళితులపై దాడులు అంత సులువుగా తగ్గుతాయని ఎవరూ నమ్మలేరు. కాని గుజరాత్‌లో మొదలైన దళితాగ్రహ జ్వాల కుల వ్యవస్థ దుర్మార్గాన్ని బయటపెట్టి, తమ ఆత్మగౌరవ పోరాటంలో విజయం సాధించే వరకూ కేవలం గుజరాత్‌లోనే కాకుండా దేశ వ్యాప్తంగా పోరాటం జరపాల్సి ఉంది. దేశ పీడిత ప్రజలు, మేధావులు వారి పోరాటంలో మమేకమై ముందుకు సాగాలి.

(రచయిత కార్మికోద్యమ నాయకులు) వీ

తదితరులెందరో ధర్మం పేరుమీద, మతం పేరుమీద మనుషుల మధ్య అసమానతలకు దారితీసిన వ్యవస్థపై తిరుగుబాటు లేవదీశారు. అలాంటి దుర్మార్గమైన వ్యవస్థ నేడు ఆవుల రక్షణ పేరుమీద దళితులపై, ముస్లింలపై దాడులు చేస్తున్నది.

గుజరాత్ రాష్ట్రంలోని గిర్ సోమనాథ్ జిల్లాలోని ఉనా బ్లాక్ తాలుకా లోని మోతాసమధియా గ్రామంలోని రోహిత్(చమార్) కులానికి చెందిన దళితుడు బాలుభాయి సర్వయ్య పశువుల తోళ్లను వొలిచి శుభ్రం చేసే కులవృత్తిని చేస్తుంటాడు. సంప్రదాయ కుల వృత్తిలో భాగంగానే 11 జులై 2016న సమీపంలో ఉన్న బేడియా, మోతిసరా గ్రామాల నుండి వచ్చిన ఫోన్ సమాచారం మేరకు అక్కడ చనిపోయిన ఆవులను తమ గ్రామానికి ఉదయం 10 గంటల ప్రాంతంలో తెచ్చుకున్నారు. బాలుభాయి సర్వయ్య కొడుకుతో పాటు నలుగురు రోహిత్ కులానికి చెందిన యువకులు చనిపోయిన ఆవు కళేబరాల చర్మాన్ని ఒలుస్తున్నారు. ఇదే సమయంలో అక్కడకు ఒక వాహనం వచ్చి చూసి వెళ్లిన కొద్ది సేపటికి రెండు వాహనాలు వచ్చాయి. వాటి నుండి 30 – 35 మంది కర్రలు, ఇనుప పైపులతో వచ్చారు. బతికున్న ఆవును చంపుతున్నారంటూ కులం పేరుతో, రకరకాల బూతులు తిడుతూ కొట్టడం ప్రారంభించారు. అవన్నీ చచ్చిన ఆవులని నెత్తి నోరు మొత్తుకుని చెబుతున్న ఆ యువకుల మాటలనెవరూ పట్టించుకోలేదు. ఇది తెలిసిన బాలుభాయి సర్వయ్య అతని భార్య అక్కడకు చేరుకుని కొట్టొద్దని ఎంత వేడుకున్న ఫలితం లేకపోయింది. గంటన్నరవరకు తీవ్రంగా కొడుతూనే ఉన్నారు. ఆ తరువాత నలుగురు దళిత యువకుల చొక్కాలు విప్పి వాహనంలో కూర్చోబెట్టుకుని ఉనా పట్టణం వైపుకు వెళ్లారు. బాలుభాయి వాహనం ఎక్కే ప్రయత్నం చేయగా రాడ్‌తో తలపై కొట్టడంతో పడిపోయాడు. భర్తను రక్షించుకునే ప్రయత్నం చేసిన భార్యను కూడా కొట్టారు. ఉనా వెళ్లే దారిలో వీరిని పోలీసు వాహనం కలిసింది. పోలీసులకు, దాడిచేసిన వారికి మధ్య జరిగిన సంభాషణలో వీరిని ఉనాకు తీసుకెళుతున్నట్లు చెప్పడం, పోలీసులేమో ఆవు చర్మం ఒలిచినచోటికి వెళుతున్నట్లు ఒకరికొకరు చెప్పుకున్నారు. ఉనా పట్టణానికి చేరుకున్నాక నలుగురు దళిత యువకులను వాహనం వెనుక గొలుసులతో కట్టి తిరిగి కర్రలతో, రాడ్లతో కొట్టడం మొదలు పెట్టారు. ఈ దృశ్యాలను ఎప్పటికప్పుడు ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేశారు. బస్టాండ్ నుండి పోలీస్‌స్టేషన్ వరకు వారిని ఇలాగే రోడ్లపై తీసుకెళ్లారు. ఈ వాహనం వెనుక డి.డి.03.ఎఫ్.1294నెంబరుతో పాటు గిర్‌సోమనాథ్ జిల్లా శివసేన అధ్యక్షుడు అని రాసి ఉందని, కొట్టినవారంతా శివసేన కార్యకర్తలుగా చెప్పుకున్నారని దళిత హక్కుల కార్యకర్తల నిజనిర్ధారణ బృందం విచారణలో బయటపడ్డాయి.

చనిపోయిన ఆవు చర్మాన్ని ఒలిచి, శుద్ధిచేసి దాన్ని అమ్మి పొట్టగడుపు కోవడం దళితులలోని కొన్ని కులాలకు అనివార్యం. చనిపోయిన పశువుల మాంసాన్ని ఈ కులాల వారు తింటారు. అలా అగ్రవర్ణాల వారు పనికిరానిదిగా, ముట్టుకోకూడనిదిగా, అపవిత్రమైనదిగా, అశుద్ధ మైనదిగా, నీచమైనదిగా భావించిన పశువుల కళేబరాలను తొలగించి పరిసరాలను శుభ్రం చేస్తారు. ఆవులు, మిగతా పశువులు బతికున్నన్నాళ్లు వాటిపాలు, పెరుగు, నెయ్యి తదితరాలను ఆనందంగా అనుభవించి, అలాగే వాటిని వ్యవసాయ పనులకు ఉపయోగించుకుని లబ్ది పొంది అవి చనిపోగానే ముట్టుకోవడానికే ఇష్టపడని దుర్మార్గం అగ్రవర్ణాలవారిది. మరోవైపు ఇవే శక్తులు ఆవును గోమాత అని దైవ సమానురాలని పూజించడం, భావించడం విడ్డూరమే. వీర భక్తిని ప్రవర్తిస్తూ గోవుల సంరక్షణ అని, అదేదో గొప్ప కార్యంగా పెట్టుకుని దేశవ్యాప్తంగా ఆ పేరు మీద దళితులను, ముస్లింలను వేధిస్తున్నారు. వీరికి ఆవులపై భక్తి కాదు కాని దళితులను, ముస్లింలను వేధించడం, అమానవీయమైన స్వధర్మాలను పాటించేలా చేయడం అనేదే ప్రధానమైనది. మనువాదాన్ని పాటించేలా చేయడమే వారికి కావల్సింది. అందుకే ఆవుచుట్టూ బీఫ్ చుట్టూ తమ రాజకీయాలను నడుపుతున్నారు. ఒకప్పుడు గొడ్డుమాంసాన్ని తిన్న వారి సంతతే నేడు అది నిషిద్ధమని అంటూ తామేదో పవిత్రులమని, తమ ఆహారపు అలవాట్లు ఉన్నతమైనవని, ఇతరులవి నీచమైనవిగా భావించడమే కాకుండా దాడులు కూడా చేస్తూ మనుషులను హింసిస్తూ కొన్నిచోట్ల చంపేస్తున్నారు. మానవ పరిణామక్రమంలో మాంసాహారం పాత్ర గణనీయమైనది. అది ప్రపంచవ్యాప్తంగా అధికమంది ఆహారంగా ఉన్నది. దానిపై దాడులు చేయడం అన్యాయం.

బిజెపి గాని దాని ప్రతినిధి మోడి గాని ఈ మధ్య కాలంలో అంబేద్కర్ గురించి మాట్లాడుతున్నారు. అంబేద్కర్‌ను కాంగ్రెస్ మరిచిపోయిందని లండన్‌లో అంబేద్కర్ ఉన్న ఇంటిని కొనుగోలుచేసి మ్యూజియంగా చేసామని ఆయనకు గొప్ప గౌరవాన్ని తెచ్చామని చెబుతున్నారు. అదే సమయంలో మహారాష్ట్రలో బిజెపి ప్రభుత్వం అంబేద్కర్ ఉన్న భవనాన్ని కూల్చివేసేసిన సంఘటన గురించి మాట్లాడరు. భూపంపకాలు, కులనిర్మూలనకు సంబంధించి సంఘ్ పరివార్, బిజెపిలకు కార్యక్రమమే లేదు. వారికి అంబేద్కర్ వెనుకున్న దళితులు కావాలి కాని అంబేద్కరిజం ఇచ్చిన దళిత చైతన్యం పడదు. అంబేద్కర్ కోరుకున్న ప్రతి మనిషికి ఒకే విలువ గౌరవం వీరికి పడదు కాని అంబేద్కర్‌ను గౌరవిస్తున్నా మంటారు. బానిస భావజాలానికి బద్ధులుగా స్వధర్మాల పేరుతో వారికి కేటాయించిన వాటిని పాటించేలా, బ్రాహ్మణ, మనువాద భావజాలాన్ని ఉన్నతమైనదిగా కీర్తించేలా దానికి అడ్డుగా వచ్చే అంబేద్కరిజం, మార్క్సిజంలను ఇతర మత భావజాలాలను, శక్తులను/వ్యక్తులను భౌతికంగా ఎదుర్కొనేందుకు కావల్సిన సైన్యంగా దళితులు వారికి కావాలి, ఆదివాసులు కావాలి. కాని చైతన్యవంతమైన, సమానత్వంతో కూడిన మనుషులు మాత్రం కాదు.

దళితులు, ముస్లింలు, ఇతర మత మైనారిటీలపై జరిపే దాడులను కొన్నిసార్లు బిజెపిలోని కొందరు నాయకులు ఖండిస్తుంటారు. గుజరాత్‌లో గోరక్షణ పేరుతో దళితులను కొట్టిన వారి చర్యలను ఆర్‌ఎస్‌ఎస్ ఖండించింది. ఇదంతా కూడా చాలా పథకం ప్రకారం జరుగుతుంది. కిందిస్థాయి స్థానికంగా ఉండే సంఘ్ పరివార్ శక్తులు చేయవల్సిన దంతా చేసేస్తుంటాయి. కాని ఆచర్యలను ఆర్‌ఎస్‌ఎస్ స్వంతం చేసుకోదు కొన్నిసార్లు వ్యతిరేకించినట్లుగానూ అగుపిస్తుంటారు. వారి అనుంగు, బినామి సైన్యం, సంస్థలు ఆ భావజాలాలను ముందుకు తీసుకొస్తూనే ఉంటారు. భౌతిక దాడులు, బెదిరింపులు చేస్తూనే ఉంటారు. మరోవైపు వీళ్లే ఇస్లాం టెర్రరిజం గురించి అరుస్తుంటారు. మక్కామసీదులో, మాలెగావ్ లో పేలుళ్లు, ముజఫర్ నగర్‌లో అల్లర్లు, గుజరాత్‌లో ముస్లింల నరమేధం, దేశవ్యాప్తంగా ఆవు పేరుమీద, బీఫ్ పేరుమీద ఘర్‌వాపసీ పేరుతో చేస్తున్న దుర్మార్గపు చర్యలు, దాడులు, హత్యలను ఏమనాలి? హేతువాదులను చంపడం, విశ్వవిద్యాలయాల్లో, ఉన్నత విద్యా సంస్థల్లోని అంబేద్కర్, మార్క్సిస్టు భావజాల విద్యార్థులు, అధ్యాపకులను దేశద్రోహులుగా జాతి విచ్ఛిన్నకరశక్తులుగా చిత్రీకరిస్తూ దాడులకు దిగుతూ అనేక నిర్బంధాలకు పాల్పడుతున్నారు. 22 మే 2016న గుజరాత్‌లోని రాజకుల ప్రాంతంలో ఆవును చంపారనే ఆరోపణతో 7మంది చర్మకారులపై ఉనాలో జరిగిన దాడి వంటిదే గోసంరక్షకులు చేశారు. కర్ణాటకలోని చిక్ మంగలూరు జిల్లాలో కొప్ప అనే ప్రాంతంలో 24 జులై 2016న బీఫ్ వండుకున్నారనే నెపంతో దళిత కుటుంబంపై

బజరంగ్ దళ్ సభ్యులు దాడి చేశారు. ఈ సందర్భంలో జంతువుల పట్ల క్రూరత్వం ఆధారంగా బాధితులను అరెస్ట్ చేశారు. దళిత సంఘాల ఆందోళనల కారణంగా తరువాత దాడి చేసిన వారిపై చర్యలు తీసుకున్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 2016, జూలై 24న ఉనా సంఘటనను నిరసిస్తూ ప్రదర్శన చేస్తున్న దళితులను సింగ్ సేన కార్యకర్తలు హింసిస్తూ బూతులు తిట్టారు. బీఫ్‌ను కలిగి ఉన్నారని ఇద్దరు ముస్లిం మహిళలను మధ్యప్రదేశ్‌లోని మందసౌర్ రైల్వే స్టేషన్లో 26 జూలై 2016న గోసంరక్షణ బృందం తిడుతూ కొట్టారు. ఇవన్నీ చేస్తూ, చేయిస్తూ చాలా సౌకర్యవంతంగా ఈ శక్తులు దేశ భక్తులుగా, గౌరవనీయ వ్యక్తులుగా చలామణి కావాలనుకుంటుంటారు.

ఉనాలో దళితులను బట్టలూడదీసి వాహనానికి కట్టి వీధుల్లో తిప్పుతూ, కట్టెలు, రాడ్లతో కొడుతూ ఫోటోలు తీసిన ఘటనలో పోలీసులు చోద్యం చూస్తూ ఉండిపోయారు. ఆటవికంగా ప్రవర్తించిన వారినేమ నకుండా దాడులకు గురైన, వారిని స్టేషన్లో పెట్టారు. వారిని పట్టుకొచ్చిన వారినేమాత్రం ముట్టుకోలేదు. బయట ప్రపంచం స్పందించి వత్తిడి పెట్టాక గాని పోలీసులు స్పందించలేదు. సంఘటన జరిగిన నెలకు గాని మోడీ పెదవి విప్పడు. ఇతర రాజకీయ పార్టీలను నిందించడానికి ఈ సంఘటనను వాడుకున్నాడు కాని చిత్తశుద్ధితో కాదు అనేది ఆయన స్పందించిన తీరు చూస్తే అర్థమయ్యే విషయమే. 2017లో ఉత్తరప్రదేశ్, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాల్లో ఎన్నికలున్న నేపథ్యంలో ఓట్ల రాజకీయంలో భాగంగా బిజెపికి ఈ సంఘటనను ఖండించడం అనివార్యం అయిపోయింది. ఇలా ఖండించడం గతంలో బాబ్రీ మసీదు కూల్చివేత, గాంధీ హత్య వంటి సందర్భాల్లోను చేశారు. ఆ ఘటనలతో తమకు సంబంధం లేదని ప్రకటించారు. దారుణాలు చేస్తుంటారు. వాటిని స్వంతం చేసుకోరు. కాని ఆ భావజాలాలను పకడ్బందీగా విస్తరిస్తారు. ప్రజాస్వామ్యం అనుకుంటున్న ఆధునిక భారతంలో దళితులపై మనువాదం ఎంతగా ఉక్కుపాదాన్ని మోపుతున్నదో అది రాజ్య యంత్రాంగంలో ఎంతగా వేళ్లూనుకుపోయి ఉన్నదో ఈ సంఘటన ప్రతిబింబిస్తున్నది.

గుజరాత్‌లో సగటున ప్రతి సంవత్సరం 20 మంది దళితులు హత్య చేయబడుతున్నారు. 45 మంది దళిత స్త్రీలు రేప్‌లకు గురవుతున్నారు. 2010-15 కాలంలో 130 మంది దళితులు చంపబడ్డారు. 336 మంది మహిళలు లైంగిక అత్యాచారాలకు గురయ్యారు, 5,628 అత్యాచార కేసులు రిజిష్టర్ అయ్యాయి. 2010లో 39, 2011లో 51, 2012లో 44, 2013లో 70, 2015లో 58, ఏప్రిల్ 2016 వరకు 27 మంది దళిత మహిళలపై రేప్‌లకు సంబంధించిన కేసులు నమోదయ్యాయి. ఇవన్నీ కూడా ఆ మహిళలు, కుటుంబాలు ఎంతో ధైర్యం చేస్తే తప్ప రికార్డు అయినవి కావని గుజరాత్ పియుసిఎల్ రాష్ట్ర కార్యదర్శి వివరించారు. ఎస్‌సిలపై జరిగే నేరాలు ప్రభుత్వ రికార్డుల్లోకి ఎక్కడమే కష్టము పోనీ అలా నమోదైన వాటిలో 2014లో దేశవ్యాప్తంగా షెడ్యూల్డ్ క్యాస్ట్‌ల పై జరిగిన నేరాలకు సంబంధించి శిక్షలు పడ్డవి 28.8 శాతం అయితే గుజరాత్‌లో అవి 3.4 శాతం మాత్రమే. జాతీయ షెడ్యూలు కులాల కమిషన్ ప్రకారం దేశవ్యాప్తంగా 2011 నుండి 2014 మధ్యకాలంలో దళితులపై జరుగుతున్న నేరాలు 40 శాతం పెరిగాయి. అందులో అత్యధికంగా గుజరాత్‌లో జరిగాయి. నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) ప్రకారం 2013లో ఎస్‌సిలపై జరిగిన నేరాలకు సంబంధించి గుజరాత్‌లో 1130 కేసులు నమోదయ్యాయి. అంటే సగటున ప్రతిరోజు దళితులపై 3 నేరాలు, అత్యాచారాలు జరుగుతున్నాయి. ఇవన్నీ ప్రభుత్వ లెక్కలే. అసలు రికార్డుకానివి ఎన్నో. క్షేత్రస్థాయిలో అగ్రవర్ణాల పెత్తందారీ తనాన్ని ప్రశ్నించడమే కష్టమైనపని. ఈ మధ్య పెరుగుతున్న దళిత చైతన్యం, సామాజిక ఉద్యమాల ఫలితంగానే ఈ మాత్రం కేసులు నమోదవుతున్నాయి.

2002 గుజరాత్ అల్లర్లలో ముస్లింలపై జరిగిన దాడుల్లో దళితులను ఎస్‌టి, ఒబిసిలను వినియోగించారు. ఈ జాతి హనన దుర్మార్గంలో పాల్గొన్న అశోక్ మోచి అనే దళితుడు నేడు దళిత వేదికల్లో గుజరాత్ అల్లర్ల వెనుకున్న దుర్నీతిని నిర్భీతిగా ప్రకటిస్తున్నాడు. సంఘ్ పరివార్, బిజెపిలు చేసిన దుర్మార్గాలను బయట పెడుతున్నాడు. ముస్లింలను పారద్రోలిన తరువాత వారి ఆస్తులు, ఇళ్లు అన్నీ మీ స్వంతం అవుతాయని రెచ్చగొట్టి దళితులను ఆ అమానుషకాండలో పాల్గొనేలా చేసారని వివరిస్తున్నాడు. ఆ విధంగా బ్రాహ్మణీయ మనువాద అలాగే సావర్కర్, గోల్వాల్కర్‌ల హిందూ జాతీయవాదం తమ సైన్యంగా కిందిస్థాయి కులాలను వాడుకోవడంలో సఫలీకృతం అవుతున్నది. ఈ హింసాకాండలో పాల్గొన్న నిందితుల్లో చాలామందికి శిక్షలు పడనేలేదు. అమిత్‌షా వంటి వారు కోర్టుల్లో సునాయసంగా బయటపడగలుగుతారు. మనువాదాన్ని ఎత్తిపట్టేవారికి పాలక యంత్రాంగం ఎంతలా వంతపాడుతుందో వీటిద్వారా తెలిపోతున్నది. ఆర్ఎస్ఎస్, బిజెపి రాజకీయా లకు గుజరాత్ కీలకంగా మారింది. అక్కడినుండే అద్వాని రథయాత్ర ప్రారంభించాడు. అది చివరకు బాబ్రీ మసీదు కూల్చివేతకు దారితీసింది. దేశవ్యాప్తంగా మత అలజడులకు, మతపర కేంద్రీకరణలకు బాటలు వేసింది. చివరకు బిజెపి కేంద్రంలో అధికారంలోకి రావడానికి పునాదులు వేసింది.

గుజరాత్‌లో ఉనా సంఘటనను నిరసిస్తూ ఆవుల మృత కళేబరాలను ముట్టుకోమని, వాటిని తొలగించమని ఎక్కడికక్కడే వదిలేశారు. దీంతో నిరసనకారులు ఆవుల కళేబరాలను గో సంరక్షులే తొలగించుకోవాలనే సవాల్‌ను విసిరినట్లైంది. అయితే అవి కుళ్లి కంపు కొట్టాయే కాని ఏ గో సంరక్షకులు వాటిని తొలగించే పనికి పూనుకోలేదు. ఈ సందర్భంలో వాటిని తొలగించడం ద్వారా తాము పొందే జీవనోపాధిని దళితులు కోల్పోతుండడం బాధాకరమే. చనిపోయిన ఆవుల కళేబరాలను తొలగించడాన్ని నిరాకరిస్తున్నందుకు తిరిగి దళితులను కొడుతున్న సంఘటనలు గుజరాత్‌లో చోటుచేసుకుంటున్నాయి. ఈ వ్యవస్థ వారినలా ఉండమని శాసించడం, ఆ శాసనాలు నేటికీ అమలవుతుండడం సభ్యసమాజం సిగ్గుపడాల్సిన విషయమే.

ఇప్పటికీ దళితులు పశు కళేబరాల చర్మాలు వొలిచే పనిలో, మానవ మలాన్ని తొలగించే పనిలో ఉండాల్సిన అవసరమేమి? వీటి కోసం ఏ యంత్రాలనో ఉపయోగించవచ్చు. ఈ పనిచేస్తున్న దళితులకు వ్యవసాయ భూములను, చక్కటి విద్యను, ఉద్యోగ ఉపాధులను ఎందుకు అందించలేక పోతున్నారు? ఇది దేనికి సూచిక? స్వతంత్ర భారతంగా చెప్పుకుంటున్న ఏడు దశాబ్దాల తరువాత కూడా దళితులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను, ఉద్యోగాలను అందించడంలో ఈ వ్యవస్థ ఎంతగా వెనుకుండిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఉనా సంఘటన నిరసన ఉద్యమాల్లో డిమాండ్‌గా భూములను పంచండి అనేది ముందుకువచ్చింది. ఇది చాలా ముఖ్యమైన డిమాండ్. గ్రామాల్లో దళితులకు స్వంత భూములుండడం అనేది కనీస ఆర్థిక ఆలంబనగా నిలిచి వారికి ఆత్మవిశ్వాసాన్ని, ఆత్మగౌరవాన్ని ఇస్తుంది. దేశవ్యాప్తంగా ఈ డిమాండ్‌ను సాధించుకోవాల్సి ఉన్నది. ఇక గోసంరక్షకులు గోవుల కళేబరాల బాధ్యతలు తీసుకోవచ్చు. ఆవులపై వారి భక్తినంతా, దైవభావాన్నంతా చూపించుకోవచ్చు. వాటిని ఇష్టానిష్టలతో పూజించుకోవచ్చు. వారు భావిస్తున్న అష్ట ఐశ్వర్యాలను, ఆయురారోగ్యాలను ఆ కామధేను ప్రతిరూపాల నుండి పొందవచ్చు. అవి చనిపోయాక వాటి కళేబరాలను వారికి నచ్చిన రీతుల్లో తొలగించుకోవచ్చు.

(రచయిత ఉపాధ్యాయులు) వీ

బైటపడుతున్న రాజ్యహింసా రహస్యాలు

నయీం ఉదంతంలో ఒక వ్యక్తినీ, ముఠానూ చూడడం కాక, రాజ్యం, పాలకవర్గాలు సాగించిన, సహకరించిన హింసా బీభత్సాల హంతక నేర ప్రవృత్తిని చారిత్రకంగా అర్థం చేసుకోవాలని అంటున్నారు ఎడ్ల పోచయ్య

అత్యంత క్రూరమైన నరహంతకుడిగా, భూముల కబ్జాదారుగా, సెటిల్మెంట్ల వ్యాపారిగా, పోలీసుల, రాజకీయ నాయకుల సన్నిహితుడిగా పేరుమోసిన మహమ్మద్ నయీమొద్దీన్ (నయీం) మహబూబ్ నగర్ జిల్లా షాద్ నగర్ లో ఆగస్ట్ 8 ఉదయం తెలంగాణ పోలీసులు జరిపిన కాల్పులలో చనిపోయాడు. ఆ తర్వాత జరుగుతున్న పరిశోధనలో వేల కోట్ల రూపాయల ఆస్తులు, ఆస్తుల దస్తావేజులు, లెక్కకు మిక్కిలిగా ఆయుధాలు, నగదు, బంగారు ఆభరణాలు, నేరాల ఆధారాలు బైటపడుతూ సంచలనాత్మక వార్తలుగా ప్రచారసాధనాలకు ఎక్కుతున్నాయి. ఒక నేరసామ్రాజ్యం ఇంతగా విస్తరించిందా అని మధ్యతరగతికి ఆశ్చర్యం కలుగుతున్నది. గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు అనేకమంది రాజకీయ నాయకులు, పోలీసు అధికారులు, ప్రభుత్వ అధికారులు తమ పేర్లు ఎక్కడ బైటికి వస్తాయోనని భుజాలు తడుముకుంటున్నారు. నయీం డైరీలలో, కంప్యూటర్లలో తనకు సహకరించిన, సన్నిహితంగా ఉండిన, లావాదేవీలు జరిపిన వారందరి పేర్లూ రాసిపెట్టాడని రంగురంగుల ఊహాకథనాలు రోజుకొకటిగా వెలువడుతున్నాయి. అధికారిక సమాచారం ప్రకటించక పోవడం వల్ల, అరకొరగా బైటికి వదులుతుండడం వల్ల ఊహాగానాలు, కల్పనలు, వదంతులు, అర్ధసత్యాలు చిలువలు పలువలుగా రాజ్యమేలుతున్నాయి. ఎవరి ఇష్టం వచ్చినట్టుగా వారు రాస్తూ మాట్లాడుతూ వాస్తవమేమిటో అవాస్తవమేమిటో తెలియని గందరగోళ పరిస్థితి ఏర్పడుతున్నది. అసలు నేరస్తులలో, నేరాలకు సహకరించినవారిలో, కుట్రదారులలో, హంతకులలో రాజ్యానికి ఇంకా కావలసినవారి పేర్లు ఇప్పటికీ బైటికి రావడం లేదు. వారిని రక్షిస్తూ, తమ మాట వినని వారి మీదికో, ఇప్పటికే పేర్లు బైటపడినవారికో మొత్తం నేర సామ్రాజ్యాన్ని ఆపాదించడానికి పోలీసు వర్గాలు, రాజకీయ వర్గాలు పెద్ద ఎత్తున ప్రయత్నం చేస్తున్నాయి. తూతూమంత్రపు విచారణలు, పరిశోధనలు జరుపుతున్నాయి.

నయీం హతమైన తర్వాత పత్రికల్లో, చానళ్లలో పుంఖానుపుంఖాలుగా వస్తున్న వార్తలలో అధికారవర్గాలు అరకొరగా బైటపెడుతున్న సమాచారం, ప్రచారసాధనాల క్రైం బీట్ రిపోర్టర్లు తమ తమ అభిప్రాయాల ప్రకారం రాస్తున్న వార్తలు చెప్పవలసిన విషయాలలో కొన్నిటిని దాస్తున్నాయి. అవసరమైన విషయాల నుంచి ప్రజల దృష్టిని తప్పించడానికి వేరువేరు విషయాలు సంచలనాత్మకంగా రాస్తున్నాయి. నయీం తన జీవితంలో ఇరవై ఏళ్లకు పైగా పోలీసు ఏజెంటుగా, కిరాయి హంతకుడిగా ఉండగా ఆమాట ఒక్కసారి కూడ రాయని పత్రికలు, ఆ ఇరవై ఏళ్లకు ముందు, ఐదారు సంవత్సరాలు నయీం చేసిన పనితోనే, "నక్సలైట్" అనీ, "మాజీ నక్సలైట్" అనీ అభివర్ణిస్తున్నాయి. తెలంగాణలో అప్పటి విద్యార్థి యువజనులెందరో లాగనే 1989-90ల్లో నయీం విప్లవోద్యమం వైపు ఆకర్షితుడయ్యాడు. రాజకీయ, సైద్ధాంతిక పటుత్వాన్ని చూడకుండా, మిలిటెన్సీని మాత్రమే చూసి నయీంకు కీలకమైన బాధ్యతలు అప్పగించడం నాయకత్వపు పొరపాటే కావచ్చు. అటువంటి ఒక మిలిటెంట్ చర్య వల్ల 1993లో అరెస్టయి, జైలులో ఉండి, 1995-96 దాకా విప్లవ రాజకీయ ఖైదీలతోనే ఉండిన నయీం, ఆ తర్వాత బైటికి వెళ్లాలనే తపనతో రాజకీయ, పోలీసు వర్గాల మాట వింటూ వచ్చాడనేది ఒక వాస్తవం. అంటే గత ముప్పై ఏళ్లలో ఇరవై ఏళ్లకు పైగా నయీం రాజ్యపు కిరాయి హంతకుడిగా, పోలీసుల చేతి పనిముట్టుగానే ఉన్నాడు. అంతకు ముందు కొద్ది కాలం మాత్రమే నక్సలైటు రాజకీయాలతో ఉన్నాడు.

అసలు నయీం అనే హంతకుడు తన నేర సామ్రాజ్యాన్ని ఇంతగా ఎలా విస్తరించుకోగలిగాడో, ఏ స్థాయిలో రాజకీయ నాయకుల, పోలీసు అధికారుల, ప్రభుత్వాధికారుల అండతో ఇంతగా విజృంభించాడో, ఏ ప్రయోజనాల కోసం అధికారవర్గాలు నయీంను పెంచి పోషించాయో తెలుసుకోవడం అవసరం. ఈ వ్యవస్థ ఎంత కుళ్లిపోయిందో, ఎంత దుర్మార్గమైనదో, ఎంతగా హంతక, నేర వ్యవహారాలు నడుపుతున్నదో ఈ చరిత్ర నుంచి అర్థం చేసుకోవచ్చు.

నయీం రాజ్యం తయారు చేసిన, రాజ్యం పెంచి పోషించిన, రాజ్యం చేతిలో పనిముట్టుగా పనిచేసిన ఒకానొక సాధనం మాత్రమే. నయీంను తయారు చేయడంలో అన్ని అధికార రాజకీయ పక్షాలకూ పాత్ర ఉంది. రాజ్యాంగ యంత్రానికి, ప్రత్యేకంగా పోలీసు అధికారులకు పాత్ర ఉంది. విప్లవోద్యమం మీద, ప్రజా ఉద్యమాల మీద ప్రయోగించడానికి ఇటువంటి హంతక, భయోత్పాత సాధనాలను సృష్టించే చరిత్ర నయీంతో మాత్రమే ప్రారంభం కాలేదు. ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి రాజ్యం ప్రైవేటు వ్యక్తులను, ముఠాలను వినియోగించడం, ఒకప్పుడు ఉద్యమాలలో పనిచేసిన వారినే లొంగదీసుకుని తన పనిముట్లుగా మార్చుకోవడం ప్రపంచమంతటా ఎన్నోసార్లు ఎన్నోచోట్ల జరిగింది. దాదాపు అన్ని సందర్భాలలోను ఆ పనిముట్లుగా పనిచేసిన వ్యక్తులు తమకు ఇచ్చిన పని మాత్రమే కాక, తమ సొంతపనులు, కిరాయి పనులు కూడ చేస్తూ నేరసామ్రాజ్యంగా విస్తరించారు.

కశ్మీర్, పంజాబ్, ఈశాన్య భారత ప్రజా ఉద్యమాలలో పెద్ద ఎత్తున జరిగిన ఈ నేర సామ్రాజ్య పోషణ ఆంధ్రప్రదేశ్ లో 1994 ప్రాంతాల్లో మొదలై 2000 నాటికి వ్యవస్థీకృతమయింది. విప్లవోద్యమం మీద 1992

మేలో నిషేధం విధించాక పాలకవర్గాలు విప్లవ కార్యకర్తలను ప్రభుత్వానికి లొంగిపోయి 'జనజీవనస్రవంతి'లోకి రమ్మని పిలుపులు ఇవ్వడం మొదలుపెట్టాయి. అనారోగ్య కారణాలతోనో, సైద్ధాంతిక కారణాలతోనో, వ్యక్తిగత కారణాలతోనో విప్లవోద్యమం నుంచి బైటికి రాదలచుకున్నవారు ఆ పిలుపుకు స్పందించి తమకు తెలిసిన రాజకీయ నాయకులను, అధికారులను సంప్రదించినప్పుడు, వారు అనివార్యంగా పోలీసు అధికారులదగ్గరికి వెళ్లవలసి వచ్చేది. వారు ఊరికే విప్లవోద్యమాన్ని వదిలితే సరిపోదనీ, ఉద్యమ నిర్మాణ రహస్యాలు చెప్పాలనీ, ఆయుధాలు తీసుకురావాలనీ, సహచర కామ్రేడ్స్ ఆనుపానులు చెప్పాలనీ, వీలయితే వారిని చంపి రావాలనీ, వచ్చాక పత్రికా సమావేశంలో ఉద్యమం మీద, పార్టీ మీద, నాయకుల మీద అబద్ధాలు, అభాండాలు వినిపించాలనీ, అలా చేస్తేనే వారి సరెండర్ కు అంగీకరించి, ఆ తర్వాతి జీవితంలో రక్షణ, సౌకర్యాలు కల్పిస్తామని పోలీసులు వారికి చెప్పడం మొదలయింది.

అలా 1993 నవంబర్ 18న మొదటిసారి కరీంనగర్ జిల్లా హుజురాబాద్ రైతాంగ గెరిల్లా దళ నాయకుడు భూపతిని, ఇద్దరు సహచరులను వారు నిద్రలో ఉండగా చంపి, ఆయుధాలతో సహా పోలీసులకు లొంగిపోయిన కత్తుల సమ్మయ్య త్వరలోనే పోలీసుల రక్షణలో మాఫియాగా మారాడు. సోమ్లా నాయక్ 1998 ఏప్రిల్ 4 న నల్లగొండ జిల్లాలో కృష్ణపట్టి దళ నాయకుడిని, నలుగురు దళ సభ్యులను నిద్రలో ఉండగా చంపి ఆయుధాలతో సహా పోలీసులకు లొంగిపోయాడు. 1998 ఏప్రిల్ 11–12 రాత్రి కరీంనగర్ జిల్లాలో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు మల్కాపూర్ భాస్కర్ ను ఆ దళంలో పోలీసు ఏజెంటుగా ఉండిన జడల నాగరాజు కాల్చి చంపి పోలీసులకు లొంగిపోయాడు. ఈ మూడు సందర్భాలలోను, ఆ కోవర్టు హంతకులు చేసినది ఘనకార్యమైనట్టు అప్పటి హోం మంత్రుల, ఉన్నత పోలీసు అధికారుల సమక్షంలో పత్రికా సమావేశాలు నిర్వహించారు. ఆ ముగ్గురు హంతకులకూ భారీగా నగదు బహుమతులు ఇచ్చి, తాము ఈ హంతక విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని బహిరంగంగానే చూపారు. ఆ పత్రికా సమావేశాల్లో ఆ హంతకులు తాము నిద్రలో ఉన్న సహచరులను చంపామని చెప్పినప్పటికీ, కనీసం ఆత్మరక్షణ అనే సాకు అయినా లేకపోయినప్పటికీ వారి మీద హత్యానేరం కేసులు పెట్టలేదు. అలా కేసు పెట్టకపోవడం గురించీ, భారీ నగదు బహుమతి ఇవ్వడం గురించీ, ప్రత్యేకంగా జడల నాగరాజు విషయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో అప్పటి పౌరహక్కుల సంఘం కార్యదర్శి కె బాలగోపాల్ వ్యాజ్యం వేయగా, 2002 ఫిబ్రవరి 6న ఇచ్చిన తీర్పులో జస్టిస్ ఎ లక్ష్మణన్, జస్టిస్ ఐ వెంకటనారాయణ ఈ వ్యవహారంలో న్యాయస్థానం జోక్యం అవసరం లేదని కొట్టివేశారు. అంటే దళాలలోకి కోవర్టులను ప్రవేశపెట్టిన పోలీసు అధికారులు, అధికారంలో ఉన్న రాజకీయ నాయకులు, న్యాయస్థానాలు – రాజ్య విభాగాలన్నీ ఈ హంతక విధానాన్ని అమలు చేశాయి, అమలు కావడానికి సహకరించాయి.

ఈ ఉద్దేశపూర్వక హత్యా విధానాన్ని వ్యవస్థీకరిస్తూ అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2000 ఏప్రిల్ 4న ఢిల్లీలో వామపక్ష తీవ్రవాద సమస్యపై కేంద్ర హోం మంత్రితో జరిగిన ఐదుగురు ముఖ్యమంత్రుల సమావేశంలో, "తీవ్రవాద సంస్థల చర్యల గురించి కచ్చితమైన సమాచారం సంపాదించడానికి ఆ సంస్థల లోపల ఉండి మనకోసం పనిచేసే వ్యక్తులను ప్రవేశపెట్టే విధానాన్ని ఇతోధికంగా అమలు చేయాలి" అని సూచించాడు. స్వయంగా ముఖ్యమంత్రి నోటి నుంచి వెలువడిన ఈ కోవర్టు విధానాన్ని అమలు చేయడంలో డిజిపి స్థాయి నుంచి ఎస్ఐ స్థాయి దాకా ఎందరో పని చేశారు. ఈ హంతక విధానపు సృష్టికర్తా, అమలుకు బాధ్యత వహించినదీ స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి) అనే దుర్మార్గమైన పోలీసు విభాగం. 1990ల నుంచి ఇప్పటివరకూ ఎస్ఐబి ఉన్నతాధికారులుగా, ఐజిలుగా పనిచేసిన వారందరికీ ఈ హత్యా విధానంతో ప్రత్యక్ష, పరోక్ష సంబంధం ఉంది. ఎస్ఐబి మొత్తం పోలీసు శాఖలో కీలకమైనది గనుక దాని కార్యకలాపాలు ఇంటిలిజెన్స్ ఐజి కీ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిజిపి) కీ, హోం మంత్రికీ, ముఖ్యమంత్రికీ తప్పనిసరిగా తెలిసి ఉంటాయి. ఈ విధానం మొదలయ్యాక రాష్ట్ర డిజిపిలుగా పనిచేసిన ఎచ్‌జె దొర, కె అరవిందరావు, ఎస్ఐబి అధిపతులుగా పనిచేసిన శ్రీరామ్ తివారి, గౌతమ్ సావంగ్, డిటి నాయక్ వంటి పోలీసు అధికారులు, ఇతర శాఖలకు బాధ్యులుగానో, జిల్లా ఎస్పీలుగానో ఉన్న అధికారులు కూడ ఈ కోవర్టు హంతకులను పెంచి పోషించారు.

ఒక రాజ్య అవసరం కోసం ఇలా పెంచి పోషించబడిన ఈ దౌర్జన్యపరుల ముఠా, ఆ దౌర్జన్యాన్ని మొత్తం సమాజం మీద వ్యాపింపజేసి దాన్ని ధనసంపాదనా వ్యాపారంగా మార్చుకుంది. సెటిల్మెంట్లు, కబ్జాలు, బెదిరింపులు, కిడ్నాపులు, కిరాయి హత్యలు, అమ్మాయిల రవాణా వంటి కార్యక్రమాలన్నిటిలో పాలుపంచుకుంది. ఆ మార్గాలలో సంపాదించిన ధనంలో, ఆస్తులలో తమ వాటా తమకు దక్కితే చాలన్నట్టుగా రాజకీయ నాయకులు, పోలీసు అధికారులు వందలాది నేరాలను చూసీ చూడనట్టు పోనిచ్చారు. చాల సందర్భాలలో కనీసం కేసులు కూడ నమోదు చేయలేదు. తప్పనిసరి సందర్భాలలో కేసు నమోదు చేసినా సరైన దర్యాప్తు, పరిశోధన జరపలేదు. సరైన చార్జిషీట్లు తయారు చేయలేదు. ప్రభుత్వ న్యాయవాదులు, పోలీసు అధికారులు కలిసి న్యాయస్థాల విచారణ విఫలమయ్యేలా, నేరస్తులకు శిక్షలు పడకుండా చూశారు.

పురుషోత్తం హత్య కేసులో ముద్దాయిలుగా నయీంను, బయ్యపు సమ్మిరెడ్డిని అరెస్టు చేసి, హైదరాబాద్ పోలీస్ కంట్రోల్ రూంలో కమిషనర్ ఎస్ ఆర్ సుకుమార, అడిషనల్ కమిషనర్ కె అరవిందరావు, రంగారెడ్డి జిల్లా ఎస్పీ ఎన్ వి సురేంద్రబాబుల సమక్షంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆ ఇద్దరూ పురుషోత్తంను చంపినది తామేనని, వరవరరావుకు బెదిరింపు ఫోన్ కాల్స్ చేయనవసరం లేదని, చంపదలచుకుంటే చంపుతామని బహిరంగంగా ప్రకటించారు. అయినా పోలీసు ప్రాసిక్యూషన్ కేసును సక్రమంగా తయారు చేయకపోవడం వల్ల వాళ్లు నేరం చేశారనే ఆధారాలు లేవని న్యాయస్థానం 2003లో కేసు కొట్టివేసింది. అలా నయీం నేరప్రవృత్తి విస్తరించడానికి పోలీసులు, న్యాయవ్యవస్థ, రాజకీయ వ్యవస్థ మొత్తంగా రాజ్యం అందించిన ప్రోత్సాహమే ప్రధాన కారణం.

ఈ నేపథ్యంలో నయీం నడిపిన, విస్తరించిన నేర సామ్రాజ్యం గురించి, చేసిన నేరాల గురించి తెలుసుకోవడం ఎంత అవసరమో ఇటువంటి పరిణామాలకు కారణమైన రాజ్య కుటిలత్వం గురించి తెలుసుకోవడం కూడ అంతే అవసరం. తమకోసం తాము చెప్పినవాళ్లను

బెదిరించినవాడు అందరినీ బెదిరిస్తాడనీ, తాము చెప్పినట్టుగా దౌర్జన్యం చేసినవాడు ఎక్కడైనా అదే దౌర్జన్యం చేస్తాడనీ, తమ ఆదేశాల మేరకు చంపినవాడు తాము కోరకపోయినా ఎవరినైనా చంపుతాడనీ, అలా పొందిన భయోత్పాత అధికారంతో ఆస్తులు సేకరిస్తాడనీ పాలకులకూ పోలీసులకూ స్పష్టంగా తెలుసు. తమ చేతికి మట్టి అంటకుండా ప్రత్యర్థుల నోరు మూయించడమే తమ మొదటి లక్ష్యంగా, ఆ నేరసామ్రాజ్యం కూడబెట్టిన ఆస్తులలో తమ వాటా తమకు దక్కడమే రెండో లక్ష్యంగా రాజ్యాంగయంత్రం పనిచేసింది.

నయీంను చంపిన తర్వాత చిలువలు పలువలుగా సంచలనాత్మకంగా పత్రికలు, చానళ్లు వెలువరిస్తున్న వార్తలలో అతిశయోక్తులు, అసలు విషయాల బదులు ఆశ్చర్యమూ భయమూ గొలిపే సంగతులు ఎన్నో ఉంటున్నాయి. ఎన్ని వందల కోట్ల ఆస్తులు పోగుచేశాడు, ఎంత భూమి, ఎన్ని స్థలాలు కబ్జా చేశాడు, ఎక్కడెక్కడ ఎట్లా స్థావరాలు నడిపాడు, ఎంత మందిని హత్య చేశాడు, ఎంత మందిని బెదిరించాడు, ఎంత విస్తృతమైన ముఠాను సమీకరించాడు అనే వివరాలన్నీ ఏవో ఘనతలుగా రాస్తున్నారు గాని భయంకరమైన నేరాలుగా, అదీ అధికారుల కనుసన్నలలో జరిగిన నేరాలుగా, విచారణ కూడ జరగని నేరాలుగా రాయడం లేదు. అందువల్ల నయీం నేరసామ్రాజ్యానికీ రాజ్యానికీ ఉన్న సంబంధం గురించి తెలుసుకోవలసి ఉంది.

రాష్ట్రప్రభుత్వం విప్లవోద్యమంలోకి కోవర్టులను ప్రవేశపెట్టాలనే కుతంత్రాలు పన్నుతున్న సమయంలోనే 1993 జనవరి 27న హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో పోలీసు అధికారి కె ఎస్ వ్యాస్ ను కాల్చిచంపిన కేసులో ఒక ముద్దాయిగా నయీం ఆ కేసులో రెండువారాల తర్వాత అరెస్టయి 1999 మధ్య దాకా జైలులో ఉన్నాడు. వ్యాస్ హత్య కేసులో మరొక ముద్దాయి కత్తుల సమ్మయ్య ద్రోహిగా మారి, పది నెలల తర్వాత సహచరులను చంపి పోలీసులకు లొంగిపోయాడు. వ్యాస్ హత్య కేసు దర్యాప్తు జరపడానికి ఏర్పాటయిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) అధినేత, ఐజి స్థాయి అధికారి కెఎస్ఎన్ మూర్తి ప్రోత్సాహంతో సమ్మయ్య నక్సలైట్ వ్యతిరేక మాఫియా అవతారం ఎత్తాడు. సమ్మయ్య చివరికి 2001లో శ్రీలంక కొలంబో విమానాశ్రయం లో తొందరపాటుతో విమానం నుంచి దూకి చనిపోయినప్పుడు ఆ అధికారి కొడుకు కూడ తోడున్నాడని అప్పుడే వార్తలు వచ్చాయి. కత్తుల సమ్మయ్య ఫ్రాంక్‌ఫర్ట్ ప్రయాణానికి పాస్ పోర్ట్ ఇప్పించడంలో మరొక బడా ఐపిఎస్ అధికారి పాత్ర ఉందని కూడ వార్తలు వచ్చాయి. అలాగే సెటిల్మెంట్ల, కబ్జాల వ్యాపారంలోకి దిగిన ఒక మాజీ నక్సలైట్ పోలీసు అధికారి డిటి నాయక్‌తో సంబంధాలు నెరపుతుండేవాడని, ఒక బంగారు గొలుసు కానుకగా ఇచ్చాడని ఆ రోజుల్లోనే పత్రికల్లో సంచలన వార్తలు వచ్చాయి. ఇటువంటి ముఠాలతోనే గ్రీన్ టైగర్స్ ఏర్పరచి గద్దర్ మీద హత్యాప్రయత్నానికి పురికొల్పినది కూడ పోలీసు అధికారులే.

ఈ నేపథ్యంలోనే వ్యాస్ కేసు దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారి గాని, ఇతర పోలీసు అధికారులు గాని నయీంను కూడ కలిసి కోవర్టు ఆశ చూపి ఉండవచ్చు. ముషీరాబాద్ జైల్లో నయీం వ్యవహారసరళి అనుమానాస్పదంగా మారడం మొదలయింది. తన అక్కతో ఒక దళ సభ్యురాలి భర్త ఈదన్న అనైతికంగా ప్రవర్తించాడని, అందుకు శిక్షగా ఈదన్నను చంపాలని నయీం జైలులో ప్రతిపాదన పెట్టాడు. తన ప్రతిపాదనను యథాతథంగా వెంటనే అంగీకరించలేదని శాఖమూరి అప్పారావు, పటేల్ సుధాకర్ రెడ్డి, మోడెం బాలకృష్ణల మీద అక్కసు పెంచుకున్నాడు. ఈ వివాదంతో జైలు కమిటీ నయీంను పక్కన పెట్టింది. అప్పుడు నయీం తన తమ్ముడు అలీమొద్దీన్‌తో ఈదన్నను చంపించాడని, ఈదన్న మృతదేహం నుంచి కనుగుడ్లు పెరుక్కొని వచ్చి తనకు చూపించాలని కోరాడని వార్తలు వచ్చాయి. ఈదన్న హత్యకు ప్రతీకారంగా అలీమొద్దీన్‌ను చంపివేయడంతో అది పీపుల్స్‌వారే చేసిందని నయీం కక్ష పెంచుకున్నాడు. అప్పటికి ఐదు సంవత్సరాలుగా జైలులో ఉన్న నయీం ఎట్లాగైనా బైటికి రావడానికి పోలీసులతో బేరసారాలు మొదలయ్యాయి. ఆ బేరసారాల్లో భాగంగానే జైల్లో నుంచే పీపుల్స్‌వార్ నాయకుల మీద, సానుభూతిపరుల మీద దాడులకు కుట్రలు ప్రారంభించాడు. నల్లగొండ జిల్లా పీపుల్స్‌వార్ నాయకుడు దివాకర్‌ను చంపించడానికి ప్రయత్నాలు ప్రారంభించాడు. ఆ ప్రయత్నాల గురించి సమాచారం తెలిసిందని బెల్లి లలితను 1999 మేలో చంపించాడు.

బెల్లి లలిత హత్య కేసులో వాస్తవాలు బైటికి రాకుండా ఉండడానికి, లలిత మీద అబద్ధాలు ప్రచారం చేయడానికి, గందరగోళం వ్యాపింప జేయడానికి నయీం ముఠా ఎన్ని ప్రయత్నాలు చేసినా, స్థానిక ప్రజలు, పౌరహక్కుల సంఘం నిజనిర్ధారణ కమిటీ సభ్యులు వాస్తవాలను బైటికి తెచ్చారు. ఆ కమిటీ సభ్యుడిగా కృషి చేసిన పౌరహక్కుల సంఘం సంయుక్త కార్యదర్శి టి పురుషోత్తం మీద కోపం పెంచుకున్న నయీం విడుదలై వచ్చిన నాలుగైదు నెలల లోపలే 1999 నవంబర్ 23న పురుషోత్తంను హత్య చేశాడు. ఆ కేసులో ముద్దాయిగా నయీంను కోర్టుకు తీసుకు వచ్చినప్పుడు దజన్లకొద్దీ సివిల్ దుస్తుల పోలీసులు ఆ హంతకుడికి పూలదండలు వేశారు. త్వరలోనే బైటికి వస్తాననీ, తాను చంపవలసిన వాళ్లు మరికొందరున్నారనీ నయీం బహిరంగంగానే అన్నాడు. నల్లగొండలో పురుషోత్తం సంస్మరణ సభ ఏర్పాటు చేశాడనే కోపంతో ఆజం అలీని జైలులో నుంచే చంపించి, రెండురోజుల తర్వాత కోర్టులో ఇది తన మనుషుల పనే అని గొప్పగా చెప్పుకున్నాడు. "రంగారెడ్డి జిల్లా ఎస్పీకి నేను బహూకరించ వలసిన తల మరొకటుంది" అన్నాడు. 2003 అక్టోబర్‌లో పౌరహక్కుల సంఘం ఉపాధ్యక్షుడు జి లక్ష్మణ్‌ను కిడ్నాప్ చేసి, చిత్రహింసలు పెట్టి, బైట తన గురించి చెప్పవద్దని, చెపితే కుటుంబ సభ్యులను చంపుతానని బెదిరించి వదిలాడు. ఎందరో ప్రజాసంఘాల కార్యకర్తలకు, నాయకులకు బెదిరింపు ఫోన్ కాల్స్ చేశాడు. ఇవన్నీ ఆ కాలంలో పత్రికల్లో వార్తలుగా వచ్చాయి గాని అప్పటి ప్రభుత్వం, హోం శాఖ, పోలీసు అధికారులు ఏ చర్యలూ తీసుకోలేదు. ఆజం అలీని చంపినది తామేనని ఒప్పుకుని లొంగిపోయినవాళ్లు తాము చంపదలచు కున్న వారి జాబితాలో మరొక ఇద్దరున్నారని చెప్పారని, కాని ఆ ఒప్పుదల ప్రకటనను బైటపెట్టవద్దని నల్లగొండ పోలీసులను ఉన్నతాధికారులు ఆదేశించారని టైమ్స్ ఆఫ్ ఇండియా రాసింది. "చంపవలసిన జాబితాలో ఉన్న పేర్లు బైటపెట్టి, వాళ్లు జాగ్రత్త తీసుకునేలా చూడడం ఎందుకు? మనవాళ్ల పని చేసుకోనివ్వండి" అని ఉన్నతాధికారులు నల్లగొండ పోలీసులకు సందేశం ఇచ్చారని టైమ్స్ ఆఫ్ ఇండియా రాసినప్పటికీ పోలీసు వర్గాలు పెదవి విప్పలేదు.

అలా పోలీసుల చేతికి నెత్తురంటకుండా పోలీసులు చెప్పిన పనల్లా చేసే నయీం మీద, అనుచరుల మీద కేసులు నమోదు చేయకుండా, చేసిన వారు ఒకరైతే మరొకరి మీద కేసు నమోదు చేసి, దర్యాప్తు, విచారణ సరిగ్గా జరపకుండా అన్ని సందర్భాలలోనూ పోలీసులు సహకరించారు. 1998లో ఈదన్న హత్య దగ్గరి నుంచి 2014లో కొనపురి రాములు హత్య దాకా బైటపడిన హత్యలే దాదాపు రెండు డజన్లు ఉండగా, బైటపడనివీ, శవాలను కూడ మాయం చేసినవీ, ఇప్పుడు బైటపడుతున్నవీ, ఇంకా బైటపడనివీ మరెన్ని ఉన్నాయో తెలియదు. నయీం ఇరవై సంవత్సరాల నేరసామ్రాజ్యంలో రాజ్య ఆదేశాల మేరకు బెల్లి లలిత, టి పురుషోత్తం, ఆజం అలీ, కె కనకాచారి, మన్నెం ప్రసాద్, కిళింగరావు, గంటి ప్రసాదం వంటి ప్రజాసంఘాల నాయకులను, వ్యక్తిగత కక్షతో ఈదన్న, బాలరాజు, కరుణాకర్, బయ్యపు సమ్మిరెడ్డి, నదీం, వెంకట రెడ్డి, సంపత్ కుమార్, కొనపురి ఐలయ్య, పటోళ్ల గోవర్ధన్ రెడ్డి, కొనపురి రాములు వంటి వారిని చంపాడు, చంపించాడు. పనిలో పనిగా ఆస్తి కొల్లగొట్టడానికీ, తన మాట వినలేదనీ, తన రహస్యాలు చెపుతారనీ మరొక పది మందిని చంపి ఉంటాడని బైటపడుతున్నది.

విప్లవోద్యమానికి వ్యతిరేకంగా రాజ్యం చేతిలో పనిముట్లుగా అంతకుముందు నుంచీ పనిచేస్తున్న గ్రీన్ టైగర్స్, క్రాంతిసేన, నల్లదండు వంటి సంస్థలను నయీం ఇంకా విస్తరించాడు. కొత్త ముఠాలు ఏర్పాటు చేశాడు. రాష్ట్రంలో ఎక్కడ ఏ కార్యకర్త సరెండర్ అయినా తన అనుచరులుగా మారమని బలవంతపెట్టి, బెదిరించి, డబ్బులు ఇచ్చి విప్లవ వ్యతిరేక ప్రైవేటు సైన్యాన్ని తయారు చేసుకున్నాడు. ఈ సైన్య కార్యకలాపాలను పొరుగు రాష్ట్రాలకు కూడ విస్తరించాడు. ఈ క్రమంలో కిరాయి హంతక ముఠాగా మారి పాకిస్తాన్ గూఢచార సంస్థ ఐఎస్ఐతో సంబంధాలు పెట్టుకున్నాడని 2002-03ల్లోనే వార్తలు వచ్చాయి. కిరాయికి హత్యలు చేయడమే వృత్తిగా మారిపోయింది గనుక ఇటు రాష్ట్ర పోలీసులతో, పొరుగు రాష్ట్రాల పోలీసులతో, సంబంధాలు కొనసాగి సంఘ్ పరివార్‌లోని హంతక శక్తులకు కూడ దగ్గరయ్యాడు. ఒకవైపు సోహ్రాబుద్దీన్‌తో సంబంధాలు నెరపుతూనే, మరొకవైపు సోహ్రాబుద్దీన్‌ను మట్టుపెట్టదలచిన అమిత్ షా తో, వంజారా వంటి గుజరాత్ పోలీసు అధికారులతో చేతులు కలిపి సొహ్రాబుద్దీన్ హత్యకు కారకుడయ్యాడు. గుజరాత్ మాజీ హోం మంత్రి హరేన్ పాండ్యాను హత్య చేయించడంలో నరేంద్ర మోడీకీ, అమిత్ షాకూ కూడ సహకరించింది నయీమేనని వార్తలు వెలువడ్డాయి. నల్లగొండ జిల్లాలో నయీం ఒక ఎస్పీ స్థాయిలో తన హవా నడిపాడని, సిఐలు, ఎస్ఐలు కూడ సెల్యూట్ చేసేవారని వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో భూదందాలు, భూఆక్రమణలు సాగిస్తూ, ఆ భూములను తన పేరుమీద, బేనామీల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించడానికి రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులతో కూడ సేవలు చేయించుకున్నాడు. తన సామ్రాజ్యంలో పన్నులు వసూలు చేయడం, వ్యాపారస్తుల నుంచి మామూళ్లు వసూలు చేయడం, చివరికి ఫైబర్ ఆప్టిక్ లైన్ వేయడానికి రిలయన్స్ సంస్థ కూడ ముంబాయి నుంచి ఒక ఉన్నతాధికారిని పంపి వందల కోట్ల రూపాయల ముడుపులు అప్పగించే స్థితి కల్పించడం దాకా నయీం నేరసామ్రాజ్యం విస్తరించింది.

జాతీయ మానవ హక్కుల కమిషన్ కు 2001లో సమర్పించిన విజ్ఞప్తి పత్రంలో మానవ హక్కుల వేదిక ఈ కిరాయి హంతకులను "మాజీ కార్యకర్తలు, ప్రస్తుతం పోలీసుల సాయుధ సేనగా మారిన నేరస్తులు" అని అభివర్ణించింది. ఆ విజ్ఞప్తి పత్రంలో కత్తుల సమ్మయ్య, జడల నాగరాజు, బయ్యపు సమ్మిరెడ్డి (కరీంనగర్ జిల్లా), నయీముద్దీన్ (నల్లగొండ), తిరుపతి బాలన్న (మహబూబ్ నగర్), సీలేరు ఉప్పలయ్య, ఒద్దుల తిరుపతి (వరంగల్) పేర్లు రాసి "మాకింకా తెలియని మరి కొందరు కూడ ఉండవచ్చు. ఎప్పుడూ కార్యకర్తలుగా పనిచేయని వారు కూడ తమ సొంత కారణాల కోసం ఈ లైసెన్స్ డ్ విప్లవ వ్యతిరేక ముఠాలలో చేరుతున్నారు. అటువంటి వాళ్లలో మాకు తెలిసిన పేర్లు హైదరాబాద్ కు చెందిన పుల్లారెడ్డి, వరంగల్ కు చెందిన జైపాల్ రెడ్డి కూడ ఉన్నారు" అని రాసింది.

పురుషోత్తం హత్య తర్వాత సుప్రభాతం పక్షపత్రికలో వచ్చిన వార్తకు స్పందనగా అచ్చయిన ఒక సంపాదక లేఖలో పైన చెప్పిన పేర్లకు అదనంగా శివాజీ, కుమార్ రెడ్డి, హరిభూషణ్, నర్సింహారెడ్డి, శిలాసాగర్, కిశోర్, సునీత, జూకంటి లక్ష్మయ్య, దాసరి బాలనరసింహ వంటి వారి పేర్లు కూడ వచ్చాయి.

ఈ స్థితిలో రాష్ట్రంలో అధికారం తెలుగుదేశం చేతుల్లో నుంచి కాంగ్రెస్‌కు మారింది గాని నయీం ముఠాకు పోలీసుల ప్రోత్సాహం, అండదండలు ఏమీ మారలేదు. ఎస్ఐబి, ఇంటిలిజెన్స్ అధికారులు నయీం ముఠాకు సహకరిస్తూ, ఆ ముఠా చేత పనులు చేయించుకోవడం కొనసాగించారు. ప్రభుత్వానికి, విప్లవ పార్టీలకు మధ్య చర్చలు జరిగిన వాతావరణంలో విప్లవ సానుభూతిపరులలో పెరిగిన ఉత్సాహాన్ని నీరు గార్చడానికి, మళ్లీ ఒకసారి భయోత్పాతం సృష్టించడానికి నయీం ముఠానే వాడుకున్నారు. కొత్తగా నర్సా కోబ్రాస్, కాకతీయ కోబ్రాస్, నల్లమల కోబ్రాస్ వంటి పేర్లతో నయీం ముఠా హత్యల, బెదిరింపుల పరంపర మొదలయింది. 2005 ఆగస్ట్, సెప్టెంబర్‌లలో వెంటవెంటనే కె కనకాచారి, మన్నెం ప్రసాద్, కిళింగరావులను హత్య చేశారు. కనీసం ఇరవై మంది ప్రజాసంఘాల నేతలకు చంపుతామని బెదిరింపు ఫోన్ కాల్స్ చేశారు. విప్లవ సానుభూతిపరుల ఇళ్ల దగ్గర, కార్యాలయాల దగ్గర కాపు కాసి భయోత్పాతం సృష్టించారు. 2007 తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో విప్లవోద్యమ నిర్మాణం ఉపసంహరణ జరగడంతో, సాధారణంగా విప్లవోద్యమ ప్రభావం తగ్గుముఖం పట్టడంతో, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం విస్తరించడంతో నయీం ముఠా కార్యకలాపాలు ఇతర రంగాలకు, ప్రాంతాలకు, రాష్ట్రాలకు విస్తరించాయి. అప్పటికీ విప్లవ భావ ప్రచారాన్ని అడ్డుకోవడానికి అప్పుడప్పుడు ప్రజాసంఘాల నాయకులకు బెదిరింపు కాల్స్ కొనసాగించారు. ప్రజాసంఘాల నేతలను చంపడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని వార్తలు పంపుతూ వచ్చారు. మరొకవైపు నయీంకు ఏదో ప్రాణాంతక వ్యాధి సోకిందని, చనిపోయాడని, చికిత్స కోసం ఇతర రాష్ట్రాలలోనో, విదేశాల్లోనో ఉన్నాడని అబద్ధపు వార్తలు సృష్టించారు. గుజరాత్ కేసులలో నయీంను వెతుకుతూ అక్కడి దర్యాప్తు అధికారులు, సిబిఐ అధికారులు వచ్చినప్పటికీ రాష్ట్ర పోలీసులు నయీంను దొరకకుండా తప్పించారు. నయీం ముఠా పూర్తిగా పోలీసుల అదుపులో, పోలీసులకు అవసరమైన పనులు చేస్తూ కొనసాగింది.

పీపుల్స్ వార్ నాయకుడు సాంబశివుడు (కోనపురి ఐలయ్య) సరెండర్ అయి తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరడం, తన ప్రాంతంలోనే రాజకీయ నాయకుడుగా ఎదుగుతుండడం, తనకు సవాల్ గా మారే అవకాశం ఉండడంతో నయీం ఆయనను హత్య చేయించాడు. అదే సమయంలో టిఆర్ఎస్ నాయకుడు ఈటెల రాజేందర్‌ను బెదిరించడానికి ఆయన డ్రైవర్‌ను కిడ్నాప్ చేశాడు. కోనపురి ఐలయ్య తమ్ముడు కోనపురి రాములును కూడ హత్య చేయించాడు. తర్వాత తెలంగాణ ఏర్పడి తెరాస ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాత కూడ తెరాసకు చెందిన స్థానిక శాసనసభ్యుడికి బెదిరింపులు ప్రారంభించాడు. ఈ రెండు సంవత్సరాలలో కూడ విప్లవ ప్రజాసంఘాల నాయకులకు బెదిరింపు కాల్స్ చేయడం, రెక్కీలు నిర్వహించడం, చంపుతానని బెదిరించడం సాగిస్తూనే వచ్చాడు. వ్యాపారస్తులను బెదిరిస్తూ ఆస్తులు కూడబెడుతూనే వచ్చాడు. తెరాస పాలనలో కూడ రెండు సంవత్సరాల పాటు ఈ నేర సామ్రాజ్యం సజావుగానే సాగింది.

2015 చివరిలో హైదరాబాద్ శివార్లలోని ఒక ఫంక్షన్ హాలులో నయీం నిర్వహించిన ఒక విందులో నల్లగొండ జిల్లా అధికార, ప్రతిపక్ష నాయకులందరూ పాల్గొన్నారని వార్తలు వచ్చాయి. ఈ విషయాలన్నీ స్థానిక నాయకుల నుంచి ముఖ్యమంత్రి దాకా ఎంతమంది దృష్టికి వచ్చినా నయీం నేరాలను అరికట్టే చర్యలు జరగలేదు. పోలీసుల బలమో, రాజకీయ నాయకుల బలమో నయీంను కాపాడింది.

భోనగిరి సమీపంలోని యాదగిరి గుట్ట కేంద్రంగా యాదాద్రి జిల్లా ఏర్పాటు వార్తలు వెలువడ్డాక అక్కడ పెరిగిన రియల్ ఎస్టేట్ కార్యకలాపాలలో నయీం ముఠా జోక్యం చేసుకుని విపరీతంగా బెదిరింపులు, రిజిస్ట్రేషన్లు, ఆస్తుల కబ్జాలు, మామూళ్ల వసూళ్లు సాగిస్తున్నా, ప్రభుత్వానికి ఎందరు మొరపెట్టుకున్నా ఏమీ జరగలేదు. చివరికి, ముఖ్యమంత్రికి సమీప బంధువు, ఆధ్యాత్మిక సలహాదారు, బేనామీగా వదంతులున్న ఒక బడా రియల్ ఎస్టేట్ వ్యాపారిని కూడ నయీం బెదిరించడంతో అధికారవర్గానికి వేడి అంటుకుంది. అప్పటిదాకా తమ చేతిలో ఉండిన సాధనం తమకే ఎదురు తిరుగుతున్నదని, ఇక దాన్ని వదిలించుకోక తప్పదని నిర్ణయించుకున్నారు. అదే సమయంలో సోహ్రాబుద్దీన్ కేసులో చార్జిషీటు నుంచి తన పేరు తీసేయించుకున్న అమిత్ షా, ఎప్పటికైనా నయీం ద్వారా ఆ వివరాలు, హరేన్ పాండ్యా హత్య వివరాలు బైటపడతాయని అసలు ఆ మనిషే లేకుండా చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించి ఉంటాడు. భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వంతో నెయ్యం కోసం ప్రయత్నిస్తున్న తెరాసకు ఇది మంచి అవకాశంగా కలిసి వచ్చి ఉంటుంది. దాని ఫలితమే షాద్ నగర్ లో జరిగిన బూటకపు ఎన్ కౌంటర్. అది ఎంత అవసరమైన పని అయినా చట్టవ్యతిరేకంగా, నిరంకుశాధికారంతో, ప్రశ్నాతీతంగా, విచారణాతీతంగా చేయడం అభ్యంతరకరమే.

అలా నయీంను వ్యక్తిగతంగా తొలగించినప్పటికీ, మొత్తంగా ఆ నేర సామ్రాజ్యం గురించి పోలీసులు, ప్రభుత్వం కనబరుస్తున్న అలసత్వాన్ని, ఉద్దేశపూర్వక అక్రమ ప్రవర్తనను గుర్తించవలసే ఉంది. ఇరవై సంవత్సరాలుగా ఎందరో ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు పాలుపంచుకున్న ఈ వ్యవహారాన్ని ఉన్నతస్థాయి న్యాయవిచారణ మాత్రమే పరిశీలించగలుగుతుంది. కాని, తన కన్న పైస్థాయి అధికారుల నేరాలను విచారించడానికి ఒక కిందిస్థాయి అధికారి నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేశారు. సిట్ విచారణాంశాల పరిధి కుదించారు. దర్యాప్తులో బైటపడుతున్న వివరాలలో కొన్ని మాత్రమే బైటపెడుతూ, మరిన్ని అనుమానాలకు తావిస్తున్నారు. కీలకమైన నయీం అనుచరుల గురించి ఒకటి రెండు పత్రికల్లోనైనా వార్తలు వచ్చినప్పటికీ, వాళ్లు ఎక్కడ ఉంటారో పోలీసు ఉన్నతాధికారులకు తెలిసినప్పటికీ వారిని అరెస్టు చేయడం లేదు. బహుశా వారిని కొత్త పనిముట్లుగా మార్చుకోవడానికి ప్రయత్నాలు జరుగుతూ ఉండవచ్చు. దర్యాప్తు పారదర్శకంగా జరగకపోవడం వల్ల, పత్రికల్లో, చానళ్లలో, సోషల్ మీడియాలో అనేక పేర్లు ప్రచారంలోకి వస్తున్నాయి. పోలీసులలోనే విభిన్న వర్గాలు వేరువేరు పేర్లు ప్రచారంలోకి తెస్తున్నాయని అనుమానాలున్నాయి. ఇంటర్నెట్ మీద సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారమవుతున్న ఒక జాబితా ప్రకారం మంత్రులు, శాసనసభ్యులతో సహా పన్నెండు మంది రాజకీయ నాయకుల పేర్లు, రిటైర్డ్ డిజిపిలు, ఐపిఎస్ అధికారులతో సహా ఇరవై రెండు మంది పోలీసు అధికారుల పేర్లు వినిపిస్తున్నాయి. ఆ జాబితా చూస్తే పోలీసు శాఖలోనే ఎవరో ప్రత్యర్థులు తయారు చేసినట్టు అనిపిస్తున్నది.

ఇదే సమయంలో కరీంనగర్ జిల్లాలో ఎ ఎస్ ఐ మోహన్ రెడ్డి అక్రమ కార్యకలాపాల, బెదిరింపుల దందా వార్తలు చూస్తుంటే, ప్రశ్నించడానికి వీలులేని, మితిమీరిన అధికారం అందిన పోలీసు యంత్రాంగం రాష్ట్రంలో ఎంత అమానుషంగా, భయానకంగా తయారయిందో తేటతెల్లమవుతున్నది. ఈ యంత్రాంగాన్ని ప్రక్షాళనం చేసి, వారిని "రక్షకభటులు"గా, ప్రజాసేవకులుగా మార్చడం ఈ పాలకులకు అసాధ్యమైన విషయం. అసలు అలా మార్చాలనే కోరిక ఈ పాలకులకు ఉన్నదా అనేదీ అనుమానమే.

రాజ్యమే హంతకురాలయినప్పుడు, రాజ్యమే దోపిడీకీ పీడనకూ అణచివేతకూ అసమానతకూ వనరు అయినప్పుడు రాజ్యం చేతిలోని ఒకానొక పనిముట్టు గురించే ఇంత పెద్ద ఎత్తున చర్చ జరిగితే, అసలు రాజ్యం గురించి ఎంత చర్చ జరగవలసి ఉంది? రాజ్య దుర్మార్గం ఎన్ని కోరలూ పంజాలూ విసురుతుందో వివరంగా అర్థం చేసుకోవడానికి ఈ ఒక్క కోరను పరిశీలించాలేమో గాని అసలు రాజ్యం అనే క్రూరమృగాన్ని సంపూర్ణంగా అర్థం చేసుకోవడం, అంతిమంగా రద్దు చేయడమే అసలు పరిష్కారం.

(రచయిత పాత్రికేయులు) వీ

పాఠకులు ఫిర్యాదులు, సమాచారం కోసం కార్యాలయానికి పనిదినాల్లో ఉదయం 10:30 నుండి సాయంత్రం 6.00 గంటలలోగా స్వయంగా లేదా ఫోన్ ద్వారా సంప్రదించవచ్చు. మిగతా సమయాల్లో ఫోన్ చేస్తే అది ఫ్యాక్స్‌లోకి వెళ్లి మీకు జవాబు రాదు. అప్పుడు మీరు ఫోన్ ఎత్తికూడా మాట్లడడంలేదని అనుకునే అవకాశం ఉంది. ఇది గమనించగలరు.

మల్లన్నసాగర్ బాధితులపై నిర్బంధం

***ముంపు బాధితుల అభిప్రాయాలను పట్టించుకోకుండా, ప్రాజెక్ట్ నిర్మాణానికే పట్టుబడుతూ ప్రజలపై తీవ్రమైన మానసిక, భౌతిక దాడులకు దిగుతున్న ప్రభుత్వ చర్యలను విమర్శిస్తున్నారు* వై. రామచంద్రం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించాలనుకుంటున్న మల్లన్నసాగర్ ప్రాజెక్ట్ ప్రాంతం రాష్ట్ర రాజధానికి 70 కిలో మీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల మెదక్ జిల్లాలోని తొగుట, కొండపాక మండలాల్లోని 14 గ్రామాల ప్రజలు నిర్వాసితులు కానున్నారు. మొదట కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించి ఈ ప్రాజెక్ట్ స్థాయి 1.5 టిఎంసిలు. ఇప్పుడు దాన్ని రీడిజైన్‌లో భాగంగా 50 టిఎంసిలకు పెంచుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఈ ప్రాజెక్ట్ నిర్మిస్తే 20,079.16 ఎకరాల భూమి మునిగిపోనుంది. మూడు వేల కుటుంబాల ప్రజలు నిర్వాసితులు కానున్నారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం భూమిని సేకరించడానికి 2013 భూసేకరణ చట్టం ఉన్నా, తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా 123 జి.ఓను తెచ్చింది. ఈ జి.ఓ ప్రకారమే భూమిని సేకరించాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం.

ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించిన వివరాలను ప్రజలు వార్తా పత్రికల ద్వారా, టివిల ద్వారా తెలుసుకొని గందరగోళానికి గురయ్యారు. ప్రజోపయోకరమైన ప్రాజెక్ట్ అంటున్న ప్రభుత్వం ప్రజలతో చర్చించకుండానే నిర్ణయించింది. సాధారణంగా ఇటువంటి ప్రాజెక్ట్‌లు నిర్మాణం చేపట్టే ముందు 'పర్యావరణ, ఆర్థిక, సామాజిక ప్రభావాలకు సంబంధించిన అంచనా నివేదిక' తయారు చేయాలి. అందులో ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల కలిగే లాభ నష్టాలను స్థానిక భాషలో అచ్చువేసి ప్రాజెక్ట్ పరిధిలోని ప్రతి ఒక్కరికి అందేలా చూడాలి. ఒక నెల తరువాత కలెక్టర్ సమక్షంలో గ్రామ సభ నిర్వహించి, ఆ సభలో పాల్గొన్న వారిలో 80 శాతం ప్రజలు కోరుకున్నట్లుగా అమలు జరగాలి. కాని ఇక్కడ ఇటువంటి ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించలేదు. కనీసం ప్రాజెక్ట్‌కు సంబంధించిన డిటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) వెల్లడించకుండానే ప్రభుత్వం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం భూసేకరణకు ముందుకు వెళుతోందంటే ప్రజలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తుంది. పేరుకే ప్రజాస్వామ్యం తప్ప ప్రజల అభిప్రాయాలకు ఎటువంటి విలువలేదు.

నీటి పారుదల రంగ నిపుణులు చేసిన సూచనలను కూడా ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. నిపుణుల ప్రకారం ఆ ప్రాంతంలో 50 టిఎంసిల నీరు నిల్వ చేయడం కుదరదు. ఇదే కాకుండా దిగువ ప్రాంతాలకు నీటిని సరఫరా చేయవచ్చునని, ప్రాజెక్ట్‌కు ప్రత్యామ్నాయ మార్గాలున్నాయని నిపుణులు చేసిన సలహాలను ప్రభుత్వంపెడచెవిన పెడుతోంది.

ప్రజా ప్రతినిధులమని అనుకునే నాయకులు ఎవరు కూడా నిర్వాసితులవుతున్న ప్రజల మధ్యకు వెళ్లి మాట్లాడలేదు. మొదట చాలా తక్కువ జనాభా ఉండి, బలహీనంగా ఉన్న గ్రామాలను తమ నిర్ణయానికి అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేశారు. 123 జి.ఓ ప్రకారం భూములు ఇవ్వాలని కొందరిని బలవంతం చేసి, బెదిరించి రిజిస్ట్రేషన్ చేయించి, తరువాత పలానా గ్రామస్తులు వారి భూములను ప్రాజెక్ట్ కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని వారు త్యాగధనులని, వారి త్యాగం తెలంగాణ ప్రభుత్వం మరిచిపోదని పత్రికా సమావేశాల ద్వారా ప్రచారం చేసి ప్రజల్లో ఒక విధమైన గందరగోళాన్ని సృష్టించారు.

ఏప్రిల్ మొదటి వారంలో తొగుట ఎంఆర్ఓ దేశ్యానాయక్ ఆ మండల పరిధిలోని మొగుళ్ల చెరువు తండా, పల్లెపహడ్ తండాలకు వెళ్లి స్థానిక ప్రజలతో ఎంఆర్ఓ లంబాడి బాషలో మాట్లాడి వారిని ఒప్పించే ప్రయత్నం చేశారు. మీకు ఏమైన సమస్యలుంటే నేను పరిష్కరిస్తానని నమ్మబలికి మీరు భూమి సర్వే కోసం ప్రభుత్వానికి సహకరించాలని వారిని ఒప్పించాడు. ఇది గమనించిన సమీప గ్రామస్తులు అక్కడికి వెళ్లి సర్వే ఎందుకు చేస్తున్నారు అని ఎంఆర్ఓను నిలదీశారు. ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల భూములు మునిగిపోనున్నాయని స్థానికులకు చెప్పారు. స్థానికులు కొంతమంది మా భూములు మేము అమ్ముకుంటే మీకేమి నష్టం జరుగుతుందని వచ్చినవారిని నిలదీశారు. ముంపు గ్రామాలకు అధికారులు వచ్చి మీ గ్రామాలు మల్లన్నసాగర్ ప్రాజెక్ట్‌లో మునిగి పోనున్నాయి. కాబట్టి మీ భూముల్ని ప్రభుత్వానికి ఇచ్చేయండి, లేదంటే మీకు డబ్బులు కూడా రాకుండా మీ భూములు ప్రాజెక్ట్ కింద మునిగి పోతాయని అధికారులు బెదిరించడం మొదలుపెట్టారు.

ముంపు గ్రామాల్లో భూముల సర్వేకు వచ్చిన అధికారులతో ఈ ప్రాజెక్ట్ మాకు వద్దు. ఎందుకంటే ఇక్కడ మాకు నీటి సౌకర్యం ఉంది. మాకు రెండు పంటలు పండే పంట పొలాలు ఉన్నాయి కాబట్టి మీరు ఇక్కడ ప్రాజెక్ట్ కట్టొద్దు అని ప్రజలు అడ్డుకోవడంతో అధికారులు వెనుదిరిగి పోవడం, మళ్లీ రావడం చేశారు. ఈ క్రమంలో అధికారులకు అండగా పోలీసులు గ్రామాల్లో పికెటింగ్ ఏర్పాటు చేసి ప్రజలపై భూములు ఇవ్వాలనే ఒత్తిడికి గురిచేశారు.

123 జి.ఓ ప్రకారం భూమిని ప్రభుత్వానికి అప్పగించడానికి స్థానిక ఎంపిటిసి, అట్లాగే కొద్దిమంది పాలక పార్టీకి చెందిన వారు వెళ్లి భూమిని ఇచ్చారు. దీంతో స్థానిక ప్రజలు ఉమ్మడి నిర్ణయం లేకుండా మీరు ఎలా ప్రభుత్వానికి భూమి ఇచ్చారని వారి ఇంటి మీద దాడి చేశారు. దీంతో దాడులు చేసిన వారిపై కేసులు నమోదు చేశారు. ప్రాజెక్ట్‌కు భూములు ఇచ్చేది లేదని కొన్ని గ్రామాలు ఏకగ్రీవంగా తీర్మాణాలు చేసి ప్రభుత్వానికి పంపాయి. అయినా కూడా ప్రభుత్వం పట్టించుకోకుండా ప్రజల మధ్య చీలికలు తీసుకురావడానికే ప్రయత్నించింది. స్థానిక ఎంఎల్ఎ గాని, ఎంపి గాని ఏ ఒక్క రాజకీయ నాయకుడు ముంపు గ్రామాల ప్రజల దగ్గరికి వచ్చి వారితో చర్చించలేదు. జిల్లా కేంద్రాల్లో, రాజధానిలో కూర్చొని ముంపు గ్రామాల్లో తమకు అనుకూలంగా ఉండే పార్టీ నాయకులను, కర్యకర్తలను పిలిపించుకొని మాట్లాడారు తప్ప గ్రామాలకు వెళ్లలేదు.

తమ జీవితాలను ముంచే ప్రాజెక్ట్‌ను ఎట్లాగైనా అడ్డుకోవాలనే

ఉద్దేశంతో ముంపు గ్రామాల ప్రజలందరు ఆయా గ్రామాల్లో నిరసన శిబిరాలను ఏర్పాటు చేసి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ క్రమంలోనే మల్లన్నసాగర్ ప్రాజెక్టును నిర్మించొద్దని రెండు పోస్టర్లు మావోయిస్టు పార్టీ పేరుతో వెలిశాయి. ఈ పోస్టర్లను గతంలో పార్టీకి సానుభూతిపరులుగా ఉండిన ఇద్దరు యువకులు వేశారని వారిని తీసుకెళ్లి విపరీతంగా కొట్టి వారిపై కేసులుపెట్టి జైలుకు పంపారు. ఈ పోస్టర్లు పోలీసులే వేసి ప్రజల్లో ఏదో ఒక కారణంతో భయోత్పాతాన్ని సృష్టించాలనే ఉద్దేశంతో చేశారనేది అక్కడి విచారణలో తేలింది.

ప్రాజెక్ట్ నిర్మాణమయితే మా జీవనాధారమే పోతుంది అనే భయంతో ప్రాజెక్ట్ నిర్మించవద్దని 14 గ్రామాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రతి గ్రామంలో నిరాహార దీక్షలు చేపట్టారు. దీంతో ప్రభుత్వం ప్రజల మధ్య విభేదాలు సృష్టించే ప్రణాళిక రూపొందించుకొంది. అందులో భాగంగా మొదట పాలక పార్టీకి అనుకూలమైన వారిని వేరే గ్రామలకు పిలిపించి ప్రాజెక్ట్‌కు అనుకూలంగా ఎవరికి తెలియకుండా రాత్రిపూట సంతకాలు పెట్టించారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉద్యమంలో చురుకుగా పాల్గొంటున్న వారిని పట్టణాలకు పిలిపించి ఉద్యమం నుంచి తప్పుకొమ్మని రకరకాలుగా బెదిరించారు. ఉద్యమం నుంచి తప్పుకొంటే స్థానిక రాజకీయాల్లో ఉండే వారయితే పార్టీలో ఏదో ఒక బాధ్యత అప్పగిస్తామని ప్రలోభపెట్టారు. ప్రజల్ని గ్రూపులుగా విభజించి మంత్రి వద్దకు తీసుకుపోయి మీరు ప్రాజెక్ట్ నిర్మాణానికి అంగీకరిస్తే మీకు కొంత డబ్బు అదనంగా ఇస్తామన్నారు. స్థానిక కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు వెంటనే క్లియర్ చేస్తామన్నారు. అట్లాగే ప్రాజెక్ట్ నిర్మాణంలో చిన్న చితక కాంట్రాక్టులు ఇప్పిస్తామన్నారు. మీ పిల్లలకు ఉద్యోగాలు ఇప్పిస్తామని రకరకాల ప్రలోభాలకు గురిచేశారు.

ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు చేసుకుంటూ ఉద్యమంలో పాల్గొంటున్న వారిని వారి మేనేజ్‌మెంట్‌కు చెప్పి ఉద్యమంలో పాల్గొనరాదని ఒత్తిడి తెచ్చారు. పోలీసులు గజ్వేల్, సిద్దిపేట లాంటి పట్టణాల్లో వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారస్తులను ఉద్యమంలో పాల్గొంటున్నారనే కారణంతో పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి షాపులు మూయించారు. మీరు మీ మీ గ్రామాలకు వెళ్లమని రాయించుకొని షాప్‌ల తాళాలు ఇచ్చారు. ఎప్పుడు పిలిచినా పోలీస్ స్టేషన్‌కు రావాలని బెదిరించి పంపారు. ఉద్యమంలో పాల్గొంటున్న వారికి పోలీసులు ఫోన్‌లు చేసి ఉద్యమం నుంచి తప్పుకోవాలని లేదంటే కేసులు పెడతామని బెదిరించారు.

ప్రజల మధ్య చీలికలు తీసుకురావడానికి ప్రభుత్వం చేయని ప్రయత్నమంటూ లేదు. అందులో భాగంగానే ప్రభుత్వం 'తెలంగాణ రైతు సంఘాల సమాఖ్య'ను ముందుకు తెచ్చి ప్రాజెక్టును నిర్మించాలనే డిమాండ్‌ను వారితో అనిపించింది. ఇదే కాలంలో తెలంగాణ వ్యాప్తంగా పండిన పంటకు గిట్టుబాటు ధరలు లేక, చేసిన అప్పులు తీర్చే మార్గంలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. రైతుల రుణ మాఫీ చేస్తానన్న ప్రభుత్వ నిర్ణయం ఇంకా సాగుతూనే ఉంది. ఈ విషయం పై ఈ రైతు సంఘాల సమాఖ్య ఒక్కమాట కూడా మాట్లాడలేదు.

మల్లన్నసాగర్ ముంపు బాధితులు చేస్తున్న ఉద్యమానికి ప్రజా సంఘాలు, మహిళా సంఘాలు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, ఎన్.జి.ఓలు, పార్టీలు ముంపు గ్రామాల్లో తిరిగి మద్దతు తెలిపారు. ఉద్యమం విస్తృతమయిన క్రమంలో ఆ ప్రాంతాలకు ఎవరిని వెళ్లనీయకుండా ప్రభుత్వం పోలీసులకు ఆదేశాలు జారీచేసింది. దీంతో ఆ ప్రాంతమంతా 144 సెక్షన్ ఉందని ఎవరు వెళ్లినా పోలీసులు అరెస్ట్‌చేసి పోలీస్ స్టేషన్‌లకు తరలించారు.

ముంపు గ్రామాల ప్రజలంతా జూలై 24న 'మల్లన్నసాగర్ మాకొద్దు మాగ్రామాలే మాకు ముద్దు' అనే నినాదంతో రాజీవ్ రహదారిపై బైఠాయించి నిరసన తెలపడానికి వివిధ మార్గాల్లో వెళ్లారు. ఈ వార్త తెలుసుకున్న పోలీసులు ఎక్కడివారిని అక్కడే అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఎర్రవల్లి గ్రామం వద్ద ర్యాలీగా బయలుదేరి వస్తున్న ప్రజలను అడ్డగించి నిరసన ప్రదర్శనను విరమించుకోవాలని పోలీసులు కోరారు. తెలంగాణ కోసం కొట్లాడిన మేము మా భూములను కాపాడుకోవడానికి ఎందుకు మా నిరసనను తెలుపగూడదన్న వాదనతో ముందుకు వెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు చిన్నా పెద్దా అనే తేడా లేకుండా, మహిళలు అని చూడకుండా లాఠీచార్జీ చేసి విపరీతంగా కొట్టారు. గాలిలో కాల్పులు జరిపారు. దీంతో చాలా మంది స్పృహ కోల్పోయారు. కొంది మంది గాయాలతో ఆసుపత్రుల్లో చేరారు. ఒక్క వ్యక్తినే 10 మంది పోలీసులు తరిమి కొడుతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో అందరు చూశారు.

మల్లన్నసాగర్ బాధితులపై లాఠీచార్జీ విషయం మీడియాలో తెలుసుకున్న ప్రజాసంఘాలు బాధితుల వద్దకు వెళుతున్న క్రమంలో పంట పొలాల్లో పోలీసులు 144 సెక్షన్ ఉందని అడ్డుకున్నారు. బాధితులను పరామర్శించడానికి ప్రజాసంఘాల వాళ్లు వస్తుంటే పంట పొలాల్లో అడ్డగించారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిని అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.

ప్రాజెక్ట్‌కు భూములివ్వమని, భూములు పోతే మేము బిచ్చమెత్తు కోవాల్సి వస్తుందని వేములగట్టు ప్రజలు ఆగస్టు 25 నాటికి గత 82 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. టిఆర్ఎస్ మంత్రి ఆ గ్రామానికి వెళ్లి అక్కడి ప్రజల సమక్షంలో మాట్లాడకుండా, చాటు మాటుగా వేరే జిల్లాకు అర్ధరాత్రి కొద్ది మంది అనుయాయులను పిలిపించుకొని 123 జి.ఓ ప్రకారం భూములు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారు. ఈ విషయం తెలుసుకున్న వేములగట్టు గ్రామస్తులు గ్రామంలో సమావేశం నిర్వహించి ప్రాజెక్ట్‌కు వ్యతిరేకంగా పాలకవర్గం రాజీనామా చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. వేములగట్టు గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు తొగుట ఇన్‌చార్చి ఎంపిడిఓకు తమ రాజీనామా పత్రాలు పంపించారు. దీన్నిబట్టి ప్రజలపై పాలకులు ఏమేరకు ఒత్తిడిని పెంచుతున్నారో అర్థమవుతుంది.

ప్రభుత్వం మొదటి నుంచి చెపుతున్న అబద్దాలను, మోసపు కుట్రలను ప్రజలు నమ్మడం లేదు. ఎందుకంటే ప్రాజెక్ట్ ఎత్తు 1.5 టిఎంసిల నుంచి 50 టిఎంసిలు పెంచి నీరు నింపుతారనేది పెద్ద అబద్ధం. తీసుకుంటున్న భూమి ప్రాజెక్ట్ నిర్మాణానికి మాత్రమే వినియోగిస్తారనేది మరో అబద్ధం. 2013 భూసేకరణ చట్టం కన్నా 123 జి.ఓనే భూనిర్వాసితులకు ఎక్కువ ప్రయోజనాన్ని చేకూర్చుతదనేది మరో అబద్ధం.

ప్రజల ముందు ఎన్ని ఎత్తులు వేసినా కుదరకపోవడంతో చివరికి, ప్రజలు కోరుకుంటే 2013 చట్టం ప్రకారమే భూములకు నష్టపరిహారం ఇస్తాం, కాని జిఓ 123 కంటే తక్కువ వస్తుంది అని గందరగోళానికి గురిచేసే నాటకాన్ని మొదలుపెట్టారు. 2013 చట్టం ప్రకారం భూసేకరణ చేస్తామన్న ప్రభుత్వం, 123 జి.ఓను హైకోర్టు రద్దు చేస్తే ప్రభుత్వం మళ్లీ ఎందుకు అప్పీలుకు వెళ్లినట్లు.

తెలంగాణలో దున్నేవారికి భూమి కావాలని ఉద్యమాలు జరిగాయి. ఇప్పుడు ప్రభుత్వం అభివృద్ధి పేరుతో తెస్తున్న సెజ్‌లు, విదేశీ కంపెనీలు, ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌లు, విద్యుత్ ప్లాంట్‌లు, సాగునీటి ప్రాజెక్టులు, హరితహారాల కోసం ప్రజల భూముల్ని బలవంతంగా లాక్కుంటుంది. ప్రజలు తమ భూముల్ని కాపాడుకోవడానికి ఉద్యమాలు చేయాల్సిన

దృష్టి మళ్లించే పుష్కరాల మాయ

నాగరికతకు నిలయాలైన నదులకు పురాణాలను జోడించి సమాజంలోని ఆధిపత్య వర్గం ప్రజలను మూఢ విశ్వాసాల్లో ఉంచేందుకు పుష్కరాల పేరుతో ప్రజాధనాన్ని వృథా చేస్తూ నదులను కలుషితం చేస్తోందని అంటున్నారు **జి. వెంకటేశ్వర్లు**

అనాదిగా నదులు నవనాగరికతకు పునాదులు. మానవజాతి వికాసానికి నిలయాలు. మానవ ప్రయత్నమేదీ లేకుండా అత్యంత సహజంగా ప్రకృతి వరప్రసాదాలైన నదులు మానవ జీవన మనుగడకు తిరుగులేని జీవధారలు. ఆదిమ కాలం నుండి ఆధునిక కాలం దాకా మనిషి పురోభివృద్ధిలో నది రుణం తీరనిది. అందుకే నాటి నుండి నేటి వరకు మనిషి తన పాలన పోషణకు పాలధారలై జాలువారిన జీవ జలాలకు తల్లిగా ప్రణమిల్లుతున్న మాట వాస్తవమే. ఇది మన దేశంలోనే కాదు, ప్రపంచంలో మానవ పురోగతికి మూలమైన నదులను ఆదరించడం జరుగుతూనే ఉంది. కాగా సాంప్రదాయపు ఛాయల సాంద్రత కాస్త ఎక్కువగా ఉన్న భారతదేశంలో ప్రాకృతికమైన పన్నెండు జీవ నదులకు సంవత్సరానికో నది చొప్పున ఉత్సవాలు జరపడం పరిపాటి అయింది. అందులో భాగమే నిన్నటి గోదావరి పుష్కరాలు నేటి కృష్ణా పుష్కరాలు.

నదులు – పుష్కరాలు – విశ్వాసాలు

స్కాంద పురాణంలో శివుడు కుమారస్వామికి కృష్ణవేణి పుట్టుకను చెప్పిన కథనం ఉంది. లోకంలో పెరిగిన పాప ప్రక్షాళనకు, పవిత్రమూర్తిగా కృష్ణునితో సృష్టింపచేసినట్లు అది బ్రహ్మలోకంలో ఉన్నట్లు, దాన్ని భూలోకంలో ఉన్న పాపాల నిర్మూలనకై కృష్ణుడు తీసుకుని వస్తున్న తరుణంలో మార్గమధ్యంలో సహ్యాద్రి అనే ఒక తపస్వి తన నుండి ప్రవహించేలా వరం పొందినట్లు, అట్లాగే మిగిలిన ఉప నదులు కూడా సహ్యాద్రి నుండి పుట్టేలా వరమిచ్చినట్లు అన్నింటితో కలిసి తూర్పు దిశగా ప్రవహించి సముద్రంలో కలిసినట్లు చెప్తారు. ఒక్క స్కాంద పురాణంలోనే కాదు పద్మపురాణం, రామాయణ, భారత భాగవతాది గ్రంథాల్లో కృష్ణానది ప్రస్తావన ఉంది. సాక్ష్యాత్తు విష్ణుమూర్తి సృష్టించిన నది గనుక ఆ నదిని చూసినా, తలచినా, అందులో మునిగినా పాపాలు హరిస్తాయని ప్రస్తావించారు. విష్ణు స్వరూపిణిగా కృష్ణ శివస్వరూపిణిగా వేణి సహ్యాద్రి పర్వతాలపైనున్న రావి, ఉసిరి చెట్లను ఒరుసుకొని ప్రవహించి ఒక్కటై కృష్ణవేణిగా ప్రసిద్ధి చెందినట్లు, మిగిలిన నదులన్నీ కృష్ణానదికి సాటిరావని, ఆ నదులన్ని కృష్ణతో కలిసి పవిత్రమవుతాయని, అట్లా గంగానది కాకిగా మారి కృష్ణలో మునిగి హంసగా మారినట్లు అదే హంసల దీవి అయినట్లు పవిత్రతను ఆపాదిస్తూ మరో ఐతిహ్యం ఉంది. పురాణోక్తిననుసరించి ఒక్క కృష్ణే కాదు దేశంలోని నదులు ఆ మాటకొస్తే భూమిపై ఉన్న అన్ని జలాలు విష్ణువు పాదోద్భవాలైనప్పుడు అవి పుట్టి ప్రవహించిన ప్రదేశాలను బట్టి వాటికి ఆయా పేర్లు అనువర్తితమైనవి. కాగా ఇట్లా సృష్టించబడిన నదీ జలాలు పవిత్రమెట్లా అయినాయి? అంటే దానికో కథ చెప్తారు.

విష్ణువు పాదోద్భవమైన పవిత్ర జలాల్లో ఎల్లప్పుడూ జీవిస్తూ నదీ జలాలను పవిత్రపరిచే శాశ్వత పవిత్రతను తాను కలిగి ఉండేలా బ్రహ్మచేత వరం పొందాడు వరుణ దేవుని కొడుకు పుష్కరుడు. శాశ్వత పవిత్రుడైన పుష్కరుడు ఎల్లప్పుడూ తనవెంటే ఉండేలా చూడాలని బ్రహ్మను కోరిన బృహస్పతికి నిరాశ ఎదురైంది. దాంతో బ్రహ్మ పుష్కరున్ని బృహస్పతి తన భ్రమణంలో ఒక్కో రాశిలో ప్రవేశించిన మొదటి పన్నెండు రోజులు, విడిచేటప్పుడు చివరి పన్నెండు రోజులు బృహస్పతి వెంట ఉండేలా ఒప్పించాడు. ఒక్కో రాశికి ఒక్కో నదిని ఎంపిక చేసి బృహస్పతి ప్రవేశించే ఆయా రాశులను బట్టి ఆయా నదులలో పుష్కరుడు ఉండేలా చేసి, ఆయా నదులకు ఆ రోజులను పవిత్ర దినాలుగా ఆ సమయంలో ఆయా నదుల్లో స్నానమాచరిస్తే పునీతులవుతారని పురాణ ప్రవచనం. అలా బృహస్పతి కన్యా రాశిలో ప్రవేశించాడు గనుక కృష్ణా నదికి పుష్కర కాలం అని చెప్తారు.

ఈ పురాణ ఐతిహ్యాలను ఔపోసన పట్టిన ఒక వర్గం ప్రజల్లోని మానసిక బలహీనతలను జోతిష్యం, కర్మల పేరిట మరింత మూఢత్వంలోనికి నెట్టుతూ, వాటిపట్ల విశ్వాసం కలిగేలా బలవంతపు ప్రచారాలకు పూనుకుంది. దాంతో ప్రజల్లో అది ఒక విశ్వాసమై కూర్చుంది. దాంతో నీళ్లలో మునిగితే చేసిన పాపాలన్నీ పోతాయని, ఆ పవిత్ర సమయంలో పితృదేవతలకు పిండ ప్రదానాలు వారికి ఆత్మ శాంతిని, విముక్తిని కలిగిస్తాయని విశ్వసించారు. ఈ మేరకు ఆయా

పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమం అంతటిలో ఎవరి ప్రయోజనం కోసం ఎవరిని బలిచేస్తున్నారో మనం గమనించాలి.

ప్రాజెక్ట్ పేరుతో సేకరించిన భూములు రాష్ట్ర రాజధానికి 70 కిలోమీటర్ల దూరంలో ఉంటాయి. ఒకవేళ ప్రాజెక్ట్ నిర్మిస్తే నామ మాత్రంగా నిర్మించి మిగతా భూమిని మల్టినేషనల్ కంపెనీలకు అమ్మి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే ప్రయత్నంలో భాగమే ఈ తంతును నిర్వహిస్తోంది ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్‌లో రాజధానికి భూముల సేకరణ పేరుతో జరుగుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం ఇక్కడ ప్రాజెక్ట్ పేరుతో నడుస్తోంది. ఒకవేళ ఈ ప్రాజెక్ట్ నిర్మాణమయితే మొదట లబ్ధిచేకూరేది ప్రాజెక్ట్‌కు సమీపంలోని ఎర్రవెల్లిలోని కెసిఆర్ ఫాం హౌస్ భూములకు. కెసిఆర్ ఎన్నికలకు ముందు దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానన్న హామీ నెరవేర్చకుండానే ప్రాజెక్టులు నిర్మిస్తే ఎవరి పొలాలు పారుతాయి?

గత ప్రాజెక్టుల వల్ల నిర్వాసితులైనవారి అనుభవాలు మనం గమనిస్తే ప్రభుత్వాలు ఏవీ కూడా నిర్వాసితులకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కోలేదు. అభివృద్ధి పేరుతో తెచ్చిన ప్రాజెక్టుల వల్ల పేదలు మరింత పేదలుగా మారారు. నిర్వాసితులైన ప్రజల మౌలిక సమస్యలు ఈనాటికీ కూడా పరిష్కరించబడలేదు. ఈ వెలుగునీడల కింద రకరకాల కారణాలతో దేశవ్యాప్తంగా నిర్వాసితులైన ప్రజలు తమ మౌలిక సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉంది.

(రచయిత వీక్షణం సహాయ సంపాదకులు) వీ

సందర్భాల్లో తమ సమీప నదుల్లో పుష్కర సమయంలో స్నానమాచరించడం, పిండప్రదానాలు చేయడం సంప్రదాయంగా మారిపోయింది.

ప్రజా విశ్వాసాలు – చర్చ

ప్రజల విశ్వాసాల్ని బ్రాహ్మణవాద సమాజాలు మరింతగా పెంచి పోషిస్తూ, తమ పబ్బం గడుపుకోవడానికి వాడుకుంటున్నాయి. దానికి పాలక వర్గాల తోడ్పాటు మరింత బలాన్నిస్తుంది. ఆధ్యాత్మిక విశ్వాసాలు చింతన అధికంగా ఉన్న భారతదేశంలో ప్రజలను మూఢంవైపు లాక్కెళ్లేలా ఆ వర్గాలు మరింత ఉత్సాహాన్ని చూపిస్తాయి. పైన పేర్కొన్నట్లు నది రుణం తీర్చలేనిది. కాని ఈ బ్రాహ్మణవాద సమాజాలే నదుల రుణం తీర్చుకునే సందర్భమంటూ ఈ పన్నెండు రోజులను గుర్తించారు. ఎలా రుణం తీర్చుకునేది? కృతజ్ఞతలు చెప్పడం ద్వారానా? పూజలు, హారతులు ఇవ్వడం ద్వారానా? నదిలో మునగడం ద్వారానా? నిజానికి నది తన ప్రవాహంలో సమస్త కల్మశాలను ప్రక్షాళన చేస్తూ ప్రవహిస్తుంది. పవిత్ర నదీ జలాలు బాహ్య కల్మశాలతో పాటు అంతఃకల్మశాలను కూడా ప్రక్షాళన చేసి, ప్రజల పాపాలను కడిగేసి టోకున లోకులను పునీతం చేస్తుందని చెప్తారు. నదిలో మునిగినప్పుడు శరీర మలినాలను నదిలో వదులుతూ, జీర్ణ వస్త్రాలను అక్కడే వదిలేస్తూ మనిషి శారీరక ప్రక్షాళన చెందుతాడు గాని, అంతఃప్రక్షాళన ఎక్కడ జరుగుతుంది. ఒక రకంగా ఇది నదికి కృతజ్ఞత చెప్పడం కాదు కృతఘ్నత చెప్పడమే. నదిలో దీపాలు వెలిగించడం, హారతులివ్వడం, హాహాకారాలు గంటానాదాలు చేయడం వల్ల నదిని గౌరవించినట్లా? శాస్త్రీయంగా ఆలోచిస్తే ఇవేవి నిజం కాదు. కాకపోతే పిండితో చేసిన పిండాలు, నువ్వులు, బెల్లం, పచ్చని తమలపాకులు, పండ్లు, పసుపు గంధాలు విశ్వాసంగానో, అవిశ్వాసంగానో నదిలో వదలడం కాసింతనయం. ఎందుకంటే అవి నదిలోని జలచరాలకు ఆహారంగానైనా ఉపయోగపడతాయి. అంతేగాక నది ఒడ్డున చేరి ఆ నదీతల్లి చల్లని జలధారలతో జీవిస్తున్నందుకు ఆమె వల్ల పండిన పంటల్లో పిడికెడు ధాన్యాన్ని నదిలో చల్లితే తన కడుపున దాచుకున్న బిడ్డలు జలచరాలైన తృప్తిపడేలా చేసినందుకు మనుషులు కృతజ్ఞతలు తెలుపుకున్నారని సంతోషిస్తుందేమో. నది గుండెలు నిండేలా 'అమ్మా! నువ్వు కల్మశం కాకుండా కాపాడుకుంటామ'న్న హామీలు ఇస్తే ప్రజలకు తనపట్ల ఉన్న విశ్వాసానికి నది ఉప్పొంగి పోతుందేమో. అంతేకాని పెంపుడు కుక్కలతో సహా నదిలో మునిగితే వచ్చే పుణ్యమేమిటో వాళ్లకే తెలియాలి. పుష్కరాల ముగింపునకు రెండు రోజుల ముందు మైసూరులోని ఆధ్యాత్మిక గురువు గణపతి సచ్చిదానందమూర్తి చెప్పినట్లు నదిని కాలుష్యకాసారం చేయడం తగదు. తెచ్చుకున్న చెత్తా చెదారం వేసి మురికి చేయడం కన్నా మనసులో పితృ దేవతలను తలచుకొని స్నానం చేస్తే అంతే పుణ్యం లభిస్తుందంటారు. నదిని శుభ్రంగా ఉంచడమే పూజించడం అని భక్తకోటి గ్రహిస్తే మంచిది.

నదులకు పవిత్రతను ఆపాదింపజేసిన పౌరోహిత బ్రాహ్మణవాద పరాన్నభుక్కులు నదీ స్నానం చేత పుణ్యం వస్తుందని చెప్పారు. పుణ్యం అంటే ఎలా ఉంటుందో వెల్లడి చేయలేని, వాస్తవపరచలేని, నిర్వచించలేని విశ్వాస సంబంధమైన ఆధ్యాత్మిక భావాన్ని మూఢ భక్తిగా పెంపొందింప చేస్తున్నారు. మధ్యతరగతి, విద్యావంతులు, మేధావులు సైతం సంప్రదాయ ఉక్కు సంకెళ్ల నుండి బయటపడకుండా మత ఆధ్యాత్మిక, భక్తి విశ్వాసాల పేరిట బంధీలను చేస్తున్నారు. 400 సంవత్సరాల క్రితమే తెలుగు ప్రజలకు సుపరిచితమైన ప్రజాకవి వేమన

'నీళ్ల మునగనేల నిధుల ముట్టగనేల
మొనసి వేల్పునకును మొక్కనేల
కపట కల్మషములు కడుపులోనుండగా'
'పిండములను జేసి పితరులని తలపోసి
కాకులకును బెట్టు గాడ్దెలారా
పియ్యి తినేడి కాకి పితరుడెట్లాయెరా' – అని అన్నాడు. మనసునిండా మాలిన్యాన్ని పెట్టుకొని నదుల్లో మునిగి క్షేత్రాలు దర్శిస్తే ఏ పుణ్యమొస్తుందో వారికే తెలియాలి. బతికి ఉన్నప్పుడు పిడికెడు మెతుకులు పెట్టలేనివాడు చనిపోయిన తర్వాత పితృతర్పణం పేరుతో పిండి ముద్దలు పెడితే అది ఏ పుణ్యమో తెలుసుకోవాలి. నిత్యం జీవన పోరాటంలో పలు సమస్యలతో సతమతమవుతున్న మానవులను వాస్తు, గ్రహాలు, పూజలు పునస్కారాలతో జ్యోతిష్యాలు, ముహూర్తాలు, పుష్కరాల పేరుతో ప్రజల విచక్షణారహిత విశ్వాసాలను ప్రాతిపదికగా చేసుకున్న బాబాలు, స్వామీజీలు తమ విపరీత బోధనలతో భద్రతను, పుణ్యాన్ని, ఉపశమనాన్ని పొందవచ్చని ప్రచారాలు చేస్తున్నారు. ఈ అశాస్త్రీయ ప్రచారాలను అడ్డుకోవాల్సిన ప్రభుత్వాలు చేస్తున్నదేమిటి!

ప్రభుత్వాల విధులు – ఏర్పాట్లు – ప్రచారాలు

పుష్కరాలు నిజానికి ఒక మెజారిటీ మత విశ్వాసానికి సంబంధించిన కార్యక్రమం. లౌకిక విధానాలకు కట్టుబడి ఉండాల్సిన ప్రభుత్వాలు తమ రాజ్యాంగ విధులకు పిండంపెట్టి కృష్ణా నదిలో మునిగి ప్రజలను ముంచడానికి శక్తి వంచనలేకుండా ప్రయత్నించాయి. అందుకోసం రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ ప్రయోజిత కార్యక్రమాల్లాగ పుష్కరాల కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఇందుకోసం ప్రసార మాధ్యమాలను, ప్రింట్ మీడియాను విస్తృతంగా వాడుకున్నాయి. ప్రభుత్వంలోని పన్నెండు శాఖలను దాదాపు రెండు నెలలుగా వీటికోసం పూర్తిగా వినియోగించడంలో సాధారణ కార్యక్రమాలు స్తంభించాయి. ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను తమ విశ్వాసాలుగా ప్రచారం చేసుకున్నాయి. 'కృష్ణవేణికి పుష్కర సౌరభం పవిత్ర స్నానంతో జన్మ పునీతం' పేరుతో పెద్ద పెద్ద హోర్డింగులు పెట్టి తెలంగాణ ప్రభుత్వం తాను చేస్తున్న ఏర్పాట్లను ఏకరువు పెట్టింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'పుష్కర స్నానం ఆచరించండి ఆధ్యాత్మిక అనుభూతిని పొందండి' అంటూ ప్రచారం చేసుకుంది. అంతేకాదు ఎలక్ట్రానిక్ మీడియాలో స్వోత్కర్షకు పోయిన ప్రభుత్వాలు పట్టిసీమ నుండి గోదావరిని కృష్ణా నదిలో కలిపిన ఘనత చంద్రన్నదేనంటూ సంగమ ప్రదేశంలో పుష్కర భక్తులకు ప్రచారం చేసుకోవడంతో పాటు రోజుకో సంకల్పం పేర తన ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారాన్ని దండిగానే చేసుకుంది. ఎక్కడా ప్రజల రక్షణ గురించి కాని, వారి ఆరోగ్యం గురించి కాని తెలిపే హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు గాని కన్పించలేదు. కృష్ణమ్మకు దూరమవనున్న ఒక్క రైతుకైనా స్వయంగా ఆహ్వానించలేని ప్రభుత్వం, సకల సౌకర్యాలతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆహ్వానిస్తుందంటూ దేశంలోని ప్రధాని మొదలు రాష్ట్రపతి, సుప్రీంకోర్టు జడ్జీలతో సహా మంత్రులను, సినిమా హీరోలను, పారిశ్రామిక వేత్తలను తన ఇంటి కార్యక్రమాల్లాగా ఆహ్వానించడం జరిగింది. ఒక అశాస్త్రీయ విశ్వాసానికి, ఒక మత విశ్వాసానికి సంబంధించిన కార్యక్రమానికి దేశ అత్యున్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారిని ఆహ్వానించడం నిజంగా విడ్డూరంగా అనిపిస్తుంది. కాగా తెలంగాణ ప్రభుత్వం తొలి తెలంగాణ పుష్కరాలని, ఇంతకు ముందు పుష్కరాలంటే ఆంధ్ర ప్రాంతంలో మాత్రమే జరిగేవని, ఇప్పుడు తెలంగాణ స్వపరి పాలనలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని ప్రచారాన్ని ముమ్మరం చేసుకుంది. మంత్రుల చేత ఆయా ఘాట్లలో స్నానం చేసి ప్రారంభించేలా ఏర్పాట్లు చేసుకొని ప్రభుత్వ ప్రతిష్టను పెంచుకోవాలని చూసింది. ఆఖరుకు హెలికాప్టర్‌లో విహంగ వీక్షణం చేసి ప్రజల పట్ల తమ ప్రభుత్వ బాధ్యతను భారీగా చాటుకో

చూసింది. ఇందుకోసం ఇరు రాష్ట్రాల్లో, స్వచ్ఛంద సంస్థలను, ఉద్యోగులను, విద్యార్థులను, ప్రభుత్వ యంత్రాంగాన్ని విస్తృతంగా ఉపయోగించుకున్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణ, గుంటూరు, కర్నూల్ జిల్లాల్లోని సుమారు 170 పైగా ఘాట్ల నిర్మాణ సౌకర్యాల కోసం, తాత్కాలిక ఏర్పాట్ల కోసం వందల కోట్లు ఖర్చు చేసింది. తిరుపతి వెంకన్నను విజయవాడకు తీసుకొచ్చి ప్రజలకు దర్శింపచేయించిన ఘనత మాదేనని చాటుకుంది కాని, సమతా సంస్కృతికి నిలయమైన బౌద్ధం విరాజిల్లిన తీరమని మాటవరసకైనా అనలేకపోయారు. కాని ఆఖరుకు ఒలంపిక్ పతకంతో పుష్కరాల ముగింపుకు ఒకరోజు ముందు దేశానికి వచ్చిన పి.వి. సింధుకి భారీ నజరానా ప్రకటిస్తూ పుష్కరాల ముగింపు హారతి తిలకించేందుకు రావలసిందిగా స్వయంగా ముఖ్యమంత్రి ఆహ్వానించడం చూస్తే ప్రభుత్వం ప్రచారానికి ఉన్న ఏ ఒక్క అవకాశం కూడా వదలదలచుకోలేదన్నది స్పష్టమవుతుంది.

తెలంగాణ ఆంధ్రతో కలిసి కృష్ణవేణి పరీవాహక ప్రాంతం 612 కిలోమీటర్లు కాగా తెలంగాణలో మహబూబ్‌నగర్ జిల్లాలోని 'తంగెడ' దగ్గర ప్రవేశించి నల్గొండను కలుపుకొని ప్రవహించిన కృష్ణకు నల్గొండలో 29, మహబూబ్‌నగర్‌లో 51 ఘాట్లు నిర్మించిన ప్రభుత్వం 158 కోట్లు ఖర్చు చేసింది. 680 కోట్లు పుష్కర పనులకు వ్యయం చేసింది. ఒక్కో ఘాట్‌కు 200 మంది పోలీసులతో మొత్తం 15,000 మంది పోలీసులతో బందోబస్తు, 1600 మంది గజ ఈతగాళ్ళు, వేలాది మంది ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విద్యార్థులు, స్వచ్ఛంద కార్యకర్తలను వినియోగించుకుంది. 1365 బస్సులు ఉచిత ప్రయాణానికి ఉపయోగించింది. ప్రత్యేక రైళ్లు, సిసి కెమెరాలు, తాగునీరు, టాయిలెట్స్, మహిళల గదులు, దేవాలయాలలో ప్రత్యేక ఏర్పాట్లు, విఐపి ఘాట్లు, హంగులు ఆర్భాటాలకు వెరసి 852 కోట్లు ఖర్చు చేసినట్లు ప్రభుత్వం గొప్పగా ప్రచారం చేసుకుంది.

ఒక్క విశ్వాసం పునాదిగా జరిగే అశాస్త్రీయమైన పుష్కరాల కోసం ప్రభుత్వాలు ఇంత పెద్ద ఎత్తున ప్రచారాలు ఎందుకు చేస్తున్నట్లు? సామాన్య భక్తులకు అర్థం కాకపోయినా ప్రభుత్వాల స్వార్థ చింతనే అందుకు కారణం. ప్రజల భక్తి విశ్వాసాలను, సంస్కృతీ సాంప్రదాయ ఆచారాలను తక్షణ రాజకీయ ప్రయోజనాలను వినియోగించుకోవడమే ప్రభుత్వాల పరమోద్దేశం. ప్రజలు మూఢ భక్తిలో పడితే తమ విధానాలను ఎవరూ ప్రశ్నించకుండా చేసుకోవడం కొరకే ఇదంతా. ఆధ్యాత్మిక మత విశ్వాసాలు పెంచడం ద్వారా ప్రభుత్వాలు సృష్టించే అవ్యవస్థల ద్వారా జరిగే దుష్ఫలితాలకు తమ కర్మ అని సరిపెట్టుకునేలా సిద్ధపరచడం కోసమే. మేం పుష్కరాలు ఘనంగా నిర్వహించినా, యజ్ఞ యాగాలు చేసినా దైవం కనికరించలేదని తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ప్రభుత్వాల ఆర్భాటాలు అన్నది స్పష్టమవుతుంది. నిజానికి ప్రభుత్వాలు చేయాల్సిందేమిటి?

రాజ్యాంగంలోని 51 ఎ (ఎచ్) అధికరణ ప్రకారం శాస్త్రీయ అభినివేశంతో ప్రభుత్వాలు మూడు విధులు నిర్వర్తించాల్సింది. అవి (1) ప్రజల్లో శాస్త్రీయ వైజ్ఞానిక దృక్పథాన్ని పెంపొందించడం. (2) గుడ్డిగా విశ్వసించకుండా ప్రశ్నించే తత్వాన్ని నేర్పడం. (3) మానవీయ గుణాలను ప్రజల్లో వ్యాప్తిగావించడం. ఈ మూడింటిలో ఒక్కదాన్ని కూడా అమలు చేసే సాహసం ప్రభుత్వాలకు లేదు. పుష్కరాలు అనేవి అశాస్త్రీయమైన భూకేంద్ర సిద్ధాంతం ఆధారం చేసుకొని నిర్వహించేవి. ఆధునిక విజ్ఞాన శాస్త్రం, భౌతిక శాస్త్ర పరిజ్ఞానం ప్రకారం గ్రహాలు చలనశీలమైనవి. వాటికి లేని ఆధ్యాత్మిక శక్తులను అంటగట్టి దుష్ట, శిష్ట ప్రభావాలను ఆపాదింపచేసి నిర్మించుకున్న ఆచారాలన్నీ అశాస్త్రీయ పునాదులపై ఏర్పాటైనవే. ఈ స్పృహ అత్యాధునిక శాస్త్రీయ యుగంలో ఉన్న ప్రభుత్వాలకు లేకపోవడం నిజంగా విచారకరమే.

తమ రాజకీయ సుస్థిరత కోసం స్వార్థపాలనతో రాజ్యాంగ బద్ద విలువలకు తిలోదకాలివ్వడం ప్రభుత్వాల నిస్సిగ్గుతనానికో నిదర్శనం. రాజ్యాంగ బద్ద పదవుల్లో ఉండి ఒక మెజారిటీ మత విశ్వాసాలకు పెద్ద పీట వేయడం లౌకిక తత్వానికి తూట్లు పొడవడమే. చలనశీల సమాజంలో ప్రజలందరికి శాస్త్రీయ దృక్కోణాన్ని అలవర్చాల్సిన ప్రభుత్వాలే తమ ఆస్థానానికో వాస్తు శిల్పిని నియమించుకోవడం, స్వయంగా దేశంలోని పుణ్య నదుల నుండి నీళ్లు, పుణ్య క్షేత్రాల నుండి మట్టి తెచ్చి మహా పండితుల చేత ముహూర్తాలు పెట్టి వాస్తుశాస్త్ర పండితుల సమాలోచించి సాక్ష్యాత్తు ప్రధానిచేత పునాది రాయి వేయించిన దేవనగరం (అమరావతి) నిర్మాణాలన్నీ తిరిగి కూలగొట్టి పునర్నిర్మించడం హాస్యాస్పదంగా ఉంది. బహుశా ఇటువంటి ఏర్పాట్లు దేశంలో ఏ రాష్ట్రంలోనూ, ప్రపంచంలో ఏ దేశంలోనూ ఉండకపోవచ్చు.

ముగింపు

ఈ పుష్కరాల పేరుతో ప్రజలు మూటగట్టుకున్న పుణ్యం నీటిమూట అయితే, ప్రభుత్వాలు భారీ ప్రచారాన్ని మూట గట్టుకున్నాయి. నిర్వహణలో ఉన్న లోటుపాట్లను, ఏర్పాట్లను కొందరు మెచ్చుకునేలా చేసిన మీడియా అత్యుత్సాహం ఎలా ఉన్నా కొన్ని నిర్మాణాలు అసంపూర్తిగానే మిగిలి ఉన్నాయి. రాష్ట్రంలో శాశ్వత పుణ్యక్షేత్రాలుగా ఉన్నచోటనైనా ప్రజాధనం దుర్వినియోగం చేసే తాత్కాలిక నిర్మాణాలకన్నా శాశ్వత నిర్మాణాలు చేపడితే భవిష్యత్తులో ఒకింత ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉండేది. ఆ దిశగా ఈ ప్రభుత్వాలు ఆలోచించనే లేదు. కాగా ఘనంగా తలపెట్టిన పుష్కర విధి నిర్వాహణలో ఉన్న కానిస్టేబుల్ యాక్సిడెంట్‌లో మరణించడం తొలిరోజు విషాదం. ఐదో రోజు ఆంధ్రలో ఐదుగురు విద్యార్థులు నదిలో మునిగి చనిపోవడం, తర్వాత మరో ఐదేళ్ల బాలుడు, మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం తీరని పుష్కర వేదనే. తెలంగాణలో నల్గొండ జిల్లా పానగల్లులో విద్యుత్ షాక్‌తో ఒక భక్తుడు మరణించగా, పుష్కరాల కోసం బయలుదేరి రోడ్డు ప్రమాదంలో ఇద్దరు, కాచరాజుపల్లి ఘాట్‌లో 8 ఏళ్ల బాలుడు చనిపోవడం పుష్కరం మిగిల్చిన తీవ్ర విషాదం.

నదుల పేరుతో సాగే పుష్కరాల పట్ల, శాస్త్రీయత లేని విశ్వాసాల పట్ల ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ప్రకృతి శక్తులైన పంచభూతాలను దైవ శక్తులుగా భావించిన ఆదిమ మానవులు సైతం వాటి తాత్వికతను తెలుసుకొని అభివృద్ధికి సోపానాలుగా మలుచుకున్నారన్న సంగతి మరిచిపోరాదు. మానవ జీవన విజ్ఞాన వికాసానికి ఆయా శక్తుల సద్వినియోగం అవసరం అన్న సత్యాన్ని గ్రహించాలి. మానవ జీవన సమస్యలకు మనం సృష్టించుకున్న వ్యవస్థలే కారణమని గ్రహించాలి. ప్రజల అవసరాలకు ప్రభుత్వం ఫెసిలిటేటర్ మాత్రమే. అంతేగాని అశాస్త్రీయ విధానాల ప్రచారాన్ని ప్రభుత్వాలు నెత్తికెత్తికోరాదు. సమాజాన్ని శాస్త్రీయత దిశగా నడిపించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. కాగా చంద్రమండలానికి రెక్కలు కట్టుకొని వాలుతున్న రాకెట్ యుగంలో, బృందాలుగా 'బృహస్పతి' పై నివాసానికి ఉవ్విళ్లూరుతున్న నేటి కాలంలో, ఉపగ్రహాల్లో విహారయాత్రలు చేస్తున్న మేథో ప్రపంచంలో మనిషిని మూఢునిగా చూడాలనుకోవడం విడ్డూరంతో పాటు వెర్రితనం కూడా అవుతుంది. వ్యక్తులుగా తమ విశ్వాసాల్ని వ్యవస్థపై రుద్దాలనుకోవడం మూఢత్వానికి పరాకాష్ట అవుతుంది.

(రచయిత ఉపాధ్యాయులు) వీ

నదులు - జీవావరణం - పుష్కరాలు

***పాలకులు భూమి, నీరు, అటవి, ఖనిజాలను విదేశీ బహుళజాతి కంపెనీలకు అప్పగించి పర్యావరణాన్ని విధ్వంసం చేస్తూ, ప్రజలను దారిద్ర్యంలో ఉంచి, పుష్కరాల పేరుతో మూఢ నమ్మకాల్లో ముంచెత్తుతున్నారని అంటున్నారు* షేక్ కరిముల్లా**

నది మన నాగరికతకు పుట్టినిల్లు
నది సకల జీవనయాన ప్రవాహం
నది సకల జీవరాసుల మహాప్రస్థానం
ఔను! మన దాహాన్ని తీర్చి.... కన్నీటినికడిగి...!!
పచ్చని భూముల్లో బంగారు పంటలు పండిస్తూ
ఆనందాన్ని చిలకరిస్తాయి నదులు
అవి మన జీవధార... జీవనధారలు...
తెలుగింటి గోదారమ్మ, కృష్ణమ్మలు,
పునీత గోదారమ్మ కృష్ణమ్మ పావన సుధలై ప్రవహిస్తూ,
పచ్చని పంటలు.... చల్లని పైరుగాలులు....
పక్షుల కిలకిలలు ....అలరారే నది పరివాహక ప్రాంతాలతో
నిత్యప్రవాహంగ పారే మన ప్రాచీన జీవనదులు
నేడు వెలవెల పోతున్నాయి ఎందుకు?

ఎంతో విశిష్టత సంస్కృతి నాగరికత కలగిన జీవనదులు నేడు వట్టి పోతున్నాయి. మన మనుగడ, సకల జీవరాశికి ప్రాణాధారమైన నదులు నేడు కలుషితమైపోతున్నాయి. జీవం కోల్పోతున్నాయనేది అందరూ ఆలోచించాల్సిన అంశం. నదిలేని సమాజానికి అభివృద్ధి, నాగరికత రెండూ లేవు. మానవ నాగరికతా వికాసంలో నదులు పోషించిన పాత్రను "నైలు నదీ నాగరికతలో సామాన్యుని జీవనమెట్టిది! హరప్పా, మెహంజోదారోలలో చారిత్రక విభాత సంధ్యల మానవ కథ వికాస మెట్టిది!" అంటూ వర్ణించారు శ్రీశ్రీ.

భారతదేశ సంస్కృతిలో నదులకు ఎంతో గౌరవం ఉంది. ఇక్కడ నదులను జీవనదులు అని పిలుస్తారు. దానికి కారణం అవి నిరంతరం సజీవంగా ప్రవహిస్తూ సకల జీవులకు అవసరమైన జీవంను అందిస్తున్నాయి. ముఖ్యంగా మానవ జాతి మనుగడకు, అభివృద్ధికి నీరే ప్రాణాధారం. ప్రపంచంలోని మానవుల ప్రధాన నీటి అవసరాలను తీరుస్తున్న జీవన వాహకాలు నదులే. నదిలేని నాగరికత సమాజాన్ని ఊహించలేం. భారతదేశంతో సహా ప్రపంచ ప్రాచీన నాగరికతలు వికశించిన ప్రాంతాలన్నీ నదీ తీరాలే.

ఇరాక్‌లో టైగ్రిస్, యూఫ్రటీస్, భారతదేశంలో సింధూనది. చైనాలో హోయాంగ్‌హోనది ఈజిప్ట్‌లో నైలు నదులు తమ పరీవాహక ప్రాంతాలలో సారవంతమైన నదీ మైదానాలను ఏర్పరచాయి. సస్యశ్యామలమైన ఈ ప్రాంతాలు సుభిక్షమైన వ్యవసాయానికి ఆలవాలమై ఈ ప్రాంతాలు ప్రజలను ఆకర్షించాయి. మానవుడు సంచార జీవనాన్ని వదలి స్థిరనివాసం, వ్యవసాయం, పశుపోషణ వల్ల ఆహార ఉత్పత్తిలో మిగులు నిల్వలు సాధించాడు. తద్వారా ప్రకృతితో సహజీవనం చేస్తూ సుఖమయ జీవనాన్ని ఆస్వాదించాడు. మనిషికి కొంత విశ్రాంతి సమయం కూడా దొరికింది. తనకు లభించిన ఈ ఖాళీ సమయాన్ని మానవుడు సృజనాత్మకమైన ఆలోచనవైపు మళ్లించాడు. దాని ఫలితమే సాంస్కృతిక వికాసం. స్థిరత్వంతో కూడిన వ్యవసాయం, స్థిరనివాసం, గృహ నిర్మాణం, పశుపోషణ, పాత్రల తయారీ, లిపి, కళలు శిల్పం, విద్య, సాహిత్యం, చేతివృత్తులు, వస్త్రాల తయారీ, వృత్తి నైపుణ్యం, తత్త్వశాస్త్రం, మతం ఈ నూతన సంస్కృతుల నిర్మాణంలో అంతర్భాగంగా జరిగాయి. బహుముఖంగా నడిచిన ఈ సాంస్కృతికాభివృద్ధి వల్ల ఆయా ప్రాంతాలు నాగరికతల వికాస కేంద్రాలుగా, గ్రామాలుగా నగరాలుగా అభివృద్ధి చెందాయి. ఈ నదుల ఒడ్డునే మానవుడు ఆహార అన్వేషణ, సేకరణ దశను దాటి సాంస్కృతిక వికాసం వైపు పరిణామం చెందాడు. ఈ చారిత్రక క్రమానికి నదులే ప్రేరణగా నిలిచాయి. ఈ విషయాలను మన ప్రాచీన ప్రపంచ నాగరికతలైన ఇరాక్, మెసపటోమియా నాగరికత, ఈజిప్టు నైలునది నాగరికత, చైనా హోయాంగ్‌హోనది నాగరికత, భారతదేశంలో సింధూనది నాగరికతను అధ్యయనం చేస్తే తెలుస్తుంది.

ఈ మొత్తం పరిణామాలకు నదులు సజీవ సాక్ష్యాలు. నది వ్యవస్థలు లేని ప్రాంతాలలో ఆహార సంపదలు పరిమితమై పోవడంతో అనాగరికతతో అటవిక ప్రాంతాలుగా మిగిలి పోయాయి. మరో వైపు నదీ తీర ప్రాంతాలు కళలు, సంస్కృతి, వర్తక వ్యాపారాలు ఆవిర్భవించి గ్రామాలు, నగరాలుగా నాగరికతా కేంద్రాలుగా వికాసం పొందాయి. ఒక్కమాటలో చెప్పాలంటే నదులను సర్వ సంస్కృతుల వికాసానికి సజీవ కేంద్రాలుగా చెప్పవచ్చు. నదులు మానవ నిర్మితాలు కావు.

మానవుడు పుట్టకముందే ఉనికిలో ఉండి ప్రకృతి జనితాలై జీవరాశికి జీవం పోస్తూ, నాగరికతా వికాసంలో ఇంత ప్రముఖ పాత్ర పోషిస్తున్న నదులు నేడు జీవం కోల్పోయి మురికి నీటికుంటలుగా మారిపోతున్నాయి. సంవత్సరమంతా ప్రవహించవలసిన జీవనదులు వర్షాకాలంలో మాత్రమే కనిపించి మిగిలిన కాలం వట్టిపోతున్నాయి. ఈ పరిస్థితి జీవపరిణామానికి, ప్రకృతి సమతుల్యతకు, మానవ మనుగడకు గొడ్డలి పెట్టు.

నదుల విధ్వంసానికి కారణాలు అనేకం. నేటి ప్రపంచీకరణ ప్రవేటీకరణల పేరుతో కొనసాగుతున్న సామ్రాజ్యవాద విధ్వంసమే ప్రకృతి, నదుల విధ్వంసానికి అసలు కారణం. దీని కారణంగా మానవుడు ప్రకృతి ఒడిలో సహజీవనం చేస్తూ ప్రకృతి ఆరాధికుడిగా ఉన్నవాడు, పాతికేళ్లుగా విధ్వంసకుడిగా మారాడు. నదుల విధ్వంసం జరుగుతున్న తీరు చాలా బాధాకరం. నదీతీర ప్రాంతాలలో విపరీతమైన పట్టణీకరణ, పారిశ్రామికీకరణ నదీ స్వరూప స్వభావాలను దెబ్బతీస్తున్నాయి. పారిశ్రామిక వ్యర్థాలు, పట్టణ వ్యర్థాలు, నదుల పరివాహక ప్రాంతాలలోని

భూముల ఆక్రమణలు, అక్రమ కట్టడాలు నదుల స్వచ్ఛతను నాశనం చేస్తున్నాయి.

నదులు పారే ప్రాంతాలలో అక్రమ ఇసుక తవ్వకాలు పర్యావరణంతో నిమిత్తంలేని పారిశ్రామిక అవసరాలు తీర్చే భారీ ప్రాజెక్టులు నదుల భౌగోళిక స్వరూపాన్ని పాడుచేస్తున్నాయి. విచక్షణా రహితమైన అడవుల నరికివేత, కొండల తవ్వకాల (మైనింగ్) వల్ల పర్యావరణంలో తీవ్ర మార్పులు చోటు చేసుకొంటున్నాయి. నేడు దేశ విదేశీ బహుళజాతి కంపెనీలు దేశంలోని ఖనిజ సంపదలపై పడ్డాయి. అడవుల్లో, కొండల్లో కోనల్లో విస్తారంగా లభిస్తున్న ప్రజల సంపదను దోచుకుపోతున్న నేటి తరుణంలో మన జీవనదుల జన్మస్థానాలైన పశ్చిమ, తూర్పు కనుమల్లో మైనింగ్ జరిగితే ఈ రెండు నదులు జీవం కోల్పోయి నీరువచ్చే పరిస్థితి ఉండదు. వీటన్నిటి ఫలితంగా వర్షపాతం తగ్గి, నదీ ప్రవాహాలు క్షీణిస్తున్నాయి. ఈ పరిస్థితులు అంతరిస్తున్న నదుల ఉనికికే ప్రమాద సంకేతాలు. నదీ జలాల లభ్యత జీవించే హక్కుకు సంబంధించిన విషయం. నీరు మనిషికి, జీవరాశికి, ప్రకృతి ఇచ్చిన సంపద. అది ఎవరి సొంత ఆస్తి కాదు. కొన్ని చారిత్రక, రాజకీయ కారణాలవల్ల ఈ ప్రకృతి సంపద ఒక్కొక చోట ఒక్కొక సామాజిక వర్గం 'ఆస్తి' అయింది. వీరే కోట్లకు పడగలెత్తి రాజకీయాల్లో ఆధిపత్యం వహిస్తూ సామాన్యులకు అన్యాయం చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌నే తీసుకుంటే కృష్ణానది పారే మహబూబ్‌నగర్ జిల్లా వాసులకు ఆ నీరు నేటికి దక్కలేదు. ఇక్కడి పాలమూరు జిల్లా వాసుల కన్నీటి ధారలు, నల్లగొండ జిల్లాలోని ప్రజలకు తాగునీరు లేక 'ఫ్లోరోసిస్' వ్యాధిన పడిన బాధితుల గాథలు ఏమని వర్ణించను.

మరి కోస్తా ఆంధ్ర డెల్టా ప్రాంతాలకు మూడు పంటలు పండించడానికి మాత్రం పులిచింతల కావాల్సివచ్చింది. ఈ అన్యాయాన్ని గుర్తించి తిరగబడినప్పుడే నీటి పంపకంలో సమ న్యాయం రాగలదు. ఇది ఇలా ఉంటే గ్రామాల్లోని మున్సిపాలిటీలలోని చెరువులు నిండక గత కొన్నేళ్లుగా తెలుగు రాష్ట్రాలలోని ప్రజలకు తాగునీరు సమృద్ధిగా లభించడం లేదు. రోజు మార్చి రోజూ మూడు రోజులకు ఒక మారు తాగునీరు ఇచ్చే పరిస్థితులు వచ్చేశాయి. మార్చినాటికి తాగునీటి ఎద్దడి తీవ్ర స్థాయికి చేరుకుంటుంది. ఇప్పటికే నీటి వ్యాపారం కోట్లలోకి చేరుకొని, సామాన్య ప్రజలకు భారంగా మారిపోయింది. ఈ పరిస్థితులు మానవ నాగరికత ఉనికికే సవాళ్లు విసురుతున్నాయి. పర్యావరణ సమతుల్యంలో నదుల పాత్ర ఎంతో ఉంది.

నదులు పర్యావరణ వ్యవస్థలో అంతర్భాగం. నదులు, నదీ పరీవాహక ప్రాంతాలలోని జీవరాశులు ఒక దానిమీద ఒకటి ఆధారపడతాయి. వీటి మధ్య జరిగే చర్య, ప్రతిచర్యలు ఒక సుదీర్ఘమైన, లోతైన సంబంధం కలిగి ఉంటాయి. ఇవి నదులు, వాటిచుట్టూ ఉండే జీవావరణ వ్యవస్థలు నిరంతరం ప్రభావితమౌతుంటాయి. నదుల దీర్ఘకాలిక ఉనికికి మనుగడకు ఇదే ఆధారం కాబట్టి ఈ జీవావరణ వ్యవస్థను కాపాడుకోవాలి. నదుల చుట్టూ ఉండే పర్యావరణాన్ని మనం ప్రాణపదంగా చూసుకోవాలి. నదుల సజీవ ప్రవాహానికి తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలి. నదుల ఒడ్డున గడ్డి పొదలు, చెట్లు పెంచి నదులు గట్లను పరిరక్షించుకోవాలి. నదులలో పూడిక తీయాలి. నదీ ప్రవాహ ఆటంకాలను తొలగించాలి. వరదల నుంచి కాపాడుకునే రక్షణ వ్యవస్థను పరిరక్షించుకోవాలి.

అడవులు, కొండలు, కోనలు క్షామం నివారణ చర్యలు చేపట్టాలి. నదీ తీర ప్రాంతాల ఆదివాసీ సంస్కృతులను పరిరక్షించాలి. జీవవైవిధ్యాన్ని కాపాడాలి. నదుల గురించి సజీవ వాస్తవం ఇది కాగా పాలకులు తమ రాజ్యాంగ పరమైన సామాజిక బాధ్యతలనుండి తప్పుకొని, ప్రజల్ని పుష్కరాలలో ముంచి అజ్ఞానంలో, మూఢత్వంలో ఉంచడానికి దేవుడు, భక్తి అనే అంశాలను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. ఇక పుష్కరాలగురించి తెలుసుకుందాం.

రెండు తెలుగు రాష్ట్రాలలో గత సంవత్సరం గోదావరి పుష్కరాలు, ప్రస్తుతం కొద్ది రోజులుగా విస్తృతంగా ప్రచారంలో ఉన్న కృష్ణానది పుష్కరాల శాస్త్రీయత హేతుబద్ధతలపై నిగ్గుతేల్చాల్సిన ప్రభుత్వాల తీరు విమర్శలకు దారితీస్తుంది. లౌకికవాదానికి కట్టుబడి ఉండాల్సిన ప్రభుత్వాలు చాలారోజుల ముందు నుంచే పుష్కరాలపై దృష్టి సారించాయి. మొత్తం ప్రభుత్వ యంత్రాంగాన్ని పుష్కరాలకు వినియోగించడం, పాలన స్తంభించడం సహేతుకం కాదని... మూఢనమ్మకాలను భుజాన వేసుకోవడం సరికాదని సామాజిక శాస్త్రవేత్తలు విమర్శిస్తున్నారు.

మార్క్స్ చెప్పినట్లు "మతం' ప్రజల పాలిట మత్తు మందు." ఈ సూక్తిని బాగా వంటబట్టించుకొన్న పాలకులు నిత్యం ప్రజలు మత్తులో ఉంటేనే తమ దోపిడీకి, అవినీతికి, అక్రమాలకు అడ్డులేకుండా ఉంటుందని బాగా గ్రహించి ప్రజలను మూఢనమ్మకాలు, మతం, మద్యం మత్తులో ముంచడంలో రెండు రాష్ట్రాల పాలకులు పోటీపడుతున్నారు. గత ఏడాది జరిగిన గోదావరి పుష్కరాలలో ప్రజాధనం దుర్వినియోగం. తొలిరోజు రాజమండ్రిలో జరిగిన తొక్కిసలాటలో 31మంది చనిపోవడం వంటి సంఘటనల తడి ఆరక ముందే అంతకంటే ఇంకా ఎక్కువ నిధులు ఖర్చు చేసి కృష్ణానది పుష్కరాలలో కోట్లాది మందిని మూఢత్వంలో ముంచేసి పుష్కర స్నానాలు చేయించి పుణ్యాన్ని పంచిపెట్టాలని పాలకులు తహతహలాడి పోతున్నారు. మూఢ నమ్మకంలో భాగంగా పుష్కరాలు ఏర్పడ్డాయి. ఇందులో ఎలాంటి శాస్త్రీయతా లేదు. పర్వతాలు, అడవుల్లో వనమూలికల మీదుగా ప్రవహించే నీటికి ఔషధగుణం ఉంటుంది. అలాంటి నీళ్లు చర్మాన్ని శుభ్రపరిచేవి. దీనివల్ల రోగాలు రాకుండా ఉండేవి. ఇప్పుడా పరిస్థితి లేదు.

నిజానికి ఈ పుష్కరాల గురించిన ప్రస్తావన వేద ఇతిహాసాల్లో ఎక్కడా లేదు. పుష్కరుడనే బ్రాహ్మణుడు తపస్సు చేసి నీటిలో జీవిస్తూ నదులను పవిత్రం చేసే శక్తిని పొందగా, బృహస్పతి (గురుగ్రహం) తను వివిధ రాసులలో ప్రవేశించినపుడు వివిధ నదులను పునీతం చేయమనే అతని అభ్యర్థన మేరకు పుష్కరుడు ఇలా నదులలో ప్రవేశిస్తూ పోతాడనే కథను 1426లో వచ్చిన 'జాతక పారిజాతం' అనే జ్యోతిష్య శాస్త్ర గ్రంథంలో వైద్యనాద దీక్షితులు మొదటిసారి రాశాడు. అంతకుముందు ఈ పుష్కర కథ లేదు. ఇదంతా కట్టుకథ అని శాస్త్రీయ దృష్టితో పరిశీలిస్తే అర్థమౌతుంది.

గ్రీకుల నుంచి అరువు తెచ్చుకున్న జ్యోతిష్య శాస్త్రంలో పుష్కరాల ప్రవాసనాన్ని ఒక భాగంగా మార్చేశారు. భారతదేశ చరిత్రలో బ్రాహ్మణ వాదం ఆధిక్యత సాధించక ముందు జరిగిన పరిశోధనలు అధ్యయనాలు శాస్త్రీయంగా జరిగాయి. బ్రాహ్మణవాదం బలపడినాక ప్రాచీన ఖగోళశాస్త్రాన్ని మరుగుపరచి జ్యోతిష్యాన్ని తెరమీదకు తెచ్చి అనాదిగా దోపిడీని నిరాటంకంగా సాగిస్తున్నారు. క్రీ.శ.140లో గ్రీకు తత్త్వవేత్త 'టాలమి' భూమి విశ్వానికి కేంద్రమని ప్రతిపాదించాడు. ఈ సిద్ధాంతం ప్రకారం భూమిచుట్టు గురుగ్రహం తిరిగే క్రమంలో 12 సంవత్సరాల కాలంలో ఒక్కో సంవత్సరం ఒక్కో రాశిలో ఉంటాడని, ఆయా రాశులలో గురుడు ఉన్నప్పుడు ఆయా నదులకు పుష్కరాలు వస్తాయని, గురుడు

బాలికల విద్య పేరుతో ఆర్‌ఎస్‌ఎస్ దుర్మార్గం

***ఆదివాసీ బాలికలకు ఉచిత విద్యా బోధన ముసుగులో హిందూ మతోన్మాదులు వారిలో బలవంతంగా హిందూ మత భావాలను జొప్పించే ప్రయత్నం చేస్తున్నాయనీ, ఇది చాలా ప్రమాదకర పరిణామమనీ అంటున్నారు* ఎం.కె. కుమార్**

మెజారిటీలో ఉన్న హిందువులు తమ మతం పాటించే వారి సంఖ్య క్రమంగా తరుగుతుందని భావిస్తున్నారని ప్రముఖ మతాధిపతులు ఆరోపిస్తున్నారు. ఇదే వాదనను ఆర్‌ఎస్‌ఎస్ ఎప్పటి నుండో వినిపిస్తోంది. ఇప్పుడున్న ముస్లీంలు, క్రిస్టియన్లు, మిగిలిన మతస్థులు ఒకప్పుడు హిందువులేనని వాదిస్తోంది. అందుకే ఘర్‌వాపసీ లాంటి కార్యక్రమాలతో వారిలో చైతన్యం తీసుకుని వచ్చి, వారినందరిని తిరిగి హిందూ మతంలోకి చేర్పించడానికి అన్ని అడ్డదారులు తొక్కుతోంది. వీరి ప్రయత్నాలను వ్యతిరేకిస్తున్న హిందువులని సైతం చంపడానికి ఆర్‌ఎస్‌ఎస్ వెనుకాడటం లేదు. ఈ సంస్థ బిజేపి అధికారంలోకి రావడంతో తన ఆచరణను వేగవంతం చేస్తోంది. ఆర్‌ఎస్‌ఎస్ చేస్తున్న ఈ కార్యక్రమాన్ని హిందూ మతోన్మాద ఎజెండాగా అభ్యుదయవాదులు నామకారణం చేశారు. ఇందులో భాగంగానే రాజ్యాంగాన్ని, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘించి ఆదివాసీ బాలికలను అక్రమంగా ఇతర రాష్ట్రాలకు తరలించి వారిని హిందువులుగా చేర్చుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. దీనిపై ఔట్‌లుక్ పత్రిక ఉదాహరణలతో సహా ప్రత్యేక కథనాలను ప్రచురించడంతో, ఢిల్లీలోని జండేవాలన్‌లోని ఆర్‌ఎస్‌ఎస్ ప్రధాన కార్యాలయం ఎదుట జులై 30, 2016 వతే పలు స్వచ్ఛంద సంస్థలు ఆందోళనలు చేపట్టాయి.

అస్సాం రాష్ట్రానికి చెందిన 31 మంది ఆదివాసీ బాలికలను (వీరంతా 3 నుండి 11 సంవత్సరాలు వయస్సు లోపల వారే) ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలకు తరలించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థ సేవా భారతి స్వయానా పర్యవేక్షించింది. బాలికల తల్లిదండ్రులకు తాము అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని చెప్పింది. బాలికలందరు అస్సాం రాష్ట్రంలోని కోక్రజార్, గోవాల్సరా, దుబ్రి, చిరాంగ్, బోంగాయ్‌గాంవ్ ప్రాంతాలకు చెందిన వారు. వీరందరినీ 2015 జూన్ 9న వారి స్వంత ప్రాంతం నుండి తీసుకొచ్చినట్టు బాలికల తల్లిదండ్రులు ఔట్‌లుక్‌కు తెలిపారు. తల్లిదండ్రులకు తమ పిల్లలు ఎక్కడున్నారో తెలియని పరిస్థితి. కనీసం వారితో మాట్లాడాలన్నా ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు పిల్లలతో మాట్లాడించలేదు. ఈ నేపథ్యంలో 3 నెలలు కష్టపడి ఔట్‌లుక్ 31

సింహరాశిలోకి ప్రవేశించగానే గోదావరి పుష్కరాలు అలాగే గురుడు కన్యరాశిలోకి ప్రవేశించగానే కృష్ణానదికి పుష్కరాలు వస్తాయని కట్టుకథలు అల్లారు. అంటే దేశంలో ఏట ఒక నదికి పుష్కరాలు వస్తూనే ఉంటాయి. ప్రజలు మూఢత్వంలో మునుగుతూనే ఉంటారు. నదులు మానవ వ్యర్థాలతో కలుషితమవుతూ ఉంటాయి.

భూమి విశ్వానికి కేంద్రమని చెప్పడం, గ్రహాలు భూమి చుట్టూ తిరుగుతాయని చెప్పడం ఎంత అజ్ఞానమో ఐదవ తరగతి చదివిన పిల్లవాడు కూడా చెప్పగలడు. ఇక పుష్కరాల కాలంలో రోజు పిత్రు దేవతలకు పిండ ప్రధానాల తంతు ఉంటుంది. సుమారు 30 రకాల వస్తువులను సమకూర్చుకొని పిండ ప్రధానం చేయించాలి. మరణించిన పూర్వీకులను పుణ్యలోకాలకు పంపించడానికి మంత్రాల తంతు ఉంటుంది. చివరకు అన్నం ముద్దలను కాకులకు పెట్టించి మిగిలిన సామాగ్రి అంతా పురోహితులు మూటగట్టుకుంటారు. ఈ మోసాన్ని 500 ఏళ్ల కిందట పసిగట్టిన ప్రజా కవి వేమన. "పిండములను చేసి ఇతరులను తలపోసి కాకులకు పెట్టు గాడ్దెలార!? పెంట తినేడి కాకి పితరుడెట్టాయెరా?" అని శాస్త్రీయ దృక్పథంతో ప్రశ్నించాడు. జనాన్ని వంచించి బతకడానికి అలవాటుపడ్డ పరాన్న బుక్కులైన పురోహిత వర్గం తంతు ఇది.

ఇదంతా ఒక సామాజిక, సాంస్కృతిక దోపిడి కార్యక్రమం. కృష్ణా పుష్కరాలకు రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు చేస్తున్న హడావిడి అంతా ఇంతా కాదు. ప్రజలకు పుష్కర స్నానాలు చేయిస్తే వారికి పుణ్యం వచ్చేసి అన్ని సమస్యలు పరిష్కారమవుతాయన్నంత ఆర్భాటాన్ని ప్రదర్శిస్తున్నారు. రెండు రాష్ట్రాల్లో సుమారు 280 స్నాన ఘట్టాలు ఏర్పాటు చేసి, ఐదు వేల కోట్ల రూపాయలకు పైగానే ఖర్చు చేస్తున్నారు. ఈ సొమ్ము అంతా కోట్ల మంది ప్రజలు శారీరక, మేథో శ్రమలు చేసి, పన్నుల రూపంలో చెల్లిస్తే సమకూరిన ప్రజల సొమ్ము దీన్ని ప్రజా అవసరాలకు వినియోగించడం ప్రభుత్వాల కనీస నైతిక బాధ్యత. రెండు రాష్ట్రాలలో పెరిగిపోతున్న రైతుల ఆత్మహత్యలు, నిత్యం పెరిగిపోతున్న నిత్యావసరాల ధరలు, దళారుల దోపిడి, ఉపాధిలేక వలసపోతున్న జనం. విద్యా, వైద్యం అందనంత దూరమైనాయి. నిరుద్యోగం, దారిద్ర్యం లాంటి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు ప్రయత్నించాల్సింది పోయి, లౌకిక భారతంలో ఒక మతం, ఒక సామాజిక వర్గ ప్రయోజనాల కోసం వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని 'కృష్ణా'ర్పణం చేయడం ఎంతవరకు సబబు?

భారత రాజ్యాంగంలోని అధికరణ 51 ఎ(హెచ్) ప్రకారం ప్రభుత్వాలు ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని చెబుతుంది. కాబట్టి పాలకుల చర్యలు రాజ్యాంగ విరుద్ధం. పుష్కరాలతో మానవ వ్యర్థాల మూలంగా నదులు పూర్తిగా కలుషితమయినాయి. ఆరోగ్య సమస్యలు, అంటు వ్యాదులు, భద్రత సమస్యలు తలెత్తుతాయి. ఇంత నష్టం అవసరమా? ఏమైనా నదుల జీవావరణాన్ని కాపాడుకోవాలి. ఈ ప్రకృతి సహజ సంపదను మన తరం ఆస్వాదించి ముందు తరాలవారికి అందించాలి. ప్రజలు మూఢ విశ్వాసాల నుండి బయటపడాలి.

(రచయిత సామాజిక విశ్లేషకులు) వీ

మంది బాలికల ఆచూకీ కనుగొన్నంది. ఈ బాలికలందరికీ హిందూత్వ సంప్రదాయాల గురించి, హిందూ మత ఔన్నత్యం గురించి పాఠాలు చెప్తున్నట్టు వెల్లడైంది. విషయం పొక్కడంతో అస్సాం శిశు హక్కుల కమిటీ బాలికలందరినీ, వారి తల్లిదండ్రుల దగ్గరకి వెంటనే చేర్చాలని ఆదేశించింది. అలాగే ఢిల్లీ రాష్ట్ర శిశు సంరక్షణ సంఘం, పాటియాలా చైల్డ్‌లైన్‌లు బాలికలను వారి తల్లిదండ్రుల దగ్గరకి పంపాలని ఆదేశించాయి. గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలలో ఆర్‌ఎస్‌ఎస్ చాలా బలంగా ఉండడంతో బాలికలను ఇష్టప్రకారమే, వారి తల్లిదండ్రుల అనుమతితో తాము నాణ్యమైన విద్యను అందించడానికి తీసుకొచ్చినట్టు మీడియాతో ఆర్‌ఎస్‌ఎస్ పేర్కొంది. అయితే స్వచ్ఛంద సంస్థల నాయకులు మాత్రం బాలికలందరినీ కరుడుగట్టిన హిందూత్వ కార్యకర్తలుగా చేయడానికే ఆర్‌ఎస్‌ఎస్ వారందరికీ రహస్య ప్రాంతాలలో విద్యను బోధిస్తోందని ఆరోపిస్తూ, అసలు ఇప్పటివరకు వారేం నేర్చుకున్నారో మీడియా ముఖంగా ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశాయి.

బేటీ ఉఠావో–భేటీ పఢావో అని నినదించిన మోడీ సేన ఈ మొత్తం సంఘటనపై నోరు మెదపడం లేదు. అంతర్జాతీయ చట్టాలను, కేంద్ర – రాష్ట్ర చట్టాలను, న్యాయ నియమాలను ఉల్లంఘించి చిన్నారుల మెదళ్లోకి ఎటువంటి భావజాలాన్ని నింపడానికి వారి తల్లిదండ్రులకు దూరం చేశారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మదర్సాలు ఉగ్రవాదుల కార్ఖానాలని పేర్కొన్న హిందూత్వ సంస్థలు, ఈ సంఘటనపై స్పందించడం లేదు. ఔట్‌లుక్ కథనం ఆర్‌ఎస్‌ఎస్ కుటిల పన్నాగాన్ని లోకానికి బహిర్గత పరిచింది. శ్రీముక్తి, దివి, భూమిక లాంటి 31 మంది చిన్నారులకు మంచి విద్యాబోధన కల్పిస్తామని, తల్లిదండ్రులు ఒక్క రూపాయి ఇవ్వన వసరం లేదని ఆర్‌ఎస్‌ఎస్ నమ్మించింది. అయితే ఏడాది గడిచినా తమ పిల్లలు జాడ తెలియకపోవడం, వారెక్కడ చదువుకుంటున్నారో చెప్పకపోవడం, వారితో కనీసం ఫోన్‌లోనైనా మాట్లాడించక పోవడంతో తల్లిదండ్రులు తమ ఆవేదనను మీడియాతో వెల్లబోసుకున్నారు. దారిద్ర్యంతో అల్లాడుతున్న ఆ కుటుంబాలు కనీసం మూడుపూటలా తిండి పెట్టలేని గడ్డుపరిస్థితిలో వున్నాయి. కనీసం పిల్లలకు మంచి భోజనం, కంటినిండా నిద్ర, చదువు ఉచితంగా దొరుకుతుందని వారు ఆశ పడ్డారు.

ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ సంస్థలైన సేవా భారతి, రాష్ట్ర సేవా సమితి కార్యకర్తలు బాలికల తల్లిదండ్రుల దగ్గర అఫిడవిట్ తీసుకున్నారు. చట్టపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ అంగీకార పత్రాలు తీసుకున్నట్టు తెలుస్తోంది. అక్షరం ముక్కరాని బాలిక తల్లిదండ్రుల చేత ఇంగ్లీషు అఫడవిట్‌లో సంతకాలను తీసుకున్నారు. అంగీకార పత్రంలో బాలికల తల్లిదండ్రులు జనవరి 2014లో జరిగిన అల్లర్లలో ఇంటితో సహా సర్వస్వాన్ని కోల్పోయిన వారని, వారికి పూటగడవడమే కష్టంగా వుందని, ఇప్పటికీ వారు ప్రభుత్వపు పునరావాసపు కేంద్రాలలో మగ్గుతున్నట్టు పేర్కొన్నారు. అలాగే జీవనోపాధి లేకపోవడం వల్ల, కన్నపిల్లలను చదివించే స్తోమత లేకపోవడం చేత, వారి పిల్లలను గుజరాత్ రాష్ట్రానికి మంచి చదువుకోసం పంపిస్తున్నట్టుగా ఆర్‌ఎస్‌ఎస్ అఫిడవిట్‌లో రాసుకుంది. ఆశ్చర్యంగా సంతకాలను సైతం ఇంగ్లీషులో పెట్టి, తమ పొగరుబోతుతనాన్ని ఆర్‌ఎస్‌ఎస్ చాటుకుంది. తాము ఏం చేసినా చెల్లుబాటవుతుందనే ఉద్దేశ్యంతోనే అంత ధైర్యంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు ఆర్‌ఎస్‌ఎస్ పాల్పడింది. సంతకమే రాని తల్లిదండ్రులు ఇంగ్లీషులో ఎలా సంతకం పెట్టారో వారే సెలవియ్యాలి.

పిల్లలను తీసుకెళడంలో ఆర్‌ఎస్‌ఎస్ చాలా పకడ్బందీ ప్రణాళికనే నిర్వహించింది. చిన్నారుల తల్లిదండ్రుల దగ్గర అంగీకార పత్రాలను తీసుకోవడమే గాకుండా, పిల్లలను కన్నబిడ్డలలాగా చూసుకుంటామని ఆర్‌ఎస్‌ఎస్ వారికి అబద్ధాలు చెప్పింది. జూన్ 9, 2015న అస్సాం రాష్ట్రంలోని సరిహద్దున ఉన్న 5 జిల్లాల నుండి 11 ఏళ్లలోపు ఆదివాసీ బాలికలను సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైల్లో తీసుకెళ్లారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్త సంధ్య ఆధ్వర్యంలో బాలికల తరలింపు జరిగింది. జూన్ 11న వీరందరిని ఢిల్లీ చైల్డ్‌లైన్ సంస్థ పహార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించింది. ఆ ప్రకారం వారందరినీ వారి స్వంత ఊర్లకి పంపించవలసి ఉన్నా, అది జరుగుకుండా శిశు సంక్షేమ కమిటీ అనే తప్పుడు సంస్థ అడ్డుకట్ట వేసింది. బాలికల చేతనే, వరదల్లో తల్లిదండ్రులను, బంధువులను, ఆస్తిపాస్తులను పోగొట్టుకున్నామని మీడియాకు చెప్పించింది. వారందరిని జూన్ 17న హల్వాడ్‌లోని సరస్వతి శిశు విద్యామందిర్‌కు తరలించారు. అయితే 31 మంది బాలికలను అక్రమ మానవ రవాణా చేస్తున్నారని రాష్ట్ర బాలల హక్కుల సమితి కార్యదర్శి కుముద్ కలితా అసోంలో ఉన్న కేంద్ర మహిళా కమీషన్‌కు లేఖ రాయడం జరిగింది. అయితే సరస్వతి శిశుమందిర్ బాలికలను దత్తత తీసుకోవడాన్ని గుజరాత్ మహిళా, శిశుసంక్షేమ శాఖ మంత్రి వాసుబెన్ త్రివేది సమర్థించి, అది ప్రజాస్వామికబద్ధ చర్య అని మీడియాకు ప్రకటించించాడు. తల్లిదండ్రులున్న పిల్లలను అనాథలని పేర్కొనడాన్ని మంత్రి నిసిగ్గుగా సమర్థించాడు. నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని, వారి స్వస్థలాలకు పంపించకుండా, వారి కుటుంబాలకు ఉపాధిని, భూమిని కల్పించకుండా, సరస్వతి విద్యాలయాల్లో చేర్పించడం ద్వారా వారి జీవితలక్ష్యం నెరవేరినట్లుగా సదరు మంత్రి భావించారు. జూన్ 23న బాలికలున్న మాతా గుజ్రి కన్యా ఛాత్రావాస్‌ను సందర్శించిన పాటియాలా చైల్డ్‌లైన్ సంస్థ, వీరందరిపై ఆర్‌ఎస్‌ఎస్ భౌతికదాడులకు పాల్పడుతోందని, వీరు ఆరోగ్య వాతావరణంలో పెరగడంలేదని నివేదిక సమర్పించింది. ఫిబ్రవరి 16, 2016న ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు 31 మంది ఆదివాసీ బాలికలపై భౌతికదాడులకు పాల్పడినట్టు గోసైగావ్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్‌ఐఆర్ సైతం నమోదైంది. 2016 మార్చిలో కోగ్రాఝర్ శిశు సంక్షేమ సంస్థ అస్సాం హైకోర్టుకు ఆదివాసీ బాలికలను వారి ఇష్టాలకు వ్యతిరేకంగా నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ ఫిర్యాదు చేసింది. ఇది ఇప్పటికీ విచారణలో వుంది.

నిజానికి తెలుగు రాష్ట్రాలలో సైతం ఆర్‌ఎస్‌ఎస్ పూర్తికాల సభ్యులు ఏకోపాధ్యాయ పాఠశాలలను నడుతుతున్నారు. ఈ పాఠశాలలో హిందూమత సైనికులను తయారుచేస్తున్నారు. అంతవరకూ బాగానే వున్నా, ఇతర మతసంస్థలపై లేనిపోనివి కల్పించి చెప్పి, వారందరూ దేశద్రోహులని చెపుతున్నారు. ఇస్లోమోఫియాను పెంచి పోషిస్తున్నారు. ఈ కార్యక్రమంలోను ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలైన కోరోబి బాసుమతారి, సునీత, టిక్డే, సంధ్యాబెన్ లాంటివారు ప్రముఖ పాత్రను పోషించారు. వీరిలో చాలామంది దేశంలో మతఉద్రిక్తతలు చోటుచేసుకున్న సందర్భంలో పునరావాస కేంద్రాలకు చేరి, ఆర్‌ఎస్‌ఎస్ ఉచ్చులో పడ్డవారే. ఆదివాసీల చెంత చేరడానికి వలసపాలనలో బ్రిటీష్ మత సంస్థలు చేపట్టిన కార్యక్రమాలను కాపీ కొట్టి, వాటిలో కొన్ని వీరు అమలు చేస్తున్నారు. సమాజాన్ని ఉద్ధరించడానికని కొన్ని ట్రస్ట్‌లను ఏర్పర్చి, కొన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తారు. హిందుమత సంప్రదాయాలకు సంబంధించి కొన్ని కార్యక్రమాలను నిర్వహించి, వాటిలో ఆదివాసీలను భాగస్వాములను చేస్తారు. బిజేపికి దిశానిర్దేశం చేసే ఆర్ఎస్ఎస్ రిమోట్ ఏరియాలలో మౌలికసదుపాయాలను ఆదివాసీలకు, గిరిజనులకు కల్పించాలని, అందిరికీ ఉపాధి, విద్య, వైద్యం

కల్పించాలని ఎన్నడూ పోరాడదు. ఆర్ఎస్ఎస్ స్వచ్ఛంధ సంస్థల ముసుగులోనే ఆదివాసీల జీవితాల్లోకి ప్రవేశిస్తుంది. తర్వాత క్రమంగా తన హిందూత్వ భావజాలను వారిపై రుద్దడం ప్రారంబిస్తుంది. ఈ నేపథ్యంలో ఆదివాసీలకు, ఆర్ఎస్ఎస్‌కు మధ్య ఘర్షణ జరిగిన సందర్భాలు అనేకం వున్నాయి. అయితే ఇవంతా మీడియాకు రాకుండా అధికార పార్టీ తొక్కేస్తుంది.

ఆర్ఎస్ఎస్ ఆదివాసీ బాలికలతో ఏం చేయాలనుకుంది. వారిని హిందూమతంలోకి చేర్చడం వల్ల హిందూమత విస్తరణకు దోహద పడుతుందా, అలాగే అన్యమత విస్తరణను ఆపగలమని అనుకుంటున్నారా, ఈ ప్రశ్నలకు సమాధానం వెతకవలసివుంది. హిందూ జాతీయవాదాన్ని భారతదేశమంతా వ్యాప్తి చెందించడానికి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను తయారుచేసుకుంటోంది. హిందూ జాతీయవాదంలో భాగంగా ముస్లీం, క్రిస్టియన్, సిక్కులాంటి అన్యమతాలకు వ్యతిరేక ప్రచారాన్ని చేస్తున్నారు. 1931 సంవత్సరంలో హిందూ మహాసభ జరిగినపుడు కొన్ని తీర్మానాలు చేశారు. అందులో హిందూ జాతి అనే భావనను పెద్దఎత్తున వ్యాపింపచేయాలని ప్రకటించుకున్నారు. ముస్లీం జనాభాను పెరగకుండా ప్రభుత్వం చేత చట్టాలని చేయాంచాలని అనుకున్నారు. అందుకే ఆదివాసీ బాలికలను తమ టార్గెట్‌కు ఎంచుకున్నారు. భూస్వామ్య-పురుషాధిక్యత శక్తులు రూపొందించిన భారతమాత, భారతజాతి అనే భావజాలానికి కట్టుబడి, ఆ శక్తులకు సేవచేయడానికి హిందూ మహిళలను ట్యూన్ చేయడం వారి ఉద్దేశ్యం. స్వయంసమృద్ధితో భారతదేశం వెలగాలనే ప్రచారంలో, స్వదేశీ ఉత్పత్తులను పెంచాలనే ఉద్దేశ్యం వారికి లేదు. హిందూమత ప్రజలు మాత్రమే నివసించే విధంగా భారత్ వుండాలనేది వారి ఆకాంక్ష. అందుకే వారు విదేశీ పెట్టుబడులను పెద్ద ఎత్తున దేశంలోకి ఆహ్వానిస్తున్నారు. ఈ పెట్టుబడులతో హిందూభావజాలంతో వున్న పారిశ్రామికవేత్తలు అభివృద్ధి చెందాలని, అప్పుడే ఆర్థిక పటుత్వం సాధించి, ముస్లీం, క్రిస్టియన్ దేశాలకు భారత్ చెక్ పెట్టగలదని వారి ఆర్థిక అవగాహన. భారత్‌లోని పెట్టుబడిదారులు అంతర్జాతీయ పెట్టుబడిదారులుగా అవతారమెత్తుతున్న తరుణంలో ఆర్ఎస్ఎస్ తన కరుడుగట్టిన భావజాలాన్ని కొంత సడలించుకుంది. అందుకే మోడీసేన సామ్రాజ్యవాదులకు దళారులుగా పనిచేస్తూ, తన హిందూమతోన్మాద ఫాసిజాన్ని దేశంలో అమలు చేసుకోవడానికి, వారి అండను సంపాయించింది.

భారత్‌లో వున్న ముస్లీం మహిళలను వారు లవ్‌జీహాదీలుగా పిలుస్తారు. వారే ముస్లీం జనాభాను విపరీతంగా పెంచుతున్నారని వారిపై ద్వేషాన్ని పెంచుకుంటారు. గుజరాత్‌లో ముస్లీం పురుషుల కన్నా, స్త్రీలు ఎక్కువ టార్గెట్ అవడం వెనుక, గర్భవతులను అతి క్రూరంగా చంపడం వెనుక, ఈ హిందూ మత చాందసభావాలున్నాయి. స్వదేశీ జపంలో భాగంగా రాముడును ప్రమోట్ చేస్తారు. ఆ రాముడు తప్పకుండా పురాణ పురుషుడే అయ్యిండాలి. అందుకే షిర్డిసాయిబాబాను, రాఘవేంద్రస్వామిని, పుట్టపర్తి సాయిబాబాను వారు పూజించవద్దని ఆదేశాలు జారీచేశారు. హిందూ జాతీయవాదంలో రాముడ్ని ప్రమోట్‌చేయడంలో భాగంగా, హిందూ మహిళలు సీత మాదిరే భర్త ఎన్ని బాధలు పెట్టినా, బహిరంగంగా అవమానించినా, పిల్లల బాధ్యతను పట్టించుకోకపోయినా, భర్తను దైవంగా భావించాలని, ఆ కుటుంబం కోసం సీత మాదిరే హిందూమహిళ తన జీవితాన్ని త్యాగం చేయాలని వారి ప్రధాన ఉద్దేశ్యం. హిందూ మహిళ బయటకి వచ్చి ఆఫీసుల్లో పనిచేయడం, పనుల కోసం బయటకి తిరగడాన్ని ఆర్ఎస్ఎస్ సమర్థిస్తుంది. అయితో ఇదే మహిళ కుటుంబ పురుష యజమాని నియంత్రణలోనే ఎప్పటికీ వుండాలనే ప్రధాన షరతును విధిస్తుంది. 1950లో హిందూ కోడ్ బిల్‌ను ఆర్ఎస్ఎస్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ బిల్లువల్ల మహిళలకు కొన్ని హక్కులు వస్తాయని, ఇది పురుషుల్లో ఆత్మన్యూనతనుపెంచి, వారి మానసికప్రవృత్తిలో తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుందని పేర్కొన్నారు. ఇంట్లో ఉండాల్సిన మహిళ స్వేచ్ఛగా బయటకి తిరగడం వల్ల, పురుషుడి అనవసరంగా ఆమెపై అనుమానం పెంచుకోవాల్సి వస్తుందని వారి భావన. అలాగే ఉద్యోగం చేసే మహిళ రాత్రుళ్లు తిరగకూడదని, పరాయి మగాడితో ఎక్కువ మాట్లాడకూడదని, మగతోడు లేకుండా షికార్లకు వెళ్లకూడదని వారు బోధిస్తారు.

మాస్ (ప్రజలు) లోకి వెళ్లడంకన్నా, క్లాస్ (పాఠాలు)లోకి వెళ్లడమే ఆర్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమని హిందూ జాతీయవాద ఎంటర్‌ప్రైజ్ ప్రకటించుకుంది. మహాత్మగాంధీ హత్య తరువాత 1948-49 ప్రాంతంలో ఆర్ఎస్ఎస్‌ని నిషేధించారు. ఈ నేపథ్యంలో స్వయంసేవక్ లందరూ పాఠశాల విద్యపై మొగ్గుచూపారు. ఆమేరకు ప్రైవేటు పాఠశాలలను ఏర్పాటు చేయడం ప్రారంభించారు. చాపక్రిందనీరులా తమ భావాలను వెల్లడించుకోవడానికి, పిల్లలపై రుద్దడానికి ఇంతకుమించిన ప్రత్యామ్నాయం వారికి అప్పటికీ కనపడలేదు. ఇంగ్లీషు కన్నా హిందీ మాధ్యమంలో పాఠశాలలను నడపడంలో ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కొంతమేరకు విజయాన్ని సాధించాయనే చెప్పచ్చు. 10 సంవత్సరాలలోపు పిల్లలకు కామన్ స్కూల్ విధానంలో ఉచితంగా పాఠాలు చెప్పాలని ఆర్ఎస్ఎస్ నడుం బిగించింది. ప్రభుత్వం ఒకవైపు మోడల్ స్కూల్స్, నవోదయ స్కూల్స్ పెట్టి దిగువ మధ్యతరగతి వర్గానికి మెరిట్ ప్రాతిపదికన విద్యను అందించడం మొదలుపెట్టింది. సెంట్రల్ స్కూల్స్ ద్వారా పెట్టుబడిదారీ నమూనా స్కూళ్లను భారత్‌లో ప్రవేశపెట్టారు. ఇది ప్రాంతీయ భాషలపై ఆధిపత్యం చేయడంతో పాటు, రాష్ట్రీయంగా విద్యలో రాణిస్తున్న విద్యార్థులకు నిరుపయోగంగా మారింది. హేతుబద్ధత, శాస్త్రీయతను కొంతమేరకు ప్రమోట్ చేస్తున్న కేంద్రీయ పాఠశాలలకు ప్రత్యామ్నాయంగా విద్యను అందించాల్సిన ఆవశ్యకత ఆర్ఎస్ఎస్‌కు ఏర్పడింది. అందుకే వారు భారతదేశం గర్వంగా చెప్పుకోవాలనే ఉద్దేశ్యంతోను, మొదటనుండి భారత్ ఏకశిలాసదృశ్యంగా వుందని మోసపుచ్చే ధోరణిలోను పాఠ్యాంశాలను రూపొందించారు. అశోకుడు, శివాజీ, టాగూర్, రామన్ లాంటి వారిని విద్యలో భాగం చేశారు. చర్చిలో రోజువారీ ప్రార్థనకు పిల్లలు యూనిఫాంలలో నిలబడిన చందంగానే, ఆర్ఎస్ఎస్ పాఠశాలల్లోను ఒకే యూనిఫాంలో విద్యార్థులు సరస్వతీ ప్రార్థన చేయడాన్ని, వందేమాతర గీతాన్ని పాడటాన్ని అలవాటు చేయించగలిగారు. ముఖ్యంగా మధ్యతరగతి వర్గం 1990 వరకు క్రిస్టియన్ పాఠశాలల్లోనే తమ విద్యార్థులను చేర్చేవారు. క్రిస్టియన్లపై వ్యతిరేకత కన్నా, ఇంగ్లీషు తమ పిల్లలకు బాగా వస్తుందనే నమ్మకం వారి మత సంప్రదాయాలకు కొంత వెసులుబాటును కల్పించింది. ఇది హిందూజాతిలో అనైక్యతను పెంచుతోందనే భావనతోను ఆర్ఎస్ఎస్ సరస్వతి విద్యామందిరాలను విస్తారంగా ఏర్పాటుచేయడం ప్రారంభించింది. అందులో ఇంగ్లీషు భాషకు పెద్ద పీట వేసింది. సంస్కృతం నుండి హిందీకి, అటునుండి ఇంగ్లీషుకు విద్యాబోధనను మార్చుకుంటూ ఆర్ఎస్ఎస్ ఏర్పర్చిన విద్యాసంస్థలు ప్రయాణం చేస్తున్నాయి. ఇంగ్లీషు విద్యావేత్త మెఖాలేకు ప్రత్యామ్నాయంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీని నిలబెట్టడానికి ఆర్ఎస్ఎస్ విశేషంగా కృషిచేసింది. ఇంగ్లీషు కున్న సాంస్కృతిక ఆధిపత్యాన్ని హిందీతో ప్రత్యామ్నాయం చేయడానికి

అష్టకష్టాలు పడి విఫలమైంది. 1980 ప్రాంతంలో హిందూత్వ అస్తిత్వ ఉద్యమ ప్రభావం రాజకీయాలపై పడింది. పాశ్చాత్య సంస్కృతికి పెద్దపీట వేస్తూ వచ్చిన భారత శిష్టవర్గానికి, భారత సంస్కృతికి పెద్ద పీటవేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆర్‌ఎస్‌ఎస్ విజ్ఞప్తి చేసింది. యూరప్ తరహాలో భారతదేశంలోని కొన్ని హిందూ పండగలను జాతీయస్థాయి పండుగలుగా తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నాయి. ఢిల్లీలో సర్దార్ పటేల్ విద్యాలయ లాంటి పాఠశాలలను హిందూత్వ పాఠశాలల నమూనాగా ప్రారంభించారు.

కొంతకాలం సోషలిస్టు ప్రభావంతో వున్న కాంగ్రెస్ యూజిసి, ఎన్‌సిఈఆర్‌టి, ఎస్‌సిఎస్‌ఎస్‌ఆర్, ఐసిహెచ్‌ఆర్, ఐసిసిఆర్ లాంటి విశ్వవిద్యాలయాలను స్థాపించడంతో ఎలైట్ వర్గం, ఎగువ మధ్యతగతి వర్గం, కొంత మధ్యతరగతి వర్గం వాటిలో తమ ప్రతిభతో సీట్లను సంపాదించుకున్నాయి. ఆర్‌ఎస్‌ఎస్ నమూనా విద్యాలయాల ప్రాభవం తగ్గడం ప్రారంభించింది. పేదవర్గానికి చెందిన మెరిటోరియస్ విద్యార్థులు ప్రభుత్వ గురకుల పాఠశాలల్లో చేరిపోయారు. ఈ క్రమంలోనే ఎగువ మధ్యతరగతి భరతనాట్యాలకు, కూడిపూడికి, హిందూస్థానీ, కర్నాటక క్లాసికల్ సంగీతాలకు పెద్ద పీట వేసింది. భారతీయుల్లో సామాజిక విభజన చాలా స్పష్టంగా గోచరించడం ప్రారంభించింది. దీన్ని చూసి, మధ్యతరగతి వర్గం ఎలైట్ వర్గం నెత్తినెక్కించుకున్న నాట్యంతో, సంగీతంతో కొన్ని దశాబ్దాలపాటు కుస్తీ పడింది. ఇది మొత్తంగా ప్రాంతీయంగా చెలామణీలో వున్న విభిన్నమైన కళలను ధ్వసం చేయడం ప్రారంభించింది. ఎగువ మధ్యతరగతి కోసం ప్రారంభమైన ఆర్‌ఎస్‌ఎస్ పాఠశాలలు భారతీయ విద్యాలయ పేరిట మధ్యతరగతివర్గాన్ని ఆకర్షించడానికి ప్రయత్నాలు చేసింది. హిందూ మత దేవతలైన సరస్వతి విద్యాలయాన్ని ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, ఢీల్లీలలో ఈ పాఠశాలలను మొదట ప్రారంభించారు. హర్యాణాలో భగవద్గీత విద్యాలయాన్ని స్థాపించారు. శిశు బాల విద్యామందిర్‌లను కరోల్‌బాగ్, లజపతి నగర్ లాంటి ప్రాంతాల్లో స్థాపించారు.

కురుక్షేత్రలో భగవద్గీత విద్యాలయాన్ని ఆర్‌ఎస్‌ఎస్ ఏర్పాటుచేసింది. దీన్ని 1946లో ఆర్‌ఎస్‌ఎస్ ఛీఫ్ ఎం.ఎస్ గోల్వాల్కర్ ప్రారంభించారు. 1950-51 ప్రాంతంలో సరస్వతిశిశుమందిర్‌ను ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో నానాజీ దేశ్‌ముఖ్ ఏర్పాటు చేశారు. 1952 నుండి విద్యాభారతి ప్రాభవాన్ని పొందింది. 1977-78 లనుండి ఆర్‌ఎస్‌ఎస్ ప్రాభవం మరింత మెరుగుపడింది. ఆర్‌ఎస్‌ఎస్ తరహా విద్యావిధానానికి కాంగ్రెస్ కూడా క్రమంగా మద్దతివ్వడం ప్రారంభించింది. జాతీయ బూర్జువాల మధ్య ఉన్న వైరుధ్యాలు తీవ్రతరం కాకుండా ఉండడానికి కాంగ్రెస్ ఆర్‌ఎస్‌ఎస్‌తో లోపాయికారీ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఆర్‌ఎస్‌ఎస్ నియంత్రణలో ఉన్న పాఠశాలలు 2000 సంవత్సరం నాటికే పట్టణాలలో 6,381, గ్రామాలలో 6,918, ట్రైబల్ ప్రాంతాలలో 993కి, అట్టడగు ప్రాంతాలలో 3,118కి పెరిగాయి. సంస్కార కేంద్రాలుగా పిలువబడుతున్న ఏకోపాధ్యా పాఠశాలలు భారతీయ విద్యాభవన్, సరస్వతీ శిశుమందిర్‌ల కన్నా భిన్నమైనవి. ఈ ఏకోపాధ్యాయ పాఠశాలలు ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే 7వేలకి పైగా వున్నాయి. ఇవి సాయంత్రం వేళ మాత్రమే పనిచేస్తాయి. ఇందులో మహాభారతం, రామాయణం, భాగవతం, భగవద్గీతలో ఉన్న కథలను పిల్లలకు చెప్పి, హిందూ సంస్కృతి ఎంత గొప్పదో చెపుతుంటారు. పురాణ పురుషుల ఔన్నత్యాన్ని, వీరోచిత్వాన్ని కీర్తిస్తూ పాఠాలు వుంటాయి.

హిందూత్వ పాఠశాలల్లో దైనందిన కార్యక్రమాలు హేతుబద్ధతను, తార్కికతను, లౌకికతత్వాన్ని చంపేవిధంగా వుంటాయి. పూర్తి శాకాహారులుగా వారిని మార్చడం, ఉదయాన్నే ప్రార్థనతో మొదలుపెట్టి, పురాణ, ఇతిహాసాలను పాఠాలుగా బోధించడం వుంటాయి. రాముడి గొప్పతనాన్ని, రావణాసురిడి కామదాహాన్ని వివరించడం, దేశాన్ని హిందూదేశంగా చేయడానికి కావలసిన ముడిసరుకును దేశభక్తి ముసుగులో నేర్పించడం, ఇతరమత వ్యతిరేకతను నూరిపోయడం, ఇదే వారి విద్యాబోధన. పాతివత్ర్యం, పతిప్రేమ, అణగిమనిగి వుండటం లాంటివి నేర్పి బాలికలను ఎందుకు పనికిరాని మరబొమ్మలుగా తయారుచేయడానికి ఆర్‌ఎస్‌ఎస్ కుట్ర పన్నుతోంది. ఆ విధంగా బాలికలు తయారైతే, పురుషుల పట్ల విధేయతను, ప్రేమను ప్రకటిస్తే అత్యాచారాలు లేని భారతదేశం తయారవుతుందని ప్రచారక్‌లు ప్రచారం చేస్తుంటారు. 12 సంవత్సరాల లోపు పిల్లలను, తల్లిదండ్రులకు దూరం చేయకూడదని, ఐరాస కన్వెన్షన్ ఆర్టికల్ 9 పేర్కొంటోంది. బాలల హక్కులకు సంబంధించి సుప్రీంకోర్టు అనేక శాస్త్రీయమైన తీర్పులను వెలువరించింది. వీటి ప్రకారం శాస్త్రీయత, హేతుబద్ధత, లౌకికత్వం పెంచే విధంగా విద్యాలయాలు వుండాలి. వీటినే పిల్లలకు ప్రభుత్వం కల్పించాలి. అంతేగాని మతచాంధస భావజాలన్ని ఆ చిన్న మెదళ్లలోకి ఎక్కించడం వల్ల మతఘర్షణలు పెరిగిపోయి, లౌకికస్ఫూర్తి దెబ్బతినే అవకాశం మెండుగా ఉంది.

మే 14, 2016లో అయోధ్యలో బజరంగదళ్ తన కార్యకర్తలకు తుపాకుల శిక్షణ ఇవ్వడాన్ని ఇంటర్నెట్‌లో పెట్టారు. ఉగ్రవాదాన్ని అంతం చేయడంలో భాగంగా భారతీయ పౌరులుగా తాము సైతం సహాయం చేయడానికి మారణాయిధ శిక్షణ అవసరమని వారు భావిస్తున్నారు. అలాగే విశ్వహిందూ పరిషత్ మే 30, 2016 వతేదీ వారి మహిళా సంఘం దుర్గావాహిని కార్యకర్తలకు తుపాకి శిక్షణ నిచ్చింది. మైనారిటీ మతస్థులకు ఉండాల్సిన అభద్రతా భావం మెజారిటీ మతస్థులైన హిందువుల్లో ఎందుకు కలుగుతోంది. 85 శాతంగా ఉన్న హిందువుల్లో అందరికీ అభద్రతా భావం ఉందా, లేదా ఆర్‌ఎస్‌ఎస్ లాంటి హిందూత్వ అతివాద సంస్థలకే అభద్రతా భావం ఉందా అనే అంశాన్ని లోతుగా పరిశీలించాలి. మతాన్ని రక్షించడం కోసం సాయుధ దళాలను ఏర్పాటు చేయడం అనాది నుండీ వస్తోంది. అది ఉగ్రవాదంగా మారినప్పటికీ, విజయం సాధించిన సందర్భాలు చరిత్రలో ఎక్కడా కనబడవు. క్రూసేడుల పేరుతో రోమన్లు నెత్తుటేరులు పారించినా, పరమత వ్యాప్తికి అడ్డుకట్ట వేయలేకపోయారు. ముస్లింలందరూ ఉగ్రవాదులే అనే ఇస్లోమోఫియాను ప్రచారం చేస్తున్న సామ్రాజ్యదేశాలు మిగిలిన మత వ్యక్తులు ఉగ్రవాదానికి పాల్పడితో ఆ మతం మొత్తానికి ఉగ్రవాద రంగు పులమడం లేదు. ఉగ్రవాదం ఒక మతానికి సంబంధించినది కాదనేది వాస్తవం. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రాంతీయ సంస్కృతి, భావాలు మరుగున పడిపోతున్నాయి. ఈ నేపథ్యంలో మతంలోని మూఢాచారాలను మరింత బలవంతంగా ప్రజలపై రుద్దడం వల్ల మతాన్ని రక్షించుకోవాలని కొంతమంది ఛాందసవాదులు తాపత్రయపడుతుంటారు. వీరికి రాజ్యం తన తోడ్పాటును అందించడంతో మతిలేని హింస పేట్రేగిపోతోంది. చారిత్రిక వాస్తవాలను ఒక్కసారి నెమరువేసుకుని ఆర్‌ఎస్‌ఎస్ తన కార్యకలాపాలను ఒకసారి పునసమీక్షించుకోవాలి. లేనిపక్షంలో హిందూమతానికి ఆర్‌ఎస్‌ఎస్ నుండే అధిక ముప్పు వాటిల్లే ప్రమాదముంది. వీ

(రచయిత పౌరహక్కుల సంఘం సభ్యులు)

కశ్మీర్ - పాలస్తీనా: రెండు ఆక్రమణల కథ

కశ్మీర్ ప్రజల పోరాటాన్ని పాలస్తీనా ప్రజా పోరాటంతో పోల్చి చూపుతూ, సంఘీభావ వ్యక్తీకరణ అవసరాన్ని చెపుతున్నారు **గోల్డీ ఒసూరి**

భారత ప్రభుత్వానికీ ఇజ్రాయిల్ ప్రభుత్వానికీ మధ్య ఉన్న సంబంధాన్ని తలమునకల ప్రేమవ్యవహారం అని అభివర్ణిస్తారు. కాని ప్రస్తుతం కశ్మీర్ లో సాగుతున్న ముట్టడి ఎన్నో ఏళ్లుగా రహస్యంగా సాగుతున్న ఈ ప్రేమవ్యవహారాన్ని రక్తసిక్తం చేసున్నది.

భారతదేశం 1960ల నుంచీ కూడ ఇజ్రాయిల్ దగ్గర ఆయుధాలు కొంటున్నది. రెండు దేశాల మధ్య పూర్తిస్థాయి దౌత్య సంబంధాలు ఏర్పడి 25 సంవత్సరాలు నిండిన సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2017లో ఇజ్రాయిల్ సందర్శించనున్నారు.

భారతదేశం, ఇజ్రాయిల్ రెండూ కూడ తాము పాశవికంగా ఆక్రమించిన కశ్మీర్, పాలస్తీనాల పట్ల మితిమీరిన భావోద్వేగాన్ని ప్రదర్శిస్తాయి. ఇజ్రాయిల్ అతి ఎక్కువ ఆయుధాలు ఎగుమతి చేసే దేశాలలో భారతదేశం అగ్రభాగాన నిలుస్తుంది. గత దశాబ్దంలో భారతదేశం సాలీనా వెయ్యి కోట్ల డాలర్ల ఆయుధాలను ఇజ్రాయిల్ నుంచి కొనుగోలు చేసింది. భారత పోలీసు బలగాలు “తీవ్రవాద-వ్యతిరేక” చర్యలలో ఇజ్రాయిల్ నుంచి శిక్షణ తీసుకుంటున్నాయి. ఇజ్రాయిల్ పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా తాను జరిపే చర్యలనే ఈ శిక్షణలో నేర్పుతున్నది.

కశ్మీర్‌లో ప్రస్తుత ఆందోళన

లండన్ కింగ్స్ కాలేజిలో అంతర్జాతీయ సంబంధాల ప్రొఫెసర్ హర్ష్ పంత్ 2004లో మిడిల్ ఈస్ట్ రివ్యూ ఆఫ్ ఇంటర్నేషనల్ అఫేర్స్ పత్రికలో రాసిన వ్యాసంలో కశ్మీర్, పాలస్తీనాల స్వయం నిర్ణయాధికార పోరాటాలను సెప్టెంబర్ 11 తర్వాత సాగుతున్న “ఇస్లామిక్ తీవ్రవాదపు అంతర్జాతీయ బూచి” అనే చట్రంలో బిగించి చూపారు.

ఈ తీవ్రవాద చట్రమే భారతదేశం, ఇజ్రాయిల్, అమెరికాల మధ్య ఆయుధ వ్యాపారాన్ని సమర్థిస్తుంది. ఈ కథనం ప్రకారం జియోనిజం, హిందుత్వ అనే రెండు తీవ్రమైన మత జాతీయవాదాలకు ఉమ్మడి తటస్థ భద్రతా ప్రయోజనాలున్నాయి. కశ్మీరీలు, పాలస్తీనియన్లు తమ స్వయంనిర్ణయాధికారం కోసం పడుతున్న తపనను ఈ కథనం కేవలం పొరుగున ఉన్న ముస్లిం, అరబ్ దేశాలు సృష్టిస్తున్న కల్లోలం స్థాయికి కుదిస్తుంది.

ప్రస్తుతం కశ్మీర్ లో భారత సైనిక బలగాలు సాగిస్తున్న ముట్టడి హిజ్బుల్ ముజాహిదీన్ కమాండర్ బుర్హాన్ వానీ ని జూలై 8న చంపివేయడంతో మొదలయింది. వేలాది మంది కశ్మీరీలు ఆయన సంస్మరణలో వీథుల్లోకి వచ్చారు. హత్యకు గురైన మిలిటెంట్ కు మద్దతుగా వీథుల్లోకి వచ్చిన ప్రజల మీద భారత ప్రభుత్వ సాగించిన క్రూరమైన దాడి కనీవినీ ఎరగనిదని కశ్మీరీ రచయితలూ, పాత్రికేయులూ అంటున్నారు.

అనేక దేశాల్లో నిషేధానికి గురైన పెల్లెట్ తుపాకులను ఉపయోగించి వందలాది మందిని గుడ్డివాళ్లను చేశారు, గాయపరిచారు. ఈ బాధితులలో ఒక ఏడాది వయసున్న శిశువు నుంచి వృద్ధుల దాకా అందరూ ఉన్నారు.

ఈ దాడులలో చనిపోయిన వారి సంఖ్య డెబ్బైకి పైన, గాయపడినవారి సంఖ్య ఆరువేలకు పైన ఉంది. ఈ అంకెలు నానాటికీ పెరుగుతున్నాయి. అయినా కశ్మీరీలు భారత రాజ్యానికి వ్యతిరేకంగా, ఆజాదీ అని నినదిస్తూ నిరసన తెలుపుతూనే ఉన్నారు.

ఆక్రమణ, ఆక్రమణ సైన్యాలు

అయితే ఈ వర్తమాన ఘటనలను ఒక విశాలమైన నేపథ్యంలో చూడాలి. 1990ల నుంచీ కూడ భారత రాజ్యానికి వ్యతిరేకంగా దశాబ్దం పాటు జరిగిన సాయుధ పోరాటం లోను, రాజ్య హింసలోను కశ్మీర్ లో భారీగా ప్రాణనష్టం జరిగింది.

ఈ ప్రాంతంలో ఐదు లక్షల మంది సైనిక బలగాలు మోహరించి ఉన్నాయి. మరో మాటల్లో చెప్పాలంటే ప్రతి 25 మంది పౌరులకూ ఒక సాయుధ సైనికుడు ఉన్నాడన్నమాట. జమ్ము కశ్మీర్ పౌర సమాజ సమాఖ్య నివేదికల ప్రకారం భారత రాజ్యం 70,000 మంది పౌరులను చంపివేసింది, 10,000 మందిని అదృశ్యం చేసింది. ఏడువేల సామూహిక ఖనన స్థలాలను కనిపెట్టారు.

చిత్రహింసలు, అత్యాచారాలు, లైంగిక హింస, బలవంతంగా మనుషులను మాయం చేయడం, చట్టవ్యతిరేక హత్యలు నిత్యకృత్యమైపోయాయి. ఈ మానవహక్కుల ఉల్లంఘనలకూ, కశ్మీరీలకు రాజకీయ సార్వభౌమాధికారాన్ని నిరాకరించడానికి సన్నిహిత సంబంధం ఉంది.

వలసవాదం మనకు నేర్పిన భూగోళశాస్త్రపు అవగాహనలను, పాశ్చాత్య ప్రపంచానికీ, పాశ్చాత్యేతర ప్రపంచానికి ఉన్నతేడా గురించి అవగాహనలను మనం లోతుగా పునఃపరిశీలించుకోవలసి ఉంది. భారతదేశం, ఇజ్రాయిల్ అనే జాతి రాజ్యాల స్థాపన 1947లో, 1948లో జరిగింది. సరిగ్గా ఆ సంవత్సరాలే కశ్మీరీలకూ, పాలస్తీనియన్లకూ పీడకలల మరకలుగా మిగిలిపోయాయి.

పాలస్తీనియన్లను వారి సొంత భూభాగం నుంచి నిర్వాసితులను చేశారు. వారిలో ఎందరో ప్రవాసానికి వెళ్లవలసి వచ్చింది. కశ్మీర్ ను ఎటువంటి సాధికారమైన ప్రజాభిప్రాయ సమీకరణ లేకుండా ఒక ప్రజావ్యతిరేక పాలకుడి చేతినుంచి 1947 అక్టోబర్ 26న భారత రాజ్యం ఆక్రమించింది.

ఈ ఆక్రమణ ఒప్పందంలో ఒక షరతును 1948 ఐక్య రాజ్య సమితి తీర్మానం ఆమోదించింది. దాని ప్రకారం సార్వత్రిక ప్రజాభిప్రాయ సేకరణ – ప్లెబిసైట్ – జరగవలసి ఉంటుంది. కాని భారత రాజ్యం ఆ తీర్మానాన్ని పాటించనే లేదు. అంటే ఇజ్రాయిల్, భారత దేశం రెండూ కూడ పాలస్తీనాలో, కశ్మీర్‌లో వలసవాదుల ఆక్రమణ రాజ్యాలను కొనసాగిస్తున్నాయి.

అత్యాచారాల వెల్లువ

ఒక ఆక్రమణను ఆక్రమణ కాదని ఎట్లా అనగలుగుతాం? భారతదేశం వంటి ప్రపంచంలోకెల్లా పెద్ద మార్కెట్లలో ఒకటి ఆక్రమణ కొనసాగిస్తున్నప్పుడు దాన్ని ఆక్రమణ కాదని ఎట్లా అనగలుగుతాం? కసాయిని కసాయి అనకుండా ఎట్లా? ఆ కసాయి ప్రధానమంత్రిగానో, తైనాతీగానో ఉంటే సరిపోతుందా?

గుజరాత్ మారణకాండలో వేలాది ముస్లింల ఊచకోతకు ఆయనే బాధ్యుడని మోడీకి 2005లో అమెరికా రావడానికి వీసా నిరాకరించారని మనం మరచిపోవద్దు. ఆయన ముద్దుపేరు "గుజరాత్ కసాయి" ఆ మారణ కాండ నుంచే వచ్చింది. ఇప్పుడా ముద్దుపేరుకు ఆయన "కశ్మీర్ కసాయి" అని కూడ చేర్చుకోవచ్చు. కాకపోతే ఈ కొత్త ముద్దుపేరు ఆయనకు ముందరి భారత ప్రధానమంత్రులందరికీ సరిపోతుంది.

ఇజ్రాయిల్ మాజీ ప్రధాన మంత్రులందరిలాగనే ప్రస్తుత ప్రధాన బెంజమిన్ నెతన్యాహును కూడ "పాలస్తీనా కసాయి" అని పిలవవచ్చు. ఆయన 2014లో గాజాలో జరిపిన దారుణమైన బాంబు దాడుల్లో 2,100 మంది పాలస్తీనియన్లు మరణించారు. అందులో మూడో వంతు చిన్నారి పిల్లలు.

ఇజ్రాయిల్ వైపు నుంచి చనిపోయినవాళ్ల సంఖ్య 66 మంది సైనికులు, ఏడుగురు పౌరులు అని తేలింది. మరణాల సంఖ్యలో ఇంత తేడా ఉండగా ఐక్య రాజ్య సమితి గాజా దురంతం మీద విచారణ జరిపింది. ఆ విచారణ కొన్ని పాలస్తీనియన్ సాయుధ దళాలను కూడ బాధ్యులుగా ప్రకటించినప్పటికీ ఇజ్రాయెల్ ను యుద్ధ నేరాలకు బాధ్యురాలిగా గుర్తించింది.

ఐక్య రాజ్య సమితి జరిపిన ఈ విచారణను వ్యతిరేకించిన ఏకైక దేశం అమెరికా. యూరప్ దేశాలన్నీ వోటు వేయడానికి నిరాకరించాయి. భారత దేశం కూడ వోటు వేయలేదు. గాజా బాంబుదాడులు ఇజ్రాయిల్ హింసాకాండలో మొదటివీ కాదు, చివరివీ కాదు. పాలస్తీనాలో ఇజ్రాయిల్ అక్రమ ఆక్రమణ సాగుతుండగా చట్టవ్యతిరేక ఆవాసాలు, హత్యలు ప్రతిరోజూ జరుగుతూనే ఉన్నాయి.

సంఘీభావ అవసరం

ఇవాళ మనం జాతి రాజ్యాలు బహిరంగంగా యుద్ధ నేరాలకు పాల్పడుతున్న కాలంలో జీవిస్తున్నాం. ఆ యుద్ధనేరాలను రక్తపిపాసులైన ఆధిపత్య భావాల పౌరులు ప్రశంసిస్తున్నారు కూడ. ఆ జాతి రాజ్యాలు హత్యలు చేస్తూ తప్పించుకు తిరుగుతున్నాయి.

ప్రపంచ నాయకుల నాలుకల మీద ప్రజాస్వామ్యం అనే పదం తెలివితక్కువవాడి బంగారుపన్ను లాగ మెరుస్తున్నది. ప్రజాస్వామ్యాన్ని అణచివేయడానికే ప్రయత్నిస్తున్న జాతి రాజ్యాల నిర్లజ్జాపూరితమైన పాశవికత్వం ముందు మానవ హక్కుల భావనలు శక్తిహీనమైపోతున్నాయి. మానవహక్కుల భావనలు నిజంగా న్యాయం అందించాలంటే చాల సంస్కరణ అవసరం.

అంటే, దాదాపుగా ప్రతి జాతి రాజ్యమూ దుర్మార్గ రాజ్యంగా మారిపోయి ఉన్నప్పుడు అంతర్జాతీయ సంఘీభావం, క్రియాశీల ఆచరణ అవసరం.

పాలస్తీనియన్ల పోరాటం పట్ల అంతర్జాతీయ సంఘీభావం లాగనే, కశ్మీరీల పట్ల ఇప్పటికే వెల్లడైన చిన్నస్థాయి, కాని విస్తరిస్తున్న సంఘీభావ ప్రకటనలు చాల ఆహ్వానించదగినవి.

కశ్మీర్, పాలస్తీనాల ఆక్రమణల మధ్య పోలికలను చూడడం ఈ రెండు సార్వభౌమాధికార పోరాటాల మధ్య మరింత ఎక్కువ సంఘీభావం అవసరమని చూపుతున్నది.

(రచయిత యునైటెడ్ కింగ్ డమ్ లోని వార్విక్ విశ్వవిద్యాలయంలో సామాజిక శాస్త్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్. ఆమె రిలీజియస్ ఫ్రీడం ఇన్ ఇండియా: సావరినిటీ అండ్ (ఆంటీ) కన్వర్షన్ అనే గ్రంథం రాశారు.)

http://www.aljazeera.com/indepth/opinion/2016/08/kashmir-palestine-story-occupations-160823101836524.html

వీ

(...4వ పేజీ తరువాయి)

పోయేవారు. స్వాతంత్ర్యం రాకముందు అస్సాం తేయాకు తోటల్లో, దక్షిణాఫ్రికా చెరుకు తోటల్లో, మలేషియా రబ్బరు తోటల్లో కూలీలుగా వెళ్లిన కుటుంబాలు నేటికీ కనిపిస్తాయి. ఉద్దానం నుంచి భిలాయి స్టీల్ ప్లాంట్‌లోనూ, అండమాన్ రంపపు మిల్లుల్లోనూ, రంగూన్ (మయన్మార్)లోనూ పనిచేయడానికి వేలాది కుటుంబాలు వలసపోయాయి. 'ఏం పిల్లడో ఎల్దుమొస్తవా! బిలాయెల్దాం', 'రంగమెల్లిపోతానే నారాయణమ్మ' వంటి జానపద గీతాలను సృష్టించింది వలస జీవనమే! మత్స్యకారులు ఈనాటికీ గుజరాత్‌లోని వీరావల్‌కు, అండమాన్, గోవా, ముంబై తదితర ప్రాంతాలకు వలస పోతుంటారు. చెన్నై, విజయవాడ, నెల్లూరు, కటక్, కావలి తదితర పట్టణాల్లో రిక్షా కార్మికులుగా, దేశవ్యాప్తంగా మహానగరాల్లో భవన నిర్మాణ కార్మికులుగా ఉత్తరాంధ్రకు చెందినవారే ఎక్కువగా కనిపిస్తుంటారు. ఉత్తరాంధ్రలో వ్యవసాయం గ్యారంటీ లేకపోవడం ఒక కారణంగా చెప్పవచ్చు. వ్యవసాయంలో రాష్ట్రంలోని 13 జిల్లాల్లో శ్రీకాకుళం, విజయనగరాలు 13వ స్థానంలో ఉండగా, విశాఖ జిల్లా 11వ స్థానంలో ఉంది. రాష్ట్రంలో చిన్న కమతాల భూములు ఉన్న చిన్న సన్నకారు రైతులు అత్యధికంగా ఉన్న ప్రాంతం ఉత్తరాంధ్రే. నూతన పారిశ్రామిక విధానం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ విశాఖకే కొన్ని నూతన పరిశ్రమలు పరిమితమవుతున్నాయి. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో పారిశ్రామికీకరణపై నీలిమేఘాలు కమ్ముకుంటున్నాయి. ఏది ఏమైనప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతున్న ఉత్తరాంధ్ర ప్రగతికి మరెన్నో ప్రజా ఉద్యమాలు రావాల్సి ఉంది.

– తలగాపు వెంకటరమణ

ఉత్తరాంధ్ర పారిశ్రామిక ప్రగతి సాధన సమితి కన్వీనర్

వీక్షణం పత్రిక వల్ల డబ్బు, సమయం రెండూ వృథాయేనని బాధగా చెప్పాల్సి వస్తోంది. ప్రతి విషయం మీద ఏకపక్ష వాదన అంత ఇంపుగా అనిపించదు. అది మీకు వనరులను సమకూర్చవచ్చు. కాని నా లాంటి విద్యార్థులను మీ రచనలు అయోమయానికి గురిచేశాయి. ఏదైనా విషయం తెలుసుకుందామని మీ పత్రిక కొని చదివిన తరువాత నేను చాలా గందరగోళ పడ్డాను. మొత్తానికి దీని వల్ల సమయం వృథా అని తెలిసివచ్చింది.

– ప్రదీప్

ఇమెయిల్ ఉత్తరం

ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్న పాలకులు

***కేంద్రం, తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పక్కన పెట్టి, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయని అంటున్నారు* వైఎచ్‌కె మోహన్‌రావు**

భారత జాతీయోద్యమం గురించి ఎపి సిఎం చంద్రబాబునాయుడిని స్పందించమంటే బహుశా ఆయన ఈ విధంగా వ్యాఖ్యానిస్తారేమో! భారత స్వాతంత్ర్యం కోసం ఆందోళన చేపట్టాల్సింది మన దేశంలో కాదు, బ్రిటన్ రాజధాని లండన్‌లో అని సెలవిచ్చేవారు. అవశేష ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కోరుతూ ఆగస్టు 2న విపక్షాలు ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపుపై ఆయన ప్రతిస్పందన ఈ కోవలోకే వస్తుంది. ప్రత్యేక హోదా రాష్ట్రంలో ఆందోళనల వలన రాదు, ఢిల్లీలో ఉద్యమం చేయాలంటూ బాబు సూక్తి ముక్తావళి వినిపించారు. ఎంత గొప్ప సలహానో! ముచ్చటగా మూడవ పర్యాయం ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన బాబు అనేక విషయాల్లో వింత పోకడలు పోతున్నారు. ఆయన మాటలు విచిత్రంగా ఉంటున్నాయి. బంద్ వలన బస్సులు తిరగకపోతే ప్రయాణికులకూ, పాఠశాలలు మూతపడితే విద్యార్థులకూ, వ్యాపార సంస్థలు నిలిచిపోతే వినియోగదారులకూ తీవ్ర ఇబ్బందులు కలుగుతాయట. ఎంత జ్ఞానోదయమో! ఈయన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇవన్నీ ఆయనకు ఎందుకు గుర్తుకురావో? అని ప్రజలు చెవుల్లో పూలు పెట్టుకుని ప్రశ్నిస్తున్నారు.

కోస్తా రాయలసీమల్లో సమైక్యాంధ్ర, తెలంగాణలో ప్రత్యేక తెలంగాణ డిమాండ్లతో తెలుగు తమ్ముళ్లు ఉద్యమాలు ఎక్కడ చేశారో కనీసం బిజెపి సోదరులైనా ప్రశ్నిస్తే బాగుంటుంది. హోదాపై గానీ, సాయంపై గానీ మోడీ ప్రభుత్వాన్ని నిలదీయడంలో చంద్రబాబు ఇంకా అశక్తతనే ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికి ఆయన పొడి పొడిగానే మాట్లాడు తున్నారు. రాజ్యసభలో కెవిపి రామచంద్రర్‌రావు ప్రవేశపెట్టిన ప్రైవేట్ బిల్లుపై చర్చ అనంతరం సమాధానమిచ్చిన ఆర్థికశాఖ మంత్రి అరుణ్ జైట్లీ ఎపి ప్రత్యేక హోదా హుళక్కి అంటూ స్పష్టం చేసిన పిదప కూడా చంద్రబాబు స్వరం నాభి నుండి రావడం లేదు. క్రితంలో వలే నంగి మాటలే వల్లెవేస్తున్నారు. పైగా ఆయన బేలతనాన్ని విపక్షాలపైకి నెడుతున్నారు. చిత్రాతి చిత్రమేమిటంటే 'దేశం' రాజ్యసభ సభ్యుడు సిఎం రమేష్ అయితే హోదా ఇవ్వకపోయినా! కనీసం నియోజకవర్గాల సంఖ్యనైనా పెంచాలని అభ్యర్థిస్తున్నాడు.

టిడిపి వైఖరిని సిఎం రమేష్ వెల్లడి చేస్తున్నట్లు విదితమైంది. టిడిపి తన పాత్రను పోషించకుండా ఇతర పార్టీలను దోషులుగా మార్చాలనే ప్రయత్నాలు చేసి విఫలమైంది. నిధులెన్ని వచ్చినా పాలక పార్టీ వారికీ, కాంట్రాక్టర్లకు మాత్రమే ప్రయోజనం. హోదా వస్తేనే ప్రజలకూ, నిరుద్యోగులకూ లాభదాయకమనే సంగతి సర్వత్రా వినిపిస్తుంది. బాబుకూ, ఆయన పార్టీకి ప్రత్యేక హోదా వలనకంటే అసెంబ్లీ సీట్ల పెంపు వల్లనే ప్రయోజనం అధికమని భావిస్తున్నట్లు వారి ప్రవర్తనతో అవగతమవుతుంది.

హోదా వలన పరిశ్రమలకు విద్యుత్ వాడకంలో 50 శాతం, వ్యాట్‌లో 50 శాతం, ఎక్సైజ్ సుంకంలో పూర్తిగానూ, ఆదాయపు పన్ను పూర్తిగానూ, ఇతరత్రా అనేక రాయితీలు ఒనగూడతాయి. ఈ పూర్వ రంగంలో వీటి ప్రభావం ప్రజల స్థితిగతులపై ప్రభావం చూపి ఆర్థికాభివృద్ధికి వ్యక్తుల పరంగా, కుటుంబాల పరంగా తోడ్పడతాయి. ఇక్కడే మరో కోణమేమంటే హోదా వలన రాష్ట్రం నుండి కేంద్రానికి వెళ్లే పన్నుల రాబడిలో కోత ఏర్పడుతుంది. ఇదే కేంద్రం కంటతడికి ఆలంబన.

హోదాపై అరుణ్ జైట్లీ సమాధానం అనంతరం మరిగిపోయిన బాబు రక్తం చల్లబడిందో? లేక కల్లోలంగా ఉందో? తెలియ రావాలి. కాంగ్రెస్ పార్టీలోని కేంద్ర నాయకులు, ఆప్ నాయకులు చెపుతున్నట్లుగా చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న ఎపి పట్ల ప్రధాని మోడీ సాధింపు ధోరణిలో ఉన్నదేమోననే విషయం బలపడుతుంది.

గుజరాత్‌లో మతకల్లోలం అనంతరం అప్పటికీ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న మోడీని ఆనాటి ఎపి సిఎంగా ఉన్న చంద్రబాబు నరరూప రాక్షసుడంటూ తూలనాడారు. మోడీని ఎపిలో ఎడమకాలు కూడా పెట్టనీయనని తెగేసి చెప్పాడు. ఈ మేరకే గతాన్ని పదే పదే నెమరువేసుకుంటూ మోడీ హోదా, కేటాయింపులు ఇవ్వకుండా చంద్రబాబు ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్నాడంటూ పలువురు నాయకులు స్పందిస్తున్న తీరు గమనిస్తునే ఉన్నాం. మోడీ కక్షధోరణులకు ప్రబల సాక్ష్యంగా ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌నూ, ఆయన పార్టీ మంత్రులనూ, శాసనసభ్యులనూ తన కీలుబొమ్మగా, ఆ రాష్ట్ర గవర్నర్‌ను వినియోగించుకుని కేసుల్లో ఇరికిస్తూ ముప్పు తిప్పలు పెడుతున్న వైనాన్ని మనం చూస్తూనే ఉన్నందున, చంద్రబాబుపై సాధింపు కూడా నిజమేనేమో అనే నమ్మకం కుదురుతుంది. అయితే ఎపికి ప్రత్యేక హోదానూ, ఢిల్లీకి పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను కల్పిస్తామని బిజెపి తన ఎన్నికల ప్రణాళికలలో పొందు పరిచింది. బాస తప్పడంలో ఢిల్లీ అయినా, ఎపి అయినా తమకు భేదమేమీ లేదని బిజెపి ఆచరణలో తన నైజాన్ని నిరూపించుకుంది.

తెలంగాణ రాష్ట్రంలో ఎంసెట్‌కు మూడో మారు గంట మోగింది. ఎంసెట్ పేపర్ లీకుల మీద లీకులతో సంఘర్షణకు లోనవుతున్న విద్యార్థుల పట్ల ప్రజానీకంలో సానుభూతి వెల్లు వెత్తుతుంది. ఒకే పరీక్షకు మళ్లీ మళ్లీ కుస్తీ పట్టడం ఒక విచిత్ర డోలాయమానం. చాలా మంది విద్యార్థులు మీడియా ముందుకు వచ్చి ఆగ్రహ ఆవేశాలు ప్రదర్శించారు. వారి తల్లిదండ్రులు ఆవేదన వెలిబుచ్చారు. అనేక మంది తీవ్ర నిరాశకు గురయ్యారు. ఒకరు చేసిన పాప ఫలితాన్ని తామెందుకు అనుభవించాలని విద్యార్థులు ప్రశ్నించారు. అహో రాత్రులు చదువుతూ పడిన కష్టమంతా వృథా అవడాన్ని వారు తట్టుకోలేకపోయారు.

ఈ మొత్తం దగాలో మొత్తంగా 30 మంది వరకూ దళారులున్నట్లు, 200 కోట్ల కుంభకోణం జరిగినట్లు, 70 మందికి పైగా విద్యార్థులు ప్రయోజనం పొంది ర్యాంకులు కొట్టేసినట్లుగా ప్రాథమిక అంచనా. విద్యార్థుల తల్లిదండ్రులలో పది మంది వరకూ ఉపాధ్యాయులు కూడా ఉన్నట్లు తెరపైకి వచ్చింది.

మొత్తం ఎపిసోడ్ వెలుగులోకి వచ్చిన పిదప విద్యార్థులను బలిపశులుగా చేస్తూ ప్రభుత్వం చాలా సులభంగా తిరిగి ఎంసెట్ నిర్వహిస్తామని చేతులు దులిపేసుకుంది. బ్రోకర్లపై, దళారులపై, లీకేజీ సూత్రదారులపై చర్యలైతే మొదలయ్యాయి గానీ, పాత్రదారులైన విద్యార్థుల తల్లిదండ్రులపై ఎటువంటి విచారణ జరుగకపోవడం కేసును పాక్షికంగా చేపట్టినట్లుగా తోస్తుంది.

తమ తమ సంతాన రత్నాలకు 30 నుండి 70 లక్షల వరకూ చెల్లించి వక్ర మార్గంలో వైద్యులను చేయాలని వ్యవస్థకు తూట్లు పొడిచిన విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఈ నేరంలో భాగస్వాములే. వీరిలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుంటే తక్షణమే వారిని ఉద్యోగాల నుండి బర్తరఫ్ చేసి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులైతే బర్తరఫ్ కోసం కేంద్రానికి సిఫార్సు చేయాల్సిన అవసరం ఉంది. సంబంధం ఉన్న వారందరిపై కేసులు బనాయించి కఠినంగా శిక్షించాలి. విద్యార్థులను అన్ని ప్రభుత్వ పరీక్షలకూ, విద్యాభ్యాసానికీ అనర్హులుగా నిర్దాక్షిణ్యంగా ప్రకటించాలి. భారతదేశంలో నేరాలు పెరిగిపోవడానికి విచారణలూ, శిక్షలూ సరిగ్గా లేకపోవడమే అనేది ఎంతో కాలంగా వినిపిస్తున్న ప్రజావాణి.

ఇదే సందర్భంలో కాబోయే వైద్యులను మరో కోణం నుండి కూడా దర్శించాల్సిన ఆవశ్యకత కనిపిస్తుంది. ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసి, అహోరాత్రులూ కష్టపడి చదివి పట్టా పుచ్చుకున్న పిదప వీరి వైఖరి ఎట్లా ఉంటుంది? ప్రజల పట్ల, రోగుల పట్ల వీరి నడవడి ఏమిటి? ఇవాళ వైద్య రంగంలో జరుగుతున్నదేమిటి? పట్టా చేతికొచ్చిన మరుక్షణం నుంచీ బహుముఖ దోపిడీకి పాల్పడుతున్న వీరి నైజం బహిరంగ రహస్యం కాదా? కనీస మానవతా పార్శ్వం మృగ్యమైన రంగం భారతదేశంలో ఏదైనా ఉన్నదా? అని మూల్యాంకనం చేస్తే, మనకు తారసపడేది వైద్య రంగమే. రోగి వైద్యుని సంబంధం ఏనాడో అంతరించింది. కుటుంబ వైద్యుడనే ధ్వని ఏనాడో మాసిపోయింది. స్పెషలైజేషన్ పేరిట జరుగుతున్న మోసం అంతా ఇంతా కాదు. వైద్యశాల గడపదాటి లోపలికి ఎవరు అడుగిడుతారా? జేబులు ఖాళీ చేద్దాం అనే పట్ట పగటి దోపిడీ ధోరణితో వైద్య రంగం పరుగులు తీస్తుంది. కన్సల్టేషన్ ఫీజు నుండి మొదలై అవసరం లేని పరీక్షలు, జబ్బుకు సంబంధం లేని శస్త్రచికిత్సలు, ఎక్స్‌రేలు, స్టార్ హోటల్‌ను మించిన గదుల అద్దెలు, ఐసియు, వెంటిలేటర్ వంటి ఆధునిక కత్తెరలు, ఆకాశాన్నంటే ఎంఆర్‌పిలు గల ఔషధ ధరలు రోగి కుటుంబ ఆర్థిక స్థితిని చిన్నాభిన్నం చేస్తున్నాయి. వైద్యశాలలకు అనుబంధంగా ఉండే మెడికల్ షాపు యజమాని గుడ్‌విల్‌గా వైద్యునికి లక్షల్లో చెల్లించుకుంటున్నాడంటే ఔషధాల విక్రయంలో లాభాల మార్జిన్ ఎంత మొత్తంలో ఉంటుందో మనం అర్థం చేసుకోవచ్చు. వైద్య పట్టాల కోసం అర్రులు చాచే వైద్య విద్యార్థుల మనోభావాలలో దుర్భిణి వేసి వెతకండి, ఇంతకుమించి వారి మనసుల్లో మరేదో దర్శించలేం.

ఇటీవల ఈ వ్యాస రచయితకు హైదరాబాద్ మోహన్స్ డయాబిటిస్ వైద్యశాలలో 'రెనెరప్లస్' ఇన్‌జెక్షన్లు వాడమని సూచించారు. వైద్యశాలలోని మెడికల్ షాపులో ఆనాటికి లభించలేదు. తెలిసిన మెడికల్ షాపుకు వెళ్లి డాక్టర్ సూచించిన చిట్టీ చూపించాను. మెడికల్ షాపు నిర్వాహకుడు డాక్టర్ సూచించిన ఇంజెక్షన్లు, ఇతర మంచి ప్రతిష్ట కలిగిన కంపెనీకి చెందిన అదే మందు కలిగిన ఇంజెక్షన్లు తీసుకువచ్చి చూపించాడు. డాక్టరు సూచించిన ఇంజెక్షను ఒక్కొక్కటి రు. 98. ఇదే ఇతర కంపెనీ ఇంజెక్షన్ ఒకటి రు. 19.80. ఎంత ధర వ్యత్యాసముందో చూడండి.

ఈ వ్యత్యాసమంతా ఎవరి జేబులోకి వెళుతుంది? ఎవరి జేబుకు చిల్లు పడుతుంది? మందు ఒకటే! కంపెనీలే వేరు వేరు. తక్కువ ధరలు కలిగిన ఔషధాలు హాస్పిటల్ మెడికల్ షాపులో పెట్టరు. వీటి అమ్మకంలో మిగులుబాటు తక్కువ ఉంటుంది. నాలుగైదు రెట్లు లాభాలు పొందే మందులే వైద్యశాల షాపుల్లో ఉంచడం పరిపాటిగా మారింది. రోగి ఎన్ని విధాలుగా దోపిడీకి గురవుతున్నాడో తెలుపడానికి ఇదో ఉదాహరణ మాత్రమే. ఎంత దారుణం. వైద్య రంగ రుగ్మతలకు చికిత్స కాదు, శస్త్ర చికిత్స జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కొందరికి పిడికిలి విప్పడం ఆజన్మాంతం తెలియని వ్యక్తిత్వం ఉంటుంది. మీ ఇంటికొస్తే ఏమిస్తావు. మా ఇంటికొస్తే ఏమి తెస్తావు అన్న రీతిలో ఉంటుంది వారి జీవన గమనం. పై రెండు నానుడిలకు అన్వయంగా ఉంటుంది ప్రధాని మోడీ ఏడుపుగొట్టు పాలన. తన వ్యక్తిగత అవసరాలకు ప్రజాధనం ఇబ్బడి ముబ్బడిగా నాలుగు చేతులా ఖర్చు చేసే మోడీ ప్రజల వద్దకు వచ్చే సరికి రిక్తహస్తం ప్రదర్శిస్తారు. ఇటీవలి కాలంలో దీక్షలో ఉన్న మోడీ రోజువారి ఆహారానికి బదులుగా పండ్ల రసాలు, మినరల్ వాటర్ తీసుకుని దీక్షను ముగించాడట. ఇందుకోసం ప్రధాని కార్యాలయం చేసిన ఖర్చు ఎంతో తెలుసుకుంటే గుండెలు బాదుకుంటాం. సమాచార హక్కు చట్టం ఆసరాగా పిఎంఒ ఇచ్చిన గణాంకాల మేరకు అక్షరాల 10 కోట్ల 6 వేలని బల్లగుద్దారట. ఆయన దుస్తులకు రోజుకు లక్షట. కోటు 10 లక్షలట.

ఈ విధంగా అత్యంత విలాసవంతంగా గడిపే ప్రధాని మోడీ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను వదులుకోవాలని విజ్ఞప్తులు చేస్తారు. వంటగ్యాస్ రాయితీ, రైలు ప్రయాణాల్లో వృద్ధులందుకుంటున్న చార్జీల రాయితీలను వదులుకోవాలని చుప్పనాతి ఏడుపులు వినిపిస్తాడు. 1.04 కోట్ల వినియోగదారులు వంటగ్యాస్ సబ్సిడీని స్వచ్ఛందంగా వదులుకున్నారు. వినియోగదారులు వదులుకున్న రాయితీ, అంతర్జాతీయ విపణి వీధిలో తగ్గుముఖం పట్టిన గ్యాస్ ధరల మూలంగా వెరసి గత ఏడాదికి కేంద్ర ఖజానాకు మిగులుబాటు రు. 23,316 కోట్లు. అదే విధంగా చమురు ధరలు తగ్గినందువలన లభిస్తున్న ఆదాయం లక్షల కోట్లలో ఉంటుంది.

ప్రపంచ వ్యాప్తంగా దిగివచ్చిన పెట్రోల్, డీజిల్ ధరలను వినియోగదారులకు చేరనీయడం లేదు. ఇది ఇట్లా ఉంటే సర్వీస్ టాక్స్‌కు స్వచ్ఛ భారత్, రైతు భారత్ సుంకాలను అదనంగా చేర్చి మొత్తంగా 15 శాతం గోళ్లూడగొట్టి వసూలు చేస్తున్నాడు. తమ పాలనలో కుంభకోణాలు లేకపోవడంతో కేంద్ర ధనాగారానికి లక్షల కోట్ల అదనపు మిగులు బాటంటూ గొప్ప చెప్పుకుంటుంది మోడీ వందిమాగధ బృందం.

2015 ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో మోడీ ఎర్రకోటపై చేసిన ప్రసంగంలో ప్రకటించిన 8 పథకాలలో ఏ ఒక్క పథకం పూర్తి అమల్లోకి రాలేదు. ఆ పథకాలన్నీ ప్రజలకు అందని ద్రాక్షలాగే ఉన్నాయి. ఈ పథకాల పనితీరును అధ్యయనం చేసిన 'ఫ్యాక్ట్ చేకర్' సంస్థ తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. ఎనిమిది పథకాల్లో

జన్‌ధన్ ఖాతాల ప్రారంభం శూన్య నిల్వతో ఖాతా ప్రారంభించే పేద, మధ్యతరగతికి లోబడి ఉన్న కుటుంబాల వారికి రుణ సదుపాయం కల్పించడం ఈ పథకం ఉద్దేశం. 2016 ఆగస్టు 3 నాటికి ఈ ఖాతాల సంఖ్య 22.8 కోట్లకు చేరగా, ఈ ఖాతాల్లో ప్రజలు నిల్వ చేసుకున్న నిధి రు. 40,795 కోట్లు. ఈ మొత్తమంతా పేదలు, నిరుపేదలు పొదుపు చేసుకున్న మదుపు. ఇంతవరకు ఈ మొత్తాలకు దమ్మిడీ వడ్డీ జమచేయలేదు. రూపాయి రుణ మంజూరు జరగలేదు. గత బడ్జెట్‌లో తాము జన్‌ధన్ ఖాతాలకు రుణ కేటాయింపులపై ఆలోచన చేస్తున్నట్లు ఆర్థికశాఖ మంత్రి అరుణ్ జైట్లీ ప్రకటించి ఆశలు ఆవిరి కాకుండా జాగ్రత్త పడ్డారు.

స్వచ్ఛ విద్యాలయ అభియాన్ పథకంతో పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు ఒక్క ఇటుక రాయి పడలేదంటే అతిశయోక్తి కాదు. దేశ వ్యాప్తంగా అన్ని గ్రామాలకూ విద్యుత్ సౌకర్య కల్పన హామీ గడపదాట లేదు. ఒక ర్యాంక్ ఒక పెన్షన్ పథకం బకాయిలకూ రు. 10,925 కోట్లు చెల్లించవలసి ఉండగా 2016 మార్చి నాటికి కేవలం రు. 2,861 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. ఇది ఇట్లా ఉంటే గత 10 సంవత్సరాల కాలంలో 30 లక్షలు లావాదేవీలు నడిపిన బ్యాంక్ ఖాతాదారులూ, ఆస్తులు కొనుగోళ్ల అమ్మకాలు జరిపినవారూ ఆదాయపు పన్ను లెక్కలు పెట్టుకుని ఆదాయపు పన్ను చెల్లించాలని ప్రస్తుతానికి 7 లక్షల మందికి ఐటి శాఖ నుండి తాఖీదులు అందాయి. ఇంకా 83 లక్షల మందితో కూడిన జాబితా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పనిచేసే ఐటి శాఖ వద్ద పదిలంగా ఉందట. వీరంతా ఇప్పటి వరకూ ఐటి లెక్కలు చూపనివారు. నూరు మంది పారిశ్రామిక వేత్తలకు 1.14 లక్షల కోట్ల వివిధ ప్రభుత్వ సంస్థల రుణాలను మాఫీ చేసి, కార్పొరేట్ సంస్థలకు 5 లక్షల మేర కార్పొరేట్ పన్ను రాయితీ ఇస్తున్న మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి, ప్రజలపై అనేక రకాల పన్నులూ, నోటీసులంటూ పిడుగులు కురిపిస్తూనే ఉంది. ప్రజలకు అందే ప్రభుత్వ రాయితీలవద్ద తెగ బాధపడిపోతుంది.

ఆర్ఎస్ఎస్ ఆలోచనా మార్గంలో మోడీ ప్రభుత్వ పాలనను నడిపేందుకు ఒక ప్రణాళిక రూపొందిస్తున్నారు. రాజీపడని ఆర్ఎస్ఎస్ సేవకులు 250 మందిని ఇందుకు సిద్ధం చేస్తున్నారు. 'చాణక్య' పేరుతో వీరందరినీ సంఘం ఒక శాఖ ఏర్పాటు చేస్తుంది. వీరిని కేంద్ర మంత్రులకు పిఎ, పిఎస్, ఒఎస్‌డిలుగా నియమిస్తారు. వీరంతా ఆర్ఎస్ఎస్, హిందుత్వ ఎజెండాల అమలుకు మంత్రులకు మార్గ నిర్దేశం చేస్తూ, అమలుతీరుపై కన్నేసి పరిశీలిస్తూ మూల్యాంకనం చేస్తారు. కేంద్ర రాజకీయాలకు కీలక కేంద్రమైన ఢిల్లీలోని లుట్యెన్స్ జోన్ నుండే ఈ శాఖ పనిచేస్తుంది. ఎక్కువ మంత్రిత్వ శాఖలు ఈ ప్రాంతంలోనే స్థిరపడి ఉన్నాయి. కిందిస్థాయి స్వయం సేవకుల నుంచి వచ్చిన అభిప్రాయాలకు అనుగుణంగా ఈ శాఖ ఏర్పాటు అవసరమనే నిర్ణయానికి ఆర్ఎస్ఎస్ వచ్చింది. ఇప్పటి వరకూ తెరవెనుక నుండి కేంద్ర ప్రభుత్వాన్ని నడుపుతుందనుకుంటున్న ఆర్ఎస్ఎస్ ఇప్పుడు తెరమీదకే వచ్చి తన అజెండాను బహిరంగపరుచుకున్నట్లు అయింది.

తెలంగాణలో పర్యటించిన మోడీ గోరక్షకుల పేరుతో జరుగుతున్న అరాచకాల పట్ల ఆవేదన వెలిబుచ్చారు. దళితులను కాకుండా తనను కాల్చివేయాలని ప్రకటించారు. గోరక్షక సంస్థల పట్ల ఒక కన్నేసి ఉంచాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గోరక్షక సంస్థల జాబితాను దేశ వ్యాప్తంగా రూపొందించాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

అయితే ప్రధాని వ్యాఖ్యలు హిందూ సంస్థలకూ, సంఘ్‌పరివార్‌కు కంటగింపుగా మారాయి. మోడీ పలుకులు హిందూ వాదులనూ, గో సంరక్షకులనూ అవమానపరుస్తున్నాయని విశ్వహిందూ పరిషత్ అంతర్జాతీయ అధ్యక్షులు ప్రవీణ్ తొగాడియా అభ్యంతరం వ్యక్తం చేశారు. గో సంరక్షకులకు సంఘ విద్రోహులుగా ముద్ర వేసినట్లయిందని ఆయన మోడీపై ఆగ్రహం వెలిబుచ్చారు. గోరక్షకులలో 80 శాతం సంఘ విద్రోహులున్నారని మోడీ పేర్కొనడం దారుణమైన విషయమని తొగాడియా తప్పుపట్టారు. నివేదికలూ, జాబితాలూ ఉగ్రవాదులు, రేపిస్టులపై తయారు చేస్తారని ఆయన వెల్లడించారు.

ఇదే సందర్భంలో మరికొన్ని హిందూ సంస్థలు ఇదే అంశంపై మోడీకి హెచ్చరికలు పంపాయి. గోరక్షకులను నేరస్థులుగా పరిగణించాలను కుంటున్న మోడీని 2019 సాధారణ ఎన్నికల్లో ఓడిస్తామని బెదిరించారు. రానున్న సాధారణ ఎన్నికలలో మోడీ తిరిగి గెలవాలనుకోవడం లేదేమోనని మరో హిందూవాద సంస్థ మండిపడింది.

కొద్దికాలం క్రితం ఇండోనేషియా దేశంలో ఒక రహదారిపై 36 గంటల పాటు ట్రాఫిక్ జాం అయింది. ట్రాఫిక్‌లో ఇరుక్కున్న వారిలో కొందరి ప్రాణాలు గాల్లో కలిశాయి. నెలలు తిరగకుండానే మనదేశ రాజధానిలో ఇటువంటి విపత్తు చోటుచేసుకుంది. ఢిల్లీ నుంచి గుర్‌గావ్ వెళ్లే రహదారిపై జూలై 29న 17 గంటల పాటు 20 కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ మార్గం జాతీయ రహదారి కావడం కూడా ఒక విశేషమే. జాతీయ రహదారి అవస్థే ఇట్లా ఉంటే మిగిలిన రోడ్ల మాటేమిటనేది పెద్దగా విచారించాల్సిన అవసరం లేదనుకుంటాను. ఈ ట్రాఫిక్ జాం సందర్భంగా కొందరు వాహనదారులు ద్విచక్ర వాహనాలపైనే వాలిపోయి నిద్రిస్తే, మరికొందరు వాహనాలను రహదారిపైనే వదిలేసి గృహాల దారి పట్టి వెళ్లిపోయారు.

అస్తవ్యస్తమైన రహదారుల వ్యవస్థ మూలంగా మనదేశంలో ప్రతి దినం అనేక నగరాల్లో, పట్టణాల్లో ప్రజలు – వాహన చోదకులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఆక్రమణలతో కుంచించుకుపోయే రహదారులూ, కొనుగోలు శక్తి పెరిగి లెక్కకు మించి రోడ్ల మీదకు వస్తున్న వాహనాలతో రహదారులన్నీ వాహనారణ్యాలుగా మారిపోతున్నాయి. మన చట్ట సభల ప్రతినిధులు అధ్యయనాలంటూ కోట్లు ఖర్చు చేసి విదేశీ పర్యటనలకై విమానాలు ఎక్కుతూ ఉంటారు. హాయిగా విదేశాలు తిరిగి వస్తుంటారు. ఏ మేర అధ్యయనం చేస్తారో! తెలియదు. వాటి అమల్లో మాత్రం శూన్యమే కనిపిస్తుంది.

అసలు మన దేశంలో వాహనాలు కొనుగోలు చేస్తున్న వారికి వాటి అవసరం ఏ మేరకు ఉందో ప్రభుత్వాలు పరిశీలించాలి. వాహనాల కొనుగోలుకు నిబంధనలను కఠినతరం చేయాల్సిన అవసరం ఉంది. అదే కోవలో ప్రజా రవాణాను మరింత విస్తృత పరచాలి. వాహనం కొనుగోలుకు జపాన్, చైనా వంటి దేశాలు ఎటువంటి నిబంధనలు పాటిస్తున్నాయో అధ్యయనం చేయాలి. వాహనాల కొనుగోలుపై నియంత్రణ విధించకపోతే మనదేశంలో రహదారులపై మనుషులకంటే వాహనాలే అధికంగా కనిపించి, రోడ్లన్నీ వాహన కీకారణ్యాలుగా మారతాయనడంలో మరో ఆలోచనకు అవకాశముండనే ఉండదు.

(రచయిత అధ్యక్షులు, పల్నాడు రచయితల సంఘం) వీ

ఎంసెట్ లీకేజీలో అసలు దోషులెవరు?

***పాలకులు ప్రైవేట్ విద్యను ప్రోత్సహించడంతో అది వ్యాపార వస్తువుగా మారి విద్యా విధానంలో జవాబుదారీతనం లోపించిందనీ, ఇది విద్యార్థుల జీవితాలను ధ్వంసం చేస్తోందనీ అంటున్నారు* బైరెడ్డి సతీష్**

చరిత్రలో మొదటి పానిపట్ యుద్ధం, రెండవ పానిపట్ యుద్ధం ఎక్కడ జరిగింది అని చదువుకున్నట్టు ఎంసెట్-1, ఎంసెట్-2, ఎంసెట్-3 లలో ఏది లీకైంది, ఎక్కడ లీకైంది, ఎవరు లీక్ చేశారు, ఎంత సంపాదించారు అని భవిష్యత్ తరాలు చదువుకుంటాయేమో!

గత మూడు దశాబ్దాలుగా అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లోను, రెండు సంవత్సరాలుగా తెలంగాణలోను ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చర్ విద్యలో ప్రవేశానికై అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబడుతున్న పరీక్ష ఎంసెట్. ఎంసెట్ (ఇఎఎంసిఇటి) అనేది ఒక పదం అన్నంతగా పాపులారిటీని సంతరించుకున్నది.

ఎంసెట్ కోసం కోచింగ్ ఇవ్వడానికి పుట్టుకొచ్చిన సంస్థలు కాలక్రమం లో కాలేజీలుగా మారి, కార్పొరేట్ సంస్థలుగా రూపాంతరం చెంది కోట్లాది రూపాయల విద్యా వ్యాపారం చేస్తూ విద్యారంగాన్నే శాసించే స్థితిలో ఉన్నాయి. మరోవైపు నూతన ఆర్థిక విధానాలు, ప్రపంచీకరణ, మార్కెట్ ప్రభావాలతో ఇంజనీరింగ్, మెడికల్ చదువులు మాత్రమే నిజమైన చదువనే భావన మధ్య తరగతి ప్రజానీకంలో స్థిరపడి తమ పిల్లల ఇష్టాయిష్టాలతో, అభిరుచులతో సంబంధం లేకుండా వారి బాల్యాన్ని ఈ చదువుల కోసం బలిస్తున్న స్థితి తెలుగు సమాజంలో భాగమైపోయింది.

ఈ కోర్సుల అనంతరం యువతీ యువకులకుండే సంపాదనా మార్గాలు, వినిమయ సంస్కృతి ఈ కోర్సులను మరింత ఆకర్షణీయంగా మార్చివేసినవి. సరిగ్గా ఇక్కడే కార్పొరేట్ కాలేజీలు, కోచింగ్ సెంటర్‌లు, బ్రోకర్‌లు తల్లిదండ్రుల ఆశలను సొమ్ముచేసుకుంటున్నాయి. 'ఏదో ఒక రకంగా' అయిన సీటు వస్తే చాలని అనుకునేవారంతా ఈ బ్రోకర్ల ఉచ్చులో పడిపోతున్నారు. అవినీతికి, అశ్రిత పక్షపాతానికి పెట్టింది పేరైన అధికార, రాజకీయ వ్యవస్థ ఎలాగూ ఈ దందాలకు వెన్నుదన్నుగా ఉంటుందనేది నిత్యానుభవమే. ఇవన్నీ కలగలసి ఎంసెట్-2 లీకేజీ కుంభకోణం వెలుగుచూసింది.

సహజంగా పరీక్షలనేవి ఏవైనా అత్యంత గోప్యంగా, పకడ్బందీగా నిర్వహించబడతాయి. ప్రత్యేకించి ఉద్యోగ పోటీ పరీక్షలు, తీవ్రమైన పోటీ ఉన్న ప్రవేశ పరీక్షల సంగతి చెప్పుకోనవసరం లేదు. సమర్థత, అనుభవం, నిజాయితి కల్గిన యంత్రాంగం ఆధ్వర్యంలో ఇటువంటి పరీక్షలు నిర్వహించబడాలి. అయితే వీటికుండే డిమాండ్, ఆదరణ, అధికార యంత్రాగపు లాలూచితనం వల్ల బ్రోకర్ల వ్యవస్థ వీటిని అక్రమ పద్ధతిలో అందించేందుకు, కోట్ల రూపాయలను సొమ్ము చేసుకునేందుకు కాచుకొని ఉంటుంది. గతంలో ఇలాంటి పరీక్షల పేపర్ల లీకేజీ జరిగిన ఉదంతాలు అనేకం ఉన్నాయి.

పి.జి. వైద్యవిద్య ఎంట్రెన్స్ పేపర్, ఇంటర్మీడియట్ పరీక్ష పత్రాలు బయటకు పొక్కడం మళ్లీ పరీక్ష నిర్వహించబడడం జరిగింది. ఎంసెట్ లాంటి ప్రతిష్ఠాత్మకమైన పరీక్ష లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్దేశించే కీలకమైన ప్రవేశ పరీక్ష. ఈ పరీక్ష నిర్వహణా బాధ్యతను సాధారణంగా సాంకేతిక విశ్వవిద్యాలయాలకు, అనుభవం సమర్థత కల్గిన ప్రొఫెసర్ స్థాయి వ్యక్తులను కన్వీనర్‌గా నియమించి అప్పగిస్తారు. ప్రశ్నాపత్రాల తయారీ, ముద్రణ వాటిని భద్రపరచడం అనేవి అత్యంత రహస్యంగా, పకడ్బందీగా జరగాల్సినవి. సరిగ్గా ఈ దశలోనే పేపర్ లీకయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

ఈ ఎంసెట్-2 నిర్వహణ ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం అనుమతిచ్చిన సాఫ్ట్‌వేర్ సంస్థ బ్లాక్‌లిస్ట్‌లో ఉన్నట్టు, ఇంటర్ విద్యామండలి కూడా దానికి ఇటువంటి పనులను అప్పగించడం నిలిపివేసిందని అయినా అలాంటి కంపెనీకే ఓ మంత్రిగారి మద్దతుతో ఆ పనులు అప్పగించినట్లు మీడియాలో విస్తృతంగా కథనాలు వచ్చినాయి.

ఒక సాధారణ తండ్రికి కల్గిన అనుమానం, ఆలోచనల వల్ల తెలంగాణ ఎంసెట్-2 లీకేజీ బాగోతమంతా బయటపడింది. హైద్రాబాద్, విజయవాడ లాంటి నగరాలలో తల్లిదండ్రులు వారి పిల్లల్ని లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఈ పరీక్షకు చదివిస్తుంటారు.

ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించబడిన ఎంసెట్ ఎంట్రెన్స్‌లోనూ, కోచింగ్ సెంటర్లలో సహితం నిర్వహించబడిన నమూనా ఎంసెట్ పరీక్షలో వేలల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఎంసెట్-2లో వందలల్లో ర్యాంకులు రావడం అనేక అనుమానాలకు దారితీయడం, పత్రికల్లో విస్తృత కథనాలతో వెనువెంటనే ప్రభుత్వం సి.ఐ.డి. విచారణకు ఆదేశించడంతో ఢిల్లీలోని ముద్రణాలయంలో పేపర్ లీకైనట్లు, ముందే జరిగిన ఒప్పందం ప్రకారం కోచింగ్ సెంటర్ల నుండి ప్రత్యేకించి విజయవాడ నుండి పరీక్షకు ఒక వారం ముందే విద్యార్థులను విమానంలో బెంగుళూరు, కలకత్తా వంటి నగరాలకు తీసుకెళ్లి పరీక్షకు 'తర్ఫీదు' ఇచ్చినట్లు సి.ఐ.డి. విచారణ అధికారులు తేల్చారు.

రెండు సెట్ల ప్రశ్నాపత్రాల నుండి ప్రశ్నలు లీకైనట్టు, 130 మందికి పైగా విద్యార్థులు లబ్దిపొందినట్లు కూడా ఈ విచారణలో నిర్ధారించారు. ఈ మొత్తం వ్యవహారంలో 100 కోట్ల రూపాయల వరకు చేతులు మారాయని కూడా తేల్చడమే కాకుండా కొంతమందిని అరెస్ట్ కూడా చేసింది. సుప్రీంకోర్టు తీర్పుతో నీట్ (నేషనల్ ఎలిజిబిటి కమ్ ఎంట్రెన్స్ టెస్ట్) అనివార్యం అవడంతో తెలంగాణ ప్రభుత్వం ఎంసెట్-1 మెడికల్ కోర్సుకు వర్తించదని తొందరపడి ఫలితాలు విడుదల చేయడం మూలంగా

ఎంసెట్-2 నిర్వహించాల్సి రావడంవల్ల ఈ కుంభకోణం చోటు చేసుకుంది. లీకైన ఏ పరీక్షనైనా మళ్లీ నిర్వహించాలనే కోర్టు తీర్పు ఉండడంతో ఎంసెట్-3 నిర్వహణ సెప్టెంబర్-30 లోపు అనివార్యమవు తుంది. సి.ఐ.డి. నివేదికతో ఎంసెట్-2 ను తెలంగాణ ప్రభుత్వం రద్దుచేయడం సంవత్సరాల తరబడి కష్టపడి, బయటి ప్రపంచాన్ని మర్చిపోయి మరీ అనేక ఒత్తిళ్ల మధ్య నిజాయితీగా చదువుకొని ర్యాంకులు సాధించిన విద్యార్థులను, తల్లిదండ్రులను తీవ్రమైన మనోవ్యాకులతకు గురిచేసింది. కొందరు విద్యార్థులైతే బయటి రాష్ట్రాల్లోని అవకాశాలను సైతం వదులుకొని మరీ తమ ర్యాంకులకు వచ్చే కళాశాలలను తలచుకుంటూ మురిసిపోతూ కలలుకంటున్న వేళలో పిడుగులాంటి వార్త వారి కలల్ని కల్లలు చేసింది.

ఇప్పటికే ఎంసెట్-1, 2, ఆంధ్రప్రదేశ్ ఎంసెట్లు రాసి కౌన్సిలింగ్ లోపు దొరికిన సమయంలో సేదదీరుదా మనుకుంటే వారు మరో యుద్ధాన్ని చేయాల్సి రావడం ఎంత విషాదం. మళ్లీ ఆ ర్యాంకులు వస్తాయో రావో అనే ఆందోళన, సమయం తక్కువగా ఉండడం, ఓ వైపు పరీక్ష అయిపోయిందికదా అని ఇతర అంశాల మీద దృష్టి నిల్పిన విద్యార్థులకు మళ్లీ చదవాల్సి రావడం చెప్పలేని మనోవేదనను కల్గిస్తున్నది. ఈ పరిణామాలన్నీ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆందోళనా బాట పట్టించాయి.

మళ్లీ పరీక్ష నిర్వహిస్తామన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడుతూ ఓ విద్యార్థి అయితే 'రాజకీయ నాయకులు తమ పదవులకు రాజీనామా చేసి వారి వారి నియోజక వర్గాల్లో మళ్లీ మళ్లీ గెలవగలరా?' అని ప్రశ్నించడం వారి ఆగ్రహాన్ని ప్రతిబింబిస్తుంది. బోరున విలపించిన తల్లిదండ్రులు, విద్యార్థులు అనేకమంది ఉన్నారు. వారు చేయని తప్పిదానికి శిక్ష అనుభవించాల్సిరావడం వల్ల మౌనంగా రోదించడం, ప్రభుత్వాన్ని తిట్టి పోయడం మినహా ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలోకి నెట్టివేయబడడం పాలకుల నేరమే.

అయితే ఈ మొత్తం వ్యవహారంలో ప్రభుత్వాధికారులు, ఎంసెట్ నిర్వాహకులు రాజకీయ నాయకత్వ పాత్ర ఏమీ లేనట్టుగానే సి.ఐ.డి. ముగింపుకు రావడం పలు అనుమానాలకు, ప్రశ్నలకు తావిస్తుంది. ఎవరో కొందరు వ్యక్తులు మాత్రమే దీనిలో ఉన్నారని వారంతటవారే ఎటువంటి రాజకీయ అండదండలు, మద్దతు లేకుండా ఇంత పెద్ద వ్యవహారం, కోట్ల రూపాయలు చేతులు మారడం లాంటివి గత అనుభవాల దృష్ట్యా నమ్మడం కష్టమే.

గతంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న రాజయ్యను జరిగిన తప్పిదాలేమిటో స్పష్టంగా, నిర్దిష్టంగా బహిర్గతపర్చకుండానే పదవి నుండి తొలగించిన ముఖ్యమంత్రి ఈ దఫా ఆ పని ఎందుకు చేయలేక పోతున్నారు? అసలు లీకేజే జరగలేదని మొదట బుకాయించిన విద్యా, వైద్యశాఖా మంత్రులు లీకేజీ వ్యవహారమంతా బట్టబయలవడంతో ఏమీ మాట్లాడడం లేదు. ఎంసెట్ నిర్వహణకు సంబంధించి తమ పాత్ర ఏమీ ఉండదని కౌన్సిలింగ్, అడ్మిషన్ల ప్రక్రియలోనే తాము భాగస్వాములవు తామని వైద్య శాఖామంత్రి ప్రకటించారు. చీటికిమాటికి ఉపాధ్యాయు లను, అధ్యాపకులను చులకనభావంతో మాట్లాడడం, దూషించడం చేసే విద్యాశాఖ మంత్రేమో ఇపుడేమీ ఉలుకుపలుకు లేకుండా ఉన్నాడు. ఇంత పెద్ద వ్యవహారం, ఇన్ని కోట్లు చేతులు మారడం అధికార యంత్రాంగం పాత్ర ఏమీ లేదనడం, అసలు రాజకీయ నాయకత్వానికి సంబంధమే లేదన్నట్టు తమ సి.ఐ.డి. అధికారుల చేత నివేదిక తయారు చేయించుకున్నట్టు కనబడుతున్నది ప్రభుత్వం.

ఇంతకు దీనికి సహకరించిన అసలు ముద్దాయిలను ఎవరో తేల్చకుండా మధ్యవర్తులే అసలు నేరస్థులన్నట్లు వ్యవహరించడం దేనికి సంకేతం? కింది నుండి పైస్థాయి వరకు ఏ అధికారి తప్పుచేసిన శాఖా పరమైన చర్యలో, చట్ట సంబంధ చర్యలో వెంటనే తీసుకొనే ప్రభుత్వం ఇంత పెద్ద లీకేజీకి సంబంధించి రాజకీయ నాయకత్వ జవాబుదారీతనాన్ని ఏ రూపంలో ప్రదర్శిస్తోంది? పాత్రదారులను పట్టుకున్నారు సరే అసలు సూత్రదారులు, వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్న వారి సంగతేంటి? అవినీతి రహిత పాలన అందిస్తామంటున్న పాలకులు ఈ తతంగమంతా ఏ అవినీతి లేకుండానే జరిగిందనే నమ్ముతున్నారా? లేదా అసలు దోషులు బయటపడితే ప్రభుత్వానికే కళంకమని, మనుగడ కష్టమని దాచిపెడు తున్నారా? ప్రభుత్వాన్ని రక్షించుకోవడమే కానీ వేలాది మంది విద్యార్థులు, తల్లిదండ్రులు ధర్మాగ్రహంతో వేస్తున్న ప్రశ్నలకు ఎవరు సమాధానం చెప్పాలి? ఖండనలు, తూతూ విచారణలతో తుడిచిపెట్టడమే జవాబుదారీ తనమా? ప్రభుత్వ పెద్దలకు పేరు తెచ్చే, ప్రచారం కల్పించే వ్యవహారాలకు ఇచ్చినంత ప్రాధాన్యత వేలాది రేపటి తరం మనోవేదనకు ఎందుకు బాధ్యత, జవాబుదారీతనాన్ని వహించడం లేదు. తమకిష్టమైన పథకాలు, ప్రాజెక్టులు అమలు చేయించడంలో చూయించే అత్యుత్సాహం, ఆసక్తి భవిష్యత్తరాల బాగును నిర్దేశించే అంశాల్లో కూడా బాధ్యతగా నిలబడాలి కదా! అసలు దోషుల్ని పట్టుకునే స్వతంత్ర విచారణ జరిపించడం, భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా నిజాయితీగా కఠినంగా వ్యవహరించగల రాజకీయ, నైతిక చిత్తశుద్ధిని ప్రభుత్వాధినేతలు ప్రదర్శించాలి. ప్రజలు కనీస జవాబుదారీతనాన్ని కోరుకోవడం గొంతెమ్మ కోరిక కాదేమో!

(రచయిత ఆంగ్ల ఉపన్యాసకులు) వీ

రచయితలకు సూచన : *తక్షణ, సమకాలీన అంశాలపై రచనలు చేసి ఆ సంచికలోనే రావాలనుకొనే రచయితలు 20వ తేదీ లోగా పంపగలిగితేనే మరుసటి నెల సంచిక కోసం పరిశీలించడం సాధ్యమవుతుంది. ఆ తరువాత వచ్చిన రచన, అంశం ఎంత ముఖ్యమైనదైనా పరిశీలించడం, ముద్రణకు సిద్ధం చేయడం అసాధ్యమవుతుంది. రచయితలు గుర్తించగలరు.*

మరొక పత్రికకు పంపిన, మరొక పత్రిక పరిశీలనలో ఉన్న, మరొక పత్రిక ప్రచురణకు ఆమోదించిన రచనను వీక్షణంకు పంపగూడదు. - సం.

అమరావతి - బుద్ధుడు - వెంకటేశ్వరస్వామి

అమరావతి బౌద్ధ స్థూపం వద్దకు వెంకటేశ్వరుణ్ని తీసుకురావడం చారిత్రక తప్పిదమని, ఈ చర్యను మార్క్సిస్టులు, అంబేడ్కరైట్లు, బుద్ధిస్టులు తాత్వికంగా ఎదుర్కొని పోరాడాల్సిన అవసరముందని అంటున్నారు డా. కత్తి పద్మారావు

తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) అమరావతిలో హిందూ భక్తి కార్యక్రమాలు బుద్ధ విగ్రహం దగ్గర నిర్వహించాలని తలపెట్టడం చారిత్రక అవగాహన లేని కార్యం. తిరుపతి దేవాలయ నమూనాని విజయవాడ పి.డబ్లు. గ్రౌండ్‌లో నిర్మించి పుష్కరాలకు వచ్చే భక్తులను కానుకలు స్వీకరించాలనే కార్యక్రమం కూడా అర్థం లేనిదే. చారిత్రకంగా మనం పరిశీలించినట్లయితే అమరావతి వందకు వంద శాతం బౌద్ధక్షేత్రం. ఆంధ్రదేశంలో బౌద్ధం ప్రజా ఉద్యమంగా క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం నుంచే వర్థిల్లింది. నాటి శాసనాల వల్ల వర్తకులు, దళిత బహుజనులు, స్త్రీ జనం బౌద్ధాన్నే పోషించినట్లు, స్తూపచైత్య విహారాలు నిర్మించినట్లు తెలుస్తుంది.

ఇప్పటికీ భారతదేశ వ్యాప్తంగా వాణిజ్య పారిశ్రామిక కేంద్రాలైన పట్టణ, నగరాల సమీపంలోనూ, రహదారుల మీద బౌద్ధ క్షేత్రాలుండడం గమనించదగిన విషయం. చర్మకారులతో సహా సామాన్య ప్రజానీకం బౌద్ధం పట్ల శ్రద్ధ వహించారు. ఇంతటి ప్రజాదరణ ఉన్నందునే బౌద్ధం పట్ల శాతవాహనులు సహనం వహించారు. బౌద్ధ సంస్థలను పోషించారు. గౌతమీపుత్ర శాతకర్ణి, అతని కుమారుడు పులోమావి బౌద్ధులకు దానధర్మాలు చేశారు. శ్రీ యజ్ఞశాతకర్ణి నాగార్జునుని పోషించాడని ప్రసిద్ధి. శ్రీ విజయశాతకర్ణి శాసనం నాగార్జున కొండలు ఇటీవల దొరికింది. ఈ కాలపు కళా కావ్యాలకు ప్రాణం బౌద్ధధర్మం. బౌద్ధమత ప్రశస్తి కొరకు పెక్కు నిర్మాణాలు కావింపబడ్డాయి. వీటిలో స్తూపాలు, చైత్యాలు, విహారాలు, గుహలు మొదలైనవి ఎన్నో రకాల కట్టడాలు ఉన్నాయి. కొన్ని స్తూపాలు శిలానిర్మితాలు. కొన్ని ఇటుక కట్టడాలు. ఆంధ్రదేశాన సంకారం (బొజ్జన్న కొండ) వద్ద గుహాలయ ఏకశిలా స్తూపాలు ఉన్నాయి. ఇటుకతో కట్టబడిన మహా చైత్యాలలో అమరావతి స్తూపం, భట్టిప్రోలు స్తూపం గొప్ప నిర్మాణాలు. ఇట్టి స్తూపాలు ఆంధ్రదేశంలో కుప్పలు కుప్పలుగా ఉన్నాయి. శాలిహుండం, రామతీర్థం, సంకారం, ఆదుర్రు, పిఠాపురం, గుంటుపల్లి, జగ్గయ్యపేట, నందిగామ, గుడివాడ, ఘంటసాల, అమరావతి, భట్టిప్రోలు, నాగార్జున కొండ, గోలి, చినగంజాం మొదలైన ఎన్నో స్థలాలలోను, తెలంగాణాలో గుమ్మడిదుర్రు, ఆల్లూరు కొండాపురం, ఫణిగిరి, గాజులబండలలోను స్తూపాలు ఉన్నాయి.

బౌద్ధ భిక్షువుల నివాసాలకు, సభా సమావేశాలకు కొండలు దొల్చిన గుహలు, గుహావిహారాలు ఉండేవి. ఇటువంటి గుహలు ప్రధానంగా మహారాష్ట్ర దేశంలో కన్పిస్తున్నాయి. కన్హేరీ, నాసిక, కార్లే మున్నగుచోట్ల నిష్ఠుర పర్వతముల దొలిచి, బౌద్ధశిల్ప నిర్మాణం శాతవాహనాంధ్ర శిల్పులకే చెల్లుతోంది. కళా నైపుణ్యానికి కొండలు కూడ మైనంవలె మెత్తబడెనా అనిపించాయి. కోరుకొండ, ఎర్రంపాలెము, గుంటుపల్లి మున్నగుచోట్ల గుహలు ఉన్నాయి.

ఇకపోతే బుద్ధుని శారీరక అవశేషాలపైన నిర్మితమైన స్మారక చిహ్నాలే స్తూపాలు లేక చైత్యాలు. వీనిలో మూడు రకాలుండేవి. 1) ధాతు గర్భాలు: శారీరక అవశేషాలపై నిర్మించేవి. 2) పారిభోజకాలు: బుద్ధుడు ఉపయోగించిన వస్తు గర్భితాలు. 3) ఉద్దేశిక స్తూపాలు: ధాతువులు లేకుండా నిర్మించినవి... ఆంధ్రదేశంలో భట్టిప్రోలు, అమరావతి, జగ్గయ్యపేట, ఘంటసాల, శాలిహుండం స్తూపాలు చాలా ప్రాచీనాలైన ధాతుగర్భాలు శ్రీ పర్వత మహాచైత్యం యజ్ఞశ్రీ కాలంలో నిర్మించబడింది. ఇవిగాక ఆంధ్రదేశంలో అనేకచోట్ల స్తూపాలు వెలశాయి. ఇవి ఇటుకల నిర్మాణాలు. వీని ఉపరితలంలో శిల్పాలతో నిండిన పాలరాతి పలకలు తాపడం చేసేవారు. ఆంధ్రదేశ స్తూపాలన్నింటిలో అమరావతీ స్తూపం చాలా అద్భుత నిర్మాణం. పునాదుల చెంత ఈ స్తూపం వ్యాసం 162 అడుగులు: దాని పైని అండం వ్యాసం 142 అడుగులు. అమరావతీ ప్రాకారం మనోహర శిల్ప సమన్వితం ఈ శిల్పాలకు బుద్ధుని జీవితంలోని పంచకల్యాణంలు, బుద్ధ జాతక కథలు, సామాన్య జీవిత దృశ్యాలు కథా వస్తువులు.

కృష్ణా లోయలోని స్తూపాలలో చాలావాటికి నాలుగు దిక్కుల్లో వేదికలు. వానిపై ఐదేశి 'ఆయక స్తంభాలు' ఉన్నాయి. ఇవి పంచకళ్యాణాలను, బుద్ధుని జననం, మహాభినిష్క్రమణం, సంబోధి, ధర్మచక్ర ప్రవర్తనం, మహా పరినిర్వాణం సూచిస్తాయని చరిత్రకారులు చెబుతున్నారు. ఆంధ్రదేశంలో ఉద్దేశిక స్తూపాలు అనకాపల్లి చెంత సంఘరంలోని లింగాలమెట్టలో గుంటుపల్లిలో కన్పిస్తాయి. ఆంధ్రదేశంలో అనేక స్తూపాల నుండి శిల్పాలు లభించాయి. అశోకుని కాలం నుండి ఆంధ్రదేశంలో స్థానికమైన శిల్పపద్ధతి పెంపొందినట్లు కనిపిస్తుంది. ఆంధ్ర శిల్పుల కౌశల్యం సాంచీస్తూప ద్వారతోరణాలలోను అమరావతీ నాగార్జునకొండ శిల్పాలలోను పరాకాష్ఠనొందిందని పండితుల అభిప్రాయం. ఆంధ్ర బౌద్ధ క్షేత్రాలన్నింటిలో అమరావతి సుప్రసిద్ధమైనందున, అమరావతీ స్తూపం నుండి లభ్యమైన శిల్పంనందలి పద్ధతులే ఇతరాంధ్ర స్తూప శిల్పములందు కూడా ప్రతిఫలించినందున బౌద్ధయుగ ఆంధ్ర శిల్పమునకు 'అమరావతీ రీతి' అనే పేరు వచ్చిందని చరిత్రకారులు చెబుతున్నారు. సాంచీ బర్హూత్ శిల్పములవలె కేవలం దేశీయ సంప్రదాయములకు అనుగుణంగా తయారై అమరావతీ శిల్పమొక ప్రత్యేక నైపుణ్యాన్ని, ప్రశస్తమైన వ్యక్తిత్వాన్ని ప్రదర్శిస్తుంది. అందుచే 'అమరావతీ రీతి' అనే పేరు సార్థకమయింది. సాంచీ, బార్హూత్ శిల్పం గ్రామీణమైన ప్రకృతి సాన్నిహిత్యాన్ని ప్రదర్శింపగా, అమరావతీ శిల్పం నాగరికత జీవిత వైలక్షణ్యాన్ని ప్రదర్శిస్తుందని విమర్శకుల అభిప్రాయం. బహుశా అందుకు కారణం ధనికులైన శ్రేష్ఠి గృహవతుల పోషణలో అమరావతీ శిల్పం తయారవడం కావచ్చును.

ఇక వెంకటేశ్వరస్వామి విషయానికి వస్తే ఇతని మీద పరిశోధన చేసినా వారు ఇతడు మొదలు గిరిజన దేవతని, ఈ విగ్రహం స్త్రీ ఆకారమని చెప్పారు. మరికొందరు 'వెంకన్న'ను వైష్ణవీకరించి బ్రాహ్మణులు దీన్ని సొంతం చేసుకొని ఆయన పేరు మీద శృంగార భావాలను ప్రచారం చేసి భక్తులను ఆకర్షించారని చెబుతారు. ఈ విషయం మీద పాండిచ్చేరి యూనివర్సిటీ ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యం నాయుడు చాలా పరిశోదన చేశారు. సుప్రభాతంలో వచ్చే 'కమలాయత చూచుక కుంకుమతో, విమలారుణ తాతుల నీలతనో' అనే మాట నుండి ఉత్తిష్ఠ ఉత్తిష్ఠ నరశార్దూలా! ఒకపక్క గరుడ పక్షి వాహనంగా గలవాడా అని సంబోధిస్తూ నరుల్లో శార్దూలము వంటివాడా! అని సంబోధన వినిపిస్తుంది. ఆ రోజుల్లో పులులు కొండల మీద ఎక్కువగా ఉండేవని వాటిని వేటాడిన వీరుడైన, నల్లని గిరిజనుడు ఉండేవాడని, అతడు పులి వేటలో చనిపోతే గిరిజనులు అతన్ని దేవుణ్ణి చేశారని మరొక కథనం ఉంది. ఇప్పటికీ చిరుతల సంచారం ఇక్కడ ఉంది.

అజ్ఞానానికి నిదర్శనగా విలసిల్లిన పుణ్యక్షేత్రాలు నేడు అవినీతికి, దోపిడీకి ఆలయాలుగా మారాయి. తిరుపతి, భద్రాద్రి, శ్రీశైలం, కోటప్పకొండ, ద్రాక్షారామం, అన్నవరం, సింహాద్రి, కనకదుర్గ, మంగళగిరి మొదలైనవి మన రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలు. వీటిలో తిరుమల తిరుపతి అతి ముఖ్యమైనది.

తిరుపతి ఆదాయం సంవత్సరానికి వేల కోట్లని చెప్పవచ్చు. దీనికి కారణం వెంకన్న దోపిడీ దొంగలు, అక్రమ వ్యాపారస్తులు, పెట్టుబడిదార్లు భక్తులు కావటమే. ప్రజల మూఢ భక్తి, పురోహిత వర్గాల ప్రచారం, అక్రమ సంపాదనాపరులు నిత్యం చెల్లించే కానుకలు వెంకన్నకింత గిరాకీ ఉండటానికి కారణం.

'రాతిబొమ్మలకేల రంగైన వలువలు' అన్నాడు మన వేమన. కాని మన తిరుపతి దేవుడు ప్రపంచంలోకల్లా ధనికుడు. పచ్చలు, గోమేధికాలు, వైఢూర్యాలు, వజ్రాలు పొదిగిన 27,287 క్యారెట్ల బరువుగల నవరత్న ఖచితమైన మకర తోరణం మన వడ్డికాసులవాడికుంది. కృష్ణదేవరాయలు చేయించిన 3308 క్యారెట్ల నవరత్న కిరీటం ఉంది. 10 కోట్ల విలువ గల ఆభరణాలు, 6 కోట్ల విలువ గల బంగారం ఉంది. 5 కోట్ల విలువ గల వజ్రాల కిరీటం చేయించారు. వెంకన్న దర్శనానికి 20 వేలు మొదలుకొని 20 రూపాయలు దాకా రేట్లున్నాయి.

స్వరాజ్య ఫలితంగా అవతరించిన కొత్త ధనికులూ, సినిమా తారలూ, ప్రొద్యూసర్లూ, మంత్రులు మొదలైన వారికి ఇక్కడ అందే సౌకర్యాలు వర్ణించనలవికావు. దొంగ భక్తులకు, డబ్బున్న భక్తులకు, ఓట్ల కోసం వాగ్దానాలు, నోట్ల కోసం వేషాలు మార్చే రాజకీయ నాయకులకే ఈ పుణ్యక్షేత్రాలు ఉపయోగపడుతున్నాయి. పాపం మూఢ భక్తులకు మిగిలేది మౌఢ్యమే. దేముని పేరిట అమాయక ప్రజలను అజ్ఞానంలో ఉంచటానికి పాలక పురోహిత వర్గాలు రచించిన వ్యూహమే ఈ పుణ్యక్షేత్రాలు.

మరోపక్క విజ్ఞానం వికసించి మానవుడు, గ్రహాంతరయానాలు చేస్తున్న ఈ వైజ్ఞానిక యుగంలో బలులు, జాతర్లు, యాగాలు ఎక్కువయ్యాయి. ప్రజలలో ఉన్న అజ్ఞానం, అనాగరికత, నిరక్షరాస్యత వలన మౌఢ్యం పరాకాష్ఠకు చెందుతూ ఉంది. ఆలోచన, అవగాహణ లోపించి అనాగరిక, ఆటవిక సంస్కృతి తాండవిస్తూ ఉంది. ప్రభుత్వం సెక్యులర్ స్టేట్‌గా చెప్పబడుతున్న ఈ దేశంలో ఇటువంటి వివేకం లేని మౌఢ్యానికి సోపానాలు నిర్మిస్తూ ఉంది. చరిత్రను తడిమి చూస్తే నాటి బౌద్ధారామాలన్నీ నేడు పాటి దిబ్బలుగా మిగిలిపోయాయి.

'అమరావతిలో బౌద్ధ స్తూపం పైనే అమరేశ్వరాలయ నిర్మాణం జరిగింది'. 'క్రీస్తు పూర్వం 300 సంవత్సరాల నుంచి క్రీ.శ. 700 సంవత్సరాల మధ్యగల వెయ్యి సంవత్సరాల కాలంలో బౌద్ధమతం వెల్లివిరిసింది. ఆనాటి బౌద్ధుల చారిత్రక అవశేషాలు ఈనాటి తవ్వకాలతో బయల్పడగలవు' క్రీస్తుశకం 7, 8 శతాబ్దాలలో కాలముఖులనే శైవులు విజృంభించి సింహ పరిషత్తును స్థాపించి, బౌద్ధమతాన్ని, బౌద్ధ శిల్పాన్ని, బౌద్ధ కళా సంపదల్ని, బౌద్ధ సాహిత్యాన్ని, బౌద్ధ ఆరామ సీమల్ని ధ్వంసం చేశారని చారిత్రక పరిశోధకులు భావిస్తున్నారు.

ఏది ఏమైనా హిందూమత దౌర్జన్యానికి దురహంకారానికి బౌద్ధం బలవంతంగా నాశనం చేయబడినట్లు మనకు తెలుస్తుంది. భారతదేశంలో మత అసహనాలకు ఇవి చిహ్నాలు. అమరావతి బౌద్ధ స్తూపం సన్నిధిలోకి వెంకటేశ్వరుని తీసుకురావడం చారిత్రక తప్పిదం అవుతుంది. చైనావాళ్లు మన బౌద్ధంలో తత్వాన్ని, బోధనని, జ్ఞానాన్ని, శిల్పాన్ని తీసుకువెళ్లి అన్నిరకాలుగా అభివృద్ధి చెందారు.

చైనా వెళ్లి మన ముఖ్యమంత్రి నిధులు అడుక్కొంటున్నాడు. అమరావతి నుండేమో బౌద్ధాన్ని తరమాలని చూస్తున్నాడు. ఇందుకు రెండు వందల బౌద్ధ దేశాలతో సంబంధం విఫలమయ్యే ప్రమాదం గుర్తించలేకపోతున్నాడు. హిందూ మతోన్మాదం వలన బౌద్ధ సంస్కృతిలో ఉన్న సమతా వికాసాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని తెలుసుకోలేక పోతున్నాడు. బౌద్ధ సామాజిక జీవనం వల్లనే ఉత్పత్తి పెరుగుతుందని, జాతీయత, అంతర్జాతీయత విస్తరిల్లుతాయని అవగాహన చేసుకోలేక పోతున్నాడు. ముఖ్యమంత్రి అంధత్వం వల్లే ఈ అనాలోచిత చర్యలన్నీ జరుగుతున్నాయి. వైదికమేదో, అవైదికమేదో తెలియకపోవడం ముఖ్యమంత్రి అజ్ఞానం. ఇందుకు ఆయన చరిత్రకు సమాధానం చెప్పవలసి వస్తుంది. ఈ చర్యను మార్క్సిస్టులు, అంబేద్కరైట్లు, బుద్ధిస్టులు తాత్వికంగా ఎదుర్కొని పోరాడాల్సిన చారిత్రక సందర్భం ఇది.

(రచయిత సామాజిక తత్త్వవేత్త, వ్యవస్థాపక అధ్యక్షులు నవ్యాంధ్రపార్టీ) వీ

రాబోయే సంచికలలో...

- **తాగునీరు మానవ హక్కు - డా. వి. విజయకుమార్**
- **బహుజనులను విడదీస్తున్న హిందూవాదం - డా. కత్తి పద్మారావు**
- **సాంకేతిక ఉగ్రవాదంపై కార్మిక ప్రతిఘటన - పి. ప్రసాద్**

పాతికేళ్ల ఆర్థిక సంస్కరణలు

రైతులు ఆత్మహత్యలకు గురవుతున్నా, పరిశ్రమలు మూతపడుతున్నా సామ్రాజ్యవాదుల మెప్పుకోసం ప్రజల మధ్య అసమానతలు, విభేదాలు సృష్టించి మార్కెట్‌ను, సార్వభౌమత్వాన్ని విదేశాలకు తాకట్టుపెట్టారని అంటున్నారు **ఎ. నర్సింహా రెడ్డి**

సామ్రాజ్యవాద ప్రపంచ ద్రవ్య పెట్టుబడి మనదేశంలో సమస్యలన్నింటికి ప్రపంచీకరణ విధానాలను సర్వరోగ నివారిణిగా అమలు చేయాలని నిర్దేశించింది. ఈ నేపథ్యంలో దేశంలో నూతన ఆర్థిక విధానాల పేరుతో సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాలు మొదలై జూలై 24 నాటికి పాతికేళ్లు పూర్తి అయ్యాయి. 1991 జూన్ 24న నాటి ప్రధానమంత్రి పివి నర్సింహారావు, ఆర్థికమంత్రి మన్మోహన్‌సింగ్‌లు నూతన ఆర్థిక, పారిశ్రామిక విధానాలను ప్రకటించి, దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభించారు. ఆనాటి నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న యుపిఎ, ఎన్‌డిఎ ప్రభుత్వాలు రెండూ సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాలను దేశీయ, అంతర్జాతీయ ద్రవ్యపెట్టుబడికి అనుకూలంగా అమలు చేస్తున్నారు. ఈ విధానాల అమలు వల్ల పాతికేళ్ల కాలంలో దేశం ఆర్థికంగా గణనీయంగా పుంజుకొన్నదని, సమగ్రమైన అభివృద్ధిని సాధించిందని మన పాలకులు విపరీతంగా ప్రచారం చేస్తున్నారు.

పాతికేళ్ల ప్రపంచీకరణ విధానాలు దేశంలోని వివిధ వర్గాల ప్రజల మీద ఎటువంటి ప్రభావాన్ని వేశాయో, వాటి ఫలితాలు ఎలా ఉన్నాయో, ఇవాల్టి స్థితి ఏమిటో అంచనా కడితే సగటు మనిషి పరిస్థితి పెనం మీది నుంచి పోయ్యిలో పడ్డట్లయింది. జీవన ప్రమాణాలు దిగజారాయి. శ్రమజీవుల శ్రమశక్తిని మరింత తీవ్రంగా దోపిడీ చేస్తున్నారు. పౌర ప్రజాతంత్ర హక్కులు క్రమంగా అదృశ్యమవుతున్నాయి. కశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలు, దండకారణ్యంలోని ఆదివాసులపై కిరాతకంగా సైనిక దాడులు చేస్తోంది. ఉపాధి అవకాశాలు మృగ్యమవుతున్నాయి. ప్రజల కొనుగోలు శక్తి క్షీణిస్తున్నది. వ్యవసాయం సంక్షోభంలో చిక్కుకున్నది. పరిశ్రమలు పుంజుకోవడం లేదు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయి. విద్యా వైద్యం ఖరీదయ్యాయి. సామాన్య మానవుని పరిస్థితి రోజు రోజుకు మరింత ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి.

తొంభైల తొలినాళ్లలో దేశంలో ఆర్థిక సంక్షోభం తీవ్రతరమైంది. విదేశీ మారక నిల్వలు అడుగంటి పోయాయి. దానికి తోడు దేశంలో నెలకొన్న రాజకీయ అస్థిరత, గల్ఫ్ సంక్షోభం, సోవియట్ యూనియన్ పతనం వంటి కారణాల వల్ల దేశీయంగా, అంతర్జాతీయంగా అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. వాటిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం స్థూల ఆర్థిక స్థిరీకరణ, నిర్మాణాత్మక సంస్కరణలకు పూనుకోక తప్పలేదన్నది పాలకుల వాదన. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాలు మౌలికంగా దేశ ప్రయోజనాలకు ప్రతికూలమైనవే గాని సంస్కరణలు అనివార్యమైనవనేది మరో వాదన. నిజానికి ప్రపంచీకరణ విధానాలు దేశానికి అవసరమై రాలేదు. మనదేశంలో అమలులో ఉన్న నెహ్రూ మిశ్రమ ఆర్థిక విధానాన్ని ధ్వంసం చేసి దేశీయ, విదేశీయ ద్రవ్య పెట్టుబడుల ప్రయోజనార్థం సంస్కరణలను మనమీద రుద్దారు. ఆ మేరకు అవి మన స్వావలంబన, సార్వభౌమత్వాన్ని రద్దు చేశాయి. అందువలన ప్రపంచీకరణ విధానాలు సామ్రాజ్యవాద దోపిడీ పీడనలో అంతర్భాగం. దానికి దేశీయ దళారీ పెట్టుబడిదారీ వర్గం, మన పాలక వర్గాలు వత్తాసు పలికాయి.

మాంటెక్‌సింగ్ అహ్లువాలియా కూడా చాలా ఇంటర్వ్యూలలో ప్రపంచీకరణ విధానాలు విపి సింగ్ ప్రభుత్వ హయాంలోనే ఎలా మొదలైనవో ప్రస్తావించారు. తర్వాత కాలంలో ఆయన మన్మోహన్‌తోనే ఉన్నారు. రాజీవ్‌గాంధీ కాలం నుంచే ప్రపంచ బ్యాంకు బాట పట్టడం జరుగుతూ వచ్చింది. 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైన తర్వాత ఇది పరాకాష్టకు చేరడమే గాక పూర్తిగా అమెరికా కూటమి ఆధ్వర్యంలోని ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంకు వ్యవస్థలతో భారత ఆర్థిక వ్యవస్థ ముడిపడి పోయింది. 1991కి ముందు అత్యున్నత శిఖరాల్లో (కమాండింగ్ హైట్స్) ఉంచుతామన్న ప్రభుత్వ రంగ సంస్థలు ఇప్పుడు నిరర్థకంగా కనిపించాయి. అంతకుముందు సౌత్ కమిషన్ చైర్మన్‌గా పేద దేశాల తరపున ప్రాతినిధ్యం వహించిన మన్మోహన్‌సింగ్ భారత్‌లో సంస్కరణలకు కూడా సూత్రధారి అయ్యారు. అందుకోసమే ఆయనను ఆర్థికమంత్రిగా తీసుకొచ్చారని చెప్పడం వాస్తవానికి దగ్గరగా ఉంటుంది.

1991 వరకు మిశ్రమ ఆర్థిక వ్యవస్థ పేరిట ప్రధానంగా పెట్టుబడిదారీ, భూస్వామ్య వర్గాల ప్రయోజనాలు నెరవేరుస్తూనే ప్రజాపంపిణీ వ్యవస్థ, విద్యా వైద్య రంగాల్లో కొంత కృషి, అభివృద్ధి ప్రాజెక్టుల వంటివి నిర్వహించిన ప్రభుత్వం ఇప్పుడు అవన్నీ అవసరం లేదని తేల్చేసింది. ప్రభుత్వమంటే ధర్మశాల కాదు అన్నది పివి ఉవాచ. కీన్స్ సిద్ధాంతం ప్రకారం సోషలిస్టు ప్రణాళికబద్ధ ఆర్థిక విధానానికి సమాంతర ప్రయత్నంగా తీసుకొచ్చిన సంక్షేమ విధానాల సమాప్తికి అది సంకేతం. స్వావలంబన స్వయం పోషకత్వం వంటి మాటలు ఆ తర్వాత అదృశ్యమై పోయాయి. ఈ సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాలు సమయోచితంగానో, అకస్మాత్తుగానో, అవసరార్థం వచ్చినవేమీ కాదని మనం గుర్తించవలసి ఉంది. ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ, ప్రపంచ ద్రవ్య పెట్టుబడుల అవసరాల రీత్యానే దేశంలో ప్రారంభమయ్యాయి.

ఆర్థిక సంస్కరణలు అంటే, సరళీకరణ ప్రైవేటీకరణ ప్రపంచీకరణ (ఎల్‌పిజి) ప్రాతిపదికన లక్ష్యాలను నిర్దేశించారు. అందులో భాగంగానే స్వేచ్ఛా వాణిజ్యం, దేశీయంగా అన్ని రంగాల్లో ప్రైవేటీకరణ తదితర సంస్కరణలు మొదలయ్యాయి. టారిఫ్‌లను తగ్గించడంతో పాటు విదేశీ మారక రేటు, ఇండస్ట్రియల్ లైసెన్సింగ్, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులపై ఉన్న ఆంక్షలను సడలించారు. ఈ చర్యలతో బహుళజాతి సంస్థలు భారత్‌లో పెట్టుబడులు పెట్టడానికి తలుపులు బార్లా తెరుచుకున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన లక్ష్యాలు 1) ఆర్థికాభివృద్ధి రేటును పెంచడం. 2) పారిశ్రామిక రంగంలో పోటీతత్వాన్ని పెంచడం. 3) కోశ లోటును తగ్గించడం. 4) పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించడం. 5) ప్రభుత్వ రంగ సామర్థ్యాన్ని పెంచడం. 6) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని ప్రోత్సహించడం. 7) విదేశీ చెల్లింపుల లోటును తగ్గించడం.

8) ప్రాంతీయ అసమానతలను తగ్గించడం. 9) ఉపాధి సౌకర్యాలను విస్తరించి, సంపూర్ణ ఉద్యోగితను సాధించడం.

1950-91 వరకు ప్రభుత్వ పెట్టుబడులతో పరిశ్రమలను ఏర్పాటు చేయడంలో భారత ప్రభుత్వం క్రియాశీలంగా ఉండేది. దేశంలోని పెట్టుబడిదారీ వ్యవస్థకు సహాయం చేయడం, ప్రోత్సహించడం వంటి విధానాలు అమలుజేసింది. అలాగే విదేశాల నుంచి ముంచుకొస్తున్న పోటీ నుంచి భారత పరిశ్రమలు తట్టుకునేందుకు వీలుగా ఎక్సైజ్ సుంకాలు, దిగుమతి సుంకాలు వంటివి విధిస్తూ వచ్చింది. దీనికితోడు వ్యవసాయరంగంలో ప్రభుత్వం గణనీయంగా పెట్టుబడులు పెట్టింది. ఇవన్నీ కూడా దేశంలో భూస్వామ్య, పెట్టుబడిదారీ వర్గాలు ఆర్థికంగా బలపడటానికి తోడ్పడ్డాయి. ఆర్థిక సంస్కరణలు మొదలైన 1991లో దీనికి భిన్నమైన పరిస్థితి నెలకొంది. గతంలో ప్రజల సమిష్టి ఆస్తిగా ఉండే అన్ని రకాల వనరులూ ఇప్పుడు బడా పెట్టుబడిదారుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. 1991లో ఈ ప్రక్రియ మొదలై ఇప్పటికీ కొనసాగుతున్నది. ప్రపంచీకరణ విధానాలు అమలులోకి రావడంతో మౌలికంగా వచ్చిన మార్పులు, మొదటిది అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడికి మన ఆర్థిక వ్యవస్థ తలుపులు బార్లా తెరిచారు. రెండోది ఆర్థిక వ్యవస్థ నియంత్రణ నుంచి ప్రభుత్వం నిష్క్రమించింది. మూడోది ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య, ఉత్పత్తి, సేవా రంగాలను ప్రైవేటీకరించింది. నాల్గోది మార్కెట్ అనుకూల విధానాలను అమలు చేసింది. ఐదోది సమిష్టి సంపదలను (భూములు, నీరు, అటవీ, ఖనిజాలు) ప్రభుత్వ జోక్యంతో దేశీయ, విదేశీ కార్పొరేట్ సంస్థలు సంపదను పోగు చేసుకోవడానికి అప్పనంగా అప్పగించింది. ఫలితంగా కోట్లాది మంది ప్రజలు జీవనాధారాలు కోల్పోతున్నారు.

సంస్కరణల బాటలో రెండున్నర దశాబ్దాలు నిర్నిరోధంగా ప్రయాణం చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకోవాలి. పరిస్థితిని సమీక్షించుకోవాలి. పి.వి. నరసింహారావు హయాంలో ప్రారంభమైన సంస్కరణలనే వాజ్‌పేయి, మన్మోహన్‌సింగ్ కొనసాగించారు. నరేంద్రమోడీ సమధికోత్సాహంతో సంస్కరణలను వేగవంతం చేస్తున్నారు. ఆర్థిక విధానంలో రెండు జాతీయ పార్టీలకూ భాగస్వామ్యం ఉండటం వల్ల ప్రపంచీకరణ సంస్కరణలకు విఘాతం కలగలేదు. సరళీకరణ ఆర్థిక విధానాలు ప్రారంభమైన తర్వాత ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలను ప్రైవేటీకరించింది. పూర్తిగా మార్కెట్‌తో కూడిన విధానాలు అమలు చేసింది. సహజ వనరులను కొల్లగొట్టడానికి కార్పొరేట్లకు అనుమతించింది. ఫలితంగా అవినీతి కుంభకోణాలు తారాస్థాయికి వెళ్లాయి. చీకటి బజారు సృష్టించిన నల్లధనం దేశం సరిహద్దులు దాటిపోతోంది. మన దేశ సంపదలో 26 శాతం విదేశీ బ్యాంకులకు తరలి పోయిందని ఐ.రా.స గణాంకాలు చెబుతున్నాయి.

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ప్రభుత్వాలను బలహీనం చేసింది. స్వావలంబనను, సార్వభౌమత్వాన్ని ఫణంగా పెట్టి ద్రవ్య పెట్టుబడికి మన పాలకులు దాసోహమయ్యారు. ఆదాయ సంపదలలో అసమానతలు పెరిగిపోతున్నాయి. కార్మిక వర్గ ఐక్యతకు విఘాతం కలుగుతోంది. మరోవైపు మనదేశంలో మతోన్మాదం, సామ్రాజ్యవాదం చెట్టా పట్టాలేసుకొని ఒకదాన్ని ఒకటి బలోపేతం చేసుకుంటున్నాయి. బిజెపి హిందూత్వ సిద్ధాంతం సామ్రాజ్యవాదానికి అనుకూలమైనది. సామ్రాజ్యవాద విధానాలను పూర్తిగా సమర్థిస్తున్నది. మన దేశంలో సామాజికంగా అణచివేతకు గురైనా ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీల హక్కులపైనా పెద్ద ఎత్తున దాడులు చేస్తోంది. వీరంతా ఒకవైపు అసమానతలతో సతమతమవుతున్నారు. మరోవైపు ఆర్‌ఎస్‌ఎస్ హిందుత్వ బ్రాహ్మణవాద సంప్రదాయ, సామాజిక, హిందూత్వ మతతత్వ దాడులకు లక్ష్యంగా మారారు. మన ఆర్థిక వృద్ధి ఉపాధి కల్పించలేక పోతున్నది.

సంస్కరణలు భేషంటూ ప్రశంసించినవారు ప్రగతిపథంలో పరిశ్రమలూ, ఉత్పాదకరంగం ముందుంటాయని నమ్మబలికారు. లైసెన్స్ – పర్మిట్‌రాజ్‌ను రద్దు చేసిన తర్వాత పరిశ్రమలు శరవేగంగా అభివృద్ధి చెందుతాయని ఘోషించారు. కాని భారత్‌లో పరిశ్రమల వాటా జిడిపిలో 27 శాతం మించి అభివృద్ధి చెందలేదు. రెండున్నర దశాబ్దాలుగా పారిశ్రామిక రంగంలో ఎదుగూ బొదుగూ లేదు. స్వేచ్ఛా వాణిజ్యాన్ని అనుమతించడం ద్వారా మన పాలకులు వాస్తవంలో పరిశ్రమల వినాశనానికి కారణమయ్యారు. వాణిజ్య సరళీకరణ విధానాలు కూడ మన పరిశ్రమల వినాశనానికి దారీ తీస్తున్నాయి. దిగుమతులపై ఎక్సైజ్ పన్ను ఎత్తివేయడం, కస్టమ్స్ సుంకాలు తగ్గించడం, లేదా పూర్తిగా ఎత్తివేయడం వంటి చర్యల వలన మన పరిశ్రమలు, తయారీరంగం కునారిల్లుతోంది. రెండున్నర దశాబ్దాల సరళీకరణ విధానాల వల్ల భారత్ పారిశ్రామిక దేశంగా కాకుండా, పరిశ్రమలు లేని దేశంగా మారిపోయింది.

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాల దుష్ప్రభావం పడిన ప్రధాన రంగం వ్యవసాయం. 1991లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టినప్పటి నుంచి పరిస్థితులు తారుమారయ్యాయి. సంస్కరణల ప్రవేశానంతర కాలంలో వ్యవసాయరంగం, వ్యవసాయ అనుబంధరంగాల్లో ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయి. వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు క్రమంగా తగ్గుతూ వచ్చాయి. మౌలిక సదుపాయాల కల్పన తీసుకున్నా, నీటి పారుదల రంగం తీసుకున్నా, విత్తనాలు, ఎరువుల ఉత్పత్తి విషయాన్ని తీసుకున్నా ప్రభుత్వ పెట్టుబడుల్లో కోత విధించింది. దీనివల్ల రైతుకు ఉత్పత్తి ఖర్చు పెద్ద మొత్తంలో పెరిగింది. విత్తనాలు మొదలుకొని విద్యుత్తు, ఎరువులు, నీటి వరకు అన్నీ భారమయ్యాయి. మరోవైపు ప్రపంచ మార్కెట్‌కు భారత వ్యవసాయ రంగం తలుపులు బార్లా తెరుచుకున్నాయి. ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఓ) వంటి వాటితో భారత్ చేసుకున్న ఒప్పందాలు, ఆసియా దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం, ఇప్పుడు యూరప్‌తో చేసుకోవాలనుకుంటున్న ఒప్పందం. ఈ ఒప్పందాలన్నిటికీ కూడా ప్రాథమిక షరతు ఒక్కటే. అదేంటంటే విదేశాల నుంచి వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ సరుకులను ఏ విధమైనా అడ్డంకులు లేకుండా దిగుమతి, కస్టమ్స్ సుంకాలు లేకుండా దిగుమతి చేసుకునేందుకు తప్పనిసరిగా అనుమతించాలి. దీనివల్ల విదేశీ వ్యవసాయ ఉత్పత్తులు దేశంలోకి వరదలా వచ్చిపడ్డాయి. ఫలితంగా మన రైతులు పోటీ పడలేనంతగా తక్కువ ధరలకే అవి వచ్చిపడ్డాయి.

1949-50 నుంచి 1964-65 మధ్య కాలంలో వ్యవసాయ ఉత్పత్తుల ఇండెక్స్ ఏటా 3.1 శాతం పెరిగి, ఆహారధాన్యాల, ఆహార ధాన్యేతర ఉత్పత్తుల్లో గణనీయ వృద్ధిరేటు సాధించబడింది. ఈ ఇండెక్స్ 1967-68 నుంచి 1980-81 మధ్య 2.3 శాతానికి పడిపోయింది. 1981-82 నుంచి 1991-92 మధ్య మరలా 3.4 శాతం వరకూ ఇండెక్స్ పుంజుకుంది. కానీ 1992-93 నుండి 2005-06 మధ్య దారుణంగా 1.2 శాతానికి పడిపోయింది. ఈ సమయంలో ప్రవేశపెట్టబడిన వ్యవసాయ సంస్కరణల ఫలితంగా వ్యవసాయ వృద్ధిరేటు పడిపోవటానికి కారణమైంది. గత ఏడు దశాబ్దాలలో మొట్టమొదటిసారిగా వ్యవసాయోత్పత్తుల వృద్ధిరేటు జనాభా పెరుగుదల రేటుకన్నా పడిపోవటం గమనార్హం. ముఖ్య పంటల ఉత్పత్తుల విలువ మొత్తం కూడా తగ్గుముఖం పట్టింది. గోధుమ ఉత్పత్తుల విలువ 1950-51 నుంచి 1964-65 మధ్య 3.9 శాతం, 1967-68 నుంచి 1980-81 మధ్య 5.6 శాతం,

1981-82 నుంచి 1991-92 మధ్య 3.3 శాతం ఉండగా, 1992-93 నుంచి 2002-03 మధ్య 1.9 శాతానికి, 2003 నుంచి 2006-07 మధ్య 1.3 శాతానికి పడిపోయింది. ఈ వివరాల ప్రకారం ఆహార పంటల ఉత్పత్తి సంస్కరణల అనంతర సమయంలో పెద్ద మొత్తంలో పడిపోయినట్లు వెల్లడవుతుంది. పర్యవసానంగా ఆహార ధాన్యాల తలసరి లభ్యత సంవత్సరానికి 177 కిలోల నుంచి 163 కిలోలకు పడిపోయింది. జిడిపిలో వ్యవసాయం వాటా బాగా తగ్గిపోవడమే కాక గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కుంగిపోయాయి. ఫలితంగా పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయి.

ప్రైవేటీకరణలో భాగంగా ప్రభుత్వరంగ సంస్థల పెట్టుబడుల నుంచి 2015 ఏప్రిల్ 15 నాటికి రు. 1,78,729 కోట్ల విలువైన ఈక్విటీలను పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా ప్రభుత్వం సమకూర్చుకుంది. ప్రభుత్వరంగంలో ఉన్న 17 పరిశ్రమలను 3కు పరిమితం చేశారు. దాదాపు అన్ని వస్తువుల ఉత్పత్తులకు లైసెన్సింగ్ విధానం రద్దు చేశారు. దేశీయ పరిశ్రమల్లోకి రక్షణ, భీమా, బ్యాంకింగ్ రంగాలతో సహా అన్నింటిలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు తలుపులు బార్ల తెరిచారు. 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత మన ఎగుమతులు తగ్గి ఎగుమతి ఆధారిత పారిశ్రామిక వృద్ధి క్షీణించింది. 2012-13లో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ 1.1 శాతం మాత్రమే. ప్రపంచీకరణ విధానాలు చేపట్టడానికి ముందున్న కాలంలో జరిగిన సగటు వృద్ధికంటే తక్కువగా ఉండడమే కాకుండా నిరపేక్ష స్తబ్దత సాక్షాత్కరిస్తుంది. వరుసగా గత నాలుగేళ్లుగా పారిశ్రామిక వృద్ధి సూచిక నామమాత్ర వృద్ధిరేటును నమోదు చేసిందనే వాస్తవం మన పారిశ్రామిక వృద్ధి కుదేలయిందనే వాస్తవాన్ని తేటతెల్లం చేస్తున్నది. దీనికి రెండు కారణాలు పేర్కొనవచ్చు. ప్రజల కొనుగోలు శక్తి కుంచించుకుపోవడం ఒక కారణమైతే, ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలో నెలకొన్న సంక్షోభం వల్ల కొద్దో గొప్పో మనదేశం చేస్తున్న ఎగుమతులు కూడ దెబ్బతినడం రెండవ కారణం.

మన్మోహన్ ప్రధానిగా ఉండగా మానవాభివృద్ధి 2012లో నివేదిక విడుదల చేస్తూ దేశంలోని బాలబాలికల్లో యాభైశాతం మందికి పైగా పౌష్టికాహార లోపంతో కునారిల్లిపోతున్నారని బాధపడ్డారు. దేశీయ ఉత్పత్తి పెరుగుదలకు దారితీయని క్రోనీ క్యాపిటలిజం (ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం) హానికరమని సరళీకరణ పితామహుడే హెచ్చరించారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ సంపాదకుడు ప్రభుచావ్లా ఈ రజతోత్సవంతోనైనా సంస్కరణలకు స్వస్తి చెప్పాలని, వాటిని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఇలా రాశారు. "సహజంగానే తలుపులు తెరిచి ఉంచినా భారతదేశం ఎఫ్‌డిఐల రాకలో పదో స్థానంలో ఉంది. ప్రపంచ పెట్టుబడుల సూచిక లెక్కల ప్రకారం మన స్థానం చైనా, బ్రెజిల్ తర్వాతనే. గత పాతికేళ్లలోనూ మహా కుబేరుల సంఖ్య 100కు పెరిగింది. విదేశాల్లో చదువుకుంటున్న భారతీయ విద్యార్థులు ఏటా 700 కోట్ల డాలర్లు అంటే మన మానవ వనరుల శాఖ బడ్జెట్‌కన్నా ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు".

భారత్ జిడిపి 7 శాతం పైగా ఉందని గొప్పలకు పోతున్నా కొన్ని మౌలికాంశాలు మరుగునపడిపోయాయి. పెరిగిన వృద్ధి ఎక్కడికి పోతోంది? ఎందుకు మన విదేశీ రుణం పెరిగిపోతోంది? ఎందుకు 3 లక్షల 25 వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు? ఎందుకు నిరుద్యోగం పెరుగుతోంది? ఎందుకు భారతీయ బ్యాంకులు దివాళా దశకు చేరాయి? ఎందుకు దేశంలో లక్షలాది నిర్మిత గృహాలు కొనేదిక్కు లేక అఘోరిస్తున్నాయి? ఎందుకు ఏడు లక్షల కోట్ల రూపాయల బ్యాంకు రుణాలు దండగమారి ఆస్తుల కింద ఉండిపోయాయి? ఏ బడా కంపెనీ అధినేతను తీసుకున్నా వారి కంపెనీలు రుణాలు ఎగవేసినప్పటికీ వ్యక్తిగత ఆస్తులు మాత్రం అపారంగా పెరగడం ఎలా సంభవమవుతోంది? 25 ఏండ్ల కిందటితో పోలిస్తే భారతదేశ రుణం పది రెట్లు పెరిగింది. ప్రతి పౌరుడి తలపై 43,000 అప్పు ఉంది. మానవాభివృద్ధి సూచికల్లో ఇండియా 133/180వ స్థానంలో ఉంది. తలసరి విద్యుత్ వినియోగంలో ఇండియాది 154వ స్థానం.

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాల్లో భాగంగానే బడా వ్యాపార వర్గాల కోరికలను తీర్చడానికి, బ్యాంకులకు నిధులు అందుబాటులోకి వచ్చేలా చేయడానికి మోడీ ప్రభుత్వం పేద ప్రజల్ని నిలువునా దోచుకునే మార్గాన్ని ఎంచుకొన్నది. ఇప్పటికే ప్రభుత్వరంగ బ్యాంకులు, ప్రైవేటు బ్యాంకులు అన్నీ కలిసి 15 లక్షల కోట్ల రూపాయలను నిరర్థక ఆస్తులుగా ప్రకటించాయి. ఇది చిన్న మొత్తం కాదు. ఇదంతా నిజానికి పాలకుల దన్నుతో బడా బూర్జువాలు దోచుకొన్న సంపద. వీళ్లు ఇంత పెద్దమొత్తంలో అప్పులు పొందటం, ఆ తర్వాత ఉద్దేశ్యపూరితంగా అప్పులు ఎగ్గొట్టటం పాలకుల కనుసన్నలలో జరిగినదే. ఫలితంగా ప్రజల నుండీ సేకరించిన డిపాజిట్లతో, ప్రభుత్వం సరఫరా చేసిన నిధులతో నడుస్తున్న బ్యాంకులు సాంకేతికంగా దివాళా తీస్తాయి. ప్రస్తుతం ఈ బ్యాంకులన్నీ నిధుల లోటుతో నడవడానికి కావలసిన కనీసపాటి లావాదేవీలు కూడా జరగక ఇబ్బంది పడుతున్నాయి. కాబట్టి ఈ నిధుల లోటును ఏ విధంగానైనా పూరించి కనీసపాటి నిధులు అందుబాటులోకి తెచ్చే బాధ్యత ఇప్పుడు ప్రభుత్వం మీద వేసుకుంది. దీనికితోడు భారతదేశంలోని కార్పొరేట్ సంపన్నులు మరింత చౌకగా నిధులు పొందడానికిగాను డిపాజిట్లపై వడ్డీరేట్లను తగ్గించమని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు, ఒత్తిడి చేస్తున్నారు.

సంస్కరణల తర్వాత దేశంలో భారీ పరిశ్రమలు పెరగలేదు. వ్యవసాయం ధ్వంసమవుతోంది. కుటీర పరిశ్రమలు చచ్చిపోతున్నాయి. దీంతో నిరుద్యోగం తాండవిస్తోంది. 2001 నుంచి అంటే ఈ 15 ఏళ్లల్లో నిరుద్యోగం నాలుగు రెట్లు పెరిగిపోయింది. దేశ జనాభాలో దాదాపు 13 శాతం మంది ఉపాధి దొరక్క నిరుద్యోగులు నైరాశ్యంలో కుంగి పోతున్నారు. ఆర్థికాభివృద్ధి డొల్లతనం ఏమిటో భారత కార్మిక బ్యూరో వెలువరించిన గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. 2009లో 12.5 లక్షల ఉద్యోగాలు లభిస్తే, 2014లో 4.5 లక్షల ఉద్యోగాలు లభించాయి. ఇక 2015లో 1.35 లక్షల ఉద్యోగాలు మాత్రమే లభించాయి. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ అభివృద్ధి ఉపాధి రహిత అభివృద్ధిగా సాగుతోంది. ఫలితంగా 2001లో 6.8 శాతంగా ఉన్న నిరుద్యోగం 2015 చివరి నాటికి 13 శాతానికి పెరిగింది. ప్రతి ఏటా 15 లక్షల మంది ఇంజనీర్లు బయటకు వస్తే 1 లక్ష 34 వేల మందికే ఉపాధి దొరుకుతోంది. నాన్ టెక్నికల్ రంగంలో చదువుకున్నోళ్లకు కనీసం బంట్రోతు ఉద్యోగాలు కూడా దొరకటం లేదు. 2001లో 4,17,50,000 మంది నిరుద్యోగులు ఉండగా... 2016 నాటికి 16.2 కోట్లకు చేరారు. మరోవైపు పేదరికం, అనారోగ్యం, ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు దిన దినం పెరుగుతున్నాయే గాని తగ్గడం లేదు.

సంస్కరణల ఫలితంగా పెరిగిన అవినీతి, అక్రమార్జన, క్రోనీ క్యాపిటల్ పాలకులు, ఆశ్రితుల సంపదలు ఊహించని రీతిలో పెరుగుతున్నాయి. న్యూ వరల్డ్ వెల్త్ సంస్థ 'ఆసియా పసిఫిక్ 2016 వెల్త్ రిపోర్టు' పేరిట ప్రచురించిన నివేదికలో భారతదేశంలో 2,36,000 మంది డాలర్ మిలియనీర్లు (ఒక మిలియను డాలర్లు అంటే 650 లక్షల రూపాయలు) ఉన్నారని పేర్కొంది. వీరి సంపద విలువ 17.7 లక్షల కోట్ల డాలర్లు. డాలరు మిలియనీర్ల సంఖ్య, వారి సంపద మన దేశంలో వేగంగా పెరుగుతూ వచ్చింది. 2012లో వీరి సంఖ్య 1,53,000 ఉండింది. ఇది, 2013లో 1,56,000కు పెరిగింది. 2015లో ఈ సంఖ్య 2,36,000కు అసాధారణంగా పెరిగింది. 1991 ముందు మనదేశంలో

డాలర్ బిలియనీర్లు ఒక్కరు కూడా లేరు. సంస్కరణల తర్వాత డాలర్ బిలియనీర్ల సంఖ్య (ఒక బిలియన్ డాలర్లు అంటే 6 వేల 500 కోట్ల రూపాయలకు పైబడిన ఆస్తులు కలిగిన వారు) 2009లో 52 మందికి చేరింది. వీరి సంపద 242.8 బిలియన్ డాలర్లు. 2014 నాటికి వీరి సంఖ్య 100కు పెరిగింది. వీరి మొత్తం ఆస్తుల విలువ 346 బిలియన్ డాలర్లు (20,76,000 కోట్ల రూపాయలు) ప్రపంచంలోని డాలర్ బిలియనీర్ల సంఖ్యలో భారతదేశం 6వ స్థానంలో ఉంది. ఆక్స్‌ఫామ్ వెల్లడించిన గణాంకాల ప్రకారం భారత్‌లో 10.9 శాతం మందిగా ఉన్న ధనికులు జిడిపిలో 48 శాతం సంపద కలిగి ఉన్నారు.

2014 మేలో ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపట్టాకా హిందు మతోన్మాదం, సామ్రాజ్యవాదం చెట్టాపట్టాలేసుకుని ఒకదానినొకటి బలోపేతం చేసుకుంటున్నాయి. భారతీయులందరూ భారత్ మాతాకీ జై అని నినాదాలు ఇవ్వాలంటున్న వ్యక్తులే మన దేశంలోని నావికా, వైమానిక స్థావరాలను అమెరికా సైన్యం ఉపయోగించుకునేందుకు వీలుకల్పిస్తూ ఒప్పందాలపై సంతకాలు చేశారు. అప్పుడు వారికి భారతమాత గుర్తుకురాలేదు. హిందుత్వ సిద్ధాంతం సామ్రాజ్యవాదానికి అనుకూలమైనది, పూర్తిగా సమర్థించేది, ప్రోత్సహించేది. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఫలితంగా పెట్రేగిపోతున్న హిందు మతోన్మాదం ప్రజల ఐక్యతను దెబ్బతీసే కుట్రలు చేస్తోంది. మన సమాజంలో సామాజికంగా అణిచివేతకు గురైన మహిళలు, దళితులు, మైనారిటీ ప్రజలు రెండు రకాలుగా దాడులను ఎదుర్కొంటున్నారు. ఒకటి అసమానతలు పెరిగిపోవడంతో సమాజంలో వెలివేయబడటం, రెండోది ఆర్‌ఆర్‌ఎస్ లాంటి బ్రాహ్మణవాద సంస్థల సంప్రదాయ, సామాజిక, మతతత్వ తీవ్రవాద దాడులకు లక్ష్యంగా మారారు.

దేశంలో సంపద పెరిగితే పేదరికం ఆటోమేటిక్‌గా (ట్రికిల్‌డౌన్) మటు మాయమవుతుందని సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఆర్థిక విధాన సిద్ధాంతవేత్తలు చెప్పేది ఎంత బూటకమో రెండున్నర దశాబ్దాల ప్రపంచీకరణ ఆర్థిక సంస్కరణల అనుభవమూ తెలియజేస్తోంది. ఎనిమిది శాతం వృద్ధి రేటుతో ఆర్థిక వ్యవస్థ బ్రహ్మాండంగా ఉందనుకున్నప్పుడు సైతం ఐరాస మానవాభివృద్ధి నివేదికలో భారత్ 126వ స్థానంలో ఉంది. ప్రపంచ ఆకలి సూచీలో 199వ స్థానానికి దిగజారింది. వ్యక్తిగత మరుగు దొడ్లు లేక మహిళలు బహిర్భూమికి వెళ్లే పరిస్థితి ప్రపంచంలో పది దేశాల్లో ఉంటే, అందులో భారత్ ఒకటిగా నిలిచింది. దేశానికి ఇంతకన్నా అవమానమేముంటుంది? జిడిపి వృద్ధి రేటు ఎంత పెరిగినా మానవాభివృద్ధిలో మార్పు లేనప్పుడు ఆ అభివృద్ధికి అర్థమేముంటుంది? పెరుగుతున్న అసమానతలను తొలగించాలంటే న్యాయంగా సంపద పంపిణీ జరిగేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. సంపద సృష్టించేది 99 శాతం మంది, ఆ సంపదను అనుభవించేది ఒక శాతం మంది. ఈ దురన్యాయాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలది.

2011 నాటికి దేశ జనాభా సుమారు 122 కోట్లు. అందులో గ్రామీణులు 73 శాతం (89.06కోట్లు). గ్రామాల్లో నెలకు అయిదు వేల రూపాయల లోపు ఆదాయంతో నెట్టుకొస్తున్నవారు 74 శాతం (65.9కోట్లు). దేశవ్యాప్తంగా పది వేల రూపాయల కన్నా తక్కువ ఆదాయంతో గుట్టుగా గడుపుతున్న కుటుంబాల సంఖ్య 92 శాతం (112.24కోట్లు). దేశంలో మొత్తం కుటుంబాలు 24.39 కోట్లు కాగా గ్రామీణ కుటుంబాలు 17.91 కోట్లు. వాటిలో 10.69 కోట్ల కుటుంబాలు ఏదో ఒక లేమితో ఉన్నాయి. మొదటి లేమి గ్రామీణ కుటుంబాల్లో దాదాపు 30 శాతానికి అంటే 5.37 కోట్ల కుటుంబాలకు సాగుభూమి లేదు. రెండవ లేమి విద్య. 23.5 శాతం కుటుంబాల్లో 25 ఏళ్ల వయసు పైబడిన వయోజన నిరక్షరాస్యులు సుమారు 4.21 కోట్లు ఉన్నారు. 89 కోట్ల గ్రామీణ జనాభాలో 36 శాతం నిరక్షరాస్యులు. గ్రామీణ అక్షరాస్యుల్లో ఐదవ వంతుకు పైగా ప్రాథమిక విద్య పూర్తి చేయలేదు. 5.4 శాతం మాత్రమే హైస్కూలు విద్య పూర్తి చేయగా, 3.4 శాతం మాత్రమే ఉన్నత విద్య పూర్తి చేశారు. మూడవ లేమి గృహవసతి. గ్రామాల్లో 94 శాతానికి సొంత ఇళ్లున్నాయి. అయితే 54 శాతానికున్నవి 1-2 గదుల నివాసాలు. 13.25 శాతం మంది ఒంటిగది కచ్చా ఇళ్లలో (మట్టిగోడలు, గడ్డి, పెంకులు వగైరా కప్పు) నివసిస్తున్నారు. నాల్గవ లేమి స్థిరమైన ఆదాయం లేకపోవటం. 51.14 శాతం శారీరక, క్యాజువల్ శ్రమపై ఆధారపడగా, 30.10 శాతం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. 9.68 శాతం కుటుంబాలకు మాత్రమే వేతన ఆదాయం ఉంది. వారిలో 5 శాతం ప్రభుత్వోద్యోగాలు, 1.11 శాతం ప్రభుత్వరంగ పరిశ్రమల్లో ఉద్యోగాలు, 3.57 శాతం ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్నారు. మొత్తంగా గ్రామాల్లో 10.69 కోట్ల కుటుంబాలు దారిద్ర్యంలో ఉన్నాయి.

'మేక్ ఇన్ ఇండియా' పేరుతో కార్పొరేట్లకు ప్రయోజనం కలిగించే రీతిలో మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 5 కోడ్‌లుగా మార్చాలనే కుట్ర చేస్తున్నది. ఇవి ఆమోదం పొందితే కార్మిక సంఘాలను పెట్టుకునే హక్కుకు, సమిష్టి బేరసారాల హక్కుకు తీవ్ర ముప్పు ఏర్పడనుంది. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటి సిఫారసులను కూడా పరిగణలోకి తీసుకోకుండా ఫ్యాక్టరీ చట్టానికి సవరణలు తెచ్చింది. దీంతో 40 మంది లోపు కార్మికులున్న సంస్థలేవీ ఇకమీదట ఫ్యాక్టరీలుగా పరిగణించబడవు. దేశంలోని 72 శాతం పరిశ్రమలు 40 మందిలోపు కార్మికులతో నడుస్తున్నాయి. అలాగే చిన్న పరిశ్రమల (ఉద్యోగ నియంత్రణ, సర్వీసు కండీషన్లు) చట్టానికి సవరణ తెచ్చి 14 ప్రాథమిక చట్టాలు వర్తించకుండా చేస్తున్నది. కాంట్రాక్టు లేబర్ రెగ్యులేషన్ అండ్ అబాలిషన్ చట్టానికి సవరణ తెచ్చి 50 మంది కంటే లోపు ఉన్న ఏ సంస్థ కానీ, కాంట్రాక్టర్‌గానీ, చట్ట ప్రయోజనాలు కల్పించే అవసరం లేకుండా సవరణ తెస్తున్నది. ఇప్పటికే అప్రెంటీస్ చట్టం సవరణ చేసింది. రోడ్ ట్రాన్స్‌పోర్ట్ భద్రత చట్టం పేరుతో రవాణా రంగాన్ని ప్రైవేట్ ఆపరేటర్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. దేశంలో కోట్లాది మంది అసంఘటిత రంగ కార్మికులకు ఏ కార్మిక చట్టాలు అమలు చేయటం లేదు.

భారత జిడిపిలో 4 శాతం ఖర్చు చేస్తే దేశంలోని ప్రజలందరికీ పింఛను ఇవ్వచ్చుననీ, ప్రాథమిక వైద్యసదుపాయాలు కల్పించవచ్చుననీ, ఉపాధి, శిశుమరణాల నివారణకోసం పథకాలు ప్రారంభించి ప్రజలకు సామాజిక భద్రత కల్పించవచ్చుననీ ఐక్యరాజ్యసమితికి చెందిన 2015 మానవాభివృద్ధి నివేదిక తెలిపింది. బుల్లెట్ రైళ్ల గురించీ, ప్రపంచ స్థాయి ఆధునిక నగరాలు, పట్టణాల నిర్మాణం గురించీ, ఇంటింటికీ ఇంటర్‌నెట్ గురించీ తెగ హైరానా పడిపోతున్న మన పాలకులు కేవలం 4 శాతం జిడిపి ఖర్చు చేసి పిల్లలకు పోషకాహారం, వైద్యం అందించే విషయం గురించి ఎందుకు ఆలోచించడం లేదు. ఐక్యరాజ్య సమితి అంచనాల ప్రకారం మన దేశంలో ప్రతి నిమిషానికి నలుగురు పిల్లలు, ఏటా 21 లక్షల మంది 5 ఏళ్లు నిండకుండానే మరణిస్తున్నారు. ప్రపంచంలోని పౌష్టికాహార లోపం గల పిల్లల్లో 30 శాతం మంది భారత్‌లోనే ఉన్నారు. గ్రామీణ భారతంలో సగం ఇళ్లకు మంచినీరు మరుగు వసతి లేదు.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ 2013 డిసెంబర్‌లో ఆర్థిక మంత్రిత్వ శాఖకు సమర్పించిన ఒక నివేదిక ప్రకారం మన జాతీయాదాయంలో అక్రమ వ్యవస్థ వాటా 75 శాతంగా ఉంది. మరో మాటలో చెప్పాలంటే ప్రతి సంవత్సరం 120 లక్షల కోట్ల రూపాయలు అక్రమ ఆర్థిక వ్యవస్థలోకి ప్రవహిస్తున్నాయి. దీనిమీద 25 శాతం పన్ను విధించి వసూలు చేయగలిగినా ప్రభుత్వం ప్రతి సంవత్సరం

పేదరికం తగ్గనిదే అభివృద్ధి అసాధ్యం

మోడీ ప్రభుత్వ పాలనా విధానం పేదలు మరింత పేదలుగా ధనికులు మరింత ధనికులుగా మారి పేదరికం మరింత పెరిగే అవకాశమే ఉందని అంటున్నారు **వి. హనుమంతరావు**

- పేదరికం తగ్గిపోతుంది – మన్‌మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు.
- ప్రణాళికా సంఘం ఏర్పాటు చేసిన టెండుల్కర్ కమిటీ ప్రకారం దేశంలో 37 శాతం ప్రజలున్నారు.
- కేంద్ర ప్రభుత్వం అధికారికంగా 27 శాతం మందే పేదరిక రేఖ కింద ఉన్నారు.
- అర్జున్‌సేన్ గుప్త కమిటీ 77 శాతం మంది సంపాదన సగటున రోజుకు 20 రూపాయలకన్నా తక్కువ ఆదాయంతో బతుకులు వెళ్లదీస్తున్నారు.
- ప్రముఖ ఆర్థిక శాస్త్రవేత్త ఎస్.ఎం. సక్సేనా దేశంలో 50 శాతం మంది పేదలే అన్నారు.
- ప్రపంచ బ్యాంకు లెక్క ప్రకారం 42 శాతం.
- ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు 77 శాతం అంటుంది.

ఎన్‌సిఎఆర్ అనే కేంద్ర పరిశోధనా సంస్థ 04-05 సంవత్సరంలో 30.5 శాతం మాత్రమే పేదలు.

మిలీనియం పథకం ప్రకారం 2015 నాటికి పేదరికాన్ని తగ్గించాలి. ఇవి కొన్ని నిర్వచనాలు మాత్రమే. లేదంటే ఇంకా బోలెడు నిర్వచనాలున్నాయి. మోడీ పదకోశంలో విదేశీ పెట్టుబడులు కార్పొరేట్ల నిర్వచనాలుంటాయి గాని పేదరికం నిర్వచనం ఉండదు. కొమ్ములు తిరిగిన ఆర్థిక శాస్త్రవేత్తలే స్వాతంత్రం వచ్చిన 66 సంవత్సరాల తర్వాత కూడా నిర్వచించలేకపోతున్నారు. పాపం మోడీ ఏం చేస్తారు? ఈ నిర్వచనం లేకుండా అభివృద్ధి సాధ్యం కాదు. అయినా పాలకులు అభివృద్ధి సాధించేస్తున్నాం అంటూ ఇల్లెక్కి బాకాలూదుతున్నారు.

నిర్వచనం లేకపోతేనేం, చూసే కళ్లుంటే పేదవాడెవరో స్పష్టంగా కనిపిస్తాడు. గ్రామాల్లో గుడిసెల్లో, పట్టణాల్లో మురికివాడల్లో పేవ్‌మెంట్ల మీద నిద్రించేవాళ్లు, ముష్టివాళ్లు ఇందుగలడందు లేడని పేదలు కనపడని చోటు లేదు. దైవ భక్తులను అడిగితే పూర్వ జన్మలో ఏం పాపం చేశాడో ఈ జన్మలో అనుభవిస్తున్నాడంటారు. ధనవంతులనడిగే ప్రశ్నలేదు. అలాంటప్పుడు లెక్క ఎందుకు అంటే ప్రభుత్వం పేదలంటే ఎవరో తెలియనిదే మేం ఎవరికి సాయం చేయాలి అని ఎదురు ప్రశ్న వేస్తుంది. కాంగ్రెస్ పాలించినన్నాళ్లూ పేదరికం గురించి కనీసం కమిటీల తర్వాత కమిటీలైనా వేసి ఆ పార్టీ పద్ధతిలో ఏదో ప్రయత్నమైన చేసింది. కాని మోడీ తలకాయనిండా విదేశీ పెట్టుబడులు, దేశీయ కార్పొరేట్ల గురించిన ఆలోచనలే. అంటే ఆ ఆలోచనలు ఫలిస్తే పేదరికం పోతుందా? మోడీ వద్ద, అంతకు ముందు కాంగ్రెస్ పాలకుల వద్దనే కార్పొరేట్ల సంపద లెక్కలు, విదేశాల నుంచి పెట్టుబడులెంత కావాలి అనే లెక్కలు మస్తుగా ఉన్నాయి. కాని పేదల లెక్కలు లేవు? ఎందుకు లేవని ఉపాధి భద్రతలేని 93 శాతం మంది అసంఘటిత కార్మికులున్నారని ప్రభుత్వ లెక్కలున్నాయి. జనాభా లెక్కల్లో ఒక హెక్టారులోపు రైతాంగం ఎంత మంది, వ్యవసాయ కార్మికులు ఎంతమంది లెక్కలున్నాయి. వాళ్ల ఊర్ల పేర్లు, వారిపేర్లు, వాళ్ల కుటుంబాల్లో సభ్యుల సంఖ్య అన్నీ ఉన్నాయి. రిజర్వు బ్యాంకు వద్ద కూడా ఎన్ని ఎకరాలున్నవాళ్లు ఎంత మంది ఉన్నారు, వారికిచ్చిన రుణం ఎంత అనే లెక్కలున్నాయి. ఈ లెక్కలన్నీ ప్రభుత్వం వద్దనే ఉండగా, కమిటీలు నియమించడం వెనుక పెట్టుబడిదారీ విధానాన్ని పెంచి, పోషించాలనే కుట్ర దాగి ఉంది. ఆ కుట్ర సాగనిచ్చినన్నాళ్లు పేదరికం దేశ ప్రజలను వెంటాడుతూనే ఉంటుంది. ఈ కుట్ర నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి దజన్ల దారిద్ర నిర్మూలన పథకాలు ప్రకటించి, ఈ పథకాలతో పేదరికం హాంఫట్ అయిపోతుందని ప్రకటిస్తూ వచ్చింది. మన పరిపాలనా వ్యవస్థ ఎంత 'సవ్యం'గా నడుస్తుందో మన అనుభవం గమనంలో ఉంచుకుంటే ఈ పథకాల ఫలితాలు ప్రజలకు ఎంత మేరకు అందాయో ఊహించవచ్చు.

ముప్పై లక్షల కోట్ల రూపాయలు సంపాదించగలుగుతుంది. ఇది కేంద్ర బడ్జెట్ మొత్తానికి ఒకటిన్నర రెట్లు. ఈ భారీ నిధులు వ్యవసాయాన్ని అభివృద్ధి చేయటానికి, పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు పెట్టడానికి, ఆరోగ్య, విద్యారంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టడానికి కావలసినదానికన్న ఎక్కువ. (మెయిన్ స్ట్రీమ్ వారపత్రిక ఫిబ్రవరి 29, 2016- కోబడ్ గాంధీ).

పాతికేళ్ల ఆర్థిక సంస్కరణలు వ్యాపార, పారిశ్రామిక వర్గాలకు అవకాశాలను సమకూర్చాయి. ఎగువ మధ్యతరగతి వారికి ఆర్థిక సమృద్ధినిచ్చాయి. సగటు మనిషిని అభివృద్ధికి ఆవలనే వదిలివేశాయి. ప్రతిఒక్కరూ లబ్ధి పొందేలా ఆర్థిక పురోగతిని సాధించే మార్గమేమిటో ప్రభుత్వానికి కానరావడం లేదు. మన పాలకులకు ప్రాధామ్యాలు ప్రజానుకూలంగా లేవు. పులిని చూసి నక్కవాత పెట్టుకున్నట్లు విదేశాలను చూసి మన ప్రాధామ్యాలు మార్చుకుంటే, మన సంపదలను తక్షణం అవసరమైన పేదరిక నిర్మూలన, విద్య, వైద్యం, పౌష్టికాహార సరఫరా, గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన వంటి వాటికి ఖర్చు చేయకుండా అనవసరమైన వాటికి ఖర్చు చేస్తే దేశం అభివృద్ధి కాదు సరికదా మరింత అధోగతిపాలవుతుంది. ప్రజలను దృష్టిలో పెట్టుకొని విస్తారమైన సామాన్య ప్రజల అవసరాలు పట్టించుకోకపోతే మన దేశం ఈ దుస్థితి నుండి బయటపడదు. కనుక ఈ సంస్కరణల రజతోత్సవం సమయంలో ఇవ్వదగిన పిలుపు ఏమంటే కొంతమందికి మేలు చేసి అత్యధికుల నోళ్లు కొట్టే ఈ ఆర్థిక నమూనాను భూస్థాపితం చేయడమే. అందుకు ప్రపంచీకరణ విధానాల వల్ల నిత్యం జీవితాలు దుర్భరంగా మారిపోతున్న కోట్లాది మంది ప్రజలకు ప్రత్యామ్నాయాలను చూపి, వారందరిని సంఘటిత పరచి విశాల ఐక్య ఉద్యమాన్ని నిర్మించినప్పుడు ప్రపంచీకరణ శక్తుల దోపిడీ పీడనల ఆట కట్టించడం అసాధ్యమేమికాదు.

(రచయిత ఉపాధ్యాయ నాయకులు, రాజనీతి శాస్త్ర విద్యార్థి) వీ

మన దేశాన్ని పోషిస్తున్న ప్రపంచ బ్యాంకే 'అనారోగ్యం, నిరుద్యోగం, ప్రకృతి వైపరీత్యాలు పేదలపై తీవ్ర ప్రభావం కలుగచేస్తున్నాయి. సూక్ష్మ రుణాలు తాత్కాలికంగా పేదలను ఆదుకున్నా పేదరికం నుంచి బయట పడవేయడం లేదు' అని అభిప్రాయం వ్యక్తం చేస్తూ పరిష్కారాన్ని కూడా సూచించింది. ప్రభుత్వం చేతకాని తనం ప్రపంచ బ్యాంక్ దాకా పాకిందన్నమాట. అదే ప్రపంచ బ్యాంకు 'అత్యున్నత స్థాయి నుంచి ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు ఫలితాలనివ్వలేదు. అట్టడుగు నుంచి దారిద్రాన్నెదుర్కొనే పథకాల ప్రకారం సామాజిక సంక్షేమ పథకాల ప్రకారం సామాజిక సంక్షేమ పథకాలు వ్యక్తికి సహాయపడేలా, ఆ వ్యక్తి ఆర్థిక పరిస్థితిని, ఉత్పత్తి శక్తిని పెంచడం ద్వారానే సాధ్యం' అని కూడా చెప్పింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయం అందచేసే పథకాలు ఆ పేదలకు అందడం లేదని, 15 శాతం కూడా వారికి దక్కడం లేదని రాజీవ్ గాంధీయే స్వయంగా అంగీకరించారు.

అభివృద్ధి సాధిస్తే పేదరికం తొలగిపోతుందా లేక పేదరికాన్ని అంతం చేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందా? నాయకులు మొదటి నినాదాన్నే ఇల్లెక్కి బాకాలూదుతుంటారు. కాని ఈ నినాదానికి ఎప్పుడో కాలం చెల్లింది. ఇందిరా గాంధీయే 'సామాజిక న్యాయంతో కూడిన అభివృద్ధి' అనే నినాదాన్నిచ్చింది. ఈ నినాదం సరైనదే. ఎందుచేతనంటే అభివృద్ధి సాధిస్తున్నాం కాని ఫలితాలు ప్రజలకు చేరడం లేదని అంగీకరించడమే. అలాంటి అభివృద్ధినెత్తినేసి కొట్టుకోనా? అలాంటి సామాజిక న్యాయాన్ని ఈనాటికి కూడా సాధించలేకపోతున్నాం. సమాజంలో అసమానతలు పెరిగిపోవడం, సంపద అతికొద్ది మంది చేతుల్లో పోగుపడడం ప్రభుత్వ విధానాల ఫలితాలు ఉద్దేశించిన వారికి దక్కకపోవడం చూస్తే పేదరికం ఎందుకు తగ్గలేదో తెలుస్తుంది. అభివృద్ధి జరిగింది (ప్రభుత్వం దృష్టిలో) కాని పేదరికం ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉండిపోయింది. స్థూల జాతీయాదాయం పెరుగుదలను చూపించి దేశం ఎలా అభివృద్ధి చెందిందో చూడండి అంటోంది ప్రభుత్వం. 1956 నుంచి పెరుగుతూనే ఉంది. కాని దానితో పాటు పేదరికం కూడా పెరుగుతూనే ఉంది. కాగా స్థూల జాతీయాదాయం పెరుగుదల అభివృద్ధికి సూచికనే కాదు. స్థూలాదాయం లెక్కవేసేటప్పుడు వ్యవసాయం, పరిశ్రమలు, సేవలతో పాటు సామాజిక సంక్షేమాన్ని కూడా చేర్చాలని ఆ మధ్య ఫ్రాన్స్ అధ్యక్షుడు సూచించారు. ఈ ఆదాయాల లెక్కల సర్వేలు చేసినప్పుడు గృహ యజమానిని నీవు నిన్న, గతవారం, గత నెలలో ఎం తిన్నావు, ఎంత ఖర్చు చేశావనే ప్రశ్నలు వేసి లెక్కలు తీస్తున్నారు. కాని ఉపాధి ఉందా, వాడుంటున్న ఇల్లు (గుడిసె) వాడి ఒంటిమీద బట్టలు, రోగాలకు చేసే ఖర్చు, పిల్లల చదువులకు ఖర్చులాంటి ప్రశ్నలు అడగకపోవడం చూస్తే ఆ లెక్కలెంత ప్రామాణికమైనవో అర్థం చేసుకోవచ్చు. ఆర్థిక శాస్త్రజ్ఞులు వేసే లెక్కలన్నీ ఏం తిన్నావు, ఎంత తిన్నావనే ప్రశ్నలకే పరిమితం. ఇల్లు, వాకిలి, విద్య, వైద్యం, ఇతర ఖర్చులన్నీ ఉంటాయి కదా. ఆ లెక్కలు కూడా తీసి పేదరికం అంచనా వేయాలి కదా. అదే పేదరికానికి అసలు సిసలు అంచనా అవుతుంది.

అలాంటి నిర్వచనం చేస్తే, ఆ ప్రకారం సహాయం అందచేయాలంటే, ప్రభుత్వం ఇల్లు గుల్లయిపోదా అని ప్రభుత్వాన్ని వెనకేసుకునేవారు ప్రశ్నించవచ్చు. దీనికి జవాబు చాలా సింపులే. ఉదాహరణకు ప్రభుత్వ ఆదాయం వంద రూపాయలను వంద మందికి పంచితే తలోరూపాయి వస్తుంది. కాని ప్రభుత్వం 90 మందికి 30 రూపాయలు, 10 మందికి 70 రూపాయలు పంచితే అది అసమానతలకు దారితీస్తుంది. ప్రస్తుతం దేశంలో జరుగుతున్నదదే.

ప్రభుత్వ గణాంకాల ప్రకారమే సస్య విప్లవం పుణ్యమా అంటూ 1980వ దశకంలో వ్యవసాయం కాస్త పచ్చగా ఉండడం, అది స్థూల జాతీయాదాయం పెరుగుదలకు తోడ్పడి దారిద్రం కాస్త తగ్గుదల చూపింది. ఆ దశ నుంచి 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టడంతో 1993 – 94లో పేదరిక రేఖ 34 శాతం నుంచి 1999 –2000 నాటికి 26 శాతానికి పడిపోయిందని లెక్క చూపించి చూశారా సంస్కరణలు మంచి ఫలితాలిచ్చాయో అని ప్రభుత్వం తన వీపు తానే చరుచుకొంది. కాని ఈ లెక్కలు తప్పుడు లెక్కలని ప్రణాళికా సంఘమే నియమించిన అర్జున్‌సేన్ గుప్త కమిటీ దేశంలో సగటున 77 శాతం మంది రోజుకు ఇరవై రూపాయలు సంపాదిస్తున్నారని ప్రకటించడంతో ప్రభుత్వం గాలి బుడగ పేలిపోయింది. ఆ తర్వాతనే ప్రధాని ఇన్‌క్లుసివ్ గ్రోత్ అని నినాదం ఇచ్చారంటే దానర్థం పేదలకు అభివృద్ధి పథాకాల ఫలితాలు అందడం లేదని అంగీకరించడమే కదా.

ఇప్పుడు మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ శాతం ఎంత ఉందో తెలియడానికి లెక్కలు తీస్తేగా? లెక్కలు తీయనవసరం లేకుండానే దేశ ప్రజలు సృష్టిస్తున్న సంపద కొద్ది మంది మిలియనీర్లు, బిలియనీర్ల జేబుల్లోకి పోతోందో, గణాంకాలు పత్రికల్లో ఆరారా వస్తూనే ఉన్నాయి. ఈ కారణంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న వారి సంఖ్య కూడా పెరగడం చూస్తే అభివృద్ధి చెందుతున్నది దేశం కాదు, పేదరికం అని స్పష్టం అవుతూనే ఉంది.

పోషకాహార విలువలు లేని ప్రజలు అత్యధికులు 287 మిలియన్ల మంది అడల్ట్ నిరక్షరాస్యులున్నది భారతదేశమేనని 2013/14 యునెస్కో గ్లోబల్ మానిటరింగ్ నివేదిక ప్రకటించింది. పేదరికం యువతపై చెడు ప్రభావం చూపెడుతుందని న్యూయార్క్ టైమ్స్ హెచ్చరించింది. దేశంలో యువతీ, యులకుల ఆత్మహత్యలు, మానభంగాలు మితి మీరుతున్న మాదక ద్రవ్యాల అమ్మకాలపై హెచ్చరికకు ప్రత్యక్ష తార్కాణం. ఐక్యరాజ్య సమితి మిలీనియం డెవలప్‌మెంట్ గోల్స్‌ను చేరుకోవడంలో (పేదరికాన్ని తగ్గించడం ఈ లక్ష్యాల్లో ఒకటి) భారతదేశం వైఫల్యం చెందిందని ఆ మధ్య ప్రభుత్వమే అంగీకరించింది.

ఢిల్లీలోని నేషనల్ లా విశ్వ విద్యాలయం విడుదల చేసిన అధ్యయనం ప్రకారం (ఉరిశిక్ష, మరణ దండన ఖైదీలతో మాట్లాడిన అనంతం) పేదరికం, నిరక్షరాస్యత, సామాజికంగా బలహీనులైనవారే ఘోర నేరాలకు పాల్పడుతున్నారని తేలింది. ఆంస్టర్‌డాంలో సోషల్ సైన్స్ రీసర్చ్ ప్రొఫెసర్ జాన్ బ్రెమాన్ 1962లో తిరిగి 2014లో గుజరాత్‌లో పరిశోధన ఫలితాలను పుస్తక రూపంలో తీసుకొని వచ్చారు. భారతదేశంలో ప్రస్తుతం వేగంగా తయారవుతున్నది (మేడ్ ఇన్ ఇండియా) పేదరికం అని అన్నారు. ఆయన ఉపయోగించిన మాట 'పేదరికం' కాదు 'పౌపరిజమ్' మన దేశంలో పాకిస్తాన్ నుంచి ఎదుర్కొంటున్న హింసాత్మక ఘటనల్లో పాల్గొంటున్నవారు పాఠశాలల్లో డ్రాపవుట్స్, డ్రగ్స్‌కు బానిసలైనవారే, క్రిమినల్ చర్యలకు అలవాటు పడిన బాలురు అని ఫిబ్రవరి 2016 'హిందూ' పత్రికలో జోసి జోసేఫ్ అనే వ్యాసకర్త అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రజలకు అందని సబ్సిడీలను రద్దు చేయడం మంచిదని మరో అభిప్రాయం. అపుడు కాంగ్రెస్, ఇపుడు బిజెపి ధరలను అదుపు చేయడంలో ఘోర వైఫల్యం చెందాయి. అసలే పేదలు, వారిమీద ధరల పెరుగుదల ప్రభావం అటువంటివారు బతికి ఉండడమే అభివృద్ధి పెట్టుబడిదారీ విధానం ఉన్నన్నినాళ్లు పేదరికం సహజీవనం చేస్తుంది. అభివృద్ధి ఫలితాలు వారికందవు.

(రచయిత వీక్షణం వ్యవస్థాపక సంపాదకులు) వీ

ఏడో వేతన సంఘం సిఫారసులు

ఉద్యోగ వేతన సంఘం సిఫారసులు రోజువారీగా పెరుగుతున్న ధరలకు అనుకూలంగా లేవనీ, ప్రపంచ బ్యాంక్ ఆదేశాల మేరకు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పేరుతో ప్రభుత్వ ఉద్యోగాల్లో కోత విధిస్తున్నాయనీ అంటున్నారు **సంతోష్**

2014 ఎన్నికలకు ముందు మన్మోహన్‌సింగ్ (యుపిఎ) ప్రభుత్వం జస్టిస్ ఎ.కె.మాథుర్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల సవరణలకు సంబంధించిన సిఫార్సులు చేయడానికి 7వ వేతన సంఘాన్ని నియమించింది. ఏడో వేతన సంఘం చైర్మన్ జస్టిస్ ఎ.కె మాథుర్ 900 పేజీల నివేదికను 2015 నవంబర్ 19న కేంద్ర ప్రభుత్వ ఆర్థికశాఖామాత్యులు అరుణ్‌జైట్లీకి అందజేశారు. వేతన సంఘం చేసే సిఫార్సులన్నిటినీ ప్రభుత్వం ఆమోదించాలని ఏమీలేదు. మార్పులు చేర్పులు చేసే అవకాశం ప్రభుత్వానికి ఉంటుంది. అదే సమయంలో ఉద్యోగులు, కార్మికులు ప్రభుత్వాన్ని ప్రభావితం చేసే ఉద్యమ శక్తిపై కూడ వేతనాల పెరుగుదల ఆధారపడి ఉంటుంది. గతేడాది నవంబర్‌లో ఎకె మాథుర్ చేసినా సిఫార్సులను ఉద్యోగ, కార్మిక సంఘాలు నిర్ద్వందంగా వ్యతిరేకించాయి. సమ్మెకు పిలుపునిచ్చి అసంతృప్తిని తెలియజేశాయి. కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కార్మిక సంఘాలతో భేటి అయి వారి డిమాండ్లు పరిశీలిస్తామన్నారు. ఫలితంగా సమ్మెను వాయిదా వేశారు. మాథుర్ సిఫార్సుల్లో ఏలాంటి మార్పులు చేయకుండానే మంత్రివర్గం జూలై 26న మక్కీకి మక్కీ ఆమోదముద్రవేసి, ఇది చారిత్రక నిర్ణయమంటోంది. కోటి కుటుంబాలను సంతోషపరిచామని సంబరపడుతుంది మోడీ సర్కారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జాతీయ సంప్రదింపు యంత్రాంగం (జెసిఎం) ఉద్యోగుల, కార్మికుల ఉమ్మడి కోర్కెల పత్రాన్ని 7వ వేతన సంఘానికి 2014 మేలో అందజేసింది. 2014 జనవరి నాటికి ఉన్న నిత్యావసరాల వస్తువుల ధరలు, ఇతర అవసరాలను గుర్తించి కనీసవేతనం 26 వేలు ఉండాలని కోరగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆకాంక్షలకు భిన్నంగా కనీస వేతనం 18 వేలుగా నిర్ణయించింది. వార్షిక ఇంక్రిమెంట్లను 3 నుంచి 5 శాతం పెంచటానికి నిరాకరించింది. జనవరి 2004 తరువాత ఉద్యోగంలో చేరిన వారికి బలవంతంగా రుద్దిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలన్న కోరికను నిరాకరించింది. ఇంటి అద్దె అలవెన్స్‌ను ప్రస్తుతం ఉన్న 30,20,10 శాతాన్ని 24,16,8 శాతానికి తగ్గించింది. కింది స్థాయి ఉద్యోగికి రు. 18 వేల వేతనం నిర్ణయించి కార్యదర్శి స్థాయి ఉద్యోగికి రు. 2,25,000 వేతనం ఉండాలని నిర్ణయించడం ద్వారా ఈ వ్యత్యాసాన్ని మరింత పెంచింది. కనీస వేతన నిర్ణయంలో 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ నిర్ణయించిన డాక్టర్ ఆక్ర్యాయిడ్ ఫార్ములాను తిరస్కరించి, ఈ సూత్రానికి కొత్త భాష్యం చెప్పింది. 4,5,6వ వేతన సంఘాలు ఇచ్చిన పెంపుదల 40 శాతం నుండి 14కి తగ్గించాలని 7వ వేతన సంఘం సిఫార్సు చేయడంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు అసంతృప్తితో ఉన్నారు.

గత దశాబ్ద కాలంలో జిడిపి ఎంతో పెరిగింది. అదే కాలంలో నిత్యావసరాలు సహా సమస్త వస్తువుల ధరలూ కొన్ని వందల రెట్లు పెరిగాయి. వాటితో పోల్చితే సగటున ఉద్యోగుల వేతనాలు, భత్యాలు కలిపి 23.55 శాతం పెంచడం భారీ ఊరట ఏమీ కాదు. వాస్తవానికి ఈ పెంపుదలతో ఉద్యోగుల స్థూల వేతనం పెరిగేది 14.2 శాతం మాత్రమే. కింది స్థాయి ఉద్యోగుల చేతికొచ్చే వేతనంలో పెరుగుదల కేవలం 7.4 శాతం మాత్రమే. పైగా ఇప్పటికే ఇంక్రిమెంట్లు, భత్యాల రూపంలో పెరిగిన వేతనాలతో లెక్కిస్తే అదనంగా ఉద్యోగుల చేతికొచ్చేది నామమాత్రమే. గడచిన 70 ఏండ్లల్లో అత్యల్ప పెంపు ఇదే. జూనియర్ స్థాయి ఉద్యోగులు, పింఛనుదారులకు మూలవేతనంలో 14.27శాతం పెంపును 7వ వేతనం సంఘం సిఫారసు చేయగా కేంద్రం ఆమోదించింది.

7వ వేతన సంఘం సిఫార్సుల అమలు వలన ప్రభుత్వ ఖజానాపై అదనంగా రు. 1.02 లక్షల కోట్ల భారం పడుతున్నమాట నిజమే. కానీ ఉద్యోగుల వేతనాలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయనడం ఎంతమాత్రం నిజం కాదు. 5వ వేతనం సంఘం వలన రు. 17 వేల కోట్లు, 6వ వేతనం సంఘం వలన రు. 40 వేల కోట్లు ఖజానాపై భారం పడగా ఈసారి రు. 1.02 లక్షల కోట్ల భారం మోయాల్సి వస్తోందంటోంది. వేతన సంఘం సిఫారసులతో జీతాల పెంపుదల వల్ల రు. 39.100 కోట్లు, భత్యాల పెంపుదల వల్ల రు. 29,300 కోట్లు, ఫించన్లకు రు. 33,700 కోట్లు అధనంగా చెల్లించాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వంపై పడే అదనపు భారాన్ని 2016-17 వార్షిక బడ్జెట్ నుంచి రు. 73,650 కోట్లు, రైల్వే బడ్జెట్ నుంచి రు. 24.325 కోట్లు వ్యయం చేస్తారు. కేంద్ర సర్కారు కొంతకాలంగా కేంద్ర ఉద్యోగులకు జిడిపిలో వేతనాలు, అలవెన్సులు, పెన్షన్ (పిఎపి)లకు చేస్తున్న వ్యయం 2.8 శాతం మాత్రమే. 2008లో 6వ వేతన సంఘం అదనపు భారం అప్పటి జాతీయ స్థూలోత్పత్తి (జిడిపి)లో 0.77శాతం కాగా పదేళ్ల తర్వాత మోడీ సర్కారు అమలుచేస్తున్న 7వ వేతన సంఘం అదనపు భారం జిడిపిలో 0.65 శాతమే. గతం కంటే కూడా జిడిపిలో వేతనాల ఖర్చు తగ్గించుకొని ఉద్యోగులకు పెద్దపీట వేశామనడం ఆత్మవంచన తప్ప మరోటి కాదు.

పదవీ విరమణ పొందిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ఇక కనిష్టంగా రు. తొమ్మిదివేల ఫించన్‌ను అందుకోనున్నారు. ప్రస్తుతం అది రు. 3500 ఉండగా.. ఏడో వేతన సంఘం సిఫార్సుల అమలు వల్ల కేంద్ర ప్రభుత్వ పింఛనుదారులైన దాదాపు 58 లక్షల మందికి దీనివల్ల ప్రయోజనం కలుగుతుంది. గ్రాట్యుటీపై పరిమితిని రు. 10 లక్షల నుంచి రు. 20 లక్షలకు పెంచారు. కరవు భత్యం 50 శాతం మేర పెరిగినప్పుడల్లా గ్రాట్యుటీపై పరిమితిని 25 శాతం మేర పెంచాలని సూచించింది. గరిష్ట పింఛను మొత్తాన్ని 50 శాతం మేర పెంచి రు. 1.25 లక్షలుగా నిర్ధారించారు. పౌర, రక్షణ బలగాలకు చెందిన సిబ్బంది

మరణించినప్పుడు వారి బంధువులకు ఏక మొత్తంగా ఇచ్చే పరిహారాన్ని 10 లక్షల నుంచి 20 లక్షలకు పెంచారు. విధి నిర్వహణలో ఉన్నప్పుడు జరిగిన ప్రమాదాల వల్ల, సంఘ వ్యతిరేక శక్తులు తదితరుల చర్యల వల్ల తలెత్తే హింసలో మరణించినప్పుడు రు. 25 లక్షల పరిహారం ఇస్తారు. అది ప్రస్తుతం రు. 10 లక్షలుగా ఉంది. సరిహద్దుల్లో ఘర్షణలు, సాయుధ మూకల, సముద్ర దొంగలపై చర్య తీసుకునే క్రమంలోను మరియు విపత్తులు, నిర్దేశిత ఎత్తయిన ప్రదేశాల్లోను, మారుమూల ఉండే సరిహద్దు శిబిరాల్లో విధులు నిర్వర్తిస్తూ ప్రకృతి విపత్తులు, ప్రతికూల వాతావరణ కారణంగా మరణిస్తే ఇచ్చే పరిహారాన్ని రు. 15 లక్షల నుంచి రు. 35 లక్షలకు పెంచారు. యుద్ధం, యుద్ధం లాంటి పరిస్థితుల్లో శత్రువు చర్య వల్ల ప్రభుత్వ ఉద్యోగులు మరణిస్తే ఇచ్చే పరిహారాన్ని రు. 20 లక్షల నుంచి రు. 45 లక్షలకు పెంచారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రస్తుతం రు. 7.5 లక్షల వరకు గృహ రుణాలు తీసుకునేందుకు వీలుంది. ఈ పరిమితి రు. 25 లక్షలకు పెంచాలని వేతన సంఘం చేసిన సిఫారసులకు ఆమోదం లభించింది. దీనివల్ల ఐరన్, సిమెంట్ పరిశ్రమకు మార్కెటు పెరుగుతుంది. ఉద్యోగుల భద్రతకు సంబంధించిన గ్రూప్ ఇన్సూరెన్స్ కోసం వారి స్థాయిని బట్టి వేతనంలో రు. 1,500 నుంచి రు.5,000 వరకు కోత పెట్టాలన్న ప్రతిపాదనను పక్కన పెట్టారు. ఏటా ఇస్తున్న 3 శాతం ఇంక్రిమెంట్‌ను యథాతథంగా ఉంచారు. వైద్య చికిత్స కోసం ఇచ్చే వడ్డీలేని అడ్వాన్సులు, ట్రావెల్ అలవెన్స్ యథావిధిగా కొనసాగుతాయి. ఇతర వడ్డీ లేని అడ్వాన్సులను రద్దు చేశారు. ఉద్యోగుల స్థాయిని ప్రస్తుతం గ్రేడ్ పే ఆధారంగా నిర్ణయిస్తున్నారు. ఇకపై పే మ్యాట్రిక్స్ ఆధారంగా నిర్ణయిస్తారు. ఈ పద్ధతి సీనియర్ ఉద్యోగులకు ఏమంత ప్రయోజనకరం కాదు.

2016, జనవరి1 నుంచి ఈ పెంపు వర్తిస్తుంది. ఇప్పటి వరకు ఇంక్రిమెంట్‌ను ఏటా జూలై 1న మాత్రమే ఇస్తుండగా ఇక నుంచి ఈ తేదీతో పాటు జనవరి1న కూడా చేర్చారు. ఉద్యోగ నియామక తేదీని, పదోన్నతిని, ఆర్థిక ఉన్నతిని అనుసరించి ఈ తేదీల్లో ఏదో ఒక తేదీన మాత్రమే ఉద్యోగులు వార్షిక ఇంక్రిమెంట్‌ను పొందడానికి అర్హులని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. ఉద్యోగులు ప్రస్తుతం పొందుతున్న 193 భత్యాల్లో 53 భత్యాలను రద్దు చేయాలని, మిగిలిన పలు భత్యాలను హేతుబద్ధీకరించాలని వేతన సంఘం సిఫార్సు చేసింది. "భత్యాలపై తుది నిర్ణయం తీసుకునేంత వరకు అన్ని భత్యాల చెల్లింపు ప్రస్తుత చెల్లింపు పద్ధతిలో, ప్రస్తుత రేట్ల ప్రకారం కొనసాగుతుంది. 2016, జనవరి 1 నుంచి వర్తించేలా జీతభత్యాలను సవరించని పక్షంలో ఏ విధంగా భత్యాలుంటాయో ఆ విధంగానే ఉంటాయి" అని నోటిఫికేషన్ పేర్కొంది. కరువు భత్యం మినహా మిగిలిన భత్యాలపై సిఫార్సులను పరిశీలించడానికి ఆర్థిక శాఖ కార్యదర్శి నేతృత్వంలో ఏర్పరచిన కమిటీలో వ్యవసాయశాఖ, హోంశాఖ, రక్షణశాఖ, ఆరోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ నాలుగు నెలలలోపు తన నివేదికను అందజేస్తుంది.

ఏడో వేతన సవరణ సంఘం సిఫార్సుల అమలు వల్ల 2016-17లో జిడిపిలో జీతభత్యాలు, పింఛన్లు (పిఏపి)ల శాతం 0.65 మేర పెరుగుతుందని ఆ సంఘం అంచనా వేసిందని, ఈ సిఫార్సుల అమలుతో పడే మొత్తం ప్రభావం ఆరో వేతన సవరణ సంఘం సిఫార్సుల అమలు ప్రభావం కన్నా తక్కువని ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ.. రాజ్యసభలో ఒక ప్రశ్నకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో పేర్కొన్నారు. కరవు భత్యాన్ని లెక్కగట్టేందుకు ప్రస్తుతం అనుసరిస్తున్న సూత్రాన్ని, పద్ధతిని కొనసాగించాలన్న వేతన సంఘం సిఫార్సును ఆమోదించింది. "కరువు భత్యం లెక్కింపునకు తీసుకుంటున్న ఆధారం. సవరించిన చెల్లింపు విధానం అమల్లోకి వచ్చాక తదనుగుణంగా మారుతుంది. 2016, జనవరి 1 నాటికి ఉన్న సగటు సూచీని బట్టి కరువు భత్యాన్ని లెక్కగడతారు". అని నోటిఫికేషన్ పేర్కొంది. వివిధ రంగాల్లోని నియంత్రణ సంస్థల చైర్‌పర్సన్లకు నెలకు రు. 4.5 లక్షలను ఏకమొత్తం చెల్లింపుగా నోటిఫికేషన్ నిర్ణయించింది.

కేబినెట్ సెక్రటరీ జీతం రు.90 వేల నుంచి రు. 2.25 లక్షలకు పెంచామంటోంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు 47 లక్షల మందిలో కేబినెట్ సెక్రటరీ ర్యాంక్ వారిని వేళ్లపై లెక్కించవచ్చు. క్లాస్-1 ఆఫీసర్ల ప్రారంభ జీతం ఇక రు. 56,100 కాగా ఆ స్థాయి అధికారుల సంఖ్య పరిమితమే. లక్షలాదిగా ఉన్న ఉద్యోగుల జీతాలు పెరిగేది అంతంతమాత్రమే. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త వేతనాల వలన కనీస, అత్యధిక వేతనాలు తీసుకునే వారి మధ్య అసమానతలు భారీగా చోటు చేసుకోనున్నాయి. పిఏపి-జిడిపి మధ్య సహేతుకమైన నిష్పత్తి ఉండేలా తమ సిఫారసులున్నాయని ఏడవ పే కమీషన్ పేర్కొంది. భవిష్యత్‌లో ఈ నిష్పత్తి క్షీణించే అవకాశముంది. ద్రవ్యోల్బణం వృద్ధి రేటు కంటే జిడిపి వృద్ధి ఎక్కువగా ఉంటుందని భావిస్తుండటమే దీనికి కారణం. 2014-15 లెక్కల ప్రకారం మొత్తం కేంద్ర బడ్జెట్‌లో 7.8 శాతాన్ని జీతాలు, పెన్షన్లపై వ్యయం చేయగా, అందులో 4.6 శాతం పెన్షనర్లకు కేటాయించారు. వీటి అమలువల్ల పెరిగే జీతాల కారణంగా వ్యయం కూడా పెరుగుతుందని ఆర్థిక సర్వే పేర్కొంది. ఇది వినియోగానికి ఊతమిస్తుందని పేర్కొంది. అలాగే భారీ పెంపును సిఫారసు చేసిన ఆరవ పే కమిషన్ అనుభవం దృష్ట్యా.. ఏడవ పే కమిషన్ ధరలను అస్థిరపరచడం గానీ, ద్రవ్యోల్బణం పెంచడంగానీ చేయకూడదని సూచించింది.

ప్రస్తుతం దేశంలో మొత్తంగా 47 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ సిబ్బంది, 52 లక్షల మంది పింఛన్‌దార్లు ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. గత వేతన సంఘం సిఫార్సుల నాటికి కేంద్ర సిబ్బంది సంఖ్య 55 లక్షలు. అంటే రిటైరవుతున్న సిబ్బందికి సమానంగా కొత్త కొలువులు ఉండటం లేదన్నది వాస్తవం. కంప్యూటరీకరణ పెరిగింది గనుక భారీఎత్తున ఉద్యోగులు ఉండనవసరం లేదన్న వాదన ఒకటుంది. అయితే అందులో నిజం లేదు. అమెరికాలో ప్రతి లక్ష మంది పౌరులకు 7,681 మంది సిబ్బంది ఉంటే... మన దేశంలో అది 1,622 మాత్రమే. ప్రభుత్వోద్యోగాల సంఖ్య గతంతో పోలిస్తే రాను రాను తగ్గుతున్నది. రిక్రూట్‌మెంట్ తరచుగా జరుగుతున్నదేమైనా ఉందంటే అది పోలీసు విభాగమే. సంఘటిత రంగంలో 2002లో 8.5 శాతం మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఉండేవారు. 15 ఏళ్లలో ఈ రంగంలో ఉద్యోగుల సంఖ్య తగ్గుతూ ఏడు శాతానికి వస్తోంది. ఆర్థిక సర్వే నివేదిక ప్రకారం... 2006-14 మధ్య కాలంలో అన్ని మంత్రిత్వ శాఖలలో (హోంశాఖ మినహా) ఉద్యోగుల సంఖ్య తగ్గుతూ వస్తోంది. ఏడవ పే కమిషన్ నివేదిక ప్రకారం 52 లక్షల మంది పెన్షనర్లలో 46.5 శాతం మంది రక్షణ శాఖ ఉద్యోగులు, కేంద్ర ప్రభుత్వ ఇతర ఉద్యోగులతో పోలిస్తే రక్షణ శాఖ ఉద్యోగులు త్వరగా ఉద్యోగ విరమణ చేయడం వల్లే వారి

సంఖ్య ఎక్కువగా ఉంటుంది. వీరి తరువాత 26.5 శాతంతో రైల్వే రెండవ స్థానంలో ఉంటుంది.

ఏడవ పే కమీషన్ ప్రకారం కేంద్ర ప్రభుత్వ కింది స్థాయి ఉద్యోగుల జీతాలు ప్రైవేటు రంగంతో పోలిస్తే ఎక్కువగా ఉన్నాయి. వీరంతా గ్రూప్ 'సి' కేటగిరిలోకి వస్తారు. మొత్తం ఉద్యోగులలో వీరు 88.7 శాతం ఉన్నారు. ప్రభుత్వంలో ఆఖరు ర్యాంకునకు చెందిన ఉద్యోగి జీతం నెలకు రు. 22,579 ఉంటుండగా, ప్రైవేటు రంగంలో రు. 9,000 ఉంటుంది. అయితే ప్రభుత్వంలో ఉన్నతస్థాయి ఉద్యోగుల జీతాలను ప్రైవేటు రంగంతో పోల్చే పరిస్థితి లేదని పే కమీషన్ పేర్కొంది. ఇలాంటి గ్రూప్ 'ఎ' ఉద్యోగులు 2.8 శాతం ఉన్నారు. ఈ దృష్ట్యా సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్‌లో ఉద్యోగుల జీతాలను హేతుబద్ధీకరిండంలో భాగంగా కాస్త గట్టిగానే పెంచింది. ప్రైవేటు రంగంతో పోలిస్తే మాత్రం ఇది తక్కువేనని చెప్పాలి. సెబీ, ట్రాయ్, విద్యుత్ నియంత్రణ మండలి, తదితర నియంత్రణ సంస్థల అధిపతుల వేతనాన్ని నెలకు రు. 4.5 లక్షలుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. సభ్యుల వేతనం రు. 4 లక్షలు. డిఏ యాభై శాతానికి చేరినప్పుడు వేతనంలో మరో 25 శాతం పెంపు ఉంటుంది. ఇతర సౌకర్యాలు సదరు నియంత్రణ సంస్థలు కల్పిస్తాయి. రిజర్వు బ్యాంకుకు ఈ వేతనాలు వర్తించవు. ఏడో వేతనం సవరణ సంఘం సిఫార్సుల వల్ల ఎవరికైనా వ్యక్తిగతంగా, కేడర్ పరంగా నష్టం జరిగితే దాన్ని పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వ పొరపాట్ల (ఎనామలీస్) సవరణకు కమిటీని వేయనుంది. సిబ్బంది శాఖ అఖిల భారత సర్వీసు ఉద్యోగుల వేతనాల్లో పొరపాట్లను సవరిస్తుంది. ఇతర సిబ్బంది వ్యవహారాలను కమిటీ చూస్తుంది.

ఇకనుంచి అంచనాల మేరకు పనితీరు లేని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఏటా ఇచ్చే ఇంక్రిమెంట్ ఉండబోదు. 'బహుబాగు' పనితీరు కనబరచిన ఉద్యోగులకే పదోన్నతి లేదా తదుపరి గ్రేడ్ వేతనానికి అర్హత ఉంటుంది. ఇరవయ్యేళ్ల సర్వీసు వరకు ఆ రెండింటిలో ఏ ఒక్కటి (పదోన్నతి/తదుపరి గ్రేడ్ వేతనం) అందుకోని వారికి ఏటా ఇచ్చే ఇంక్రిమెంట్లు అసలే ఉండబోవు. ఏడో వేతన సంఘం అమలుకు జారీ చేసిన నోటిఫికేషన్‌లో ఆర్థిక శాఖ ఈ విషయాల్ని పేర్కొంది. పది, ఇరవై, ముప్పయి ఏళ్లకు పదోన్నతులు రాకున్నా బహుబాగు పనితీరు ఉంటే తదుపరి గ్రేడె వేతనం ఇచ్చే విధానం యధావిధిగా అమల్లో ఉంటుంది. 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ నిబంధన వర్తిస్తుంది.

వేతన పెరుగుదల ఎంతవరకు మన ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనకరం అన్న విషయమై ఎన్నో వ్యాఖ్యలు వినబడుతున్నాయి. వేతనాల పెరుగుదల వల్ల ద్రవ్యోల్బణం 1 నుంచి 1.5 శాతం మేరకు పెరిగే అవకాశముందని కొందరి ఆర్థికవేత్తల అంచనా. పెరిగిన వేతనాలతో వినియోగం పెరుగుతుందని కంపెనీలు పెద్ద ఆశలే పెట్టుకున్నాయి. క్లాస్ వన్, క్లాస్ టు ఉద్యోగులు కార్లు, ద్విచక్ర వాహనాలు, ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాలు కొంటారని తయారీసంస్థలు తమ ఉత్పత్తులకు గిరాకి లభిస్తుందని ఆశగా ఉన్నాయి. ప్రభుత్వంపై లక్ష కోట్ల రూపాయలు అధనంగా భారం పడినా అందులోంచి 20 శాతం ఆదాయపన్ను రూపేణా తిరిగి ప్రభుత్వ ఖజానాకే చేరుతుంది. మొత్తం మీద జీతభత్యాలు పెరిగినా ఫలితంగా వస్తుసేవలకు గిరాకి పెరుగుతుందని మార్కెట్ వర్గాలు స్వాగతిస్తున్నాయి. వేతనాల పెంపు వల్ల తుదకు ప్రయోజనం పొందేది వాణిజ్య, పరిశ్రమల వారే. నిజానికి ఉద్యోగులు ద్రవ్యోల్బణం వలన నిజ వేతనాలు కోల్పోతారు. వేతనాల పెరుగుదల 80 శాతంగా ఉన్న క్లాసు త్రీ, క్లాసు ఫోర్ వారికి ఒరుగ బెట్టేదేమిలేదు. అధిక వేతనాలు పొందే వారికే అధిక లాభం చేకూరుతుంది. వేతనాలు పెరుగుదలతో బాటు ధరలు కూడ పెరుగుతాయి కాబట్టి సామాన్యులు, నాల్గవ తరగతి ఉద్యోగులు, అసంఘటితరంగ శ్రామికులు, కాంట్రాక్టు, క్యాజువల్ ఉద్యోగులు మాత్రం సమిధలు కాక తప్పదు. దేశ జనాభాలో 60 కోట్లకు పైగా పేదరికంలో ఉండగా ఉద్యోగుల వేతనాలు ఇంతగా పెంచాలా! అన్న ప్రశ్న సామాజిక కార్యకర్తలు వేస్తున్నారు.


1991లో మన దేశంలో నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాల పేరుతో సామ్రాజ్యవాద ప్రపంచీకరణ విధానాలు అమలులోకి వచ్చాకా 1996 జనవరి నుండి 5వ వేతన సంఘం సిఫార్సు అమల్లోకి వచ్చింది. అప్పటి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య 50లక్షల నుండి నేడు రెగ్యులర్ స్కేలుపై పనిచేసేవారు 33 లక్షలుగా మిగిలారు. ఐదవ వేతన సంఘం చేసిన సిఫారసు ప్రకారం ప్రతి యేటా 3 శాతం ఉద్యోగుల సంఖ్య తగ్గించాల్సి ఉంది. దానిని పూర్తిగా పాటించడం మూలంగానే దరిదాపు 20 లక్షల రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య తగ్గింది. వీరి స్థానంలో క్యాజువల్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ మొదలగు పేర్లతో దరిదాపు 15 లక్షల మంది సంవత్సరాల తరబడి ఎలాంటి కార్మిక చట్టాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేకుండా, ఇఎస్ఐ, పిఎఫ్ లాంటి కనీస సామాజిక భద్రత లేకుండా పర్మినెంట్ ఉద్యోగులు చేసే పనిని నిర్వహిస్తూ దోపిడీకి గురవుతున్నారు. వారందర్నీ పర్మినెంట్ చేయాలని ఉద్యోగ కార్మిక సంఘాలు కోరిన వేతన సంఘం పట్టించుకోలేదు. పైన పేర్కొన్న డిమాండ్స్‌తో పాటు కేంద్ర ప్రభుత్వం రైల్వే, రక్షణ, తపాల శాఖలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 49 శాతం నుండి 100 శాతం ఆహ్వానించడంవల్ల కీలక రంగాలు నిర్వీర్యం కావటాన్ని దేశపౌరులుగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు వ్యతిరేకిస్తున్నారు.

ఏడవ వేతన సంఘం సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినప్పటికి అసంతృప్తిలో ఉన్న ఉద్యోగులు కార్మికులు నిరసనలు తెలుపుతున్నారు. నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నారు. ఎఫ్ఆర్‌బిఎం, ఉద్యోగుల కోత, కొత్త రిక్రూట్‌మెంట్ లేమి, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ పద్ధతుల ప్రవేశం నిరుద్యోగ యువతను ఆందోళనలకు గురి చేస్తున్నాయి. ప్రపంచబ్యాంక్, ఐఎంఎఫ్ ఆదేశిత విధానాలను గత కాంగ్రెస్, ప్రస్తుత బిజెపి పుణికిపుచ్చుకొని అవి ఆడమన్నట్టు ఆడుతున్నాయి. కొన్ని రకాల భత్యాలను తొలగించాలని, కొన్నింటిలో మార్పు చేయాలన్న మాథుర్ సిఫార్సులు ఆ కోవలోనివే. ప్రభుత్వ ఉద్యోగుల జీత, భత్యాల పెంపుతో ఆర్థిక వ్యవస్థ పరిపుష్టం అవుతుందని, పొదుపు, కొనుగోళ్లు పెరుగుతాయంటున్నారు ఆర్థిక మంత్రి జైట్లీ. కోట్లాదిమంది సంఘటిత, అసంఘటిత, ప్రయివేటురంగాల్లో అరకొర వేతనాలతో నెట్టుకొస్తున్నారు. ప్రభుత్వరంగంలోనే కాంట్రాక్టు, ఔట్‌సోర్స్‌పై అత్యల్ప జీతాలపై వెట్టి చేస్తున్నారు. వీరందరికీ ధరల పెరుగుదల కనుగుణంగా కనీస, నిజ వేతనాలు పెంచి అమలు చేస్తే ఇంకా గిరాకీ పెరిగి ఆ మేరకు వ్యవస్థ బాగుపడుతుందంటున్నారు కార్మిక సంఘాల నాయకులు. ఇప్పటికైనా 7వ వేతన సంఘం సిఫారసులను కేంద్రం పునఃసమీక్షించాలని ఉద్యోగ, కార్మిక సంఘాల అభిప్రాయాలను, డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండు చేస్తున్నారు. వీ

(రచయిత ఉపాధ్యాయులు)

సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

భారతదేశం ఒక అద్భుత వారసత్వం





ఆగస్టు 15, 1947న దాస్య శృంఖలాల నుండి విముక్తి పొందిన స్వతంత్ర భారతానికి నేటితో 70 ఏళ్లు.

మనకు స్వతంత్రాన్ని సాధించి పెట్టిన ఎందరో త్యాగమూర్తులందించిన మహోజ్జ్వల వారసత్వాన్ని గౌరవించుకుందాం.

రండి, ఈ జాతీయ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొని మన దేశభక్తిని చాటుదాం.

మన చైతన్యవంతమైన యువ భారత సమైక్య స్ఫూర్తిని ప్రతిబింబించే దేశ బహుళత్వాన్ని, వైవిధ్యాన్ని దశదిశలా చాటనివ్వండి.

davp 22202/13/0019/1617

దేశవ్యాప్త కార్యక్రమాలు

- స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రముఖ జిల్లా కేంద్రాలలో కొవ్వొత్తులతో మువ్వన్నెల జెండా యాత్రలు.
- స్వాతంత్ర పోరాట అమరవీరుల స్మారక స్థలాలను, చారిత్రక ప్రసిద్ధి కలిగిన క్షేత్రాలను మంత్రులు, ప్రజా ప్రతినిధులు సందర్శిస్తారు.
- స్వాతంత్ర సమరయోధులు, ఐఎన్ఎ వీరులు, అమరవీరుల కుటుంబ సభ్యులకు సనానం.
- చేనేత వస్త్రాలు, ఖాదీ ఉత్పత్తులు, స్థానిక చేతివృత్తి నిపుణుల ఉత్పత్తులపై ఎగ్జిబిషన్
- స్వాతంత్ర సంగ్రామంపై సాంస్కృతిక కార్యక్రమాలు
- గ్రామీణ క్రీడలు, ఆటలు, నాటకాలు
- గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీలలో స్వాతంత్ర దినోత్సవ పరుగులు

"మనం స్వేచ్ఛా వాయువులను పీల్చుకునేందుకు తమ జీవితాలను త్యాగం చేసిన మహానుభావులను స్మరించుకుందాం. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు మనం ఐకమత్యంతో ఉండటం ఎంతో కీలకం."

- నరేంద్ర మోడీ

స్వాతంత్రం 70 సంవత్సరాలు
త్యాగమూర్తులను స్మరించుకుందాం

Stay Connected with the Prime Minister
Give missed call on 1800 20 90 920 to download the Narendra Modi App

Connect with PM	Interact with PM	News, Views & More	Share Ideas
/Narendramodi	NARENDRA MODI Prime Minister of India www.pmindia.gov.in	www.narendramodi.in	myGOV मेरी सरकार www.mygov.in

జనం నోచని జెండా పండుగ

ఏడు దశాబ్దాలు గడిచినా దేశంలో వలస పాలన కాలం నాటి విధానాలే రాజ్యమేలుతున్నాయనీ, ప్రజలకు నిజమైన స్వాతంత్ర్య ఫలాలు అందుబాటులో రాకుండా పోయాయనీ అంటున్నారు ఎన్. రవీందర్

స్వేచ్ఛను హరించి – సంకెళ్లతో బంధించి, పీడించి, బానిసలను చేసిన బ్రిటిష్ ప్రభుత్వ పతనానికి గుర్తు పంద్రాగష్టు. ఇదే భారత దేశానికి స్వాతంత్ర్య దినోత్సవం. స్వాతంత్ర్యం వచ్చి 7 దశాబ్దాలు గడుస్తుంది అని చెప్పుకుంటున్న నేటికి ఆర్థిక, రాజకీయ, సాంఘీక అసమానత్వం మిగిలే ఉంది. స్వాతంత్ర్యం అంటూనే భారత దేశాన్ని, విదేశీ సామ్రాజ్యవాద దేశాలు వలస దేశంగా మార్చుకొని మళ్లీ అదే తంతు సాగిస్తున్నారు. ఒక మనిషిని వేరొక మనిషి, ఒక జాతిని మరో జాతి నిత్యం దోచుకుంటుంటే స్వాతంత్ర్యం అంటూ సంబరాలు నిర్వహిస్తున్నారు. మూడు రంగుల జాతీయ జెండాను వీధి వీధిన ఎగురవేస్తున్నారు. సమరయోధులు కళలు కన్న సంపూర్ణ స్వాతంత్ర్య భారత నిర్మాణానికి పూనుకోవడం లేదు. స్వాతంత్ర్య భారత్ జై, భారత మాతకు జై, గాంధీజీకి జోహార్లు అంటూ చిత్రపటాలకు పూలమాలలు వేసి చేతులు దులుపుకుంటున్నారు పాలకులు.

ప్రజలే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొనే ప్రజాస్వామ్య ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుతున్నారు. కాని ప్రజా ప్రభుత్వం ప్రజల శ్రేయస్సును, అభివృద్ధిని, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది. తమ రక్తాన్ని చెమటగా దారపోసి, కండరాలను పిండివలె కరిగించి, దేశ మనుగడకు కావల్సిన ఉత్పత్తులను సృష్టిస్తున్న శ్రమ శక్తులను, గౌరవించే ప్రజాస్వామిక వ్యవస్థ (స్వాతంత్ర్యం) ఈ దేశంలో లేదు. సామ్రాజ్యవాదులకు, కార్పోరేట్ శక్తులకు, బహుళజాతి సంస్థలకు 'రెడ్ కార్పెట్' పరిచే ప్రజాస్వామ్యం నయాగార జలపాతం వలె పొంగి పొర్లుతుంది. పీడించే వారు పాలకులు, పీడనకు గురయ్యే వాళ్లు ప్రజలు అనే రాజకీయ నృత్యంకు ప్రజాస్వామ్యం (స్వాతంత్ర్యము) అనే ముసుగు తొడిగించి ప్రజలను నమ్మబలికిస్తున్నారు.

మనది లౌకిక ప్రభుత్వం అంటున్నారు. నిజానికి 'లౌకిక' అనే పదానికి ఇండియాలో స్థానం లేకుండా పోయింది. నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి 'లౌకిక' దేశానికి బదులు 'హిందు' దేశంగా మార్చేందుకు కుట్ర చేస్తున్నారు. దానిలో భాగంగానే హిందుత్వ శక్తులు ఇతర మైనార్టి మత సంస్థలపై దాడులకు పాల్పడుతున్నారు.

మానవుడు అలవాటులో భాగంగా తినే ఆహారపు పదార్థాలపై, ధరించే దుస్తులపై నిషేధం విధిస్తున్నారు. 'ఘర్ వాపసి' అంటూ బలవంతపు మత మార్పిడి చేస్తున్నారు. కులాల, మతాల మధ్య వైరుధ్యాలను సృష్టిస్తున్నారు. హిందూ మతంలో దాగి ఉన్న అనాగకరిక విషయాలను వెలికి తీసే హేతువాద రచయితలను హతమారుస్తున్నారు. వీటిని అరికట్టేందుకు రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన ప్రధానమంత్రులు, గవర్నర్లు, ముఖ్యమంత్రులు లౌకిక విలువలకు విరుద్ధంగా, మహా చండీయాగాలు, పుష్కరాలు, బాబాలను ప్రభుత్వ నిర్ణయాలలో భాగస్వాముల్ని చేస్తూ రాజ్యాంగా మౌళిక విలువలను హరిస్తున్నారు.

ఆదివాసిల స్వయం నిర్ణయాధికారంలో బ్రిటిషు జోక్యం తగదని ఉవ్వెత్తున ఉద్యమాలు లేచాయి. వారి పోరాటాలకు బ్రిటిషు వాళ్లు తలొగ్గారు. వారిని గుర్తించదగిన ప్రాంతాలుగా గుర్తించారు. వారి స్వయం నిర్ణయాధికారంతో జోక్యం చేసుకోలేదు. మన పాలకులు మాత్రం రాజ్యంగం అమలు నుండి నేటి వరకు ఆదివాసి స్వయం నిర్ణయాధికారాలకు తూట్లు పొడుస్తున్నారు. వారి జీవితాలలో చీకట్లను నింపుతున్నారు. తరతరాలుగా సహజంగా అనుభవిస్తున్న అటవి సంపదపై హక్కు లేకుండా చేస్తున్నారు. దేశ మూలవాసుల కాళ్ల క్రింద దాగి ఉన్న సహజ సంపదల కోసం, వారు జీవించే హక్కులను హరించి వేస్తున్నారు. అభివృద్ధి పేరుతో, ప్రాజెక్టు పేరుతో ఆదివాసిలను బలవంతపు నిరాశ్రయులను చేస్తుంటే పూటగడవక, జీవనం ఎల్లక, చదువులేక, వైద్యం అందక, దినదిన గండంగా బ్రతుకు ఎల్లదిస్తుంటే వారి జీవితాల్లో ఏం మార్పు సాధించారని, మూడు రంగుల జెండాను ఎగరవేయ మంటారో ప్రభుత్వాలు చెప్పాలి.

సామ్రాజ్యవాద దేశాలు మన దేశంలో సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలను శాసిస్తున్నారు. మన దేశాన్ని నయా వలస, కీలుబొమ్మ దేశంగా మార్చేశారు. మన పాలకులు విదేశీ పెట్టుబడుల కోసం, ప్రపంచ బ్యాంక్ అప్పుల కోసం సామ్రాజ్యవాదుల పాదాల దగ్గర మోకరిల్లుతున్నారు. బహుళ జాతి కంపెనీలు దేశానికి సులభంగా దోచుకునే షరతులకు గంగిరెద్దుల మాదిరి తలలూపుతున్నారు. వాళ్ల పరిశ్రమలకు ఉపయోగపడే ముడి సరకును తక్కువ ధరలకే ఉత్పత్తి చేసే కేంద్రంగా మార్చేశారు. విదేశీ వస్తువులు మన దేశ ప్రజలకు అవసరం ఉన్నా లేకున్న ఎక్కువ ధరలకు దిగుమతి చేసుకొన్న ప్రజలనెత్తిన రుద్దుతున్నారు. 70 సంవత్సరాల కాలంలో మన పాలకులు విచ్చలవిడిగా చేసిన అప్పులు 6 లక్షల (2016–17 సంవత్సరాల లెక్కల ప్రకారం) కోట్లల్లో ఉన్నాయి. కేంద్ర బడ్జెట్‌లో సగం అప్పులకు వడ్డీలు కట్టడానికే కేటాయిస్తున్నారంటే దేశం ఎంతటి పరాయి కరణం చెందిందో అర్థమవుతుంది. కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి చెప్పినట్లు 'దేశాన్ని తాకట్టుపెట్టి, మార్కెట్‌లో అంగడి బొమ్మగా మార్చేసి', సర్వసత్తాక స్వాతంత్ర్య దేశమని చెప్పడానికి పాలకులకు ఎందుకు సిగ్గనిపిస్తాలేదు.

'అర్ధరాత్రి మహిళ ఒంటరిగా నడిచినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు' అని గాంధిజీ అన్నారు. కాని నేడు భారత దేశంలో స్త్రీలపై అత్యాచారాలు నిత్యకృత్యమయ్యాయి. ప్రతి 10 సెకనులకు ఒక ఆడపిల్ల శవంగా మారుతుంది. ఆలేళ్ల పసిపిల్లలు మొదలు

ఆగస్టు 9 లక్ష్యం ఏమిటి?

***అనాదిగా ఏ పాలనా విధానాల చరిత్ర చూసినా ఆదివాసులే అభివృద్ధి నమూనాలకు బలవుతున్నారనీ, వారి మనుగడ, అస్తిత్వం కోసం బలమైన పోరాటాల నిర్మాణం జరగాల్సి ఉందనీ అంటున్నారు* బజారు శ్యాంప్రసాద్**

ప్రపంచ వ్యాప్తంగా పురాణాలు చెపుతున్నది ఆదిమ తెగలపై అణిచివేతకు సంబంధించిన చరిత్రే కనిపిస్తుంది. రాచరిక పాలన మొదలుకొని నేటి ప్రజాస్వామ్య పరిపాలన వరకు ఈ అణిచివేత ఒక నిరంతర సాంప్రదాయంలా ప్రవహిస్తుంది. ఏ దేశంలో చూసినా సామ్రాజ్యవాద విధ్వంసకర అభివృద్ధికి ఆదివాసీలే విధ్వంసకులు అవటం సర్వ సాధారణంగా మారిపోయింది. ఇంకా మన దేశంలో అయితే ఒక ప్రభుత్వం రాజ్యాంగ చట్టాలకు విరుద్ధంగా ఆదివాసీలను నిర్వాసితులను చేస్తుంటే వ్యతిరేకించాల్సిన, ప్రజాస్వామ్య విలువలను చక్కబెట్టాల్సిన రాజకీయ ప్రతిపక్ష పార్టీలు ఆదివాసీలను ముంచటంలో మేము సైతం అని విచిత్ర విన్యాసాలు చేస్తున్నాయి. ఇటువంటి క్రమంలో ఆదివాసీలకంటూ ఒక గుర్తింపు వేదిక అనేది ముందుతరాలకు అవసరం అని భావించిన ఐక్యరాజ్య సమితి ఒక ధృఢ నిశ్చయంతో మొదలుపెట్టిన కార్యక్రమం "ఆగస్టు 9 ఆదివాసి ప్రపంచ దినోత్సవం" గా ఏర్పడటానికి కారణం అయింది.

37 కోట్ల జనాభా గల ఆదివాసీలు ప్రపంచ జనాభాలో ఒక ప్రత్యేకమైన, భిన్నమైన సంస్కృతి, సాంప్రదాయాలు, జీవన విధానం, ఆచార వ్యవహారాతో జీవిస్తున్నారు. ఇది భారతదేశంలో 8.44 కోట్ల జనాభా అనగా దేశ జనాభాలో 8.2గా చూడవచ్చు. 700 మంది ఆదిమ తెగలు దేశంలో నివసిస్తున్నారు. 92 శాతం ఆదివ తెగలు, నేటికి వేట, అటవీ ఫలసాయంపై ఆధారపడి జీవిస్తున్నవి. కేంద్ర కుటుంబ ఆరోగ్య సంక్షేమశాఖ లెక్కల ప్రకారం ప్రతి 1000 మందికి 34.2 శాతం ఆదివాసీలు శిశుమరణాలు పాలవుతున్నారు. 26.6 శాతం ఆదివాసీలు 5 సంవత్సరాల లోపే మరణిస్తున్నారు. 5.35 శాతం మంది పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారని తెల్పుతోంది.

ఇదే తరుణంలో ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీల రక్షణ కోసం మొదటి సారిగా జెనీవాలో 1982 ఆగస్టు 9న ప్రపంచ దేశాల వర్కింగ్ గ్రూపుల సమావేశాన్ని 170 దేశాలతో ఐక్యరాజ్య సమితి నిర్వహించింది. దశాబ్దం పాటు ప్రపంచవ్యాప్త ఆదివాసీల పై సమగ్రంగా అధ్యయనం చేసిన ఐ.రా.స. ఆదివాసీల సమస్యలు ఏ దేశంలో చూసినా ఒకే విధంగా ఉన్నాయి. జీవన విధానం ఒకే విధంగా ఉందని గుర్తించింది. ప్రతి

ఆరవై ఏండ్ల పండు ముసలి అవ్వలపై లైంగిక దాడులు జరుగుతుంటే, నిర్భయ భారతం అంటూ ప్రపంచదేశాలు అసహించుకుంటుంటే, గాంధీజీ కలలుగన్న దేశం ఇదేనని ప్రజలకు ఇంకెంత కాలము చెప్పుదాము.

బుడిబుడి నడకల తప్పటడుగులు మరువక ముందే కోట్ల మంది బాలబాలికలు చదువులకు దూరం అవుతున్నారు. 'అక్షరాభ్యాసం వైపు అడుగులు వేయాల్సిన బాల్యం పాల కవర్ల వేటలో చేజారిపోతుంది'. భారత రాజ్యాంగంలో రాసుకున్న అందరికి విద్య కొందరికి విద్యగానే మారిపోయింది. విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చి 6 సంవత్సరాలు గడిచినా నేటికి బడి మెట్లు ఎక్కని పిల్లలు కోట్ల సంఖ్యలో ఉన్నారని ప్రభుత్వ గణాంకాలే తెలియచేస్తున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక బాలకార్మికులు గల దేశమని పతాక శీర్షికన పడుతుంటే ఇంకా మన పాలకులకు మాత్రం పేదల విద్యపట్ల పట్టిపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. వీరి జీవితాలు హోటల్లలో కప్పులు, ప్లేట్స్ కడుగడంలో, కార్ల, లారీల, బైక్‌ల షెడ్‌లలో మసిబారిపోతుంది. రైల్వే స్టేషన్‌లలో, బస్ స్టాండ్‌లలో, ప్లాట్‌ఫారంలపై ఎండిపోయిన కడుపులతో లేలేత పసిమొగ్గలు వాలిపోతుంటే, గులాబీ మోడీల మాటలను ఎంతకాలం నమ్ముదాం.

ప్రపంచ బ్యాంక్ లెక్కల ప్రకారం 36 కోట్ల మంది భారతీయులు దుర్భరమైన పేదరికంలో నివసిస్తున్నారు. వారికి కొనుగోలు శక్తి దాదాపు లేదని చెప్పవచ్చును. మరొక 50 కోట్ల మంది భారతీయులు నామమాత్రపు కొనుగోలు శక్తితో జీవిస్తున్నారు. వీరు రోజుకు 90 రూ.ల కన్న తక్కువ సంపాదిస్తున్నారు. ఆ విధంగా గర్వంగా చెప్పుకునే స్వాతంత్ర్య భారత్ 22 కోట్ల మంది భారతీయులకు మాత్రమే సేవ చేస్తున్నవి. ఈ కొద్ది మంది భారతీయులకు మాత్రమే దేశం ప్రకాశిస్తూ కనిపిస్తుంది. మిగతా 99 కోట్ల మంది భారతీయులు 70 ఏండ్ల నాటి బ్రిటీష్ కాలపు దు:స్థితినే మన పాలకుల కాలంలోను అనుభవిస్తున్నారు. అవే పేదరికం, దారిద్ర్యం, అసమానతలు, నిరుద్యోగం, అనారోగ్యం, అవిద్య, ఆకలి చావులు, ఆత్మహత్యలు రాజ్యమేలుతుంటే, ప్రజలు మూడు రంగుల జెండా పండుగను ఎలా నోచుకుంటారు.

ప్రియమైన ప్రజలరా ఇప్పటి వరకు మనల్ని మెజారిటీగా పాలించిన కాంగ్రెస్, బి.జె.పి. పార్టీలు నిండుగా ముంచాయి. దేశ మొదటి ప్రధాని నెహ్రూ మొదలు, 16వ ప్రధానమంత్రి నరేంద్రమోడీ వరకు అందరూ ఒకే అడుగులో నడుస్తున్నారు. ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, కార్పోరేటీకరణ లాంటి నూతన ఆర్థిక విధానాలను శరవేగంగా అమలు చేస్తున్నారు. బ్రిటీషు వారి కాలపు దోపిడి విధానాలను మారు రూపంలో అమలు చేస్తున్నారు. అందుకే భారత స్వాతంత్ర్యం వట్టి బూటకం, అధికార మార్పిడి మాత్రమే.

అందుకే భారత దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం 23 ఏండ్ల వయసులోనే రవి అస్తమించని బ్రిటిష్ ప్రభుత్వాన్ని చెమటలు పట్టించిన వీర యువకిషోరం షహీద్ భగత్‌సింగ్ అడుగుల్లో, మన్యంలో బ్రిటిష్ ప్రభుత్వ అధిపత్యం చెల్లదని తన విల్లంబును ఎక్కుపెట్టిన అల్లూరి బాటలో ఉద్యమిద్దాం.

(రచయిత కాకతీయ విశ్వవిద్యాలయ న్యాయ కళాశాల విద్యార్థి, వరంగల్) వీ

యేటా ఆగస్టు 9న ఆదివాసీ ప్రపంచ దినోత్సవంగా జరపాలని తీర్మాణించింది. దీనితో పాటు 1994–2004, 2004–2014 కాలాన్ని ఆదివాసీల దశాబ్దంగా ప్రకటించింది. ఈ దశాబ్దాల కాలంలో అన్ని దేశాలు పరస్పర సహకారంతో మానవ హక్కులు, పర్యావరణం, విద్య, ఆరోగ్యం, సంస్కృతి, సాంప్రదాయాలు, సామాజిక ఆర్థిక రంగాలలో ప్రగతి సాధించటానికి కృషి చేయాలని ప్రకటించింది.

దీనికి భిన్నంగా నేడు దేశవ్యాప్తంగా జరుగుతున్నదేమిటి? అసలు ప్రజాస్వామ్యం బతికుందా? అనే విపత్కర పరిణామాలు సైతం ఆదివాసీలలో నెలకొంటున్నవి. ఈశాన్య భారతంలో గాని, మధ్య భారతంలో గాని సామ్రాజ్యవాద రూపంలో ఉన్న పాలకులు ఆదివాసీల పై యుద్ధయే ప్రకటించారు. భారతదేశ మూలవాసి అయిన ఆదివాసీలపై వలసవచ్చిన ప్రజాస్వామికవాదులు ఆదివాసీలనే అంతమొందించే చర్యగా చరిత్ర నుంచి తెలుసుకోవాల్సిన అంశం.

మొదట భారతదేశంలో గుండు మిర్యాల వ్యాపారం కోసం వచ్చిన ఆర్యుల సామ్రాజ్యవాద విధానాన్ని వ్యతిరేకించటం మొదలుకొని, బ్రిటీష్ సామ్రాజ్యవాద విధానం పై విల్లుఎక్కుపెట్టిన బిర్సముండా, గుండాదర్, కాను, సిద్ధు, కొమరంభీం, రాంజీ గొండుల చరిత్ర నాడు రాజ్యాంగంలో 5, 6 షెడ్యూల్‌లలో ఏర్పాటుకు కారణమైంది. నేడు ఈ చట్టాల ఊసే లేదు.

విశాల దండకారణ్యం భూ భాగం 3,04,084 చ.కి.మి. విస్తరించబడి ఉంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 32.10 చ.కి.మీ., ఒరిస్సా 27.01 చ.కి.మీ., మధ్యప్రదేశ్ 65.10 చ.కి.మీ., మహరాష్ట్ర 19.10 చ.కి.మీ. విస్తీర్ణం ఉంది. ఇందులో జీవనదులయిన గోదావరి, ఇంద్రావతి, ప్రాణహిత, శబరి మేడ్కి, బాగ్, ఉస్కల్ దెవ్, టాండా మంగూర్డ్, సోన్ పాముల గౌతమ్, పరాల్ కోట, సీలేరు, మాడ్ లాంటివి. దంకిని, శంకిని, చింతవాగు, తాలిపేరు లాంటి దజన్ల కొద్ది వాటితో నేటి దండకారణ్యం ఆదివాసీలకె కాక అనేక రకాల జీవవైవిద్యానికి ప్రాణకోటికి జీవనాధారమైంది. ఇందులో పోడు వ్యవసాయం. అడవి ఉత్పత్తులైన ఇప్పపూవు, ఇప్పపరక, చీపురుగడ్డి, తునికాకు, తునికి పళ్లు, చింతపండు, పుట్ట తేనే లాంటి అటవి ఉత్పత్తులు, చేపల వేట సాంప్రదాయక వేట జీవనాధారంగా చూడవచ్చు. విద్య, విద్యుత్, మౌళిక సదుపాయాల కల్పన ప్రభుత్వ పథకాలు అంటే నేటికి ఇక్కడ తెలియని పరిస్థితి.

అసలు దండకారణ్యంలో గవర్నమెంట్‌కె తెలియని మ్యాప్ లేని 6000 చ.కి.మీ.లలో అబూజ్‌మడ్ లాంటి ఆదివాసీ ప్రాంతాలు ఉన్నాయి. కాని 70 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో అభివృద్ధిని పట్టించుకొని ప్రభుత్వాలు నేడు దండకారణ్యాన్ని రావణకాష్టంలా తయారు చేస్తున్నవి. 1991లో మహేంద్రకర్మతో మొదలయిన జనజాగరణ 2005 కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆదివాసీల రక్తం పీండె గ్రీన్‌హంట్ మొదటి పేజిగా మారి 2010లో రెండవ దశ పూర్తి చేసింది. నేడు మతతత్వం ముసుగులో ఉన్న పార్టీ అధికారంలోకి వచ్చాక 3వ దశలో భాగంగా మిషన్ 2016 పేరిట మూడవ దశ గ్రీన్‌హంట్ అత్యంత తీవ్రదశకు చేరింది. నిరంతరం ఆదివాసీల రక్తమే దండకారణ్యంలో పారుతుంది. క్రూరత్వం కోరలు చాచుతుంది. మత దాహంతో సామ్రాజ్యవాదులకు సంపద కట్ట బెట్టి ఒక ఆర్థిక శక్తిగా మారాలనె దుర్మార్గపు ప్రక్రియ మొదలయింది.

ఇక్కడ నివసించే ఆదివాసిలంటే కనీసం మానవత్వ విలువలు ఉండవు ప్రజల చేత ప్రజల కొరకు ఏర్పడిన భారత ప్రజాస్వామ్యానికి. భారత రాజ్యాంగంలో వ్యక్తికి జీవించే హక్కు, మాట్లాడే హక్కు, స్వాతంత్ర్యపు హక్కులు మానవ హక్కులు అంటే కనిపించవు. మానవ సంచారం లేని రహదార్లు తమపాటికి తామే అడవులలో మేసి యజమాని లేని ఇంటికి చేరుకునే పశువులు, నిర్వీర్యమైన గ్రామాలు కాలి బూడిదైన గొర్రెల మందలు, పోలీసుక్యాంపులో బిక్కు బిక్కుమంటున్న ఆదివాసి ప్రజలు నిర్బంధంలో కనిపిస్తారు. కన్న కొడుకు ముందె తల్లిపై పోలీస్ బలగాలు అత్యాచారం చేసిన ఆ సంఘటనను కడుపుమంట చంపుకొని చూడాలి తప్ప ఎదురించోద్దు. మహిళలపై అత్యాచారాలు ఒక నిరంతర ప్రక్రియ తప్ప ముగింపు లేదు.

నేటి బి.జె.పి. ప్రభుత్వ విధానాలు మావోయిస్టుల పేరిట ఎన్‌కౌంటర్లు చేసి రోజుకో ఆదివాసీ తల్లికి కడుపుకోత మిగులుచ్చుతున్నాయి. సాయంత్రపు వేళ రేలపాటలతో గడిపే దండకారణ్యం తుపాకి మోతల మృత్యువు పాటలతో అరణ్య రోదనను అనభవిస్తుంది. పొట్టనింపె పోడుభూమిలో విత్తునాటే స్వేచ్ఛలేదు. భూమి పండుగ, పొట్ట పండుగ, రెలా పండుగ కోసం, సమావేశమైతే అది మావోయిస్టుల సమావేశమై మారణహోమాన్ని చవి చూస్తుంది.

ఆర్టికల్ 14 పార్లమెంట్ విద్యా హక్కు చట్టం స్థానంలో బాలలపై ఉచిత నిర్బంధ హత్యలను అమలు చేస్తుంది. ప్రభుత్వం ఆర్టికల్ 22 ప్రతి వ్యక్తికి జీవించే హక్కును కల్పిస్తే, దాని స్థానంలో ఎన్‌కౌంటర్లు, బేస్ క్యాంపులలో నిర్బంధం చేసి హత్య చేసే హక్కుగా మార్చారు. చచ్చిపోయిన శవానికి ఒక మెజిస్ట్రేట్ పంచనామ నిర్వహించే నిబంధన, శవాన్ని కడసారి కూడ చూసుకొని దుర్మార్గపు చర్యలు నేడు దండకారణ్యంలో ఉన్నవి. అధికరణ 13 నుండి 30 వరకు గల పౌర ప్రజాస్వామ్య ప్రాథమిక హక్కులు పాతరేయబడ్డవి.

అసలెందుకు ఈ మానవ హక్కులు ఉల్లంఘన చర్యలు జరగుతున్నాయి? అక్కడున్న ప్రతి ఆదివాసీని ఒక కొమరం భీం, బిర్సాముండా, రాంజిగొండు, గంటం దొరల చరిత్ర పోరాట వారసులు. మావోయిస్టు పార్టీ తయారు చేసిన జనతన సర్కారరు రూపంలో ఆదివాసీ స్వయం పాలన "జల్ జంగిల్ జమీన్" పై హక్కులను కల్పించి పరిపాలిస్తు సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించే వీరిని విచ్చిన్నం చేయలాంటే ఇటువంటి కార్యక్రమాలన్ని అధికారికంగా ప్రజాస్వామికంగా జరుపుతున్నవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.

ఆదివాసీలు అడవిలో ఎంత క్రూర మృగాలకైన, విష సర్పాలకైన భయపడరు. 5 సంవత్సరాల పిల్లలు సైతం తల్లిదండ్రులు పోడు వ్యవసాయానికై ఈ పిల్లలు అడవిలో బంక, ఇప్పపువ్వు వెరతారు. అంత స్వేచ్ఛగా క్రూర మృగాలతో సవాసం చేసి ఆదివాసీ, నాగరిక సమాజం నుండి వచ్చే మృగాలకు భయపడుతున్నాడు. వీటికి కోరలు లేవుగాని తుపాకులున్నాయి. ఈ నాగరిక జంతువుల పేర్లు, బ్లాక్ క్యాట్స్ (నల్ల పిల్లలు), కోబ్రాలు (త్రాచులు), తోడేళ్ల (గ్రేహౌండ్స్), స్కార్పియన్ (త్రేళ్లు), ఆక్టోపస్(టైగర్)లు ఇవన్నీ ప్రజాస్వామ్యం తన బిడ్డలను తనే మ్రింగమని హతమార్చమని పంపిన సైన్యాలు. అందుకే ఆదివాసిలను కాటేస్తున్నాయి, వేటాడి చంపుతున్నాయి. ఇవన్నీ భారత సైన్యాల పేర్లు వీటితో పాటు బి.ఎస్.ఎఫ్. (బార్డర్ సెక్యూరిటి ఫోర్స్) ఇండో టిబెటన్. బార్డర్ పోలీస్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్‌ఫోర్స్, ఆర్మడ్ నాగా బెటాలియన్, సల్వాజుడుం స్థానంలో నేడు కోయ కమాండ్ (ఎస్.పి.ఒ) ఇవన్ని నేడు పచ్చని అడవి తల్లిని రక్తపుటేరుగా మారుస్తున్నది.

ఇంతకు ఈ బాగోతం అంత దేనికోసం? ఆదివాసి వేట ఎవరి ప్రయోజనాల కోసం? దేశం స్వంత ప్రజలపైనే యుద్ధం ఎందుకు

చేస్తుంది? అనే విషయానికొస్తే 1995 జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా లెక్కలను చూడాల్సి వస్తుంది. దీని ప్రకారం ఒరిస్సా, జార్ఖండ్, చత్తీష్‌ఘడ్‌లో 28 రకాల ప్రధాన ఖనిజాలు ఉండటమే కాక అందులో వజ్రాలు 1.30 మిలియన్ టన్నులు ఉన్నాయి.

అందులో ఇనుప ఖనిజాలు 14630 టన్నులు బొగ్గుగనులు, 253302 టన్నులు, బాక్సైట్ 3290 టన్నులు, సున్నపురాయి 175345 టన్నులు డోలమైట్ 7533 టన్నులు, క్వార్ట్జైట్ 1145 టన్నులు, టిన్‌మెటల్ 101237 టన్నులు, కొరండమ్ 28337 టన్నులతో పాటు, తరంగం, అభ్రకం, కించర్‌నైట్ లాంటి ఖనిజ సంపద అపారంగా ఉంది. అందుకే నేడు దండ కారణ్యం మొత్తాన్ని అర్థ సైనిక బలగాలతో నింపి నిర్బంధించింది ఈ సంపదను కొల్లగొట్టాలని చూస్తుంది.

ఈ రోజు ఆదివాసీలు ఒక్కటి ప్రశ్నిస్తున్నారు. భారత రాజ్యాంగంలోని 12 షెడ్యూల్‌లలో 5.6 షెడ్యూల్‌లు ఆదివాసీల రక్షణ అని పేర్కొన్నాయి. రాజ్యాంగంలోనే మిని రాజ్యాంగం అన్నావు. షెడ్యూల్డ్ ఏరియాలను నేరుగా రాష్ట్రపతి, గవర్నర్‌లే పాలిస్తారని పేర్కొన్నావు కాని నేడు జరుగుతుందేమిటి? గవర్నర్ రాజ్యాం చేతిలో తోలుబొమ్మ '5' వ షెడ్యూల్డ్‌ను కుళ్లపొడిచారు. 1996 పార్లమెంట్‌లో చేసిన పంచాయితీరాజ్ చట్టం ప్రకారం గ్రామ సభలకు పూర్తి అధికారాలిచ్చి మా గూడెంలో మా రాజ్యం కల్పిస్తే. గూడెంను మంటల్లో బూడిద చేశారు. అటవి హక్కుల చట్టం, 2006 సెక్షన్ 2 అడవి పై ఉమ్మడి సాంప్రదాయక హక్కు సెక్షన్ (4) 1 స్వతంత్రంగా అడవిలో జీవించే హక్కు కల్పిస్తే అడవిలో లేకుండానే చేస్తున్నారు. సెక్షన్ '5' గ్రామ సభలకు సహజ వనరులను సాంస్కృతిక హక్కులను కాపాడుకునే హక్కు ఇస్తే దాన్ని నాశనం చేశారు. సెక్షన్ 4 (5) ప్రకారం ఆదివాసీలను వారి గూడాల నుండి తొలగించాలంటె ప్రతి గ్రామ సభ నుండి వారికి ఎటువంటి ఇబ్బందులు లేవని చట్ట ప్రకారం అన్ని నిబంధనలను పాటించారని స్పష్టంగా తెలియచేస్తు ఉత్తరాలు ఇచ్చిన తర్వాతే తొలగించాలి. కాని దీని స్థానంలో తుపాకులు పెట్టి బెదిరించి హింసించి గూడెలను ఖాళీ చేసి బేస్ క్యాంపుల్లో నింపుతున్నారు. ఆదేశిక సూత్రాలను ఆగం చేశారు. పంచశీల సూత్రాలను ప్రాథమిక హక్కులను పాతర పెట్టారు. ఈ రోజు రాజ్యం ప్రజాస్వామ్యం పాలన ముసుగులో అప్రజాస్వామ్యపు పాలన, హింసత్మాక పాలన మతోన్మాద పరిపాలనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుపుతున్నవి. ఈ పరిపాలనలో ఆదివాసీల అస్తిత్వమే ప్రమాదంగా మారిన క్రమంలో ఆపరేషన్ గ్రీన్‌హంట్‌ను నిలిపివేయాలి. దేశ సంపదను సామ్రాజ్యవాదులకు కట్టబెట్టి ప్రక్రియను విరమించుకోవాలి. అర్థ సైనిక బలగాలను ఆదివాసీ ప్రాంతం నుండి వెనక్కి పంపాలి. సుప్రీం కోర్టు దండకారణ్యంలో జరుగుతున్న అవమాన, అత్యాచారాల సంఘటనలపై విచారణ జరపాలి. ఆదివాసీ ప్రాంతంలో శాంతిని నెలకొల్పాలని ఉన్నా ఏనాడు పట్టించుకున్న సందర్భం లేదు.

ఈశాన్య భారతం అయితే నిరంతర అశాంతి నిలయంగా భావించవచ్చు. అక్కడ జాతుల మధ్య వైరుధ్యాలను చల్లార్చి శాంతిని నెలకొల్పాల్సిన ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు మత్తులో జాతుల పక్షాన వైషమ్యాలు చాపక్రింద నీరులా రెచ్చగొట్టటంతో నిరంతరం ఈశాన్యం మండుతూనే ఉంటుంది. ఈశాన్య భారత ఆదివాసీలది చాలా సున్నితమైన సమస్య భారతదేశం ఏర్పడకముందు అక్కడి ఆదివాసీలు స్వతంత్ర రాజ్యాలు ఏర్పాటు చేసుకొన్నారు. బ్రిటిష్‌వారిని సైతం వారి భూమిలో అడుగుపెట్టనివ్వని పోరాట వారసత్వం గల స్వయం ప్రతిపత్తి ప్రాంతాలవి. అందుకే వాటిని బ్రిటిష్ వారు ఎక్స్‌క్లూడెడ్ ఏరియాస్ (మినహాయింపు ప్రాంతాలు) గా ప్రకటించారు. అటువంటి క్రమంలో భారతదేశం ఏర్పాటు దశలో నాగా తెగను నాగాలాండ్, నేపాల్, చైనా సరిహద్దు ప్రాంతాలుగా విభజించటం, మిజో, కుయ్‌లను టిబెట్, మిజోరాంలుగా, సంతాల్‌లను పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌లుగా విభజించటంతో నేడు ఈశాన్యంలో ఉన్నవి. వీటిని సున్నితంగా పరిష్కరించకుండా పుండుమీద కారం చల్లినట్లు ముల్లును ముల్లుతోనే తీయాలనే సిద్ధాంతంతో భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమకారులపై 1942 బ్రిటిష్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సైనిక అధికారాల ప్రత్యేక చట్టంను ఆదివాసీలపై ప్రవేశపెట్టటంతో నేడు అంతర్యుద్ధ పరిస్థితులు నెలకొన్నవి. ఈ చట్టం ప్రకారం నలుగురు వ్యక్తులు బహిరంగ ప్రదేశంలో గుమిగూడితే కాల్చివేయవచ్చు. విచారణ పేరిట ఎవరినైనా నిర్బంధించవచ్చు. పోలీసులు ఎటువంటి వికృత చర్యలు చేసినా ఈ చట్టం అమలులో ఉన్నందున కేసులుండవు. ఎఫ్.ఐ.ఆర్. నమోదు కాదు, అందుకే ఆదివాసీ మహిళలపై నిరంతరం అత్యాచారాలు జరుగుతూ ఉంటాయి. ఆదివాసి మహిళలను విచారణ పేరిట అర్థరాత్రి తీసుకెళ్లినా అడిగే హక్కులేదు. ఆ మహిళ రాత్రి అత్యాచారం చేయబడి తెల్లరి శవమై తేలిన ఆ ఘటనపై విచారణ ఉండదు. ఇది మన ప్రజాస్వామిక వ్యవస్థ, శాంతిభద్రతల తీరు.

ఇటువంటి సమయంలో ఐరాస 1994 నుండి 2014 వరకు రెండు దశాబ్దాలు ఆదివాసీల రక్షణ కోసం ప్రకటించిన విధి విధానాలు ఏమైనట్లు? ఐరాస ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీలపై ఇంత దుర్మార్గపు పాలన నడుస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదు. ఐరాస ప్రకటించిన నివేదికకు భిన్నంగా వ్యవహరించే భారతదేశం లాంటి వాటిని ఎందుకు నిలదీయటం లేదు? అనేది నేడు ప్రపంచ వ్యాప్త మేథావులు ఆలోచించాలి!

తెలంగాణలో అయితే విచిత్రకర పరిస్థితి, ఒకప్రక్క ఆదిమ తెగలు అడవులలో దుర్భర జీవనం గడుపుతుంటే, మైదాన ప్రాంతాలలో, హైదరాబాద్ లాంటి నగరాలలో నివసించే రాజ్యాంగ బద్ధంగా ఎస్టీ జాబితాలో లేని లంబాడీలు, మేము ఆదివాసీలమని, తమ ఆర్థిక అంగ బలంతో, రాజకీయ బలంతో ఫోజులిస్తున్నారు. దీనికి ప్రభుత్వం కూడా ఓటుబ్యాంకు మత్తులో గంగిరెద్దులా తల ఊపుతుంది. అసలు ఆదివాసీలు ఎవరు? దట్టమైన అటవీ ప్రాంతంలో కాయలు, గడ్డలు తవ్వుకుని తింటు వేట జీవనాధారంగా అటవీ ఉత్పత్తులో చెట్టును, జంతువును తమ దైవాలుగా జీవించేవాడు ఆదివాసి. కనీసం ఈ పరిజ్ఞానం కూడా తెలంగాణ ప్రభుత్వానికి లేదా? నటిస్తుందా? అనేది స్పష్టం కావాలి.

భారత రాజ్యాంగంలో ఆదివాసీల అభివృద్ధికి చేసిన పెసా, అటవీ హక్కుల చట్టం, ఎస్సీ/ ఎస్టీ అట్రాసిటి చట్టం, 1/70 చట్టం, వడ్డీ వ్యాపార చట్టం అన్నీ కూడా కాగితాలకే పరిమితమై ఉల్లంఘించబడి కత్తికన్నా కలం గొప్పది అనే దగ్గర కలంతో రాసిన చట్టాలు తుపాకి గొట్టం క్రింద కాలిపోయే పరిస్థితిలో మగ్గుతున్నవి.

ఇటువంటి తరుణంలో ఆదివాసీల మనుగడ, అస్తిత్వం కోసం బలమైన పోరాటాల నిర్మాణం జరగాల్సి ఉంది. ఆదివాసి హింసను వ్యతిరేకించే ఒక ధృఢ నిశ్చయంతో ఐరాస విధానాలు రూపుదిద్దుకోవాల్సి ఉన్నది. 'పోరాటం ద్వారనే స్వేచ్ఛ' అనే నినాదంతో ఆవిరైపోయిన ఆదివాసీ స్వయం పరిపాలన నినాదాన్ని దేశవ్యాప్తంగా విస్తరించాల్సిన అవసరమున్నది. ఈ పోరాటాలు సంతాల్, జోదేఘాట్, ముండా, బుంకాల్ తిరుగుబాట్ల వలె ఉధృతమైననాడు సామ్రాజ్యవాద నమూనాలన్ని ధ్వంసం చేయబడి, సామ్రాజ్యవాద శక్తులు అంతం అయిననాడు, ఆదివాసీలకు అడవి, నీరు, భూమిపై స్వేచ్ఛ లభిస్తుంది అనేది గుర్తించాలి.

(రచయిత అడ్వకేటు)

అంబేద్కర్ - పార్లమెంటరీ ప్రజాస్వామ్యం

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం గురించి, తాను చైర్మన్‌గా ఉండి రాసిన రాజ్యాంగం గురించి డా. బి.ఆర్. అంబేద్కర్ అభిప్రాయాలను వివరిస్తున్నారు **ఎం. కృష్ణ ఆదిత్య**

భారతదేశంలో ఉన్నది గొప్ప ప్రజాస్వామ్యమనీ, అంబేద్కర్ దాని నిర్మాతలలో ముఖ్యుడనీ చెప్తుంటారు. నేడు దేశంలో అమలులో ఉన్న 'ప్రజాస్వామ్యాని'కీ, రాజ్యాంగానికీ అంబేద్కర్‌నే నిర్మాణశిల్పిగా చూపెడుతూ, వాటికీ అంబేద్కరుకీ పూర్తి 'అభేదం' ఉన్నట్టు మాట్లాడుతుంటారు. పాలకవర్గాలు, వారి పార్టీలతో పాటు వారితో చేరిన అంబేద్కరువాదులు కూడా ఇదే చెప్తుంటారు. అలా పాలకవర్గాల్లో చేరని, లేదా అధికార పీఠాల్లో స్థానం లభించని అంబేద్కర్‌వాదుల్లో అత్యధికులు కూడా స్థూలంగా ఇదే అవగాహనతో ఉన్నారు. దీనికి భిన్నమైన అభిప్రాయాలు, వాస్తవాలు అంతగా ప్రచారంలో లేవు.

హైదరాబాదు, న్యూఢిల్లీ ఘటనల సందర్భంగా అంబేద్కర్ స్టూడెంట్సు అసోసియేషన్ ఒక అతివాద సంస్థ అన్నట్టుగా కొందరు ప్రచారం చేశారు. అయితే ఆ సంఘ నాయకులు కూడా చాలా వరకు భారత రాజ్యాంగ శిల్పిగానే ఆయన్ను చూస్తున్నారు. వారికిగల భిన్నాభిప్రాయాలేమిటి? ఏ కారణంగా వారిపై అతివాదముద్ర వేస్తున్నారు? అది సబబేనా? ఈ విషయాలపై అంతగా సమాచారం వెలికి రాలేదు. ఈ పూర్వరంగంలో అంబేద్కర్ తన పూర్వదశలో (1943లో) వెల్లడించిన అభిప్రాయాలు కొన్నింటిని పాఠకుల దృష్టికి తీసుకురావాలనే చిరు ప్రయత్నం ఇది. రకరకాల అంబేద్కరువాదులు, వామపక్షవాదులు కూడా దాదాపు విస్మరించిన అంశాలు కొన్ని ఇందులో ఉన్నాయి.

నిజానికి ఆయనతో పాటు భారత రాజ్యాంగ, ప్రజాస్వామ్య నిర్మాతలు చాలామంది ఉన్నారు. రాజ్యాంగ రచనా కమిటీలోనే ఏడుగురు సభ్యులున్నారు. ముసాయిదా రాజ్యాంగాన్ని కూలంకషంగా దాదాపు మూడేళ్లపాటు చర్చించి ఆమోదించిన రాజ్యాంగ సభలో 389 మంది సభ్యులున్నారు. ఆ సభ ఆమోదించిన విషయాలని మాత్రమే ముసాయిదా రూపంలోకి ఆ కమిటీ రూపొందించిందన్నది స్పష్టమే.

1950 రాజ్యాంగంలో అత్యధిక భాగం ఇతరదేశాల రాజ్యాంగాల నుంచి "కొల్లగొట్టుకు వచ్చిందే" (ransack) అన్నారు రాజ్యాంగ నిపుణుడు దుర్గాదాస్. అందులో ప్రధాన భాగంగా (65 శాతం దాకా) 1935 నాటి వలస రాజ్యాంగం నుంచి అందులో గణనీయభాగం యథాతథంగా గ్రహింపబడినదే. 1935 నాటి రాజ్యాంగాన్ని (గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ 1935) ఆనాటి నాయకులు చాలామంది కాంగ్రెస్ నాయకత్వ కమిటీ ఏఐసిసితో సహా (డిసెంబర్ 28,1936 తీర్మానం ద్వారా) వలస పాలన సాధనంగా భావించి "మొత్తంగా తిరస్కరించారు".

భారత రాజ్యాంగంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఇంగ్లాండులో అమల్లో ఉన్న వెస్ట్‌మినిస్టర్ నమూనా. భారత పాలకుల ప్రచారం వల్ల అదే మన దేశంలో బహుళ ప్రచారంలో ఉన్నది. ప్రజాస్వామ్యంలో అది ఏకైక నమూనాయేమో అన్నంతగా వ్యాప్తిలో ఉంది. కాస్త చదువుకొన్నవారికి అధ్యక్ష పద్ధతి నమూనా కూడా ఉందని తెలుసు. ఈ రెండూ కాక ఇతర రూపాలున్నాయని చాలామందికి తెలియదు. నిజానికి ఈ రెండూ కూడా పెట్టుబడిదారీ విధానంతో విడదీయ రానంతగా ముడిపడిన బూర్జువా ప్రజాస్వామిక రూపాలు అన్న చారిత్రక వాస్తవం చాలామందికి వంటబట్టలేదు. చాలామందికి అలాంటి రాజకీయ స్పృహే లేదు. ఇప్పటితరంలో కమ్యూనిస్టు నామధేయులతో సహా చాలామందికి అదే ఏకైక ప్రమాణమైపోయింది. ప్రపంచదేశాల్లో ఇంకా అనేకానేక రూపాల ప్రజాస్వామ్యం ఉన్నదని కొద్దిమందికే తెలుసు. జనతా ప్రజాస్వామ్యం అన్న భావన వీటికి మౌలికంగా భిన్నమైనదన్న స్పృహ ముఖ్యంగా చదువుకున్నవారిలో కొద్దిమందికే ఉన్నది.

2008 డిసెంబర్ 18 – 22 తేదీల్లో ఢిల్లీలో ఇండియన్ సోషల్ సైన్స్ కాంగ్రెస్ 32వ వార్షిక సమావేశంలో 60వ సంవత్సరంలో అడుగుపెడుతున్న "భారత్ రిపబ్లిక్ పయనం ఎటు?" అన్న విషయంపై ఒక కీలకోపన్యాసంలో పైన పేర్కొన్న 1943 ఉపన్యాసాన్ని వివరించి చర్చించారు. అంబేద్కర్ అందులో వ్యక్తం చేసిన అభిప్రాయాల్లో కొన్నింటిని ఇక్కడ ఉదహరించడమైంది. ఆ కాంగ్రెస్‌కి హాజరైన వందలాదిమంది బుద్ధిజీవులకే కొత్తగా అనిపించిన విషయాలివి. వారిలో డజన్ల కొద్దీ అంబేద్కర్ స్కాలర్లు కూడా ఉన్నారు. వారు కూడా దాదాపు అందరూ అంబేద్కర్ వెల్లడించిన ఈ అభిప్రాయాలని మేం ఎన్నడూ గమనించలేదే అన్నారు. ఈనాటికీ ఇవి అంతగా ప్రచారం కాలేదని చెప్పవచ్చును. అంబేద్కర్ సాహిత్యం గురించి బహుళ ప్రచారం సాగే ఈనాడు కూడా ఇవి చాలా వరకు కొత్తగా కనిపిస్తాయంటే అతిశయోక్తి కాదు. ఎక్కడైనా ఎప్పుడైనా వర్తమాన పాలక వర్గాల అభిప్రాయాలే పరమ సత్యంగా, ప్రబలంగా ప్రచారంలో ఉంటాయని మార్క్స్ చెప్పినది ఎంత సత్యమో దీనితో బోధపడుతుంది.

ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్ ఆధ్వర్యంలో 1943 సెప్టెంబర్ 8-17 తేదీల్లో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ వర్కర్స్ స్టడీ క్యాంప్ అనేదొకటి నిర్వహించబడింది. ఆ శిబిరం ముగింపులో అంబేద్కర్ ఉపన్యసించారు. దానిలో ఆయన చెప్పిన విషయాలను ఉటంకించడం, వివరించడం ఈ వ్యాసం లక్ష్యం. భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య పద్ధతిని ప్రశ్నించడమే నేరంగా చిత్రిస్తున్న రోజులివి. అంతేకాదు, అలాంటి వారిపై రాజ్యద్రోహం (సెడిషన్) కేసులు కూడా మోపుతున్నారు. అలాంటి ఈ స్థితిలో అంబేద్కర్ ఆ ఉపన్యాసంలో ఏంచెప్పారో తెలుసుకుంటే చాలా ఆశ్చర్యం వేస్తుంది. ఇలాంటి కేసులు పెట్టడం ఎంత అన్యాయమో కూడా తెలుస్తుంది.

'తరతరాల రాజరికానికి వ్యతిరేకంగా యూరపులోని ఫ్యూడల్ వ్యతిరేక విప్లవాలు, ఉద్యమాల క్రమంలో ఏర్పడిన పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఒక శతాబ్ది కాలంలోనే తిరుగుబాటు (రివోల్ట్) వచ్చిందని, ఇది ఆశ్చర్యకరమని' అంబేద్కర్ అంటారు. అలా అని కూడా 70 ఏళ్లు దాటి పోయింది. ఈ మధ్య కాలంలో భారత ప్రజాస్వామ్యం ఇంకా ఎంతగా కుళ్లి పోయిందో మనం చూస్తున్నదే.

అయితే అంబేద్కర్ చనిపోయిన 34 ఏళ్లకు ఆయనకు మరణానంతర భారతరత్న బిరుదాన్నిచ్చారు. అప్పటి వి.పి. సింగ్ హయాంలో ఇచ్చారు. గాంధీ, నెహ్రూ, ఇందిరలు కాంగ్రెస్ వారి విగ్రహాలు అవి కాంగ్రెసేతర పక్షాలకు ఉపయోగపడవు. అందుకని ఆయా కాంగ్రెసేతర పక్షాలు జయప్రకాష్ నారాయణ్ని కొంత ఉపయోగించుకున్నాయి. తర్వాత అంబేద్కర్ని వారే మళ్లీ పెద్దయెత్తున వెలుగులోకి తెచ్చారు. తెలుగులో వీరి రచనలు విరివిగా ఎన్.టి.ఆర్. హయాంలోనే ప్రారంభమై వచ్చాయి. అప్పట్లో సంఘ్ పరివార్కి మరికొందరికి ఇది అంతగా రుచించలేదు. అంబేద్కర్ పేరుని ఒక యూనివర్సిటీకి పెట్టడాన్ని నిరసిస్తూ ఒక ఆందోళన సాగింది. తర్వాత రోజులు మారాయి. అంబేద్కర్ని వాడుకోడానికి అందరూ ప్రయత్నిస్తున్నారు. చివరికి సంఘ్ పరివార్ కూడా. ఆ ప్రయత్నంలోనే ఉంది.

తొలుత అంబేద్కర్ని రాజ్యాంగ సభలోకి రానివ్వకుండా చేశారు. ఆ తర్వాత 1952 సాధారణ ఎన్నికల్లోనూ, 1954 మే ఉప ఎన్నికల్లోనూ ఆయన ఎంపిగా నెగ్గకుండా ఓడించారు. (ఇలాంటి కొన్ని విషయాలను ఈ వ్యాసకర్తే లోగడ ఉటంకించాడు. 'వీక్షణం' జూన్ 2012 సంచికలోని 'విగ్రహ రాజకీయాలు' వ్యాసం చూడండి). అలా ఓడించిన కాంగ్రెస్వారు వాడుకోగాలేనిది, మేం వాడుకోకూడదా అన్నది సంఘ్పరివార్ తర్కం. కాంగ్రెస్ విస్మరించిన పి.వి. నరసింహారావు సమాధి చుట్టూ రాజకీయం చేసినట్టే బిజెపివారు.. నెహ్రూతోపాటు కాంగ్రెస్ నాయకులెవ్వరూ అంబేద్కర్ అంత్యక్రియలకు హాజరు కాలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ వ్యతిరేక, బిజెపి అనుకూల రాజకీయాల్లో భాగంగా ఈ విషయాలను ప్రధానస్రవంతి మీడియాలో బయటికి తెచ్చారు.

బిజెపి నాయకుడు వెంకయ్యనాయుడు వ్యాసాన్ని ఏప్రిల్ 15 'ఈనాడు', ఏప్రిల్ 19 'ఆంధ్రజ్యోతి' సంపాదకీయ పేజీల్లో ప్రముఖంగా ప్రచురించారు. రాబోయే ఎన్నికల సంగ్రామంలో అంబేద్కర్ ఓట్ల వాన కురిపిస్తారని, అవి తమకే చెందాలని ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. మోడీ పరివార్ ఈ కృత్రిమ వర్షాల ప్రయోగానికై వంద కోట్లు ఖర్చుపెడుతున్నది. పటేల్ విగ్రహం చాలదని వారికి బాగా తెలుసు. అంబేద్కర్, ఫూలే, రవిదాస్ ఇంకా ఇలా అనేకుల విగ్రహాలను ఊరేగించే ప్రయత్నాల్లో వారు బిజీగా రిన్నారు. ఇది కేవలం బిజెపి ప్రయత్నమే కాదు, పాలక వర్గాల కృషి కూడా. కుళ్లి కంపుకొడుతున్న పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ఏ అత్తరైనా మంచిదేనని వారి నమ్మకం.

పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మౌలికంగానే లోపభూయిష్టమైనదని 1943 ఉపన్యాసంలోనే చెప్పారు. తర్వాత అభిప్రాయం మార్చుకున్నారా? నిజానికి 1949లో రాజ్యాంగం వైరుధ్యాలమయం అని చెప్పారు. ఎవరికీ పనికి రానిదని, దాన్ని తగులబెట్టడానికి తానే మొదటివాడిని అనడాన్ని 1953 సెప్టెంబర్లో పార్లమెంటులోనే బల్లగుద్ది మరీ అంబేద్కర్ చెప్పారు. అది తొందరపాటులో అన్నారా, తర్వాత విరమించుకున్నారా అంటే ఆ తర్వాత మరో సందర్భంలో 1955 మార్చ్ 19 నాడు పార్లమెంటులోనే (రాజ్యసభలో) దానికి కారణాలను వివరించారు. నాటి రాజ్యసభలో డాక్టర్ అనుప్ సింగ్ ఎంపి ప్రశ్నకు అంబేద్కర్ సమాధానమిస్తూ "దేవుడే వచ్చి నెలకొంటాడని (రాజ్యాంగం అనే) గుడి కట్టించాం. కానీ అందులో దెయ్యం వచ్చి తిష్ట వేసింది. అందులో అసురులు కూర్చోడానికి ఆ గుడి కట్టలేదు. అలాంటప్పుడు ఆ గుడిని ధ్వంసం చేయక ఇంకేమి చేస్తాం? ఈ కారణంగానే రాజ్యాంగాన్ని తగులబెడతానన్నారు" సమర్థించుకున్నారు.

ఈ ఉదంతాన్ని కోట్ చేయడం కూడా నేరమేనంటారా? కేసు పెడతారా? దీనిని సానుకూలంగా కోట్ చేసి, స్వయంగా ఆర్ఎస్ఎస్ అధినేత సుదర్శన్ నాగ్పూర్లో జరిగిన ఒక ఆర్ఎస్ఎస్ శిక్షణా శిబిరంలో 2007 జూన్ 6 నాడు వివరించారు. (అప్పటి యుఎన్ఐ వార్త) పెడితే ఆయన కూడా కేసులు పెట్టాలి అని అన్నారు.

1943 ఉపన్యాసంలో భాగంలో అంబేద్కర్ చెప్పిన విషయాలని ఈ కింద ఉల్లేఖించడమైనది.

"సుదీర్ఘ రక్తసిక్త పోరాటాల ఫలితంగా రాచరికపు క్రూర నిరంకుశ పాలన అంతమై పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అంకురించినప్పుడు ప్రభుత్వ చట్రం అంతిమ స్వరూపమిదేనని భావించారు. దీనిని ప్రతి మానవుడికీ స్వేచ్ఛ, సంపత్తి, ఆనందం కోసం ప్రయత్నించే హక్కు కలిగి ఉండే యుగారంభంగా భావించారు. ఇటువంటి ఆకాంక్షలకి భిన్నంగా ఒక శతాబ్ది కూడా గడవకముందే అందరి ఆమోదముద్ర పొందిన పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా ఇంతటి తిరుగుబాటు రావడం ఆశ్చర్యకర పరిణామం. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పట్ల ఇంతటి అసంతృప్తి, అనంగీకారం ఎందువల్ల ఏర్పడ్డాయి? ఈ సమస్యను సత్వరమే పరిశీలించాల్సిన అవసరం మనదేశంలో ఉన్నంతగా మరేదేశంలోనూ లేదు. ఎందుకంటే ఇండియా పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచుకునే దిశగా ప్రయాణిస్తోంది."

"పార్లమెంటరీ ప్రజాస్వామ్యం గురించి తస్మాత్ జాగ్రత్త! అది పైకి కన్పిస్తున్నట్టుగా అత్యుత్తమమైనదేమీ కాదు (Not the best product) అని భారతీయులకు తగినంత ధైర్యంగా చెప్పగలవారి అవసరం ఎంతైనా ఉంది.

'పార్లమెంటరీ ప్రజాస్వామ్యపు ఈ విఫలతకు తప్పుడు భావజాలం గానీ, తప్పుడు నిర్మాణ వ్యవస్థ కానీ లేక రెండూ కలిసిగానీ కారణం కావచ్చు. భావజాలపరంగా రెండు ముఖ్య కారణాలున్నాయి. అందులో ఒకటి ఒప్పందం చేసుకునే స్వేచ్ఛ (freedom of contract) కలిగి ఉండడం అనే భావనే పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిందని నిస్సందేహంగా చెప్పవచ్చు. పార్లమెంటరీ డెమోక్రసీ ఆర్థిక అసమానతలని పరిగణనలోకే తీసుకోలేదు. సమానులు కాని వారి మధ్య జరిగే ఒప్పందాల ఫలితాలపై దృష్టి సారించనేలేదు. ఫ్రీడం ఆఫ్ కాంట్రాక్ట్ ద్వారా బలవంతులకి బలహీనులని దగాచేసే అవకాశం వుండడాన్ని పట్టించుకోలేదు. ఫలితంగా స్వేచ్ఛకి రక్షణగా ఉండడంతో పాటు పార్లమెంటరీ డెమోక్రసీ పేద, పీడిత వర్గాలకు ఆర్థిక అన్యాయాలను ఇంకా పెంచుకు పోతున్నది.

రెండోది: "సామాజిక, ఆర్థిక ప్రజాస్వామ్యం లేనిదే రాజకీయ ప్రజాస్వామ్యం విజయవంతం కాజాలదన్న సత్యాన్ని గ్రహించక పోవడంవల్ల పార్లమెంటరీ డెమోక్రసీ విఫలమైంది. రాజకీయ

ప్రజాస్వామ్యానికి జవజీవాలిచ్చేవి సామాజిక, ఆర్థిక ప్రజాస్వామ్యాలే. ఇవి ఎంత బలమైనవైతే రాజకీయ ప్రజాస్వామ్యం అంత బలవత్తరమవుతుంది. సమానత్వానికి మరోపేరు ప్రజాస్వామ్యం. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం స్వేచ్ఛ పట్ల ఒక తృష్ణని పెంచింది. కానీ సమానత్వ భావన వైపు కనీసంగా దృష్టి సారించనేలేదు. సమానత్వానికున్న ప్రాధాన్యతనది గుర్తించనేలేదు. స్వేచ్ఛ సమానతల మధ్య సంతులతను సాధించటానికి ప్రయత్నించనేలేదు. ఫలితంగా స్వేచ్ఛ సమానత్వాన్ని మింగేసి అంతులేని అసమానతలని మిగిల్చింది."

(ఇదే అభిప్రాయాన్ని ఆతర్వాత మరో కీలక సందర్భంలో కూడా అంబేద్కర్ వ్యక్తం చేశారు. 1949 నవంబర్ 25న రాజ్యాంగం తుది ముసాయిదాని ఆమోదించే సందర్భంలో ఇలా అన్నారు: "1950 జనవరి 26న మనం వైరుధ్యభరిత జీవితంలోకి అడుగిడబోతున్నాం. రాజకీయాలలో సమానత్వం ఉన్నా, సాంఘిక, ఆర్థిక జీవనాల్లో అసమానతలని చవిచూడబోతున్నాం.... సాధ్యమైనంత త్వరగా ఈ వైరుధ్యాలని తొలగించాలి. లేకపోతే ఈ అసెంబ్లీ ఎంతో శ్రమించి నిర్మించుకున్న ఈ నిర్మాణాన్నీ, రాజకీయ ప్రజాస్వామ్యాన్ని అసమానతలకు గురైన ప్రజలు ధ్వంసం చేసేస్తారు.'' తీవ్ర అసమానతలున్నా, ధ్వంసం చేయలేదు, అది వేరే సంగతి. దాని విశ్లేషణ వేరే చర్చనీయాంశం.)

"అన్ని రాజకీయ సమాజాలూ పాలకులు, పాలితులు అనే రెండు వర్గాలుగా విడిపోయాయి. ఇది మంచిది కాదు. ఈ సమస్య ఇక్కడితో ఆగి ఉంటే ఫరవాలేదు. దురదృష్టవశాత్తూ ఈ విభేధం అంతకంతకూ బలపడుతూ చీలికలని పెంచుతోంది. పాలకులెప్పుడూ పాలకవర్గం నుండే వస్తున్నారు. పాలితులేనాడూ పాలకవర్గం కాలేకపోతున్నారు. ప్రజలు తమనితాము పాలించుకోరు. ఒక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాక, అది తమ ప్రభుత్వం కాదనేదే మరచిపోయి, తమని పాలించమని అప్పగించి ఊరుకుంటారు. ఈ పరిస్థితిలో పార్లమెంటరీ డెమోక్రసీలో అది ప్రజలచేత, ప్రజలవలన నడిచే ప్రభుత్వం కాలేక పోయింది. ఆ కారణంగానే ప్రజలకొరకు పనిచేసే ప్రభుత్వంగా ఎంతమాత్రం కాలేకపోయింది. పార్లమెంటరీ డెమోక్రసీలో ప్రజా ప్రభుత్వానికి ఉండే ఎన్ని హంగులూ, పై మెరుగులూ ఉన్నా అది వాస్తవంలో వంశానుగత పాలిత వర్గాన్ని పాలించే వారసత్వ పాలకవర్గ ప్రభుత్వంగానే మిగిలిపోయింది. ("...is in reality a governament of a hereditary ruling class..."). పార్లమెంటరీ డెమోక్రసీ అంత ఘోరమైన అపజయానికి గురవటానికి ఈ దుర్మార్గమైన రాజకీయ జీవన నిర్మాణమే కారణం. అందువల్లనే ప్రజాస్వామ్యం సామాన్య ప్రజలకు హామీ ఇచ్చిన స్వేచ్ఛ, సంపత్తి, సంతోశాల ఆకాంక్షను ఈ పార్లమెంటరీ డెమోక్రసీ ఏ మాత్రం నెరవేర్చలేకపోయింది.

◆ ◆ ◆

"ఇటువంటి పరిస్థితులకి ఎవరు బాధ్యులు? దీనికి విరుగుడుగా ఉన్న ప్రత్యామ్నాయమేమిటి? అని అంబేద్కర్ ప్రశ్నించి" ఈ వ్యవస్థను అర్థం చేసుకోలేకపోయిన పీడిత వర్గాలదే బాధ్యత అంటారు. మానవాళిని పరిపాలిస్తున్న వ్యవస్థలకు సంబంధించిన సాహిత్యానికి శ్రామికవర్గం దూరంగా ఉండిపోయింది. వారు రూసో, స్టువార్ట్ మిల్, పోప్ లియో–13 వంటివారి రచనలు, కార్ల్‌మార్స్ కమ్యూనిస్టు మెనిఫెస్టోలోని విషయాలు తెలుసుకోవాలని, కానీ అలా చేయడంలేదని, దానికి బదులుగా, వారు ప్రాచీన కాలపు రాజుల, రాణుల పుక్కిటి పురాణాలను ఆనందించడంలో మునిగి తేలుతున్నారు అని విమర్శిస్తారు. ప్రభుత్వాన్ని చేజిక్కించుకోవాలనే కోరిక లేకపోవటం వారు చేస్తున్న పెద్దతప్పు అంటారు. తమ ప్రయోజనాలని రక్షించే విధంగా ప్రభుత్వాన్ని అదుపులో పెట్టుకోవటం అవసరం అన్న స్పృహ కూడా వారికిలేదు అంటారు. శ్రామికులకున్న ప్రతీ సమస్యకీ పరిష్కారం ట్రేడ్ యూనియన్లలోనే చూడడం పెద్దతప్పు అని విమర్శిస్తారు. ప్రభుత్వాన్ని తమ అదుపులో ఉంచుకోవటమనేది కార్మికుల లక్ష్యమై ఉండాలి అంటారు.

ఆ తర్వాత, ఈనాడు దేశమంతటా బాగా చర్చనీయాంశంగా తయారైన జాతీయవాదం గురించి ఇలా అంటారు: "జాతీయత అనే భావనలో కొట్టుకుపోవడం శ్రామికవర్గం చేస్తున్న మూడో తప్పు." "ప్రతి విషయంలోనూ ముప్పేట్టుకునే స్థితిలో ఉన్న కార్మికవర్గం 'సోకాల్డ్' జాతీయత పేరుమీద తమకున్న సమస్తాన్నీ త్యాగం చేస్తోంది. ఏ జాతీయత కోసం వారు తమ సర్వస్వాన్నీ అర్పిస్తున్నారో, ఆ జాతీయవాదం స్థిరపడినప్పుడు, తద్వారా తమకు సాంఘిక, ఆర్థిక సమానత్వం లభిస్తుందా అని వారు ఆలోచించడం లేదు. శ్రామికుల త్యాగాల పునాదులపై పెంపొందిన స్వతంత్ర జాతీయ రాజ్యాలు పాలక వర్గాల ఆధిపత్యంలో శ్రామిక వర్గానికి శత్రువులుగా మారుతున్నాయి. ఈ విధంగా శ్రామికులు తమని తాము అత్యంత హీనమైన దోపిడీకి బలి చేసుకుంటున్నారు" అని అన్నారు.

"భారత కార్మికవర్గానికి ట్రేడ్ యూనియన్లు ఏర్పరచడమే అంతిమ లక్ష్యం కాకూడదు. ప్రభుత్వ నిర్వహణా వర్గంగా తయారవడం వారి లక్ష్యం కావాలి. దీన్ని సాధించడానికి కార్మికులతో ఒక రాజకీయ పార్టీని ఏర్పరచుకోవాలి. సముచిత జ్ఞాన సముపార్జన లేకుండా అధికారాన్ని చేజిక్కించుకోలేమని వారు గ్రహించాలి. తాము ఇంతకన్నా మెరుగ్గా పాలించగలమని శ్రామికులు నిరూపించుకోగలగాలి" అంటారు. శ్రామికవర్గం పాలకవర్గంగా ఎదిగేలా చేయాలి అంటారు.

పాలకవర్గాల ప్రచారాల, ప్రలోభాల ఉచ్చులో పడకుండా శ్రామికవర్గాలు ఈ విషయాలను లోతుగా పరిశీలించుకోవాలి. కనీసం "మేడే" లాంటి సందర్భాల్లోనైనా వీటిని పునశ్చరణ చేసుకోవాలి. అంబేద్కర్ వాదుల్లోనూ పాలకవర్గాల్లో షరీకై పోయిన సెక్షన్లు, వారి రచయితలు, మేధావులు, పాత్రికేయులు ఇలాంటి వాటిని బయటికి తీసుకురావడంలేదు. నిజానికి కప్పి పెడుతున్నారు.

కాబట్టి 'భారత రాజ్యాంగ శిల్పి' అన్నదాన్ని పై వివరణ దృష్ట్యా చాలా పరిమితార్థంలోనే తీసుకోవాల్సి ఉంటుంది. ఇన్ని పరిమితులున్నా రాజ్యాంగ కమిటీలోను, దానికి చైర్మన్ గాను వుండడానికి సమ్మతించి ఆ పని చేసి పెట్టారు. ఆ మేరకు ప్రధాన బాధ్యత ఆయనకుంటుంది. ఆ విధంగా భారత పాలకవర్గాలకు ఒక కీలకమైన పనిచేసిపెట్టారు అనేది కాదనలేని సత్యం.

1943లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం గురించి ఇలా చెప్పిన అంబేద్కర్ తర్వాత అలాంటి పాలనకే ఎందుకు దోహదం చేశారు? ఇది సహజమైన ప్రశ్న. లోతుగా పరిశీలించాల్సిన ప్రశ్న. తక్షణం చెప్పగల

సెక్యులరిజం - టెర్రరిజం

***పాలకుల ఆధిపత్య స్వభావంతో జాతుల మధ్య, మతాల మధ్య ఘర్షణలు సృష్టించి తమ అధికారాన్ని నిలుపుకోవడానికి ప్రయత్నిస్తుంటారని అంటున్నారు* విద్యాభూషణ్**

మానవుడికి ఈ ప్రపంచానికి మధ్యనున్న సంబంధాన్నే కాకుండా, మానవుడు ఏర్పరుచుకున్న సర్వ సామాజిక వ్యవస్థల గురించి కూడా విజ్ఞాన శాస్త్రం వివరిస్తుంది. అంటే ఈ ప్రపంచంలో మానవుడు ఎలా మసులుకుంటే 'మనుగడ' సుఖప్రదమవుతుందన్నది ఈ విజ్ఞాన శాస్త్రం నిర్దేశిస్తుంది. దీన్ని అవగతం చేసుకునే, ఇందుకనుగుణంగా జీవన మార్గాన్ని నిర్మించుకోవడమే 'సెక్యులరిజం' అవుతుంది. ఏ రాజ్యంలోనైనా భిన్న మతాలు ఉండొచ్చు. వీటికి అనుచరగణం కూడా తప్పనిసరి. ఈ భిన్న మతాల అనుచరులు ఒకరిపట్ల మరొకరు సహనంతో మెలగడమన్నదే వివేచన. అయితే ఇంత వరకూ ఈ మత సహనం అన్నది ఆచరణ రీత్యా సఫలం అయినట్లు ఏ చరిత్రా చెప్పలేదు. మతాల మధ్య భిన్నాభిప్రాయాలు తప్పనిసరి. అందుకే మతాల మధ్య ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఘర్షణలూ తప్పవు. ఓ దశలో ఘర్షణలు లేని సామరస్యత లీలగా కనిపించినంత మాత్రాన, దీన్నే 'సెక్యులర్ వ్యవస్థ'ని సూత్రీకరించలేం. ఓ రాజ్యంలో వివిధ మతాలను ఆచరించే స్వేచ్ఛాయుత వాతావరణం నెలకొనవచ్చు. భిన్న మతాల మధ్య స్వేచ్ఛా – సహజీవనాన్ని 'రాజ్యం' ప్రోత్సహించినంత మాత్రాన అదీ 'సెక్యులరిజం' కాదు.

అసలు సమాజం 'సెక్యులర్' కావాలీ అంటే దాన్ని వెన్నంటి ఉన్న 'శాస్త్రీయ దృక్పథం' అలవడాలి. 'సెక్యులరిజం'లో మత ప్రసక్తి ఉండదు. అంటే మతరాహిత్యమే సెక్యులరిజానికి వెన్నెముక. అలా అని మతాన్ని బలవంతంగా అణిచివేసి, నిర్బంధంగా వాస్తవాన్ని ప్రజల నెత్తిన రుద్దేయడమూ 'సెక్యులరిజం' కాదు. ఈ పనిని రాజ్యం చేపట్టాలనుకోవడమూ తప్పే. ఎందుకంటే 'సెక్యులరిజం' అంటే రాజకీయ భావన కాదు. అదో సామాజిక – సాంస్కృతిక భావన. ఇలా అనుకున్నప్పుడు

జవాబు ఏమిటంటే – ఆ తర్వాతి రోజుల్లో ఆయన రాజ్యాంగ రచనా కమిటీ ఛైర్మన్ అయ్యారు. రాజ్యాంగసభ చర్చించి ఆమోదించిన అంశాలను డ్రాఫ్టు చేయడం వరకే ఆ కమిటీ పని. ఆ కమిటీలో భారత పాలకవర్గ మేధావులు, నిపుణులు ఇంకా ఏడెనిమిదిమంది ఉన్నారు. వారందరి సమ్మతితోనే ముసాయిదా రచన సాధ్యం. ఆయన దాని ఛైర్మన్ మాత్రమే. దాని నెత్తిన బ్రిటిష్ వారు నియమించిన అధికారి, రాజ్యాంగ నిపుణుడు బెనెగళ్ నర్సింగరావు ఐసిఎస్ సలహాదారుగా ఉన్నారు.

రాజ్యాంగం, ప్రజాస్వామ్యం గురించి అంబేద్కర్ తన అసంతృప్తిని, తీవ్ర స్వరంతో కూడా, వినిపించారు. 1953లో పార్లమెంటులోనే (రాజ్యాంగసభ, సెప్టెంబర్ 2) ఒక చర్చ సందర్భంగా దళితుల, మైనారిటీల ప్రయోజనాల సంరక్షణకై గవర్నర్లకు ప్రత్యేక అధికారాలుండాల్సింది, అవిలేవు అని చెప్తూ ఇలా అన్నారు:

"మీరేకదా రాజ్యాంగాన్ని తయారు చేసినవారు అని చాలామంది మళ్లీమళ్లీ నాతో అంటుంటారు. దీనికి నా జవాబు: నేనొక కిరాయి రాయసగాణ్ణి మాత్రమే (hack). నన్ను ఏమి చేయమంటే అది చేశాను – అందులో నాకు చాలా ఇష్టం లేకపోయినా."

(hack అంటే "డల్ రొటీన్ పనికై" కిరాయికి తీసుకోబడిన వ్యక్తి అని ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ వివరణ)

అప్పుడు "మీరు రాజ్యాంగాన్ని సమర్థిస్తుంటారు కదా" అని ఒక సభ్యుడన్నారు. "న్యాయవాదులమైన మేం చాలా వాటిని డిఫెండ్ చేస్తుంటాం" అని అంబేద్కర్ దానికి విసురుగా జవాబిచ్చారు. అంబేద్కరే రాజ్యాంగాన్ని డ్రాఫ్ట్ చేసారు కదా అని హోంమంత్రి కట్జూ అన్నారు. దాన్ని ఖండిస్తూ కోపంగా ఇలా జవాబిచ్చారు అంబేద్కర్: నా మిత్రులు తరచుగా ఈ మాటే అంటుంటారు. ఈ రాజ్యాంగాన్ని తగులబెట్టడానికి మొదటివాడిగా ఉంటాను అని చెప్పడానికి నేను సిద్ధంగా ఉన్నాను. నాకీ రాజ్యాంగం అక్కర్లేదు. అది ఎవరికీ తగినట్టుగా లేదు. (I don't want it. It does not suit any body.)

(ఈ విషయాలు ధనంజయ కీర్ రచించిన 530 పేజీల అంబేద్కర్ జీవిత చరిత్ర(1954) లో ఉన్నాయి. అంబేద్కర్ చాలా వరకు ఇంటర్వ్యూ చేసి, అనేక సంఘటనల గురించి ఆయన నుంచే వివరణలను పొంది రచించారు.)

ప్రజాస్వామ్యం, జాతీయవాదం ఇలాంటి వాటి గురించి అంబేద్కర్ ఒక దశలో ఏమన్నారో పైన చూశాం. వీటిని లోతుగా అధ్యయనం చేయాల్సి ఉంది. అభిప్రాయాల ఆధారంగా ముద్రలు వేసి, శిక్షించడం ఎంత నిరంకుశత్వమో అర్థం చేసుకోవడానికి ఇవి ఉపయోగపడతాయి.

మోడీ ప్రభుత్వం ఈనాడు రాజద్రోహం కేసులు పెడుతున్న తీరు చూస్తే మొట్టమొదట అంబేద్కర్ పైనే ఈ కేసు పెట్టవలసి వస్తుందని చెప్పాలి. మరణానంతర భారతరత్న లాగే, మరణానంతర రాజద్రోహం కేసులు పెట్టాలి. అది చట్ట పరంగా సాధ్యమైతే అలా పెట్టాలని సంఘ్ పరివార్ వారిలో కొందరు చెప్పేవారే. అప్పుడు మోడీ దాన్ని ఎంతో "సంయమనం"తో వద్దని చెప్పేవారు. ఇది ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగమని చెప్పేబదులు, మోడీ ఎంతో సంయమనంతో వ్యవహరించారు అని మీడియాలోని భక్తులు కీర్తించేవారు.

(రచయిత పాత్రికేయులు) వీ

'సెక్యులరిజం' అమలు పరిపూర్తిగా రాజ్యందే కాదు. సమాజం అందుకు అవసరమైన అనువైన వైజ్ఞానిక సంస్కృతిని రూపొందించుకోగలగాలి. ఇందుకు 'రాజ్యం' సహకరించాలి, ప్రోత్సహించాలి. ఈ తరహా స్వేచ్ఛాయుత భావనే 'సెక్యులరిజం' అయినప్పుడు మత ప్రభావానికి అవకాశం ఉండదు. మతరాహిత్య భావనకు పాదుపడుతుంది. క్రమేణా ఈ మతరాహిత్య భావన, వైజ్ఞానిక మేళవింపులతో, ఓ 'సంస్కృతి'గా రూపొందగలుగుతుంది. ఈ సంస్కృతీ విలువలను ఆచరణ రీత్యా అన్ని జీవన పార్శ్వాలకు అన్వయించుకో గలిగినప్పుడు, 'సెక్యులర్ వ్యవస్థ' ఉనికిలోకి రాగలుగుతుంది, వస్తుంది కూడా.

భారతదేశంలో 'సెక్యులరిజం' గురించి ప్రస్తావించినప్పుడు, అసలు 'సెక్యులరిజం' భారతీయ భావనే కాదు. ఆది నుంచి పుక్కిడి–పురాణాలతో తలమునకలైన వాస్తవం మన ముందుంది. మానవజాతి పురోగమన దిశలో కొన్ని విలువైన అంశాలను దిగుమతి చేసుకుంది. ఈ దిగుమతి క్రమంలో ఈ భావనా మనకలవడింది. ఈ రకంగా దిగుమతైన శాస్త్రీయ భావనలు సైతం, మన వేద పురాణాల్లో ఉన్నాయనే భారతీయ మేధావులూ మన ముందే ఉన్నారు. అది వేరే సంగతి.

మన మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధకృష్ణ రాసిన 'భారతీయ తత్వశాస్త్ర చరిత్ర' గ్రంథంలో 'సెక్యులరిజం' అంటే 'సర్వమత సమభావన' అని నిర్వచించారు. ఓ మతవాదిగా ఆయన అనుసరించిన వైఖరే ఈ నిర్వచనం. పేరుకు ఆయన సర్వమత సమభావన అని ప్రవచించినా ఆచరణ రీత్యా జరిగేది మాత్రం హిందూమత ప్రోత్సాహమే. తత్ఫలితంగానే ప్రభుత్వ యంత్రాంగం జరిపించే ప్రారంభోత్సవాలన్నీ పురోహితుల మంత్రాలు, పూజలు, కొబ్బరికాయలు కొట్టడం ఓ రివాజయినాయి ఈనాటి వరకూ. ఆచరణ రీత్యా ఇదీ మన 'సెక్యులరిజం'. పైగా దేశాన్ని పాలించే రాష్ట్రపతులు – ప్రధాన మంత్రులు బాబాల చుట్టూ ప్రదక్షిణలు చేయడాన్ని ప్రశ్నిస్తే, మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు దీన్ని 'ధర్మశక్తికి రాజ్యశక్తి తలవంచడం'గా అభివర్ణించారు. అంటే మరో మాటలో సూటిగా చెప్పాలంటే, ఆధునికాన్ని మధ్య యుగాల నాటికి నెట్టేయడం అన్నమాట. ఎందుకంటే, మధ్య యుగాల కాలంలో మతాధిపతులే రాజ్యాలను పాలించారు కదా. ధార్మికత రాజ్య శక్తిగా చలామణీ అయింది కదా. ఇలా, ఈ తరహాలో 'సెక్యులరిజాని'కి అర్థం రాజకీయ పరిభాష తనకనువైన రీతిలో అన్వయించుకున్న, (కుంటున్న) పరిస్థితులు నేటికీ మన ముందు సజీవంగా ఉన్నాయి.

అయితే కాల క్రమంలో మూఢనమ్మకాల ప్రభావం నుంచి మనిషన్నవాడు బైటపడితే, తనకేమి కావాలో, ఈ సమాజంలో ఎలా మసలుకోవాలో నిర్ణయించుకోగలడని, మంచి ప్రవర్తనను అలవర్చుకుని మంచి సమాజాన్ని నిర్మించుకోగలడనీ భావోద్యమాలు ఉనికిలోకి వచ్చాయి. అదే భౌతికవాదం, హేతువాదం, మానవతావాదం. ఇవి ఉనికిలోకి వచ్చి శతాబ్దాలు గడిచినా రాజకీయం చేపడుతున్న ప్రచార దుమారంలో నిలవలేకపోతున్నాయి. వాస్తవాన్ని గుర్తెరగడంలో మనిషి యోచన మసకబారిపోతుంది. మనిషి ఆలోచన ఎంతసేపూ అధికారం – పెత్తనం – ఈ రెండూ కల్పించగల అవకాశాల వైపు వెంపర్లాడుతుంది. మంచి – అధర్మం మంచుకొండలైనాయి. ఈ తరహా యోచనకు ఇహ – పరభేదం లేకుండా పోయింది. ఫలితంగా మానవ విలువలు అంటరానివైనాయి. ఈ దశలో మానవ సామాజిక వ్యవహారాలను నిర్దేశిస్తూ నిర్వహణా బాధ్యతను చేపట్టాల్సిన 'రాజకీయం' సైతం ఈ భావోద్యమంలో ఓ శాఖై, స్వార్థ ప్రయోజన కాంక్షతో సంకుచితం అయిపోయింది. ఇందుకు అధికార – ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకీకృతం అయిపోతున్నాయి, అధికారమే పరమావధిగా. ప్రగతిశీల మానవ జీవన తత్వానికి పట్టుకొమ్మ అయిన 'కమ్యూనిజం' సైతం రాజకీయాధికార సాధనకై ప్రాకులాడడంతో, కేవలం కొన్ని పడిగట్టు పదాలకై పరిమితమై పోయింది. ఉత్పత్తి సాధనాలు ఉత్పత్తిదారుడి సొంతమయ్యే బదులు ప్రభుత్వ పరమై, ప్రభుత్వమే దోపిడీ దారుడి అవతారమెత్తింది. ప్రపంచీకరణ నేపథ్యంలో ఈ దోపిడీ నలు దిశలా విస్తరించి, కేవలం 'వంచనే' లక్ష్యంగా విరాజిల్లుతా ఉంది.

ఈ పరిస్థితికి ప్రత్యామ్నాయం ప్రజలంతా సమభావంతో, సమృద్భావంతో తమ మధ్యనున్న సామాజిక సంబంధాలను సామరస్యంతో నిర్వహించుకోవడానికి తోడ్పడే ఆచరణాత్మక ఆలోచనలను 'రాజకీయం' చేపట్టాలి. అందుకు తగ్గ విజ్ఞానాన్ని వ్యాప్తి చేస్తూ ప్రజలను చైతన్య పరచాలి. ఇందుకు నేటి 'రాజకీయం' సమాయత్తం కాగలుగుతుందా? అడ్డగోలు అధికారం ఇందుకు ఎందుకు అంగీకరిస్తుంది? ప్రగతిశీల ప్రత్యామ్నాయ శక్తులే ప్రశ్నించడాన్ని తట్టుకోలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు, ఇది ఇంకెలా సాధ్యం?

మత పునాదుల మీద నిర్మించబడ్డ భారతీయ సమాజంలో విజ్ఞానాన్ని వ్యాప్తి చేయడం కన్నా అజ్ఞానాన్ని వ్యాప్తి చేయడమే తేలిక. అజ్ఞానంలో ఉన్న సమాజంలో రాజకీయం, ఆర్థికాది – అధికారాలను సాధించడం సులువవుతుంది. అందుకే అధికారం యజ్ఞాలు – యాగాలు, కుంభమేళాలు – పుష్కరాలను ప్రజా ధనంతో పరిఢవిల్లేలా నిర్వహిస్తుంది. అనుకోని అవంతరాలు ఎదురైతే, 'కర్మ సిద్ధాంత' ట్యాగును ముడేస్తుంది. పైగా తక్షణ సానుకూల ఆచరణ ఫలితంగా, 'భవిష్యత్తు బంగారు మయం కాగలదనే' అరచేతిలో స్వర్గం చూపించి వర్తమానాన్ని సమస్యల చీకటిలో చిదిమేస్తుంది. దీన్నే నాటి గాంధీ – తిలక్‌లు మొదలుకుని నేటి విశ్వ హిందూ పరిషత్ వరకూ విశ్వసించేది. అనాదిగా 'పరాధీనత'ను అణువణువునా వంటబట్టించుకున్న 'సామాన్యుడు' బతుకుపోరులో ఓ పనిముట్టుగానే మిగిలిపోతున్నాడు. ఆధునిక జీవన శైలిలో జరుగుతుందీ ఇదే. తన ఉత్పత్తిని తాను వినియోగించుకోలేని వైమన్యత దీనికి పరిష్కారం. హ్యూమనిస్టు పునరుజ్జీవనమే నని ఎం.ఎస్. రాయ్ పేర్కొన్నారు. ఈ హ్యూమనిస్టు ధోరణి లోపించినందువల్ల విపరీత రాజకీయాధికారం సైతం వైషమ్యానికి గురవడాన్ని గమనించవచ్చు. ఈ వైషమ్యాల నుంచి బైటపడకుంటే ఇంక 'ఆధునికత'కు అర్థమేది? 'విజ్ఞానం' అన్న మాటకు విలువేది??

ఇకపోతే మానవుడు తను వివేకాన్ని, వివేచనను అలవర్చుకోగలిగింది తన చుట్టూ అనునిత్యం నియమానుసారం నర్తిస్తున్న ప్రకృతి పరంగానే. ఈ నిత్య సత్యాన్వేషణలో మనిషి విచక్షణా శక్తిని వినియోగించుకుని యుక్తా యుక్తాలను గ్రహించి, ఓ జీవన సత్యాన్ని లేదా జీవన తత్వాన్ని ఏర్పర్చుకోగలుగుతాడు. ఈ జీవన తత్వాన్ని ఏర్పర్చుకోగలిగే విధానాన్నే 'హేతువాదం' అంటారు. కార్యాచరణను విశ్లేషించే 'తర్కం' ఇందుకు తోడవుతుంది. ఈ తరహాలో రూపొందించుకున్న తర్కంతో కూడిన హేతువాదం జీవన గమనాన్ని నియంత్రించగలుగుతుంది.

ఇక, వ్యవస్థీకృతం చెందిన ఓ నాటి విజ్ఞానమే 'మతం' అయినప్పుడు, ఏ మతమూ ఏనాడూ భిన్న భావాలను సహించలేదు. తాము నిర్దేశించుకున్న మత గ్రంథాల మార్గానికి భిన్నంగా ఆలోచించే హక్కు, ప్రవర్తించే హక్కును మతం ఏ ఒక్కరికీ అనుమతించదు. అందుకే వీటిలో తప్పుల్ని గమనించలేని వారికి, మరి దేనిలోనూ తప్పుల్ని గ్రహించే వివేకం ఉండదు. అందుకే మార్క్స్, విమర్శ మతంతోనే మొదలవుతుందంటారు.

'హ్యూమనిజం' అంటే మానవతావాదం. మనిషిని మనిషిగానే చూడాలంటుంది కాని జాతి, మతం, కాల వర్గాల్లో భాగంగా చూడదు. మనిషికి సంబంధించిన అంశాలన్నింటిలోనూ మనిషినే సర్వ నిర్ణయాధికారిగా పరిగణిస్తుంది. మనిషిని పరాధీనుడిగా భావించడం మానవ వాదానికే విరుద్ధం. ఈ తాత్వికతకు విజ్ఞాన శాస్త్రం, శాస్త్రీయ దృక్పథం ఆలంబనాలు. అయితే మనిషి మనుగడను నెరపుతున్న ప్రజాస్వామ్యం, పుక్కిడి పురాణాల మయం కావడంతో, ఉన్నత వర్గాలకే పరిమితం కావడం గమనించదగ్గది. రాజకీయ సమతాభావనన్నది ఓ మంచు కొండయింది. సర్వమానవ సమతా భావమన్నది పూర్తిగా కొరవడింది. ఫలితంగా జాతీయోన్మాదం జడలు విప్పగలుగుతుంది. జాతులు, మతాలు, వర్గాలు అంతర్జాతీయ స్థాయిలో కూటములుగా ఏర్పడి పరస్పర ఆధిపత్యానికి వేదికలవుతున్నాయి. ఈ అపశృతుల్ని అధిగమించాలీ అంటే, మనిషిని మనిషిగా గుర్తిస్తూ సర్వ సత్తాకత కలిగిన వానిగా భావించే 'సంస్కారం' వృద్ధి చెందాలి. ఇందుకు పునాది సమాజమే. ఈ సామాజిక సంబంధాలను సజావుగా, సామరస్యంగా నెరపేందుకు అజమాయిషీ చేయాల్సింది రాజకీయమే. మరీ 'రాజకీయం' గాడి తప్పి 'అధికారమే' లక్ష్యమనుకున్నప్పుడు 'సామరస్యత' ఎక్కడిది? రాజకీయానికే సంస్కారం లోపించినప్పుడు ఇక విచక్షణ ఎక్కడిది? ఈ విచక్షణా రహిత రాజకీయాల ఫలితంగానే ప్రపంచ దేశాల్లో సైతం వేళ్లూనుకుంటున్న ఆధిపత్య ధోరణి ఫలితంగా జాతి వైషమ్యాలు ప్రత్యమ్నాయంగా అణచివేతకు గురవుతున్న పీడితులు - (బాధితులు) సహనాన్ని కోల్పోయి, అనువైన రీతిలో ప్రతిఘటనలకు సమాయత్త మవుతున్నారు. ఈ సామాన్యుని 'ప్రతిఘటనలు' సైతం, ఒక్కోసారి ఆధిపత్య వర్గాలకు ఓ పనిముట్టుగా ఉపయోగించుకునే అవకాశాలనివ్వడం - తుదకు ప్రత్యమ్నాయంగా నిలవడమూ జరుగుతుంది. కడకు హింస - ప్రతిహింస తెర మీదకు రావడం అనివార్యమవుతుంది. ఒకరినొకరు తుదముట్టించుకునే యత్నంలో 'నరమేధం' ఓ సంస్కృతిగా రూపుదిద్దుకుంటుంది. ఈ దాడుల్లో సామాన్యులే బలిపశువులు అవుతున్నప్పటికీ, ఆధిపత్య - ప్రత్యామ్నాయ శక్తుల్లో విచక్షణ కళ్లు తెరవడం లేదు. ఆధిపత్యానికి అధికారం తప్ప మరోటి పట్టకపోవడంతో, కనీస అవసరాల కోసం, తమ ఉనికిని కాపాడుకునే యత్నంలో 'డూ ఆర్ డై' అనే తప్పనిసరి పరిస్థితికి బాధితులు నెట్టేయబడుతున్నారు. ఈ పరిస్థితికి నేడు జనాభాలో మెజార్టీగా నిలుస్తున్న యువతే నెట్టేయబడడం గమనార్హం. దేశ సర్వతోముఖాభివృద్ధికి దోహద పడాల్సిన యువత ఈ తరహా తీవ్రవాద ప్రభావానికి లోనవడం విచారకరమే కాదు, ప్రమాదకరం.

ఇంత వరకూ చర్చించిన 'తాత్వికత' ఆధారంగా విశ్వ వ్యాపిత తీవ్రవాద, వ్యతిరేక వాదనలను సమీక్షించుకుంటే, వాస్తవం అవగతమవుతుంది. మన తెలంగాణ చరిత్రను తిరగతోడితే, గత కాలపు నైజాం పాలనలో నాటి రాచరిక భావజాలాన్ని మెజార్టీ ప్రజల నెత్తిన రుద్ది వారి సంస్కృతిని అణగదొక్కే ప్రయత్నం జరిగింది. దాని ప్రతిఘటనగానే ప్రజా తిరుగుబాటుకు దారితీసింది. ఇదే తరహాలో కశ్మీర్‌లో అయితే అక్కడ రాజు హిందూ. మెజార్టీగా మైనార్టీలకు వ్యతిరేకంగా పాలన చేపట్టిన ఫలితమే కశ్మీరీ సమస్య. రాష్ట్ర ఏర్పాటు విషయంలో ప్రజాస్వామ్య ప్రభుత్వంగా చెప్పుకుంటున్న పాలకులు ప్రజాభిప్రాయ సేకరణకు తిలోదకాలిచ్చి అవకాశవాద విధానాలను చేపట్టిన ఫలితంగా జాతుల మధ్య అగాధం ఏర్పడింది. అది ఈనాటికీ ఆరని రావణకాష్టంలా రగులుతూనే ఉంది. రగిలిస్తూనే ఉన్నారు. ఇదే సందర్భంగా ఓసారి శ్రీలంకను తడిమిచూస్తే ఒక జాతి, వేరొక జాతిని అణగదొక్కజూస్తే తమ ఉనికిని కాపాడుకునే యత్నంలో వైషమ్యాలు తలెత్తడాన్ని గమనించవచ్చు. ఇక, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అరబ్ - గల్ఫ్ దేశాలను పరికిస్తే, ఒకే మతస్తుల మధ్య అంతర్గత ఆధిపత్యపోరు. షియా - సున్నీల మధ్య మెజార్టీ మైనార్టీ ప్రజలను అణగదొక్కే యత్నం కనిపిస్తుంది. దీన్ని సామ్రాజ్యవాదం తమ అవసరాల కనుగుణంగా తన ప్రయోజనాలను నెరవేర్చుకునేందుకు ఎవరినో ఒకరిని సమర్థించేందుకు పాల్పడే వైషమ్యాలను రెచ్చగొట్టడం చూడొచ్చు. ఈ తరహాలో ప్రపంచ దేశాలపై 'ఆధిపత్యం' కొరకు 'పోరు'ను ప్రోత్సహించడం జరుగుతుంది. పోరును ప్రోత్సహించడం వారి వారి ఆయుధ వ్యాపారానికి దోహదపడొచ్చునేమో గాని, ప్రపంచ శాంతిని తుదముట్టించడం కాదనలేని అక్షర సత్యం. ఈ ఆధిపత్య పోరును అంతం చేసేందుకు ఎవరెన్ని సూక్తులు వల్లిస్తున్నా, అవి ఆచరణా పరంగా లేని కారణంగా సమస్యను మరింత జటిలం చేసేందుకే దోహదపడుతున్నాయి తప్ప పరిష్కారాన్ని చూపడం లేదు.

ఇందుకు పరిష్కారంగా కావల్సింది పాలకుల్లో చిత్తశుద్ధి. తాము రాసుకున్న ఒడంబడికలను దేశాలు తమ రాజ్యాంగాలను తూచ తప్పక ఆచరించే ప్రయత్నానికి కట్టుబడి ఉండాలి. జాతుల సంస్కృతులను గౌరవించగలగాలి. ప్రజాస్వామ్య పునాదులను పటిష్టం చేస్తూ సర్వమానవాళి సమున్నతిని కాంక్షించాలి. ఏ దేశానికాదేశం ప్రజల కనీస అవసరాలను - ఉపాధిని కల్పించడంలో ఆచరణాత్మకంగా ముందుకు రావాలి. అప్పుడే తీవ్రవాదానికి చరమగీతం పాడగలుగుతాం. ఉన్నత విద్యావంతులైన ఉద్యమ కారులూ తమ వాద - ప్రతివాదనలను సహేతుకంగా విశ్లేషించుకోగలుగుతారు. సమస్యకు పరిష్కారం అనివార్యమైనప్పుడు, చిత్తశుద్ధితో కూడిన 'యోచన' తప్పకుండా పరిష్కారాన్ని చూపగలుగుతుంది. ఎప్పుడైతే స్వార్థం ద్వంద్వ వైఖరికి తావిస్తుందో, అప్పుడే పరిష్కారం దారి తప్పుతుంది. ఒక రూపం నుండి మరో రూపానికి రూపాంతరం చెందుతుంది. తక్షణం ఆత్మ విమర్శా ధోరణిలో సమీక్షించుకుని, ప్రత్యామ్నాయాన్ని శోధించాలి, సాధించాలి. లేకుంటే అంతవరకూ ఈ జాతుల మధ్య వైషమ్యాలు కొనసాగుతూనే ఉంటాయి. అందుకు పాలకులతో పాటు ప్రతీ ఒక్కరూ బాధ్యత వహించాల్సిందే!

(రచయిత పాత్రికేయులు) వీ

సంక్షోభంలో టర్కీ

***సామ్రాజ్యవాద శక్తులు తమ అవసరాల కోసం దేశాలను ఎలా వాడుకుంటాయో, అవసరం తీరాక వాటిని ఎలా కూలదోస్తాయో టర్కీలో తాజా సంక్షోభం సందర్భంగా వివరిస్తున్నారు* అర్వాణి రాజేంద్రబాబు**

టర్కీలో జరిగే పరిణామాలు కొన్ని ప్రత్యేకంగా ఉండి ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తాయి. కొన్నేళ్ల క్రితం ముస్లిం మహిళలు తప్పనిసరిగా బురఖా ధరించాలనే నిబంధన ఎత్తివేయాలని టర్కీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల ప్రపంచంలోని సెక్యులర్ శక్తులు హర్షం ప్రకటించాయి. అలాగే, తమ దేశంలో ఉరిశిక్ష రద్దుచేస్తూ తీసుకున్న నిర్ణయం పట్ల కూడా ప్రపంచంలోని ప్రజాస్వామ్య ప్రియులు ఆనందపడ్డారు. నిన్నగాక మొన్న జులై 15 నాటి రాత్రి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికయిన ప్రభుత్వాన్ని కూలదోసే ఉద్దేశంతో మిలిటరీలోని కొన్నివర్గాలు తిరుగుబాటుకు ప్రయత్నిస్తే ప్రజలు రోడ్ల మీదకు వచ్చి సైనిక బలగాలకు, వాటి ట్యాంకర్లకు ఎదురు నిలిచి ప్రభుత్వాన్ని సమర్థించడం, ఆ దేశంలోని ప్రతిపక్షపార్టీలు కూడా సైనిక తిరుగుబాటును తెగనాడి ప్రభుత్వం వైపు స్థిరంగా నిలబడడం ఆసక్తి కలిగించే విషయమే!

సంక్షోభ భరితమైన మధ్య ప్రాచ్యంలో ఎడారిలో ఒయాసిస్ లాగా అలజడులకు, బాంబుదాడులకు కొంతకాలం దూరంగా ఉన్న టర్కీ, ఓ సంవత్సరం నుండి రాజకీయ అస్థిరత్వంతో కుతకుతలాడుతూ ఉంది. క్రితం సంవత్సరం (2015) జులై నెలలో ప్రభుత్వ బలగాలకు, ఖుర్దిష్ వేర్పాటువాద మిలిటెంట్లకు మధ్య తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఐసిస్, ఖుర్దిష్ వాదుల ప్రోత్సాహంతో సాధారణ పౌరులపై కూడా పలుచోట్ల దాడులు జరిగాయి. చివరికి జూన్‌లో టర్కీలోని ప్రధాన పట్టణమయిన ఇస్తాంబుల్లోని విమానాశ్రయంపై ఐసిస్ సారథ్యంలో ఉగ్రవాద దాడి జరిపి పెద్ద కలకలమే సృష్టించారు.

టర్కీ ఉన్న ప్రాంతం భౌగోళికంగా చాలా సున్నితమైనది. బ్రిటన్ నిష్క్రమణతో అతలాకుతలంగా ఉన్న యూరోపియన్ యూనియన్‌కు, ఉగ్రవాద చర్యలతో ఎప్పుడూ పతాక శీర్షికలలో నిలిచే సిరియాకు మధ్య ఉన్న ప్రాంతం అది. ఇది అమెరికా మిత్రదేశం మాత్రమే కాదు, దాని సైనిక కూటమి 'నాటో'లో ప్రధానమైన వాటాదారు కూడా. కానీ ప్రస్తుతం ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు పెదవులు నవ్వుతున్నా, నొసలు వెక్కిరిస్తున్న చందంగా అనుమానపు మేఘాల మధ్య కొనసాగుతున్నాయి. జులై 2016లో జరిగిన సైనిక తిరుగుబాటులో అమెరికా హస్తం ఉందని టర్కీ అనుమానం. ఈ మేరకు టర్కీ విదేశాంగ మంత్రి బహిరంగ ప్రకటన కూడా చేశాడు. ఈ ఆరోపణను అమెరికా ఖండించినప్పటికీ, అధ్యక్షుడు బరాక్ ఒబామా సైనిక తిరుగుబాటును తెగనాడినప్పటికీ ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉండి, ఒకరిపై ఒకరు అనుమానంతో ఉన్నారన్నది వాస్తవం. అధ్యక్షుడు ఎర్డగాన్ ప్రధాన ప్రత్యర్థి ఫతుల్లా గులెన్ ఈ తిరుగుబాటుకు సూత్రధారుడని టర్కీ ఆరోపణ. ప్రజలలో బాగా పలుకుబడి గలిగిన మత ప్రబోధకుడు గులెన్. ఎర్డగాన్, గులెన్ ఇద్దరూ ఒకప్పుడు సహచరులు. ఇప్పుడు ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ఈ విభేదాల కారణంగా గులెన్ గత 15 సంవత్సరాలుగా అమెరికాలోని పెనిసిల్వేనియా పట్టణంలో ప్రవాసంలో గడుపుతున్నాడు. ఆయనపై కుట్రకేసు నమోదయింది కాబట్టి ఆయన్ను తమకు అప్పగించమని టర్కీ ప్రభుత్వం కోరుతుంటే అమెరికా దాట వేస్తూ ఉంది. గులెన్‌పై ఆరోపణలు నిర్దుష్టంగా ఉంటేనే ఆయన్ను టర్కీకు అప్పగిస్తామని, సైనిక తిరుగుబాటును ఆసరాగా చేసుకొని ఎర్డగాన్ తన వ్యతిరేకులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని అమెరికా సమాధానం చెపుతూ ఉంది. అసలు సైనిక తిరుగుబాటు జరగడం వాస్తవం కాదని, తన ప్రత్యర్థులను ఏరివేయడానికి ఎర్డగాన్ ఆడిన నాటకం అది అని గులెన్ ప్రత్యారోపణ చేస్తున్నాడు. తిరుగుబాటుకు నాయకత్వం వహించిన వారిలో అగ్రభాగాన ఉన్న ఒక అధికారి ఎర్డగాన్‌కు సన్నిహితుడని తన వాదనకు బలం చేకూర్చే విధంగా ఎత్తి చూపిస్తున్నాడు.

ఇదిలా ఉండగా, గత నవంబర్‌లో టర్కీ సిరియా సరిహద్దు సమీపంలో ఒక రష్యా యుద్ధ విమానాన్ని టర్కీ సైనికులు పేల్చివేశారు. దీంతో రష్యా టర్కీల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంటుందని, అది ఏ పరిమాణాలకు దారి తీస్తుందోనని ప్రపంచ రాజకీయ పరిశీలకులు ఆందోళన పడ్డారు. కానీ అనూహ్యంగా జులై తిరుగుబాటు తర్వాత టర్కీ అధ్యక్షుడు ఎర్డగాన్ రష్యాకు క్షమాపణలు చెప్పి, ఆగస్ట్ 9న, అధ్యక్షుడు పుతిన్‌ను కలవాడానికి మాస్కో బయలుదేరడం అమెరికాను, నాటో వర్గాలను ఆశ్చర్యంలో ముంచెత్తింది. నాటో పరిధిని రష్యా సరిహద్దుల దాకా విస్తరింప జేయడం ద్వారా జార్జియా ఉక్రేయిన్లలో ప్రశాంతతను భగ్నం చేసే ప్రయత్నాల పట్ల ఇద్దరు అధ్యక్షులు తమ ఆందోళన వ్యక్తం చేయడం కుడా పశ్చిమ దేశాలను ఆరాటంలో పడవేసింది. తిరుగుబాటు సమయంలో ఎర్డగాన్ ప్రభుత్వానికి పుతిన్ మద్దతు పలకడం, టర్కీలో తిరుగుబాటు అనంతర పరిణామాల పట్ల అమెరికా తదితర పశ్చిమ దేశాలు తమ అసంతృప్తి వ్యక్తం చేస్తే, రష్యా మాత్రం మౌనం వహించడం, రష్యా యుద్ధ విమానాన్ని కూల్చివేసిన పైలెట్‌ను ఎర్దాన్ ప్రభుత్వం కుట్రలో భాగస్వామిగా ప్రకటించి అరెస్ట్ చేయడం మనం త్వరితగతిన మారుతున్న ప్రపంచ పరిమాణాల మధ్య జీవిస్తున్నామనడానికి నిదర్శనం. అమెరికా, యూరప్‌లు పుతిన్ ఎర్డగాన్‌ల మధ్య చిగురించిన కొత్త స్నేహం ఎంత దూరం వెళుతుందోనని ఆసక్తిగా గమనిస్తున్నాయి. రష్యా చైనాల సంయుక్త ఆధ్వర్యంలో నడుస్తున్న షాంఘై సహకార సంస్థలో టర్కీ కూడా భాగస్వామిగా పాలుపంచుకుంటుందా, అయితే అప్పుడు ప్రపంచ పరిస్థితులు ఏ రకంగా మారతాయి అన్నది ఇప్పుడు సర్వత్రా ఉత్సుకత రేపుతున్న విషయం.

టర్కీలో సైనిక తిరుగుబాటు తదనంతర పరిణామాలు చాలా ఆందోళన కలిగిస్తున్నాయి. కుట్రతో సంబంధం ఉన్నదన్న అనుమానంతో కొన్ని వేలమంది సైనికులను, పోలీసులను, న్యాయమూర్తులను, ప్రభుత్వ

కష్టాల కొలిమి గల్ఫ్ నౌకరీ

పుట్టిన ఊర్లో ఉపాధి అవకాశాలు లేక పొట్ట చేతబట్టుకొని గల్ఫ్ దేశాలకు వలస పోయే కార్మికుల దీన స్థితిగాథలను వివరిస్తున్నారు బి.ఎస్. రాజు

సౌదీ అరేబియాలో పనిచేస్తున్న కొంత మంది ప్రవాస భారతీయులు ఉద్యోగాలు కోల్పోయి స్వదేశానికి తిరిగి వచ్చే మార్గంలేక, తినడానికి సరైన తిండిలేక దుర్భర పరిస్థిల్లో చిక్కుకుని విలవిల లాడుతున్నారనే అంశం గత నెల రోజులనుండి నిత్యం వార్తల్లో నలుగుతున్నది.

విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ ఈ విషయాన్ని పార్లమెంట్లో ప్రస్తావించింది. ఈ సమస్య పై తక్షణ చర్యలు చేపడుతున్నామని, సౌదీలో కష్టాల్లో చిక్కుకున్న ప్రవాస భారతీయ పనివారిని అన్ని రకాలుగా ఆదుకుంటామని, ఆహార లేమితో బాధలు పడుతున్నవారికి అన్న పానాదులను అక్కడి ఇండియ దౌత్య కార్యాలయం సమకూరుస్తున్నదని చట్టసభలో ప్రకటించింది. సౌదీ రాజుతో మాట్లాడామని, సమస్యలను చక్కదిద్దడానికి ఉప విదేశాంగ మంత్రి వి.కె.సింగ్ తక్షణమే అక్కడకు వెళ్లి అన్ని విషయాలు సరిదిద్దుతారని సభకు హామీ ఇచ్చింది.

ఈ పనిమీదే వి.కె.సింగ్ ఇప్పటికి మూడు మార్లు సౌదీ వెళ్లి అక్కడి ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపులు జరిపినట్లు వార్తల్లో చదివేం. అయితే, సుష్మా స్వరాజ్ చెప్పినంత వేగంగా ఫలితం కన్పించడం లేదు. చాలా జఠిలమైన, ప్రవాస కార్మికుల కుటుంబాల జీవన మనుగడకు సంబంధించిన ఈ సమస్యకు అంత తేలిగ్గా, వేగంగా పరిష్కారం లభించడం సాధ్యం కాదు.

ప్రధానంగా ఇప్పుడు వార్తల్లో నలుగుతున్న ఘట్టం సౌదీ ఓజెర్ అనే కంపెనీలో పనిచేస్తున్న నిర్మాణ రంగ కార్మికులకు సంబంధించినది. సౌదీ అరేబియాలోని పలు బడా నిర్మాణ కంపెనీల్లో బాగా పేరున్న కంపెనీల్లో ఇదొకటి. నిన్న, మొన్నటి వరకు చాలా మంది ప్రవాసులు ఈ కంపెనీలో పని దొరికితే అదృష్టమని భావించే వారు. రమా రమి 1,00,000 మంది ఉద్యోగులు, పనివారు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఈ గ్రూపు కంపెనీల్లో పలు దేశాల్లో పనిచేస్తున్నారు. ఇదే గాక, బిన్ లాడెన్, సాద్ గ్రూప్ వంటి మెగా నిర్మాణ కంపెనీల్లో వేలాది మంది కార్మికులు గత సంవత్సర కాలంగా సకాలంలో జీతాలందక, కంపెనీలు వీరి ఆలనా పాలనా పట్టించుకోక, స్వదేశాలకు తిరిగి వెళ్లిపోదామంటే ఎగ్జిట్ వీసాలు లేక నరకయాతనలు అనుభవిస్తున్న మాట నిజం.

ఫ్రెంచ్ మూలాలు కలిగి ఉన్న ఓజెర్ కంపెనీ బహుళ అంతస్థుల హోటళ్ల, ఆసుపత్రుల నిర్మాణ రంగంలో సౌదీ అరేబియాలో మంచి పేరు సంపాదించుకుంది. 1960లో సౌదీ అరేబియాలో అడుగిడి నిర్మాణ రంగంలో మంచి ఖ్యాతి గడించింది. సౌదీ రాజ వంశీకుల మన్ననలు పొందింది. ఆ కాలంలోనే 'రఫిక్ హరారే' అనే లెబనాన్ దేశస్థుడు ఓ ఉపాధ్యాయునిగా సౌదీలో పనిచేసేవాడు. తదనంతరం ఓ నిర్మాణ రంగ కంపెనీలో ఉద్యోగిగా చేరాడు. అపారమైన తెలివితేటలు, దూసుకుపోయే

ఉద్యోగస్తులను విధుల్లోంచి బర్తరఫ్ చేశారు. ఇదే అదనుగా ఎర్దగాన్ తన రాజకీయ ప్రత్యర్థులపై అణిచివేత ఆయుధాన్ని ప్రయోగిస్తున్నాడన్న ఆరోపణ నిజమేననిపిస్తుంది. విద్యా మంత్రిత్వ శాఖలో 20,000 మంది ఉద్యోగస్తులకు ఉద్వాసన పలికారు. 1,577 మంది యూనివర్శిటీ ప్రొఫెసర్లను రాజీనామా చేయమని ఒత్తిడి చేశారు. చాలామంది విద్యావేత్తల, మేధావుల విదేశీ పర్యటనలపై ఆంక్షలు విధించారు. తిరుగుబాటు మిషతో అరెస్టు చేసిన వారిని ఉంచడానికి జైళ్లల్లో స్థలం లేకపోతే, కొన్ని సంవత్సరాలుగా వివిధ నేరాలకు సంబంధించి శిక్ష అనుభవిస్తూ ఉన్న 38,000 మంది ఖైదీలను విడుదల చేసి, జైళ్లు ఖాళీ చేయించి తిరుగుబాటు కారణంగా అరెస్టయిన వారితో జైళ్లను నింపుతున్నారు. మొత్తం 40,029 మందిని విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకున్నామని, 79,900 మందిని ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతల్లోంచి తప్పించామని టర్కీ ప్రధానమంత్రి ప్రకటించాడు. గులెన్‌తో సంబంధాలు ఉన్నాయని ఆరోపించి 4,262 కంపెనీలు, విద్యాసంస్థల మూసివేతకు ఆర్డరు జారీచేశారు. అమెరికాలో తలదాచుకున్న టర్కీ మతప్రభోదకుడు ఫతుల్లా గులెన్ అనుచరవర్గం నుండి పొంచి ఉన్న అంతర్గత తిరుగుబాటు ప్రమాదం కారణంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని టర్కీ ప్రభుత్వం ప్రకటించింది. గులెన్‌పై చాలా కక్షపూరితంగా దాఖలు చేసిన అఫిడవిట్లో కూడా ఆసక్తికరమయిన విషయాలు ఉన్నాయి. అది 2,257 పేజీల చార్జ్‌షీట్. అందులో గులెన్ తలపెట్టిన తిరుగుబాటుకు శిక్షగా రెండుసార్లు జీవితఖైదు, 1900 సంవత్సరాల జైలుశిక్ష, కొన్ని కోట్ల లీరా (టర్కీ కరెన్సీ) ల జరిమానా.

ఎర్దగాన్ తన పదవిని మాత్రమే కాదు, తన ప్రాణాన్నీ కోల్పోయే పరిస్థితి నుండి బయటపడ్డ మాట వాస్తవమే కాని, ఆ తదనంతరం తాను చేపట్టిన అణిచివేత చర్యలు చరిత్ర పుటలలో దుర్మార్గులుగా మిగిలిపోయిన కొంతమంది నియంతల దారుణ క్రుత్యాలను పోలి ఉండడం విచారకరం. ఈ టర్కీ తిరుగుబాటు ఉదంతం రాజకీయ పరిపక్వతను ప్రదర్శించిందని చెప్పవచ్చు. టర్కీ ప్రజలు అద్భుతమయిన ఐకమత్యాన్ని ప్రదర్శించారు. కొంతమంది ప్రజలు, ప్రతిపక్షాలు ప్రభుత్వం పట్ల తమకు వ్యతిరేకత ఉన్నా ప్రజాస్వామ్యాన్ని కాపాడలన్న ఏకైక ఆకాంక్షతో అందరు ఏకమయ్యారు. సైనిక తిరుగుబాటును ప్రజాస్వామ్యంపై దాడిగా ప్రజలు భావించారు. ప్రజలు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించారు. ఆ అపురూపమయిన ప్రజల ఐకమత్యాన్ని తన రాజకీయ భవిష్యత్తు కోసం కాకుండా టర్కీ సమాజం వికాసం కోసం ఉపయోగించు కోవడం అధ్యక్షుడు తయ్యిప్ ఎర్దగాన్ చేయా3ల్సిన పని.

(రచయిత జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్) వీ

మనస్తత్వం, అరబ్బీ, ఫ్రెంచ్, ఆంగ్లం, ఇటాలియన్ భాషల్లో ప్రావీణ్యం ఇవన్నీ కలగలసి 'రఫిక్ హరారే' కు కలిసివచ్చాయి. 1969 లో అతను సికొనెస్ట్ (CICONEST) అనే సంస్థ స్థాపించి నిర్మాణ రంగంలో అత్యంత వేగంగా ఎదిగి సౌదీ రాజు ప్రాపకం సంపాదించాడు.

అప్పట్లో, సౌదీలో కుప్పలు తెప్పలుగా పనులు, ప్రాజెక్టులు, రాజ వంశీకులకై ఇబ్బడి ముబ్బడిగా నిర్మాణమౌతున్న భోగవంతమైన భవంతుల కాంట్రాక్టులు కోకొల్లలుగా ఉండేవి. అరబ్బీ భాష, ఇంగ్లీష్, ఫ్రెంచ్, ఇటాలియన్ భాషలు తెలిసిన లెబనాన్, ఈజిప్టు, జోర్డాన్, ఫాలస్తీన, ఇరాక్ మొదలైన దేశాల నుండి ఇంజనీర్లు, గుమాస్తాలు, పద్దులు రాసే ఎకౌంటెంట్లు, దుబాసీలు పెద్ద పెద్ద కంపెనీల్లో సులువుగా ఎగబాకి కంపెనీలను స్థాపించడమో, చేజిక్కించుకోవడమో సులబంగా జరిగిపోయిన రోజులవి.

ఈ అదునులో, పదునుగా దూసుకొచ్చిన 'రఫిక్ హరారీ' సౌదీ రాజు ఆశీస్సులతో ఓజెర్ కంపెనీని, దాని ఫ్రెంచ్ మూలాలతో సహా సొంతం చేసుకుని 'సౌదీ ఓజెర్ లిమిటెడ్' గా మార్చి, దానికి అధినేత అయ్యాడు. ఫ్యారిస్‌లో ఉన్న మూల కంపెనీ పేరు 'ఓజెర్ ఇంటర్నేషనల్' గా మార్చి టెలికాం, కన్‌స్ట్రక్షన్, నిర్మాణాంతర నిర్వహణ, రియల్ ఎస్టేట్, ఐ.టి సర్వీసెస్ ఇత్యాది రంగాలకు విస్తరించి గల్ఫ్ దేశాలన్నింటి లోనూ వ్యాపార సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ఈ గ్రూప్ భాగస్వామ్య సంస్థ అయిన ఓజెర్ టెలీకమ్యూనికేషన్స్ లేండ్ లైన్, మొబైల్, ఇంటర్నెట్ సర్వీసులను సౌదీ, జోర్డాన్, లెబనాన్, సౌత్ ఆఫ్రికా దేశాలకు అందించేది. 2008 లో సౌదీ ప్రభుత్వ సంస్థ అయిన సౌదీ టెలికాం కంపెనీ ఓజెర్ టెలీకమ్యూనికేషన్స్‌లో 35 శాతం వాటాను 2.56 బిలియన్ల డాలర్లకు ఖరీదు చేసింది.

'రఫిక్ హరిరి' ఇక్కడితో ఆగిపోలేదు. ఆయన సౌదీ ప్రాపకంతోనూ, తన వ్యాపార సామ్రాజ్య బలంతోనూ పలు దాతృత్వ వ్యవస్థలు, విద్యా సంస్థలు తన స్వదేశమైన లెబనాన్‌లో స్థాపించి మంచి ఉదారవాద రాజకీయవేత్తగా అక్కడ పేరు తెచ్చుకొని లెబనాన్‌కు 1992 లో ప్రధానమంత్రి అయ్యాడు. అప్పటి నుండి 1998 వరకు, తిరిగి 2000 నుండి 2004 వరకు ఈ పదవిలో కొనసాగాడు. 2005 లో అతని రాజకీయ ప్రత్యర్థులు 1800 కిలోల టి.ఎన్.టిల శక్తివంతమైన బాంబులతో దాడిచేసి అతన్ని చంపేశారు. ఈ దాడిలో అతనితో పాటు మరో 21 మంది చనిపోయారు. లెబనాన్ దేశ రాజకీయాల్లో పీకల వరకు కూరుకుపోయిన హరిరి కుటుంబం ఆధ్యుడైన తండ్రి రఫిక్ హత్యానంతరం అతని రెండవ కుమారుడైన 'సాద్ అల్ హరిరి' తండ్రి వారసత్వాన్ని కొనసాగించవలసి వచ్చింది. అతనే సౌదీ ఓజెర్ కంపెనీకి కూడా అధిపతి అయ్యాడు. 2009-2011 మధ్య కాలంలో లెబనాన్ ప్రధాన మంత్రిగా కూడా ఇతను పనిచేశాడు.

ఉద్దండుడైన తన తండ్రి రఫిక్ హరిరిలా యువకుడైన సాద్ హరిరి పనిచెయ్యలేక పోయాడు. ఇటు లెబనాన్ సంక్లిష్ట రాజకీయాలను, అటు విస్తరించి ఉన్న వ్యాపార సామ్రాజ్యాన్ని బ్యాలెన్స్ చేయడానికి అవసరమైన అనుభవం, దీక్షా దక్షతలు సరిపోక విఫలమయ్యాడు. సౌదీ ఓజర్ గ్రూపు కంపెనీల్లో పేరుకుపోయిన అవినీతి, దిగజారిన యాజమాన్య రీతులు, పెట్రోలియం ఇంధన ఆర్థిక సంక్షోభం, దాని పర్యవసానంగా అతలాకుతలమైన గల్ఫ్ నిర్మాణ రంగం కలగలసి సౌదీ ఓజర్ కంపెనీని దివాళా దిశగా నెట్టివేసాయి. ఇప్పటి సంక్షోభం నుండి గట్టెక్కాలంటే 'సాద్ అల్ హరిరి' కున్న మార్గమొక్కటే ! అదే, సౌదీ ఓజర్ కంపెనీని గంపగుత్తగా గాని, మెట్టు వాటాను గాని సౌదీ ప్రభుత్వానికి అమ్మివేయడం. అదే పనిలో ఇప్పుడతను ఉన్నట్లు గల్ఫ్ పత్రికలు రాస్తున్నాయి.

అయితే మరి సౌదీ ప్రభుత్వం తాను పూర్తి భాధ్యత తీసుకుని సౌదీ ఓజెర్ కంపెనీలో పనివారికి బకాయి పడ్డ వేతనాలు వగైరా సొమ్ము అణా పైసలతో సహా లెక్క గట్టి ఇస్తుందా? ఇచ్చి తమ తమ స్వదేశాలకు వెళ్లిపోవాలనుకునే పనివారిని గౌరవ ప్రదంగా పంపిస్తుందా? తాను కంపెనీని నడిపిస్తుందా? నడిపిస్తే ఉండి పనిచేసుకుందామనుకునే వారికి తిరిగి ఉద్యోగాల ధ్రువ పత్రాలు ఇచ్చి పనిలో పెట్టుకుంటుందా? ఏ పనివారి శ్రమతో బిలియనీర్లయి, దేశాధిపతులై భోగభాగ్యాలతో తులతూగుతున్నారో వారి నుండి సొమ్ము రాబట్టి వేలాది పనివారికి న్యాయం చేస్తుందా? లేక మసిపూసి మారేడుకాయ చేస్తుందా? లేక మొత్తానికే వారిపై శఠగోపం పెట్టేస్తుందా?

సౌదీ ఓజెర్ కంపెనీలో పనిచేస్తున్న భారతీయ పనివారేకాదు ఇంకా పాకిస్థాన్, బాంగ్లాదేశ్, ఫిలిప్ఫైన్స్, ట్యునీషియా వగైరా దేశస్థులు కూడా ఇవే కష్టాలను ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా అదే కంపెనీలో ఆర్కిటెక్టుగా పనిచేసి నెలల తరబడి జీతాలు పొందని ఒక ఫ్రెంచ్ జాతీయుడు పత్రికలకు చాలా వివరంగా ఈ విషయాలు వెల్లడించాడు. ప్రవాస ఉద్యోగాలకై ఎంతో కొంత మెరుగైన వ్యవస్థ ఉన్న మా ఫ్రెంచ్ వాళ్ల పరిస్థితే ఇలా ఉంటె, ఏ భద్రతా వ్యవస్థలు లేని పేద దేశాల పనివారి దుస్థితి మరెంత దుర్భరమో మాకు బాగా తెలుసునని ఆయన వాపోయాడు.

ఇది పైకి పొక్కిన పేరు మోసిన కంపెనీ ఉదంతం. అసలు ఊరూ పేరూ లేని ప్రయివేట్ వ్యక్తుల వద్ద, చిన్న చితుక సంస్థల్లో, దుకాణాల్లో, షేకుల, అరబ్బు ఉద్యోగుల, వ్యాపారుల వద్ద, ఇళ్లలోనూ పనిచేసే వారి వ్యథలు పట్టించుకునే నాధులెవ్వరు? కంపెనీలు బాగున్న సందర్భాల్లోనూ, బాగోలేని సందర్భాల్లోనూ కత్తి వేట్లకు గురయ్యేది మొట్టమొదటగా ఆ కంపెనీల్లో పనిచేసే అభాగ్య పనివారే కదా! ఎవరి ముల్లె వాళ్లు చక్కబెట్టుకుని పనివారిని కష్టాల కొలిమిలోనికి నెట్టివేసి కంపెనీ పెత్తందార్లు, ప్రభుత్వాలు చేతులు దులుపుకోవడం గల్ఫ్ దేశాల్లో సర్వ సాధారణ విషయమే !

ఇదేమీ ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చింది కాదు. అన్ని గల్ఫ్ దేశాల్లోనూ ఇది జరుగుతూ వస్తున్న దివాళా కోరుతనమే. పెద్ద పెద్ద కంపెనీలకు ప్రభుత్వాలు బిల్లులు చెల్లించని పరిస్థితులు కొన్ని, కంపెనీలు మోసపూరితంగా డబ్బు దోచుకుని పారిపోయే సంధర్భాలు కొన్ని, నమ్ముకున్న పెద్ద మేనేజర్లు కంపెనీలను ముంచి ఉడాయించిన సందర్భాలు కొన్ని, పనులు సకాలంలో పూర్తి చేయలేక కష్టాలపాలై చేతులెత్తేసిన వైనాలు కొన్ని, సందర్భమేదైనా గాని వేట్లు పడి అన్యాయమైపోయేది ఇల్లు గుల్ల చేసుకుని, ఉన్నవి తాకట్టు పెట్టుకుని పుట్టిన దేశంలో కుటుంబాలను వదిలి దుర్భర జీవనంలో మగ్గిపోతున్న పేద దేశాల పేద శ్రామికులకు గల్ఫ్ నౌకరి, బండ చాకిరీ ! మండుతున్న కాష్టమే కానీ ఉపశమనం ఎంతమాత్రం కాదు. అయినా ఎందుకని ఈ గల్ఫ్ పరుగులు? ఎందుకో చూద్దాం మరో సారి.

(రచయిత శ్రామిక నేస్తం సంపాదకులు) వీ

ఒక మహా రచయిత్రి మహాభినిష్క్రమణ

-ఎల్. అరుణ



ధరిత్రిదేవి కన్నబిడ్డ
ధరి పుత్రుల కోసం పోరాడింది.
ఆమె జీవితమే పోరాటం.
ఆదివాసులే ఆమె ఊపిరి.
సమాజ ఘర్షణే ఆమె సాహిత్యం.
సామాజిక ఉద్యమ చైతన్యంతో
కలాన్ని ఆయుధంగా చేపట్టి
అన్యాయాన్ని ప్రశ్నించింది.
నేడు ఆమె లేదు... కానీ
ఆమె సృజన సజీవమై చరిత్రకెక్కింది.
ఆమెయే మహాశ్వేతాదేవి. ఆ పేరు ఒక ఉత్తేజం...

ఒక పోరాటం... ఒక ఆరాటం... 90 ఏళ్ల వయస్సులో కూడా ఆమె ఒక జీవనది... ఆమెలో అనేక పాయలు, ప్రవాహాలున్నాయి. ఆమె కలం నుండి జాలువారిన సాహిత్యం ఈ సమాజాన్ని అందులోని ఆటుపోటులను స్పృశించింది. అందులోనూ అణగారిన ప్రజల పోరాటాలు, ఆరాటాలు ఆ ప్రజల సంస్కృతిని ప్రతిబింబించాయి. ఆమె 1926లో బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. ఆమె తల్లిదండ్రులిద్దరు కూడా సామాజిక స్పృహ కలిగిన రచయితలే. మహాశ్వేతాదేవి మంచి సాహిత్య నేపథ్యం ఉన్న ఇంటిలో పుట్టారు. ఆంగ్ల సాహిత్యంలో ఎంఎ పట్టా పొందారు. కళాశాల అధ్యాపకురాలిగా పనిచేస్తూ (1964 – 1984) సమాజాన్ని పరిశీలిస్తూ రచయితగా, సమాజ సేవికిగా, ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా మహాశ్వేతాదేవి ప్రధాన భూమికలు నిర్వహించారు. ప్రగతిశీల భావాలున్న ఇంట పుట్టడం వలన అణగారిన ప్రజల పక్షం వహించడం ఆమెకు సహజంగా వచ్చినది. అడవుల్లో దుర్భరంగా జీవిస్తున్న ఆదివాసులను వెతుక్కుంటూ వెళ్లేది. వెట్టిచాకిరి, వెలివేతలకు గురవుతున్న గిరిజన, దళిత వర్గాల పేద ప్రజల కోసం గళమెత్తింది. వారికోసం కలాన్ని ఆయుధంగా మలచుకొని, ఉత్తమ రచనలు చేసింది. హృదయంలేని నగర జీవితాల్లోని కృత్రిమ వాతావరణాన్ని వివరించింది. మూగమనుషులైన ఆదివాసి సమాజంలోని సమ సమాజాన్ని ఎత్తి చూపింది. అట్టడుగు ప్రజలు, మహిళల జీవితాలు వారు చేస్తున్న పోరాటాలు, సాహసాలు, త్యాగాలే ఆమె నవలల్లో, కథల్లో ప్రధాన వస్తువులు. ఆమె రచనకు ముడి సరుకు అంతా అట్టడుగు జీవితాలే. బ్రిటిష్ వలస పాలకులు నేరస్త జాతులుగా ముద్రవేసి, వెలివేసిన కొన్ని ఆదివాసి తెగల బతుకులు, ఆ జాతులవారు ఎలా పీడింపబడ్డరో, నహా ఆదివానులకు సైతం వారెలా అంటరానివారయ్యారో ఆమె ఎలుగెత్తి చాటారు. ఆదివాసి సంచార జాతుల హక్కుల సంస్థను ఏర్పాటు చేసి, వారి సమస్యలపై పోరాడారు. ఆదివాసి ప్రజలలోని ఆకలి, దారిద్ర్యం, భయం, అమాయకత్వం పోగొట్టి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి అవిరళకృషి చేశారు. బీహార్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గడ్‌లలో గిరిజనుల పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచారు.

గిరిజనులను మైదాన ప్రాంతాలకు చెందిన కాంట్రాక్టర్లు, పెట్టుబడి దారులు దోచుకోవడాన్ని గురించి ఆమె తన రచనల్లో ప్రధానంగా ప్రస్తావించారు. పెత్తందారులు, అగ్రవర్ణాల వారు, భూస్వాములు, బ్యూరోక్రాట్లు గిరిజన, దళితులను, పీడించిన ఘట్టాలను తన రచనల్లో ఎత్తి పట్టారు. శ్రీశ్రీ అనట్లు పతితులు, భ్రష్టులు, బాధాసర్ప దష్టులు ఆమె రచనకు ప్రేరణ. ఆమె చిన్న పిల్లగా ఉన్నప్పుడు వాళ్ల అమ్మమ్మ ఝాన్సీరాణి కథ చెప్పింది. అది అమెకు ఒక జానపద సాహస గాథగా అనిపించి, ఆ ప్రేరణతో వీరనారి ఝాన్సీరాణి గురించి ఒక ప్రామాణిక జీవిత చరిత్రను రచించారు. అలాగే బ్రిటిష్ వారిపై పోరాడిన గిరిజన నాయకుడు బిర్సాముండా సాహస గాథను 'అరణ్య అధికార్' పేరుతో ఒక నవలను రాశారు. దీనికి గాను సాహిత్య అకాడమీ అవార్డు లభించింది. ఇంకను పలు రచనలు చేశారు. నవలలు, పిల్లల కథలు రాయడం కోసం ఆమె బీహార్, ఒరిస్సా, బెంగాల్‌లలోని అనేక గిరిజన ప్రాంతాలలో క్షేత్ర పర్యటన ద్వారా స్వానుభవం పొంది జీవం ఉట్టిపడే నచనలు చేశారు.

ఆమె సాహిత్య జీవితాన్ని పరిశీలిస్తే ఒక జీవిత కాలంలో ఇంత సాహితీ సృజన చేయడం సాధ్యమా? అన్నంత కృషి చేశారు. 'సాహిత్యం సంఘసేవ ద్వారా ప్రజల దగ్గరకు వెళ్లండి, వాళ్ల జీవత సత్యాలను తెలుసుకోండి' అని యువతకు పిలుపునిచ్చారు. ఆమె నుంచి ఎంతో మంది ప్రేరణ పొంది సామాజిక స్పృహతో రచనలు చేశారు. సమాజ ఘర్షణల్ని పరిశీలించుకుంటూ పోతే రచనలకు వస్తువు దొరుకుతుందని, రచయిత అన్నవాడు పేదవాడి కష్టాల గురించి, వారి సమస్యల గురించి సమాజానికి తెలియజెప్పేలా రచనలు చేయడంలోనే సంతృప్తి, ఆనందం ఉన్నాయని ఆమె పలు సందర్భాలలో చెప్పారు. మనిషిని మనిషి దోచుకునే సమాజం అంతరించి, సమసమాజం రావాలని ఆకాంక్షించారు. ప్రాశ్చాత్య ప్రభావం, ప్రపంచీకరణలతో భారతీయ సమాజంలోని విలువలు, మానవీయత, మానవ సంబంధాలు ఎలా అంతరించి పోతున్నాయో ఆమె వేదనగా పలు సందర్భాలలో వివరించారు.

ఆమె చేసిన సాహితీ సేవకు గాను పద్మవిభూషన్, రామన్ మెగాసేసె, జ్ఞానపీఠ్ లాంటి అవార్డులను పొందారు. ఈ అవార్డుల ద్వారా పొందిన డబ్బును ఆమె పేదల సంక్షేమానికే ఖర్చు చేశారు. ఎన్ని అవార్డులు లభించినా ఆదివాసి ప్రజలు ఆమెను 'మరందాయి' (పెద్దక్క) అని పిలిచేవారట. అదే ఆమెకు లభించిన పెద్ద పురస్కారం.

సమాజాన్ని మార్చే కృషిలో సాహిత్యానికి ఉన్న పాత్రను గుర్తించి 30వ దశకం నుంచి ఇప్పటిదాకా జరిగిన సామాజిక, చారిత్రక పరిణామ క్రమంలో ఆమె ప్రయాణించారు. సుదీర్ఘ అధ్యయనం ఆచరణ, కార్యశీలత, అపార కరుణ, ప్రేమ మొత్తంగా ఆమె ఒక సృజన శీలిగా చరిత్రలో నిలిచిపోయారు. ఎంతో కీర్తి ప్రతిష్టలు పొందిన, నిరాడంబరంగా జీవించిన ఈ శతాబ్దపు మహా రచయిత్రి మహాశ్వేతాదేవి ఇక మనకు లేరు. కానీ జనంలో ఉన్నారు. మానవీయత విలువలకు పసలేని టెక్నికల్ చదువులతో డాలర్ల వెంపర్లాటలో కన్న తల్లిలాంటి ఈ నేల తల్లిని వదిలి విదేశాలకు ఊడిగం చేయడానికి వెళుతున్న డాలర్ బాబులకు మహాశ్వేతాదేవి జీవితం ఆదర్శం కావాలని ఆకాంక్షిస్తూ.... వీ

ఎంసెట్-2 రద్దు

తెలంగాణ రాష్ట్రంలో ఎంబిబిఎస్, బిడిఎస్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఎంసెట్–2 పరీక్ష పత్రం లీకేజీ పై ప్రాథమిక విచారణ జరిపిన సిఐడి అధికారులు జులై 26న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు ప్రాథమిక విచారణలో సేకరించిన సమాచారం మేరకు తదుపరి దర్యాప్తులో లభించే ఆధారాల ద్వారా నిందితుల పేర్లు చేర్చనున్నట్లు దర్యాప్తు అధికారులు తెలిపారు. కోచింగ్ సెంటర్లో పరీక్షలకు హాజరు కాని, ఏమాత్రం ప్రతిభ కనబరచని విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు రావడం, వారు వారం రోజుల ముందే కోచింగ్ సెంటర్ నుంచి మాయం కావడం అనుమానాలకు తావిచ్చాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబర్ 11న ఎంసెట్–3 నిర్వహించనున్నట్లు ఆగస్ట్ 8న నోటిఫికేషన్ జారీ చేసింది.

తెలంగాణలో 2,510, ఏపిలో 879 స్కూళ్ల మూత

తెలంగాణలోని పది జిల్లాల్లో గడచిన ఏడేళ్లలో 2,510 పాఠశాలలను, ఆంధ్రప్రదేశ్‌లో గడచిన రెండేళ్లలో 879 పాఠశాలలను మూసేసినట్లు కేంద్ర మంత్రి ఉపేంద్ర కుశ్వాహా తెలిపారు. వైసిపి పార్లమెంటరీ పార్టీ నాయకుడు మేకపాటి రాజమోహనరెడ్డి జూలై 26న లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కుశ్వాహా సమాధానమిస్తూ ఆ వివరాలు వెల్లడించారు. తక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల హేతుబద్ధీకరణ, ఏకీకరణలో భాగంగానే వీటిని మూసేసినట్లు తెలిపారు.

123, 124 జిఒల కొట్టివేత

ప్రభుత్వం జారీ చేసిన భూసేకరణ జిఒలు 123, 124లను ఆగస్ట్ 3న హైకోర్టు కొట్టివేసింది. మెదక్ జిల్లా జహీరాబాద్‌కు చెందిన 20 మంది భూ నిర్వాసితులు వేసిన పిటిషన్‌పై ఈ మేరకు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూసేకరణ చేయాలని పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు పిటిషనర్ల వాదనతో ఏకీభవించింది. అనంతరం జిఒలు 123, 124 కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

దూబగుంట రోశమ్మ ఇకలేరు

సారా వ్యతిరేక ఉద్యమకర్త వర్ధినేని రోశమ్మ (84) ఆగస్ట్ 7న నెల్లూరు జిల్లాలోని దూబగుంటలో కన్నుమూశారు. ఆమె గత కొన్నేళ్లుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. 1991లో నెల్లూరు జిల్లాలో సారా వ్యతిరేక ఉద్యమం నిర్మించడంలో ఆమె ముఖ్యపాత్ర పోషించారు. 'మా ఊరికి సారా వద్దు' అనే నినాదంతో జిల్లాలో మూడేళ్లపాటు ఉద్యమం కొనసాగించడం లో కీలకపాత్ర నిర్వహించారు. ఆ ఉద్యమం దూబగుంటలో ప్రారంభించినా అది రాష్ట్ర వ్యాప్త ప్రజా ఉద్యమంగా మారింది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సారా వేలం పాటలు పెడితే నెల్లూరు జిల్లాలో వేలం నిర్వహించకుండా రాత్రి పగలు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించి అడ్డుకున్నారు.

పోలీసు కాల్పుల్లో నయీం మృతి

కరుడుగట్టిన గ్యాంగ్‌స్టర్, పోలీసు కోవర్టు నయీముద్దీన్‌ను ఆగస్ట్ 8న మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని మిలీనియం టౌన్‌షిప్‌లో పోలీసులు కాల్చి చంపారు. కొంతకాలం విప్లవోద్యమంలో ఉండి, ఆ తరువాత పోలీసులకు కోవర్టుగా మారి ఎందరో పౌరహక్కుల, ప్రజాసంఘాల నేతలను దారుణంగా చంపించాడు. సామాన్యులను, అధికారులను, ప్రజా ప్రతినిధులను బెదిరించి పెద్ద నేర సామ్రాజ్యాన్నే స్థాపించాడు. ముప్పైకి పైగా హత్య కేసులు, భూ కబ్జాలు, సెటిల్‌మెంట్లలో వందకు పైగా కేసులు అతనిపై నమోదయ్యాయి. తెలంగాణ జానపద కళాకారిణి బెల్లిలలిత, పౌరహక్కుల నాయకుడు పురుషోత్తం, ఆజం అలి, పటోళ్ల గోవర్ధన్‌రెడ్డి, సాంబశివుడు, రాములు తదితరులు నయీం, అతని గ్యాంగ్ చేతుల్లో ప్రాణాలు కోల్పోయారు.

పోడు సాగుదారులపై పోలీసుల దాడి

ఖమ్మం జిల్లాలో పోడు సాగు చేస్తున్న గిరిజనులపై పోలీసులు దాడిచేసి భూములనుంచి తరిమేసి ట్రాక్టర్లతో పంటలను ధ్వంసం చేశారు. ఈ ఘటన ఖమ్మం జిల్లా కొత్తగూడెం డివిజన్ రేగళ్లలో ఆగస్టు 10న జరిగింది. ఉదయం నుంచే పోలీసుల సహకారంతో రెవెన్యూ, అటవీ శాఖ అధికారులు పెద్దఎత్తున రేగళ్ల బావోజీ తండాలోని పోడు భూమిలో మొక్కలు నాటేందుకు ప్రవేశించగా పోడు సాగుదారులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు 144 సెక్షన్ విధించి ఉద్రిక్త పరిస్థితి కల్పించారు. గిరిజన మహిళలను ఇష్టం వచ్చినట్లు లాఠీలతో కొట్టడంతో తీవ్రగాయాలపాలయ్యారు. కొందరు మహిళలు సొమ్మసిల్లి పడిపోయారు.

ప్రత్యేక హోదా కోరుతూ ఏపి బంద్

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా కల్పించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 2న బంద్ పాటించాలని వైఎస్ఆర్‌సిపి, కాంగ్రెస్, సిపిఐ(ఎం), సిపిఐ పార్టీలు కోరాయి. ఆ పార్టీల రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పలు చోట్ల ప్రదర్శనలు నిర్వహించారు. బంద్‌ను విఫలం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించినా వ్యాపారులు, ప్రజలు పూర్తి సహకారాన్ని అందించారు. బంద్ సందర్భంగా ఆర్‌టిసి బస్‌లు బయటికి రాలేదు. బ్యాంకులు, విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు మూతపడ్డాయి. బంద్ నిర్వహిస్తున్న నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు.

విప్లవ కవి కాశీపతి మృతి

తొలితరం కమ్యూనిస్టు పార్టీ నేత, విప్లవ మేధావి, కవి, రచయిత యాదాటి కాశీపతి ఆగస్ట్ 11న మృతి చెందారు. ఆయన సుదీర్ఘ కాలంగా పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నారు. తెలుగు నేలపై నక్సలైట్ ఉద్యమానికి ఆద్యులైన తరిమెల నాగిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డిలకు కాశీపతి సన్నిహితుడు. అనంతపురం పాత నగరంలో జన్మించారు. ఆయనకు భార్య పుష్పలత, కుమార్తెలు ప్రగతి, వెన్నెల ఉన్నారు. శ్రీశ్రీ ముఖ్య అనుచరునిగా విప్లవ రచయితల సంఘంలో చాలాకాలం పనిచేశారు. శ్రీశ్రీ అధ్యక్షునిగా ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం ఏర్పాటులో చురుకుగా పనిచేశారు. పాత్రికేయ వృత్తి జీవితమంతా విలువల కోసం పాటుపడ్డారు.

తెలంగాణ, మహారాష్ట్రల మధ్య సాగునీటి ప్రాజెక్టుల ఒప్పందాలు

గోదావరి, ప్రాణహిత, పెన్‌గంగ నదులపై ఆనకట్టలు కట్టేందుకు తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరింది. ఆగస్ట్ 23న ముంబాయిలోని సహ్యాద్రి అతిథి గృహంలో జరిగిన సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అవగాహన పత్రాల (ఎంఒయు)పై సంతకాలు చేశారు. గోదావరి నదిపై వంద మీటర్ల ఎత్తులో 16 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యంతో మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణానికి రెండు రాష్ట్రాల మధ్య అంగీకారం కుదిరింది. ప్రాణహిత నదిపై తమ్మిడిహట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో 1.8 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మాణం జరుగుతుందని పేర్కొన్నారు. పెన్‌గంగాపై 213 మీటర్ల ఎత్తులో 0.85 టిఎంసిల నీటి నిల్వ సామర్థ్యంతో చనాఖా–కొరాటా బ్యారేజీ నిర్మాణం జరుగుతుందని మూడవ ఒప్పందంలో తెలిపారు.

తెలంగాణలో 27 జిల్లాలు

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా 17 జిల్లాలు ఏర్పాటు కానున్నాయి. ప్రస్తుతం ఉన్న పది జిల్లాలు, కొత్తవి పదిహేడు కలిపి మొత్తం 27 జిల్లాలు ఉంటాయి. జిల్లాల ఏర్పాటు చేస్తూ ఆగస్ట్ 22న ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ సచివాలయంలో నోటిఫికేషన్ విడుదల చేశారు. రాష్ట్రంలో 60 రెవెన్యూ డివిజన్లు ఉండగా, కొత్తగా 15 ఏర్పాటు కానున్నాయి. 505 మండలాలు ఉండగా అదనంగా 46 కొత్త మండలాలు ఏర్పాటు చేయనున్నారు. వీ

మహాశ్వేతాదేవి కన్నుమూత

ప్రముఖ రచయిత్రి మహాశ్వేతాదేవి (91) మూత్రపిండాల, ఊపిరితిత్తుల సమస్యకు చికిత్స పొందుతూ కోల్‌కతాలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో జూలై 28న మృతిచెందారు. మహాశ్వేతాదేవి బంగ్లాదేశ్‌లోని (అప్పటి తూర్పు బెంగాల్) ఢాకాలో 1926 జనవరి 14న జన్మించారు. తండ్రి మనీష్ చంద్రఘటక్, తల్లి ధరిత్రీదేవి ఇద్దరూ రచయితలే. రవీంద్రనాథ్ టాగోర్ శాంతినికేతల్‌లో చదువుకుంది. ఆమె ముప్పయవ ఏట తన మొట్టమొదటి రచన 'ఝూన్సీ రాణి'ని ప్రచురించింది. ఆమె రాసిన 'అరణ్యేన్ అధికార్' రచనకు గాను 1996లో జ్ఞానపీఠ్ అవార్డు అందుకొన్నారు. ఆదివాసీల్లో అక్షరాస్యతను పెంచడానికి చేసిన కృషికిగాను 1997లో రామన్ మెగసెసే అవార్డు లభించింది. ఆమె జీవితకాల కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం 2006లో పద్మవిభూషణ్‌తో సత్కరించింది. నక్సలైట్ ఉద్యమ నేపథ్యంలో 1974లో వెలువడిన 'హజార్ చౌరాసేకి మా' నవలతో ఆమె పేరు దేశవ్యాప్తంగా మారుమోగిపోయింది. ఆమె రాసిన 'అగ్నిగర్భ', 'బిషపక్', 'రుదాలి' నవలలు కూడా చాలా ప్రసిద్ధమైనవి.

గుజరాత్ ముఖ్యమంత్రిగా విజయ్ రూపానీ

గుజరాత్ ముఖ్యమంత్రి ఆనందీబెన్ పటేల్ ఆగస్ట్ 1న రాజీనామా చేశారు. పటేళ్ల ఉద్యమం, దళితులపై దాడులతో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో తనను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించాలంటూ ఆమె బిజెపి అధిష్టానాన్ని కోరడంతో ఆమెను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించారు. ఈ నేపథ్యంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా విజయ్ రూపానీని నియమించారు. ఆగస్ట్ 7న ఆయన ప్రమాణ స్వీకారం చేశారు.

ఇబిసిల రిజర్వేషన్ ఆర్డినెన్స్ రద్దు

విద్య, ఉద్యోగావకాశాల్లో ఇబిసిలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను హైకోర్టు ఆగస్టు 4న రద్దుచేసింది. ఈ ఆర్డినెన్స్ రాజ్యాంగ నియమాలకు విరుద్ధంగా ఉన్నదని కోర్టు తెలిపింది. పటేళ్ల ఆందోళన తర్వాత ఆర్థికంగా వెనుబడినవారి కోసం గుజరాత్ ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ మే నెలలో ఒక ఆర్డినెన్స్ జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బిసిలు, విద్యార్థులు, సాంఘిక సంస్థలు గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు.

అసోంలో మిలిటెంట్‌ల దాడి

అసోంలో ఆగస్ట్ 5న కోక్రాజర్ జిల్లా బాలాజన్ తినిఅలీ మార్కెట్‌లో ఉగ్రవాద దాడి జరిగింది. ఈ దాడిలో పద్నాలుగు మంది మరణించారు. ఇరవై మందికి పైగా గాయపడ్డారు. కారులో వచ్చిన ఆరుగురు మిలిటెంట్‌లు మార్కెట్‌లో ఉన్న ప్రజలపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి, గ్రెనైడ్‌లు విసరడంతో ప్రాణనష్టం అధికంగా ఉంది. భద్రతా బలగాలు కాల్పులు జరపడంతో ఒక మిలిటెంట్ చనిపోయాడు.

ఏడవ వేతన సంఘ సిఫారసులు

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన ఏడవ వేతన సంఘం చేసిన సిఫారసులకు కేంద్ర సేవలు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ ఆగస్ట్ 7న ఆమోదం తెలిపింది. దీంతో పదవీ విరమణ చేసిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కనీస పెన్షన్ 157 శాతం పెంపుతో రు. 9000లకు చేరింది. ప్రస్తుతం అది రు. 3500గా ఉంది. గ్రాట్యూటీపై ప్రస్తుతం ఉన్న పరిమితిని పది లక్షల నుంచి ఇరవై లక్షల రూపాయలకు పెంచేందుకు అంగీకరించింది. డిఎను 50 శాతం పెంచింది. సవరించిన వేతన నిబంధనలు జనవరి 1, 2016 తరువాత రిటైరైన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వరిస్తాయని నోటిఫికేషన్‌లో పేర్కొన్నది.

ఇరోమ్ షర్మిల దీక్ష విరమణ

గత పదహారు ఏళ్లుగా మణిపూర్‌కు చెందిన ఇరోమ్ షర్మిల సుదీర్ఘకాలం కొనసాగించిన నిరాహార దీక్షను ఆగస్టు 9న విరమించారు. మణిపూర్‌లో సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని రద్దుచేయాలనే డిమాండ్‌తో ఆమె నిరాహార దీక్ష చేస్తున్నారు. దీక్ష ప్రారంభించినప్పటి నుండి నోటి ద్వారా మంచి నీళ్లు కూడా ముట్టకపోవడంతో వైద్యులు ఆమెకు ఇప్పటివరకు ముక్కు ద్వారా ఫ్లూయిడ్స్ అందించారు. ఏండ్లు గడిచినా ప్రభుత్వం నుంచి ఎలాంటి కదలిక లేకపోవడంతో ఆమె పంథా మార్చుకున్నారు.

ఉనాలో దళితుల నిరసన సభ

గుజరాత్‌లోని ఉనా పట్టణంలో జూలై 8న నలుగురు దళితులపై దాడికి నిరసనగా వేలాది మంది దళితులు ఆందోళనలు చేపట్టారు. ఆగస్ట్ 4 నుంచి అహ్మదాబాద్‌లో ప్రారంభమైన ఫ్రీడం మార్చ్ స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఆగస్ట్ 15 ఉనాలోని ప్రభుత్వ పాఠశాలలో పెద్ద బహిరంగ సభతో ముగిసింది. ఈ సభలో 'జంతు చర్మం ఒలిచే పని చేపట్టబోం' అని దళితులు ప్రతిన బూనారు. దళితులకు కేటాయించిన భూములను తక్షణమే తమ చేతికి అందజేయాలని డిమాండ్ చేశారు. ఒక నెలలో ఆ భూమి తమ చేతికి రాకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సభకు రోహిత్ వేముల తల్లి రాధిక వేముల, జెఎన్‌యు విద్యార్థి సంఘం నాయకుడు కన్నయ్య కుమార్ హాజరయ్యారు. దళిత ఉద్యమానికి సంఘీభావంగా ముస్లింలు తమ గళం కలిపారు. ఇదిలా ఉండగా సభ విజయవంతంగా జరుపుకుని వెళ్తున్న దళితులపై పలు ప్రాంతాల్లో గోసంరక్ష గూండాలు దాడులకు పాల్పడ్డారు. ఈ దాడుల్లో పంతొమ్మిది మందికి గాయాలయ్యాయి.

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఎన్‌కౌంటర్

ఛత్తీస్‌గఢ్, దంతెవాడ జిల్లా దబ్బకుంట గ్రామ సమీపంలోని అడవుల్లో ఆగస్ట్ 17న జరిగిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఇందులో ఇద్దరిని గుర్తించినట్టుగా పోలీసులు తెలిపారు. వారు 26వ మావోయిస్టు ప్లాటూన్ కమాండర్ మడకం దేవి, కటేకల్యాణ్ ఏరియా కమిటీ కమాండర్ మాసా అని ప్రకటించారు. సిఆర్‌పిఎఫ్, ఎస్‌టిఎఫ్ బలగాలు కూంబింగ్ చేసి తిరిగి వస్తుండగా ఈ ఎదురు కాల్పులు జరిపినట్లు తెలిపింది.

కశ్మీరులో కొనసాగుతున్న ఆందోళనలు

కశ్మీర్‌లో బుర్హాన్ వని ఎన్‌కౌంటర్ అనంతర పరిణామాల నేపథ్యంలో ఆందోళనలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. 144 సెక్షన్, కర్ఫ్యూ అమలులో ఉంది. నిత్యం భద్రతా దళాలకూ, పౌరులకూ మధ్య ఘర్షణలు కొనసాగుతు న్నాయి. సైన్యం కాల్పుల్లో ఇప్పటి వరకు 65 మంది మృతి చెందారు. ఆందోళనకారులపై సైన్యం పెల్లెట్లు వాడుతుండడంతో వేలాది మంది గాయపడ్డారు. ఎంతో మంది కంటిచూపును కోల్పోయారు. పెల్లెట్ల వాడకాన్ని నిషేధించాలని కశ్మీర్ హైకోర్టు బార్ అసోషియేషన్ డిమాండ్ చేసింది.

జెఎన్‌యు విద్యార్థులు దోషులు

పార్లమెంట్‌పై దాడి కేసులో ఉరిశిక్ష పడిన అఫ్జల్‌గురు సంస్మరణ సభను జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో నిర్వహించినందుకు గాను 21 మంది విద్యార్థులను దోషులుగా నిర్ధారించారు. ఈ మేరకు జెఎన్‌యు ప్యానెల్ నివేదిక సమర్పించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 9న జరిగిన ఆ సమావేశంపై సమగ్ర విచారణకు ఏర్పాటైన అయిదుగురు సభ్యుల ఉన్నత స్థాయి కమిటీ సిఫారసు మేరకు గతంలోనే ఉమర్ ఖాలిద్, మరో ఇద్దరిని బహిష్కరించారు. విద్యార్థి సంఘం నేత కన్నయ్య కుమార్‌కు పదివేల రూపాయల జరిమానా విధించారు. వీ

నేపాల్ ప్రధానిగా ప్రచండ

నేపాల్ ప్రధానిగా మావోయిస్టు నేత పుష్ప కమాల్ దహాల్ (ప్రచండ) మరోసారి ఎన్నికయ్యారు. కొంతకాలంగా నేపాల్‌లో రాజకీయ అస్థిరత నెలకొన్నది. 2008లో గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిన తరువాత ఇప్పటి దాకా ఎనిమిది ప్రభుత్వాలు మారాయి. తాజాగా పార్లమెంట్‌లో అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోలేక కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూనిఫైడ్ మార్క్సిస్ట్ లెనినిస్ట్) నాయకుడు, ప్రధాని ఖడ్గ ప్రసాద్ శర్మ ఓలి జూలై 24న రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో నేపాలీ కాంగ్రెస్ పార్టీ సహా ఇతర పార్టీల మద్దతుతో ప్రచండ మరోసారి ప్రధాని అయ్యారు. ఆయనకు పార్లమెంట్‌లో జరిగిన ఓటింగ్‌లో 595 మంది సభ్యులలో 573 సభ్యుల మద్దతు లభించింది. దీంతో నేపాల్ 24వ ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు.

రియో ఒలింపిక్స్

31వ ప్రపంచ ఒలింపిక్స్ క్రీడల పోటీలు బ్రెజిల్ రాజధాని రియో డి జెనీరో నగరంలో ఆగస్ట్ 5–21 వరకు జరిగాయి. 28 క్రీడాంశాల్లో 306 మెడళ్లకు 207 దేశాలకు చెందిన సుమారు పదకొండు వేల మంది క్రీడాకారులు పోటీ పడ్డారు. ఈ ఒలింపిక్స్‌లో 41 బంగారు పతకాలతో సహా మొత్తం 121 పతకాలు సాధించి అమెరికా మొదటి స్థానంలో ఉండగా, గ్రేట్ బ్రిటన్ 27 బంగారు పతకాలతో కలిపి మొత్తం 67 సాధించి రెండో స్థానంలో, చైనా 26 బంగారు పతకాలతో మొత్తం 70 పతకాలు సాధించి మూడో స్థానంలో నిలిచింది. ఈ ఒలింపిక్స్ నిర్వహణకు బ్రెజిల్ సుమారు పది బిలియన్ డాలర్లు ఖర్చు పెట్టింది.

పాకిస్తాన్‌లో ఆసుపత్రిపై దాడి

పాకిస్తాన్‌లోని క్వెట్టా ప్రభుత్వ ఆసుపత్రిపై ఆగస్ట్ 8న జరిగిన దాడిలో తొంభై మూడు మంది మరణించారు. వంద మందికి పైగా గాయపడ్డారు. బెలుచిస్తాన్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బిలాల్ అన్వర్ కసిని ఆగస్ట్ 8న ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపారు. ఆయన మృతదేహాన్ని సందర్శించేందుకు లాయర్లు క్వెట్టా ప్రభుత్వ ఆసుపత్రికి భారీగా తరలివచ్చారు. కసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహిస్తున్న సమయంలోనే ఆత్మహుతి దాడి జరగడంతో ప్రాణ నష్టం అధికంగా సంభవించింది. మరణించిన వారిలో ఎక్కువగా లాయర్లు, పోలీసులు, జర్నలిస్టులు ఉన్నారు.

రష్యా - టర్కీ చర్చలు

రష్యా – టర్కీ మధ్య దౌత్య సంబంధాలు మెరుగు పరచుకోవడానికి టర్కీ అధ్యక్షుడు ఎర్డోగన్ ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఆగస్ట్ 9న రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఎర్డోగన్ మాట్లాడుతూ ఇరు దేశాలు కలిసి చేయాల్సింది ఎంతో ఉందని అభిప్రాయపడ్డారు. తీవ్రవాదంపై పోరు, దౌత్య సంబంధాల పునరుద్ధరణపై పూర్తిస్థాయిలో చర్చలు కొనసాగుతాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ అన్నారు. సిరియాలో రష్యా సైనిక హెలికాప్టర్‌ను టర్కీ కూల్చివేశాక ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గత నెలలో టర్కీలో జరిగిన సైనిక తిరుగుబాటుతో అధ్యక్షుడు ఎర్డోగన్ అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో రష్యాతో సంబంధాలు పునరుద్ధరించుకునే ప్రయత్నాలు మొదలు పెట్టారు.

అమెరికాలో నల్లజాతీయుడి కాల్చివేత

అమెరికాలో నల్లజాతీయులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. మిల్‌వాకీ నగరంలో ఒక కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు నల్లజాతీయులను ఓ పోలీసు అధికారి బయటికి లాగే ప్రయత్నం చేయగా, ఒక వ్యక్తి పారిపోయే ప్రయత్నం చేశాడు. పోలీసు అధికారి అతనిపై కాల్పులు జరపడంతో తీవ్ర గాయాల పాలై అతను చనిపోయాడు. ఈ ఘటనపై ఆఫ్రికన్ అమెరికన్లు తీవ్ర ఆగ్రహంతో ఆందోళనబాట చేపట్టారు. ఈ నిరసన ప్రదర్శన తీవ్ర రూపం దాల్చడంతో పోలీసులకు, ఆందోళనకారుల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది.

టర్కీలో ఆత్మాహుతి దాడి

టర్కీలో ఆగస్ట్ 20న ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడిలో యాభై మందికి పైగా మరణించారు. దాదాపు వందల మంది గాయపడ్డారు. ఈశాన్య టర్కీలోని గజియాన్‌తెప్‌లో జరిగిన ఓ వివాహ వేడుకలో బెల్టు బాంబు ధరించి పెళ్లి వేడుకకు హాజరయ్యాడు. భారీ జనం పోగు పడిన ప్రదేశంలో తనను తాను డిటోనేటర్ సాయంతో పేల్చుకుని ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. దీంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించి తీవ్ర ప్రాణ నష్టం సంభవించింది.

అఫ్ఘనిస్తాన్‌లో తాలిబాన్‌లపై దాడులు

అఫ్ఘనిస్తాన్‌లోని కుందుజ్ ప్రావిన్స్‌లో తాలిబన్ మిలిటెంట్‌లపై జరిపిన జాయింట్ ఆపరేషన్‌లో నలభై మూడు మంది మిలిటెంట్‌లు చనిపోయారు. ఎయిర్ ఫోర్స్ బలగాలు, భద్రతా బలగాలు సంయుక్తంగా ఆగస్ట్ 20న ఈ ఆపరేషన్ నిర్వహించాయి. మిలిటెంట్‌లు ఖాన్ అబాద్ జిల్లాను తమ అధీనంలోకి తసుకోవడానికి ప్రయత్నించారు. కుందుజ్ పట్టణానికి సమీపంలో ఉన్న ఈ వ్యూహాత్మక జిల్లాను భద్రతా బలగాలు వెంటనే తమ అధీనంలోకి తెచ్చుకున్నాయి. ఈ ఆపరేషన్‌లో తాలిబన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ హుస్సేన్ కూడా మృతి చెందినట్లు భద్రతా బలగాలు తెలిపాయి.

ఇటలీలో భూకంపం

ఇటలీలో భారీ భూకంపం సంభవించింది. ఆగస్ట్ 24 తెల్లవారు జామున రాజధాని రోమ్ సహా పరిసర ప్రాంతాల్లో భూమి భారీగా కంపించింది. రిక్టర్ స్కేల్‌పై వీటి తీవ్రత 6.2గా నమోదయింది. భూకంపం కేంద్రం పెరుగియా నగరానికి 76 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ భూకంపంలో దాదాపు రెండు వందల అరవై మందికి పైగా మరణించారు. ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గాయాల పాలైన వారు వేలాదిగా ఉన్నారు. భారీ ఆస్తి నష్టం సంభవించింది. భూకంప కేంద్రానికి సమీపంలో ఉన్న అందమైన పర్యాటక ప్రదేశం అమెట్రిసీ తీవ్రంగా దెబ్బతిన్నది. పర్వత ప్రాంతాల్లోని పలు గ్రామాలు నేలమట్టమయ్యాయి. రహదారులపై కొండ చరియలు విరిగిపడడంతో రవాణా స్థంభించి పోయింది. భూకంపం సంభవించిన అనంతరం మళ్లీ భూమి దాదాపు ఐదు వందల సార్లు కంపించింది. రోమ్, అర్క్వాటా, నార్సికా ప్రాంతాల్లో భూమి తీవ్రంగా కంపించింది. భూకంపం నేపథ్యంలో ఇటలీలో ఎమర్జెన్సీ ప్రకటించారు.

నార్వేలో శాంతి చర్చలు

నార్వేలో ఆగస్ట్ 20 నుండి ఫిలిప్పైన్స్‌తో శాంతి చర్చలు మొదలయ్యాయి. శాంతి చర్చల్లో పాల్గొనేందుకు వీలుగా ఫిలిప్పైన్స్ కమ్యూనిస్టు పార్టీ న్యూ పీపుల్స్ ఆర్మీ (సిపిఎన్‌పిఎ) చైర్మన్ బెనిటో చియామ్‌జాన్, ఆయన భార్య, పార్టీ ప్రధాన కార్యదర్శి విల్మా టియామ్‌జాన్ లతో సహా మరో ఇరవై మంది గెరిల్లా నేతలను అధ్యక్షుడు రొడ్రిగో డ్యూటర్స్ విడుదల చేశారు. శాంతి చర్చల పునరుద్ధరణకు సానుకూల వాతావరణాన్ని ఏర్పర్చినందుకు ఈ విడుదల ఎంతో సహకరిస్తుందని టియామ్‌జాన్ పేర్కొన్నారు. వీ

అసహజ మరణాల సూచి

సంకలనం: ఎస్. వెంకటేష్

మరణం ఎప్పుడయినా విషాద సూచకమే. మృతుల బంధువులకూ, మిత్రులకూ విచారకరమే కాని అందులోనూ మరణించిన మనిషి నిండు జీవితం గడిపి వయోభారంతోనే మరణిస్తే దాన్ని సహజ మరణంగా అంగీకరించి ఊరట పడవచ్చు. సగటు ఆయు ప్రమాణంలో సగం కూడా అనుభవించక ముందే మరణిస్తున్నారు. ఈ అసహజ మరణాలకు లెక్కలేనన్ని ఆర్థిక, సామాజిక, రాజకీయ కారణాలున్నాయి. మన పక్కనే మనతోనే ఉండే మనుషులు అర్ధాంతరంగా అసహజంగా అకాలంగా అదృశ్యమైపోతున్నారు. ఇటువంటి అసహజ మరణాలు ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇవి సామాజిక సంక్షోభానికి, సమాజం దిగజారుడుకు ఒక చిహ్నం. మన రాష్ట్రంలో సాలీనా ఈ రకంగా చనిపోతున్న వారి సంఖ్య వేలల్లోనే ఉంటుందని అంచనా. నిజానికి అసహజ మరణాలన్నీ అసహజ మరణాలుగా నమోదు కావడం లేదు గనుక ఈ సంఖ్య వాస్తవంలో ఒక భాగం మాత్రమే కావచ్చు. పత్రికలలో అచ్చయిన ఇటువంటి ఘటనలన్నిటినీ ఒక్కచోట నమోదు చేయాలని భావిస్తున్నాం. ఈ శీర్షిక ప్రతి నెల ఉంటుంది. అయితే రాష్ట్రంలో ప్రతి గ్రామంలో జరుగుతున్న సంఘటనలన్నీ ఇక్కడ రిపోర్ట్ కాకపోవచ్చు. కొన్నయినా మనల్ని ఆలోచింపజేస్తే, మనం మనచుట్టూ ఉన్న మనుషుల కోసం ఇంకాస్త బాధ్యతగానూ, జాగ్రత్తగానూ వ్యవహరిస్తూ మొత్తంగా పరిష్కారాలవైపు వెళ్లడానికి ఏమయినా తోడ్పడితే ఈ శీర్షిక విజయవంతమైనట్లే.

(జూలై 1 నుండి జూలై 31, 2016 వరకు తెలంగాణలోని 10 జిల్లాలు (1162), ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో (1003) అసహజ మరణాల పాలైన వారి సంఖ్య 2165)

జిల్లా	ఆకలి	ఆత్మహత్యలు				చికిత్స అందక, అనారోగ్యం			గుర్తు తెలియని		హత్యలు		ప్రమాదాలు				పోలీసు కాల్పుల్లో		పోలీసులు, సైన్యం	మిస్సింగ్/ లాకప్ మరణాలు	ప్రకృతి వైపరీత్యాలు
		వ్యవసాయ రంగం	చేనేత రంగం	ఇతరాలు									పనిచేసే స్థలంలో	కరెంట్	రహదారి	ఇతరాలు	ఉద్యమ కారులు	ఇతరులు			
				స్త్రీ	పు.	స్త్రీ	పు.	పి.	స్త్రీ	పు.	స్త్రీ	పు.									
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)	(12)	(13)	(14)	(15)	(16)	(17)	(18)	(19)	(20)	(21)	(22)
ఆదిలాబాద్	1	3	-	14	16	5	12	14	2	1	2	3	1	3	22	28	-	-	-	2	2
హైదరాబాద్	-	-	-	10	8	2	3	2	-	-	5	7	-	2	22	12	-	-	-	-	-
కరీంనగర్	-	3	1	13	16	2	5	1	1	-	3	1	-	7	18	13	-	-	-	-	-
ఖమ్మం	-	1	-	2	13	-	9	1	-	2	-	-	-	4	14	26	-	-	-	-	2
మహబూబ్‌నగర్	-	7	-	13	6	2	7	5	1	1	7	8	9	9	48	10	-	-	-	-	-
మెదక్	-	2	5	12	17	35	39	12	14	2	9	11	25	42	72	22	-	-	-	14	3
నల్గొండ	-	4	-	6	8	2	6	-	1	2	2	2	1	8	41	13	-	-	-	-	3
నిజామాబాద్	-	1	-	5	12	-	1	-	1	3	2	2	1	4	8	11	-	-	-	-	-
వరంగల్	-	4	-	5	13	6	7	2	1	2	2	1	1	14	23	19	-	-	-	1	2
రంగారెడ్డి	-	4	-	8	7	-	4	1	-	1	4	7	-	5	28	9	-	-	-	-	-
తెలంగాణ	**1**	**29**	**6**	**88**	**116**	**54**	**93**	**38**	**21**	**14**	**36**	**42**	**38**	**98**	**296**	**163**	**-**	**-**	**-**	**17**	**12**
అనంతపురం	-	2	3	11	18	5	5	3	-	2	3	5	7	7	58	-	-	-	-	-	-
చిత్తూరు	-	2	-	7	18	3	9	-	1	2	6	11	9	2	40	-	-	-	-	-	-
కడప	-	1	-	9	4	-	-	-	-	1	1	2	-	-	13	6	-	-	-	-	-
గుంటూరు	-	-	-	5	9	1	3	2	1	3	3	4	-	5	21	11	-	-	-	-	1
కృష్ణా	-	1	-	5	7	-	3	1	-	1	3	6	2	2	25	18	-	-	-	-	1
కర్నూలు	-	1	-	2	7	5	7	6	5	4	3	5	7	4	23	21	-	-	-	-	4
తూర్పు గోదావరి	-	-	-	4	14	3	4	1	-	3	1	2	3	3	22	3	-	-	-	-	-
ప్రకాశం	-	1	-	11	7	-	4	-	-	4	-	1	-	7	29	12	-	-	-	-	-
శ్రీకాకుళం	-	-	-	5	11	7	11	5	-	4	-	4	2	5	15	8	-	-	1	-	4
పశ్చిమ గోదావరి		-	-	8	5	1	4	3	-	2	-	2	-	4	22	14	-	-	-	-	1
నెల్లూరు	-	-	-	3	5	1	1	1	2	7	3	4	3	1	23	8	-	-	-	-	5
విజయనగరం	-	-	-	3	8	3	6	2	-	1	1	2	-	3	15	10	-	-	-	-	1
విశాఖపట్నం	-	-	-	5	11	5	8	-	-	-	-	3	4	-	19	8	-	-	-	8	-
ఆంధ్రప్రదేశ్	**-**	**8**	**3**	**78**	**124**	**34**	**64**	**24**	**9**	**34**	**24**	**51**	**37**	**43**	**325**	**119**	**-**	**-**	**1**	**8**	**17**

వీక్షణం దగ్గర అమ్మకానికి ఉన్న పుస్తకాలు

ఆర్థిక వ్యవస్థ - సామ్రాజ్యవాదం

ఒక దళారీ పశ్చాత్తాపం	జాన్ పెర్కిన్స్	రు. 75
కుట్రాజకీయం	స్టీఫెన్ కింజర్	40
అభివృద్ధిని ఇలా చూద్దాం	ముదునూరి భారతి	80
కొత్తచూపు	ఆర్.ఎస్. రావు	120
ఊరి దారి	ఎన్. వేణుగోపాల్	60
రాబందు వాలిన నేల	ఎన్. వేణుగోపాల్	180
వ్యవసాయం - ప్రపంచీకరణ	కె.ఆర్. చౌదరి	100
నిత్యజీవితంలో సోషలిజం	భూసారం శివన్న	100
విధ్వంసక అభివృద్ధి	డిఎస్‌యు	180
భారతదేశంలో ఉత్పత్తి విధానం- ఉత్పత్తి సంబంధాలు	విరసం	20

తెలంగాణ

తెలంగాణార్థం	ఎన్. వేణుగోపాల్	150
లేచినిలిచిన తెలంగాణ	ఎన్. వేణుగోపాల్	120
తిరగబడ్డ తెలంగాణ	ఇనుకొండ తిరుమలి	150
తెలంగాణ రాజకీయాలు	దాగ్మార్ బెర్న్‌స్టార్ఫ్, హ్యూగ్ గ్రె	80
కొత్త వంతెన	కె. శ్రీనివాస్	120
తెలంగాణ జైత్రయాత్ర	ఘంటా చక్రపాణి	200
సమగ్ర తెలంగాణ	వీక్షణం ప్రచురణ	295
ఎవరికోసం మల్లన్నసాగర్?	తెలంగాణ ఆత్మగౌరవ వేదిక	20
తెలంగాణ విద్యుత్ రంగంలో ఏం జరుగుతున్నది?	కె. రఘు	60

శాస్త్రవిజ్ఞానం

విశ్వాంతరాళం	కొడవటిగంటి రోహిణీప్రసాద్	100
మానవ పరిణామం	కొడవటిగంటి రోహిణీప్రసాద్	100
జీవకణాలూ నాడీకణాలూ	కొడవటిగంటి రోహిణీప్రసాద్	80
ప్రకృతీ - పర్యావరణం	కొడవటిగంటి రోహిణీప్రసాద్	100
జీవశాస్త్ర విజ్ఞానం - సమాజం	కొడవటిగంటి రోహిణీప్రసాద్	100
మనుషులు చేసిన దేవుళ్లు	కొడవటిగంటి రోహిణీప్రసాద్	120
అణువుల శక్తి	కొడవటిగంటి రోహిణీప్రసాద్	150
విజ్ఞాన శాస్త్రం మనిషి విస్తరణ	జెడి బెర్నాల్	80

కులం-మతం

భారతదేశంలో కుల సమస్య	అనురాధ గాంధీ	120
కులం వర్గం	బొజ్జా తారకం	60
ఖైర్లాంజి	ఆనంద్ తేల్‌తుంబ్డే	100
గులాంగిరి	జోతిబా పూలే	60
కుల నిర్మూలన	అంబేద్కర్	60
శూద్రులు - ఆర్యులు	అంబేద్కర్	20
రాముని కృష్ణుని రహస్యాలు	అంబేద్కర్	30
మతతత్వంపై బాలగోపాల్	కె. బాలగోపాల్	150
దేవుని రాజకీయతత్వం	కంచె ఐలయ్య	120
నేను హిందువునెట్లయిత?	కంచె ఐలయ్య	100

సాహిత్య విమర్శ - వ్యాసాలు

గురజాడ దేశభక్తి	ఎన్. వేణుగోపాల్	20
కవిత్వంతో ములాఖాత్	ఎన్. వేణుగోపాల్	120
స్వేచ్ఛారావం	జి. హరగోపాల్	250
సాహిత్యంపై బాలగోపాల్	కె. బాలగోపాల్	200
సాహిత్య వ్యాసాలు	చలసాని ప్రసాద్	100
చలసాని ప్రసాద్ రచనలు	చలసాని ప్రసాద్	100
విరసం సాహిత్య విమర్శ	విరసం ప్రచురణ	150
మహోదయం	కె.వి.ఆర్.	200
కెవిఆర్ సాహిత్య వ్యాసాలు-2	కె.వి.ఆర్.	250
కెవిఆర్ సాహిత్య వ్యాసాలు-3	కె.వి.ఆర్.	250
కెవిఆర్ సామాజిక వ్యాసాలు	కె.వి.ఆర్.	300
కెవిఆర్ డిటెన్యూ డైరీ	కె.వి.ఆర్. శారదాంబ కమిటీ	170
సాహిత్య సమాలోచన	కృష్ణాబాయి	300
సందిగ్ధ సందర్భం	సి.వి. సుబ్బారావు	40
సామాజికం	వి. చెంచయ్య	30
మన ప్రపంచం	దుప్పల రవికుమార్	75
దారులేసిన అక్షరాలు	భారతీయ మహిళల రచనలు	400

తత్వశాస్త్రం

మార్క్సిస్ట్ సాహిత్య విమర్శ	డా. శ్రీనివాస్	100
మార్క్సిస్ట్ తత్వశాస్త్రం	న్యూవిస్టా పబ్లికేషన్స్	80
మార్క్సిజం-లెనినిజం-మావోయిజం	విరసం	125

చరిత్ర-జీవిత చరిత్ర

భారత చరిత్ర అధ్యయానికి ఒక పరిచయం	డి.డి. కోసంబి	రు. 250
భారత చరిత్ర పరిచయ వ్యాసాలు	డి.డి. కొశాంబి	70
భగవద్గీత చారిత్రక పరిణామం	డి.డి. కొశాంబి	20
ప్రాచీన భారత దేశ చరిత్ర	కె. బాలగోపాల్	100
చరిత్రలో ఏం జరిగింది?	గార్డన్ చైల్డ్	80
తరతరాల భారతదేశ చరిత్ర	రొమిల్లా థాపర్	100
ఆధునిక భారతదేశ చరిత్ర	బిపిన్ చంద్ర	120
ఇండియాలో దాగిన హిందుస్థాన్	పెరి ఆండర్సన్	150
24 గంటలు	కె.జి. కన్నబిరాన్	200
బాబాసాహెబ్ అంబేద్కర్	బి. విజయభారతి	120
చేగువేరా	కాత్యాయని	120
నిర్జన వారధి	కొండపల్లి కోటేశ్వరమ్మ	100
ఇంట్లో ప్రేమ్‌చంద్	శివరాణీ దేవి	120
మహాత్మా జ్యోతిరావ్ పూలే	ధనుంజయ్ కీర్	100
ఛత్రపతి సాహూ మహరాజ్	కాత్యాయని	40
నూరేళ్ల కాళోజీ	వరవరరావు	60
అలిశెట్టి ప్రభాకర్ కవిత	అలిశెట్టి ప్రభాకర్	150

విప్లవోద్యమం

పోలీసులు అరెస్ట్ చేస్తే	బొజ్జా తారకం	60
భారత్‌పై అరుణతార	యాన్ మిర్డాల్	100
జంగల్‌నామా	సత్నామ్	100
ఏది నేరం?!	బి. అనూరాధ	75
మంద్రస్థాయి యుద్ధం	విరసం ప్రచురణ	100
జగిత్యాల జంగల్‌మహల్-1	విరసం ప్రచురణ	75
జగిత్యాల జంగల్‌మహల్-2	విరసం ప్రచురణ	100
నేటి రాయలసీమ	విరసం ప్రచురణ	100
దండకారణ్యంలో గ్రీన్‌హంట్	విరసం ప్రచురణ	60
రివిజనిజం	విరసం ప్రచురణ	75
అంతర్యుద్ధంలో ఆదివాసులు	విరసం ప్రచురణ	20
ఆదర్శ జీవులు అమరులు	విరసం ప్రచురణ	30
మావో రచనలు - 1	విరసం ప్రచురణ	170
మావో రచనలు - 2	విరసం ప్రచురణ	220
సంకెళ్ల సవ్వడి	అరుణ్ ఫరేరా	150
వామపక్ష కమ్యూనిజం - ఒక బాలరిష్టం	లెనిన్ ప్రసిద్ధ రచన	30

కథ - నవల

దండకారణ్య కథలు(2005-2012)	విరసం ప్రచురణ	100
వసంతగీతం	అల్లం రాజయ్య	250
రేపు కథ	వెర్నన్ గొంజాల్విస్	20
మిగిలేటోళ్లు	బాసిత్	50
కాంత పున్నం వెన్నెల	పద్మకుమారి	20
ఏడుతరాలు	అలెక్స్ హేలీ	120
కథలగూడు	దేవులపల్లి కృష్ణమూర్తి	60
పథేర్ పాంచాలి	బిభూతిభూషన్ బంధోపాధ్యాయ	100
అపరాజితుడు	బిభూతిభూషన్ బంధోపాధ్యాయ	100
వనవాసి	బిభూతిభూషన్ బంధోపాధ్యాయ	120
నేల నాగలి - మూడెద్దులు	బొజ్జా తారకం	25
పంచతంత్రం	బొజ్జాతారకం	100
ఇస్మత్ చుగ్తాయి కథలు	ఇస్మత్ చుగ్తాయి	100
స్పార్టకస్	హోవార్డ్ ఫాస్ట్	100
రేపటి కల	రిచర్డ్ రైట్	50
పంచమం	చిలుకూరి దేవపుత్ర	100
బీజభూమి	వరవరరావు	100
మరల సేద్యానికి	శివరామ కారంత్	150
హింసపాదు	బమ్మిడి జగదీశ్వరరావు	180

డివిడి

వీక్షణం (2003 - 2012)	200
సృజన (1966-1992)	240
అరుణతార (1970-2013)	125
'ఓయు'ద్ధకాండ	100

వీక్షణం, మైత్రీ రెసిడెన్సీ, 3-6-394, స్ట్రీట్ నెం. 3,
హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500 029.
ఫోన్ : 040-66843495
Email : veekshanam2003@gmail.com, www.veekshanam.wordpress.com

VEEKSHANAM Telugu Monthly Journal of Political Economy and Society - 182 - September 2016 ● **ISSN 2231-6892**
● RNI Regn.No.APTEL/2003/11482 ● Published on 27/08/2016 ● Postal Regn. No. L II/RNP/HD/1100/2014-16



Date of Posting : 29th, 30th
RO No. 73/MAG/Advt./2016-17

Edited, printed, published and owned by N. Venugopal Rao, Printed at Charitha Impressions, Azamabad, Hyderabad - 500 020
and Published at 3-6-394, Mythri Residency, Street No. 3, Himayatnagar, Hyderabad 500 029. Editor : N. Venugopal Rao